చెన్నపట్టణము, జూన్ ౧౯౩౦

సంపుటము ౭ ప్రమోదూత సంవత్సరము జ్యేష్ఠమాసము సంఖ్య ౬

హంపీక్షేత్రము

కొడాలి వెంకటసుబ్బారావు, కాశరాజుగడ్డ శివయోగానందరావు గార్లు

నేటిస్థితి

మంటలో నీరుమూర్తిని మాడ్చుచాడు-కామదహనార్చిలో అగ్నికణ మొకండు
గాని కన్పింపబోదు ముష్కరవిరోధి-ఖడ్గములు పూతములో? రోషకలుషితములో?

సంకీర్ణములు

ఆంతరంగిక భావణాలఁ గబున దిమ్మ పగులు చూపింప దిప్పటికిగూడ
పంపానరస్సులోపల లేతతరగలో విరుపు కన్పింప దీవేళగూడ
“చిగురుకొమ్మైన్ననను చేవన్న” పెద్దన్ననుడి పొల్లుగాని దిప్పుడునుగూడ
* భీమసేనేత్రుణాభీలరక్తిమలోన నలుపు కన్పింప దీనాడుగూడ

---

* కమలాపురము వెళ్లే త్రోవలో నగరరక్షకుడుగా పనిచేసిన భీమనాయకుని ప్రతిమ నల్లరాతిమీద ఎర్రరాతి కళ్లతో చెక్కినారు. బతికి ఉన్న మనిషికి కోపంవస్తే ఇంత కంటియెరుపు ఉండదు.

జామము లిపి చేతనత్వంపుజాడ లేడ-నేటికిని వీనిలో నిట్లు నిలిచిపోయె?
దివ్యసామ్రాజ్యపీఠాధి దేవతయగు-మా తెలుగువీర్య మేల యచేతనంబు?

ఈ జీర్ణకుగ్రామ మేమి చూపించును-తెనుగురారాజు పండినయశస్సు
*ఈ "లంజదిబ్బ"యం దేనీతి నిలుచును-రాకాసిరే డంటరానిమంట
ఈపాడుగుళ్లలో నేమి శేషించెను-తెలుగుభక్తుడు కత్తితెగిన మెరుపు
ఈ కొండకోనలం దేమి శబ్దించును వాల్మీకి యమృతంపు వానచినుకు
భారతీయ పురాణరూపములలోన-తెలుగు సామ్రాజ్యమును వన్నె దిద్దుకొనెను
జీర్ణవిద్యామహారణ్యసీమయందె-కనుక ఫలితము రెంటనొక్కటిగ నిలుచు.

రామయ్య మర్కటరాజుతో భాషించుగుట్ట రాయలవారి కోటకొమ్ము
సీతమ్మ స్నానాలు చేసి జపించిన రేవు శత్రులు తేలలేనిలోతు
మాతంగముని తపోమహిమ నేర్చినకొండగుహ కమలవ్యూహ గుణముకలది
శబరి యెంగిలిపండు చవుల నూరినగుహ రారాజు రైన ఫిరంగిశాల
మా పురాణపీఠులనాటి మహిమలెల్ల-ఆంధ్రసామ్రాట్ప్రజా రత్నాలయములు
గా స్థిరపడినవి నిజముగా కనబడి-తుదకు పౌరాణికము లట్లు తూలిపోయె.

మహార్నవమిశాల

(దసరాదిబ్బ)

కురిసిన దెచట వాక్కులజృంభణములోన కవిరాజుపైన బంగారువాన
నలిపిన దెచట ధూర్జటి దివ్యలేఖిని నవ్యవారాంగనా వర్తనంబు
తొడిగిన దెచట నిస్తులరాజహస్తము కవిపితామహు కాలి కంకణంబు
విరిసిన దెచట ప్రవీణవాచస్పతి రామలింగని హాస్యరససమృద్ధి
అది శిలలదిబ్బ దసరాలకైనదిబ్బ-తెలుగు లలితకళా దేవి తీర్చినట్టి
కొలువుకూటపుదిబ్బ వన్నెలకుదిబ్బ-మా మహార్నవమీశాల మంటపంబు.

ఆడుచున్నది రెక్కలార్చి గరుత్మతి తెలుగుజెండాకర్ర తీసిరేల
పిలుచుచున్నది పాలపిట్ట రాయలపేళ్లు వరుసగా గద్దెనెక్క రదియేల

* అప్పటి భోగమువాళ్లు వీథిని ఇప్పుడు లంజదిబ్బ అంటున్నారు. ఇక్కడే సీతమ్మను రావణుడు అపహరించి ముట్టుకోబోయి పతివ్రతాగ్నికి భయపడి గడ్డతో అమ్మవారిని రథమువీద పెట్టుకొన్నాడట.

పాడుచున్నది రిచ్చపడి కోకిలాంగన అష్టదిగ్గజము లేమైరి రాగు
నిలుచుచున్నది నెమ్మి విసిగి వన్నెలరాళ్ల తళు కమ్మ దేల వర్తకులగుంపు
ఆంధ్రసామ్రాజ్యనాటకాభ్యంతరమున-చివర తెర జారిపోయినచిన్నె లరసి
మంగళంబును బాడినమాడ్కి నేమొ-తీరి గొంతెత్తుచున్న దీ ద్విజకులంబు.

స్నానాల చెరువు

అతిథుల స్నానాలకై త్రవ్వినారటో పనిబూని యీ రాతిపలక చెరువు
పాడిపించినారటో మసిబట్ట తగిలింప రకరకంబులగుబ్బ రాతిమేకు
జపతపంబులకయి సమకూర్చినారటో పుణ్యాంగనలు రాతిపూలపీట
కరగించినారటో గంధాక్షతద్రవ స్ఫటిక శోణిత రాతి పాలనురుగు
వానతడిసిన భూమియై సానపడిన-ఇనుపకమ్మియునై కోతగనిన కొయ్య
ముక్కలై నీటిబొట్టుల మొనలు కరుగు-చందనంబయ్యె తెల్గు వజ్రాలగుండె
నాడు, తురకలు భేదించునాడుగూడ.

నర్తనశాల

కాళ్లపారాణి చిక్కన నృత్యవేళల చెమటలో కరగిపోసినది "చార"
చక్రభ్రమణవేళ జలతారు తలకట్టు తెగినముత్యాలు దిద్దినది "ముగ్గు"
విశ్రామకేళికావేళ వాదించి పచ్చీసులో నెంచి కచ్చినది "పావు"
నృత్యగానపరీక్ష నెరిగి దినాభ్యాసమునకు ధరించి విప్పినది "గజ్జె"
రేగిపోలేదు, చెరగనులేదు, కదలి-పంటగడి తప్పలేదు సప్తస్వరాల
కనుగుణంబుగ మ్రోయ మానినది లేదు-నేటికిని గిన్నరాంగనానిచయ మాంధ్ర
రాజకన్యానుసరణ పరత్వమందు-తెలుగునర్తనశాలలో తిరుగుకతన.

వెన్నెలరేల మా తెలుగు వీరులు కిన్నరకామినీవయో
భ్యున్నతి కొల్లగొందురట పూర్వము తమ్ముల రాచకన్నియల్
మున్ననచేసి ప్రేమమున మంచినగాథల జ్ఞప్తి నాకమం
దున్నను వాడుకల్ వినువనోపరు నైజము లిట్టివేగదా.

నర్తనశాలలో ప్రణయనాట్య మొనర్చిన భీమబాహువై
వర్తనమప్పు కీచకుని వంటి తిహాసములోన తెల్గు భూ
భర్తపసిండిసాలవయి బారిన మ్లేచ్ఛుల కంటిచూపులన్
వర్తిలు కీచకత్వముల వంతున కొక్కడు లేడె భీముడై.

నాశహేతువులు

గురుపూజలో తృప్తికుడఁరని సన్న్యాసి చిరునవ్వుమొలక వంచించె నేమొ
సిరిగర్వమున దృష్టి చెదరిన సిద్ధాంతి గుణకారలబ్ధి సంకుచితమేమొ
కవిరాజు పద్యసంకల్పహర్షంబున విషమాక్షరంబు కన్పింపదేమొ
దాసియయ్యు పతివ్రతాత్వభంగము కోడి నిట్టూర్పులో నగ్గి నిలిపె నేమొ
తెలుగురాజుకుపుట్టిన తెగులుపురువు-తొలిచెనో యేమొ ఆంధ్రుల తొలకరిసిరి
కానిచో ఎన్న డనుకోని దీనచరిత-కాస్పదంబయిపోవునే ఆంధ్రమాత!

[పశేషము]

వసంతగానము

రామచంద్ర అప్పారావు గారు

౧

పూవు లెల్లెడ వికసించి తావి యలఁ
బంపుచున్నవి నాపైకి మాట నేదొ,
యొలికి జాలు తరలిపోవ నొవ్వచుండు
నట్టి పూదేనె నీరాడ మనుచుఁ బిలుచు,
నొంటిగా రసాలపుశాఖ నొదిగి యొదిగి
పొంగు నానందమునఁ బాట మొదలువెట్టి
యెవరికిని గాకపోవున యెల్లరికిని
రాగవల్లి మెఱుఁగుఁదీఁగె రహిఁ వెలుంగఁ
గోయిల కలస్వనంబునఁ గూయుచున్న
దహా! వసంతము! నావనం బంత వింతఁ
గూర్చు శృంగారరసమును గురియుచుండె.
నిర్మలానందవశమున నేలనెల్ల
మఱచినాను, నాపాటల మాటఁగూడ
మఱచినాను నర్థపుజోలి కరుగనేల?
యో గులాబి! నీమనసెటు లొప్పునట్లె
నాదు నాదంపు టర్థంబు నందుకొనుము,
మారుమూల నెందో యూరుఁబేరు లేక
యున్న యౌవనంబందు నాకొప్పినట్లు
పాడుకొందుఁ—గేళాకూళిఁ బయలువెతలు
తేటనీట నెవ్వఁడో యొక్క—బాటసారి
తృప్తి దీరంగ దాహము దీర్చుకొనును
నిద్దురించును మఱచి, శాంతిని సుఖాన.
నీడలేకయు నీడాలు నీడుతావి
వేఱువేఱుగఁ గని క్రొత్తవేదములను
వ్రాసి సుఖముగా జారిపో వాంఛదక్క—
పూని నాసంగతిని గూర్చి యేనె తలఁప
నింక నన్యులగోల నాకేల బాల?—

తిక్కన కవితాసరణి

డాక్టరు చిలుకూరి నారాయణరావుగారు, యమ్.ఏ.,యల్.,టి. పి ఎచ్.డి.

(నెల్లూరు "ప్రోగ్రెసివ్ యూనియను" వారు మార్చి ౩౧ వ తేదీన జరిపిన తిక్కనజయంత్యుత్సవ సందర్భమున జదివినది)

తిక్కన కవిబ్రహ్మ అని కవీంద్రులచేత పేరుపొందిన ప్రతిభాశాలి. ఆతడాంధ్ర భాషాప్రపంచమున అపూర్వమైన, ఆశ్చర్యకరమైన, ఆత్మసమ్మోహనకరమైన, అనిర్వాచ్యమైన సృష్టిని కల్పించినాడు. అతనికి పూర్వమట్లు కవితాసృష్టి ఆంధ్రభాషయందే కాదు, ఏభాషయందును కలుగలేదు. ఆతరువాతకూడా కలిగినట్లు తోచదు. ఇంగ్లీషు వాఙ్మయములో షేక్‌స్పియరును భావనాప్రకటనమునకును, ప్రకృత్యనుకరణశక్తికిన్ని ఉదాహరిస్తారు. కాని, అతని భావన ఐహిక విషయ సంబద్ధమైనది. అతని నాటకకథలు చాలవఱకు మనుష్యలోకమునకు సంబంధించినవి. అతనిభావన కొన్నిచోట్ల మాత్రము మెరపువలె మెరుస్తుంది. ఆతళుకు అంతటితో అంతరిస్తుంది. తిక్కన ప్రకటించిన భావన నిలుకడ గలిగిన విద్యుద్దీపము. చల్లని మనోహరమైన శుభ్రజ్యోత్స్న. మిల్టనుకవిభావనయందు మిన్నయే. దానినాతడు అమానుషవిషయవర్ణనమునకు ఉపయోగించినాడు. కాని, అతడు తీసుకొన్న కథాభాగము మిక్కిలి సంకుచితమైనది. అతడు దేవతలను మనుష్యులుగా చేసినాడు. భారతకవులు మనుష్యులను తమకవితా బలము చేతదైవసములుగా చేసినారు. హోమరుకవి తన ఇల్లియడు ఒడిస్సీలలో భారతకథాసంవిధానమునకు కొంచెము దగ్గరగా వచ్చినాడు. కాని, వర్ణనభాగమునగాని, కథావిస్తృతియందుగాని, కవిత్వప్రతిభయందుగాని, అతని ఐతిహ్యము మహాభారతకథతో దీటురాదు.

సంస్కృతవాఙ్మయ కర్తలలో కాళిదాసు అద్వితీయప్రతిభాశాలియై ఉన్నాడు. వర్ణనభాగములోగాని, అద్భుతకల్పనాప్రౌఢియందుగాని అతడసమానుడు. లలితకవిత్వమునందు దానికి పెట్టినది పేరు. కాని, అతడే మహాభారతమును రచించిఉంటే, ఎట్లుండునో ఊహింప వీలులేదు. ఒకశకుంతలను, ఒక ఊర్వశిని, విరహార్తుడైన ఒకయక్షుని, మోహనమూర్తులైన పార్వతీపరమేశ్వరులను సృష్టింపగలిగిన కాళిదాసు మహాభారతమును రచించిఉంటే అది ఒక శృంగార కావ్యముగా పరిణమించిఉంటుందిగాని, వీరరస ప్రధానమైన ఇతిహాసముగా ఏర్పడిఉండి ఉండదేమో అని నా అనుమానము. కవికుల పితామహుడైన వాల్మీకి మనస్సున శోకము నిండి, పొంగిపొరలి, శ్లోకముగా పరిణమించినది. సంస్కృతములోగాని, ఇతర భాషావాఙ్మయములోగాని దానికి సరివచ్చు కావ్యము కానరాదు. కాని, రామాయణ కథ కేవలము మానుషాతీతమయిపోయినది. మనుష్య ప్రవృత్తమునకందు తావులేకపోయినది. ధర్మాచరణమునందు శ్రీరాముడుగాని, దుర్మార్గవర్తనమందు రావణుడుగాని మానవులను కరించుటకు మిక్కిలియు దూరులైపోయినారు.

కవిత్వమునకును, భావనాప్రకటనమునకును అనువైనది భారతకథ. ఆకథ బహుభావముల బహువిధముల వ్యాప్తిజెందినది. బహుజనములు దానియందు బద్ధస్పృహులైనారు. దానిని—

"ధర్మతత్త్వజ్ఞులు ధర్మశాస్త్రంబని, యధ్యాత్మవిదులు వేదాంతమనియు నీతివిచక్షణుల్ నీతిశాస్త్రంబని, కవివృషభులు మహాకావ్యమనియు, లాక్షణికులు సర్వలక్షణ సంగ్రహమని, యైతిహాసికు లితిహాసమని"యు బరమపౌరాణికుల్ బహుపురాణ సముచ్చయంబనియు కొనియాడినారు. దానిని పరాశరాత్మజుడు విశ్వజనీనమై పరగునట్లు చేసినాడని నన్నయ అన్నాడు. పరాశరాత్మజుడుకాక జైమిని, పైల, వైశంపాయనులును మహాభారతమును రచించినట్లు ప్రతీతి. జైమిని రచించినదానిలో

అశ్వమేధపర్వమొక్కటే మిగిలినది. తక్కినవారి రెండు భారతములును కానరావు. జైనభారతము వ్యాస భారతకథకు కొంత విలక్షణముగా ఉన్నది-కథా విస్తృతియందు వ్యాసరచిత భారతమున కీడువచ్చినది మరిఒకటి లేదు. "మహత్త్వాత్ భారవత్త్వాచ్చ మహాభారత ముచ్యతే" అని వ్యాసభారతమునకు వ్యాఖ్యానకర్తలు నిర్వచనము కల్పించినారు ఇది వ్యాసునిచే సంస్కృతభారతము మహత్త్వమునందును భావవత్త్వమునందును అద్వితీయమైనది. కాని, దానియందు ధర్మశాస్త్రము, వేదాంతము, నీతిశాస్త్రము, లక్ష్యసంగ్రహము, ఇతిహాసము, పురాణము, మొదలగు విషయములనెల్లగా ఆక్రమించి మహాకావ్యత్వమును మరుగుపడజేసినది సంస్కృత మహాభారతము మనకు పూజ్యమైనదియు, ఆరాధ్యమైనదియు, నమస్కరింపదగినదియు అయిన పారాయణ గ్రంథమయినది గాని కాంతాసమ్మితమైనదిగా పరిణమించలేదు. అందుచేతనే దానిని వైదికులు పఠింపకూడదను అభిప్రాయము ప్రబలినది.

భారతవర్షీయభాషలయందెల్ల మొట్టమొదట వ్యాసభారతము వెలువడినది మన ఆంధ్రభాషలో. పంపకవి నన్నయ్యకు పూర్వము కన్నడమున రచించినది జైన కథ. కన్నడములో కుమారవ్యాసుడు ప్రౌఢదేవరాయని కాలమున వ్యాసభారతమును రచించినాడు. కృష్ణదేవరాయని కాలమున తిమ్మన్న దానిని పూర్తిచేసినాడు. తమిళభారతము చాలా అర్వాచీనము. మళయాళ భారతమును అట్టిదే. ఇతర భాషలలోకూడ భారతములు తక్కినవి తరువాతనే రచింపబడినట్లు తెలియవస్తున్నది.

తెనుగులో భారతము పూర్వచాళుక్య చక్రవర్తి అయిన రాజరాజనరేంద్రుని ఆస్థానములో ప్రారంభింపబడినదని మనకు తెలుసును. దానిని నన్నయభట్టు రచించినాడని ఆదిపర్వాదియందు, ప్రథమపురుషముగా రచింపబడిన పీఠికవల్లను, ఆశ్వాసాంతగద్యలవల్లను, తిక్కన కాలము మొదలుగా స్థిరపడిన ప్రతీతివల్లను, మనకు తెలియవస్తున్నది. రాజరాజునకున్ను తిక్కన్నకున్ను మధ్యనుండిన కవులు నన్నయభారతమును స్మరించినట్లు మనకు నిదర్శనములు లేవు. రాజరాజు సంతతివాడైన విజయాదిత్యుడు శ్రీశైలమున వేయించిన శాసనములో "సరాజరాజనృపతిః శుచికాలకీర్తిః, యః సూరిభిస్సకల స్మృతిజాలసార, మాంధ్రీచకార వరభారత వంశవృత్తమ్" అని భారతకర్తృత్వము రాజరాజుకే అంటగట్టినాడు. పండితులు కొందరు గ్రంథమును పొగించుటలో తోడ్పడినా రనడమునకు నారాయణభట్టు, సంస్కృత, ప్రాకృత, కర్ణాటకభాషలలో కవీభబ్రాంకుశుడని ఖ్యాతినొందిన వాడు, సహాయపడినట్లు ఆ ప్రథమ పురుషపీఠికలోనే ఉన్నది. కొన్ని సంవత్సరాల క్రిందటనే నీ విషయాలు ప్రకటిస్తే కొందరికి కోపము వచ్చినది. కొందరికి కారణము లేని నవ్వువచ్చినది. ఒకరికి కలలో రాజరాజు ప్రత్యక్షమయి, నన్నయయే ఆ భారతమును రచించినాడని నాకు సందేశము పంపినట్లు వ్రాసినారు. ఇప్పుడు వాదమును తిరిగి బయలుదేర తీయుడమునకు నేనూహించలేదు. ఆంధ్రులందరును నన్నయ్యయే కృతికర్త అని చాలాకాలమునుంచిన్ని విశ్వసిస్తున్నారు. ఆ విశ్వాసము శాశ్వతముగా నిలుచును గాక అనియే నాకోరిక.

కాని, నన్నయ రచించిన భారతభాగమునందు ప్రయత్నపూర్వకమైన, నియమసహితమైన రచన కనబడుతుంది. దానిలో పలువురు రచించినదానిని ఒక అధ్యక్షుడు సంస్కరించి ప్రచారములో పెట్టినట్లు అనేక సూచనలున్నవి. సీసపద్యములు, ఆటవెలదులు, తేటగీతములలోని నియమములట్టివి. ఈ నియమము లంతకు పూర్వము గాని, ఆతరువాత గాని లేవు. నియమబద్ధమగుట చేత ఆ భాగములో చాలా మట్టుకు పద్యములు ధారగా ప్రవహింపవు. నన్నయ భారతరచనకై ఏర్పడిన పరిషత్తుకు అధ్యక్షుడై దానిని లక్ష్యసంగ్రహముగా లాక్షణికులను పఠింపదగిన గ్రంథముగా దానిని నిర్మించినాడని నా యూహ. అందుచేతనే అతనికి శబ్దశాసనబిరుదము కలిగి ఉండును. ప్రథమాంధ్రగ్రంథమయిన భారతమును ఇన్ని కట్టుదిట్టములతో బంధించకపోతే, భాషకు ప్రామాణ్యముగాని, గౌరవముగాని కలుగదని ఆ వైదికులు తలంచి ఉంటారు. ప్రథమాంధ్రకావ్యముగా, లక్ష్యసంగ్రహముగా నన్నయరచిత భారతభాగము మన

మున్ననకు పాత్రమైనది. ఆవిషయమున నాకు దానియెడల అధిక గౌరవము కలదు. అందుచేతనే ఆతని గ్రంథమునకు లక్షణమును నిరూపింప ప్రయత్నించి ఈవిద్వద్బిరుదమును సంపాదించుకొన్నాను. అందుచేత ఆతని యెడల నేను కృతజ్ఞుడను కావాలెను. ఆతడు నాకాచార్యుడు; పురోహితుడు. తన పురోహితత్వమహిమనే ఆతడున్ను వర్ణించుకొన్నాడు. ఆతడు కులబ్రాహ్మణుడు, అవిరళ జపహోమ తత్పరుడు; సంహితాభ్యాసుడు; నానాపురాణ విజ్ఞాననిరతుడు; పద్యముతోవదాతచరితుడు; సత్ప్రతిభాభిమాన్యుడు; నిత్యసత్యవచనుడు; మత్కులాధిపాచార్యుడు; సుజనుడు. అందుచేత పూజ్యుడు. భయగౌరవములచేత దూరముగా నిలుచుండి ఇతరు లతనికి జోహారులు చేయవలసినదే కాని దగ్గరకు పోయి సరససల్లాప వినోదముల ప్రొద్దుపుచ్చ వీలులేదు. రాజరాజుకు ఆతడు అనఘ క్షకు మాత్రమే. మనుమసిద్ధి తిక్కనను "మామా" అనిపిలిచిన చనవు రాజరాజుకు నన్నయయెడల లేకపోయినది. అందుచేతనే నన్నయ రచితమని ప్రసిద్ధమయిన భాగములో వైదిక "చాదస్తము" ఎక్కువగా కనబడుచున్నది. రాజరాజు "వివులమతిం బురాణములు వింటి ననేకములు; అర్థశాస్త్రముల తెఱంగెఱింగితిని; ఉదాత్తరసాన్విత కావ్యనాటక క్రమములు పెక్కు చూచితి; జగత్పరి పూజ్యములైన యీశ్వరాగమముల యందు నిల్పితిఁ బ్రకాశముగా హృదయంబు భక్తితోన్" అని అన్నట్లు వ్రాసి, ఆతని భారతశ్రవణాసక్తితోబాటు, మొట్టమొదట భూదేవకులాభితర్పణ మహీయః ప్రీతి తరువాత పార్వతీపతి పదాబ్జభావ పూజా మహోత్సవము, సంతతదానశీలత, శశ్వత్సానుపాంగత్వము, అనేవి రాజరాజుకు కరంబిష్టంబులై యుండునట్లుగా ఆతనిచేత పలికించినాడు. ఇంకా వినండి: భారత కథాశ్రవణాభిరతిచేత "అమలసువర్ణ శృంగఖురమై కపిల బహు గోశతంబును ఉత్తమ బహువేద విప్రులకు దానముచేసిన తత్ఫలంబు తథ్యము సమకూర్చు"ననిపించినాడు. ఇట్లే ఇతరస్థలములలో కూడా మూలములో ఎట్టి ప్రసక్తియున్ను లేకపోయినా, వైదికమార్గము, వైదికధర్మము, వర్ణాశ్రమవిధానము, బ్రాహ్మణప్రశంస, ఇటువంటివి వస్తేసరి, నన్నయ్యకు ఆవేశము పుట్టుకుంది; వర్ణనమును పెంచుతాడు. జైనాదిమత వ్యాప్తిమూలమున అడుగంటిన వైదికధర్మమును మరల ప్రతిష్ఠాపించడమే ఆతని భారత రచనోద్యోగమునకు ముఖ్యహేతువని స్పష్టముకాకపోదు.

ధర్మబోధ అవశ్యాచరణీయమేకాని, మానవ్య జీవితమునకు కావలసినవి జీవితము అనుభవయోగ్యముగా చేయదగినవి ఇంకను చాలా విషయము లున్నవి. ఎల్లప్పుడున్ను "ధర్మంచర, సత్యంవద" అని ఘోషించడమువల్ల, ధర్మనిరతియు, సత్యనిష్ఠయు సహజములై ఉన్నవారికి కూడా కొంత విసుకుపుట్టకపోదు. అందుచేత జనులు దేవాలయములోని దేవునికివలె, ఇట్టి గ్రంథములకు ఒక టెంకాయకొట్టి, కర్పూరముతో హారతినిచ్చి ఒక మ్రొక్కు మ్రొక్కి, ఇంటికివచ్చి యథాప్రకారముగా జీవితానుభవలోలురౌతారు. ఇది నింద్యముకాదు; మనుష్యుల కది సహజము. అందుచేత వైదికధర్మబోధయే పరమలక్ష్యముగా గల నన్నయవిరచిత భారతభాగము మీద జనులకు ఎక్కువ ప్రీతికలుగకపోవుట వింతకాదు.

భారతకవిత్రయములో చేరినవాడు ఎఱ్ఱాప్రగడ. ఈతని కీగౌరవము "భారతశేషోన్నయనము" వల్ల కలిగినది. శిథిలమైన అరణ్యపర్వభాగమును పూర్తిచేయడముచేత ఈతడున్ను భారతకవి అయినాడు. నన్నయ అరణ్యపర్వము నాలుగో ఆశ్వాసము 142 వ పద్యముతో ఆతని మతిభ్రమణముచేతనో, మృతిచేతనో ఆగిపోయి ఉంటుందని నేను విశ్వసించను. నన్నయ అరణ్యపర్వమును కూడా పూర్తిచేసినాడనియే నానిశ్చయము. నన్నయమార్గమును బాగుగా గ్రహించి, "తత్రభవతు కా" అరణ్యపర్వశేషమును ఎఱ్ఱాప్రెగడ పూర్తిచేసినా, తిక్కనకవిత్వముతో పోలికలుండడమువల్ల, ఎఱ్ఱాప్రెగడయే అరణ్యపర్వము నాలుగో ఆశ్వాసము మధ్యనుండి తుదివరకున్ను తానే రచించినాడని మ-రా-రా-శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారు తమ "ఆంధ్రభారతకవితా విమర్శనము" అను గ్రంథములో కొన్ని దృష్టాంతములను చూపినారు. అక్షరలలక్షణము, సీసపద్యముల తూగు,

మన స్తత్త్వ నిరూపణము, భాషాప్రయోగ సామ్యములు అనే శీర్షికల క్రింద వారు తమ ఉదాహరణముల నిచ్చినారు. శ్రీరామకృష్ణయ్యగారి గ్రంథము బహు విమర్శపూరితమై చదువ నింపుగానున్నది. అది భాషాభిమానులందరున్ను విమర్శతో జాగ్రత్తగా చదువదగిన గ్రంథము. దానిలో వారు విమర్శార్హములైన అనేకవిషయములను చేర్చి, భాషాభిమానులకు చాలాపనిని కల్పించినారు. ఇందుకు వారు ప్రశంసనీయులు. అరణ్యపర్వశేష ప్రశంసనుగూర్చి మాత్రము ఇక్కడ కొంత ప్రస్తావిస్తాను.

అక్కరల లక్షణము

౧౨౧. పుట. “మొదటి రెండున్నర పర్వములలోని యక్కరపద్యముల లక్షణమును గ్రహించి చెప్పక, తుదిపర్వములలోని పద్యలక్షణమునే, యీ పద్యలక్షణముగా లాక్షణికులు గ్రహించుటచే, నప్పటికే యిప్పటివలెనే మొదటి భాగములోని నన్నయమధ్యాక్కరలకు లక్షణము సరిగా కుదురక, చికాకుగా నుండుట తటస్థించినదని చెప్పవలసియున్నది.”

నన్నయ మధ్యాక్కరలకు లక్షణము సరిగా ఎక్కడ కుదురలేదో నాకు గోచరింపలేదు. నన్నయరచిత భారతమునుకొన్న భాగములో మొత్తము ౩౯ మధ్యాక్కరలున్నవి. ఈ అక్కరలు యుద్ధమల్లుని శాసనములోని అక్కరల లక్షణమునే కలిగియున్నవి. వీటిలో యతిస్థానము చాలాగోగణము మొదటి అక్షరము మీద ఉన్నది. అరణ్యపర్వశేషములో ఒక్క మధ్యాక్కర మాత్రమున్నది. దీనికిన్ని నన్నయఅక్కరకున్ను గణములొక్కటే గాని, యతిస్థానములో భేదమున్న మాటనిజమే. ఈ ఒక్కపద్యమును బట్టి నన్నయభారత భాగమునకున్ను, ఎఱ్ఱన్న ఉన్నయనము చేసిన భాగమునకున్ను ఛందస్సు విషయములో భేదమున్నట్లు నిరూపింప వీలులేదు. సీసపద్యములు, ఆటవెలదులు, తేటగీతముల విషయములోని నియమములు మూడుపర్వములలోను చెడకనిలచినవి. మొదటి రెండున్నరపర్వములలోని వృత్తములేతప్ప, అరణ్యపర్వశేషములో ఎక్కువగా ఇతరవృత్తములులేవు. అరణ్యపర్వశేషములోని మధ్యాక్కర ఉన్నీతభాగములోనిదై కాకూడదో తెలియదు.

సీసపద్యములతూగు

నన్నయ సీసపద్యములలో తిక్కనలోవలె తూగు అంత తరచుగా కనిపించదన్నమాట నిజమే. కాని, అరణ్యపర్వశేషములో మాత్రమే ఆతూగు అంతప్రస్ఫుటముగా ఉన్నదని కూడా చెప్పవీలులేదు. అరణ్యపర్వశేషములో 94 సీసపద్యములున్నవి. వాటిలో ఆయిదారింటిలో తప్ప తక్కినచోట్ల ఈ తూగు కనిపించదు. తక్కినవన్నీ నన్నయసీసములను పోలినవే. ఈ తూగుగల పద్యములు కూడా ఒక్కచోటనే కూడిఉండుట విశేషము.

భాషాప్రయోగమందలి సామ్యములు

భాషాప్రయోగముల విషయములో నాదృష్టికి సర్వత్రాఅరణ్యపర్వశేషమూ, అంతకు పూర్వభాగమందలి ప్రయోగములతోనే అనుకూలిస్తున్నది గాని, తిక్కన ప్రయోగములతో అంతగా పొసగిఉండలేదు. కొన్ని స్వల్పభేదములను కనిపెట్టి, వానినిబట్టి ఎఱ్ఱాప్రెగడయే అరణ్యపర్వశేషమంతయు వ్రాసినాడనుట సాహసము. ఈ చిన్న పోలికలున్ను ఉన్నీతభాగములలోనివే అని నా అభిప్రాయము. నన్నయభాషాప్రయోగములే అరణ్యపర్వశేషములోనన్ను కనబడుతున్నవని నిరూపించడమునకు నన్నయా, ఎఱ్ఱన భాగములకు ప్రత్యేకముగా వ్యాకరణములను వ్రాసి, ఈ రెంటిలోని ప్రయోగములున్ను ఒక్కరీతివే అని నిరూపించవలెను. నన్నయభాషాలక్షణమును కొంత సూక్ష్మముగా గమనించినవాడ నగుటచేతను అరణ్యపర్వశేష ప్రశంస అప్రస్తుతమగుటచేతను, నన్నయ, ఎఱ్ఱన భాగములకు భాషాప్రయోగములలో ఎక్కువభేదము కాన్పింపదని మాత్రము నివేదించి ఇంతటితో ఈ విషయము విడుస్తున్నాను.

భారతకవులు నన్నయతిక్కన లిద్దరేఅనిన్ని, అరణ్యపర్వశేషోన్నయనము చేయుటచేత ఎఱ్ఱాప్రెగడకూడా వారితో చేరినాడనిన్ని చెప్పడమునకు ఇంతపెంచవలసి

వచ్చినది. నన్నయతిక్కనలు రచించిన భాగములలో నన్నయ రచించిన భాగము ప్రఖ్యాతిలోనికి రాలేదు. దానిని గురించి ప్రస్తావించిన వారిలో తిక్కన్నయే మొకటివాడు, భారతమును పూర్తిచేయనుద్యమించిన వాడగుటచేత, ఆతడు మొదటి మూడు పర్వముల ప్రశంసను ఎత్తుకొనక తప్పినది కాదు. కాని, ఆతనికి కూడా ఆ భాగముమీద అంత ఆదర మున్నట్లు కానరాదు. నన్నయను గురించి ఆతడు "ఆంధ్రకవిత్వవిశారదుండు, విద్యాదయితుండు, మహితాత్ముండు, నన్నయభట్టు ఆదిదొడంగి మూడుకృతులొనర్చె" అని చెప్పి ఊరకున్నాడు. తానారంభించిన భాగము నెక్కువగా 'హృదయాహ్లాది, చిత్రకథోపేతంబు నానారసాభ్యుదయోల్లాసి' అని వర్ణించుకొన్నాడు. విరాటపర్వ కథ అట్టిదే. అది తిక్కనచేతిలో పడి సంస్కృతములో కన్న ఎన్నియోరెట్లు వన్నె కెక్కినది. అది నన్నయ చేతిలోపడిన ఏమయి ఉండునో! విరాటపర్వ మట్టిది గనుకనే భారతమును పఠించేవారు సాధారణముగా విరాటోద్యోగపర్వములను పూర్తిచేసి, తరువాత ఆదిపర్వము నెత్తుకొంటారు. ఏమహూర్తమున ఆరంభించినాడోగాని, తిక్కన్నమనస్సు ఒక చక్కని మనోహరమైన మార్గములో పడిపోయినది. ఏకబిగిగా పదిహేను పర్వములున్నూ, ఒకటే సాఫుగా, రసము చిప్పిల్లినట్లు సాగినవి. "ఏమి చెప్పుదునగ్గురునాథా!" అను పద్యమును గురించి చెప్పే కథ సత్యదూరము కానేరదు. ఈసాఫు, ఈ అందము, ఆబిగి, ఆపొంకము, ఆతీరు, ఆసౌరు ఆతని నిర్వచనోత్తర రామాయణములో అవతరించలేదు. నిర్వచనోత్తర రామాయణము నియమముతో కూడినది. నియమము ధారకు అడ్డుపడినది. అందుచేతనే తిక్కనపేరెత్తగానే, ఆతనిభారతము తలంపునకు వస్తుందిగాని, నిర్వచనోత్తర రామాయణము రాదు. అట్లే ఆంధ్రభారతము పేరెత్తగానే తిక్కన మనయెదుట నిలబడతాడుగాని, నన్నయ్య, ఎఱ్ఱన్నలు జ్ఞప్తికి రారు.

కవిత అనుభవించి, ఆనందించవలసినదే కాని, ఇట్టిదని నిరూపించవలసినది కాదు. అది చిత్రలేఖనము, సంగీతము, శిల్పము వంటి ఒకకళ గాని, శస్త్రములచే భేదింపదగిన శాస్త్రము కాదు. మల్లెపూవునకు ధావళ్యము, సౌరభ్యము సహజగుణములు. దూరమునుండియే అది ఘుమ్మని పరిమళిస్తుంది. దానికా ధావళ్యము ఎందుకు కలిగినది? దానిలో ఎన్ని రేకులున్నవి? దాని ఆకారమెట్లున్నది? ఈ మొదలైన విషయాలు వృక్షశాస్త్రజ్ఞుడాలోచిస్తాడు. నిజముగా రసికుడయినవాడు తీగమీదనుండగానే దానిని చూచి, అంటిన కందునేమో అని దానిని ముట్టక దూరమునుండియే దాని సౌరభ్యము ననుభవిస్తాడు. అంతకంటె తక్కువ రసికత కలవాడు దానిని చిదిమి చెవిసందునన్నో, సిగలోనో పెట్టుకొంటాడు. అట్లే మోహనగానమును విన్న రసికుడు తలయూచి పరవశుడౌతాడు. కాని శాస్త్రజ్ఞుడు దానిని భేదించి "సరిగమ" లలోనికి ప్రస్తరించుకొంటాడు. చక్కని చిత్తరవును చూచి ఆనందింపగల కళాభిజ్ఞుడు ఓహో అని మెచ్చుకొంటాడు. కాని చిత్రకళోపాధ్యాయుడు దానిలో నుపయోగపడిన రంగులు, తూలికలు, పింగాణీచిప్పలమీద దృష్టిని ప్రసరింపజేస్తాడు. టాజ్ మహాలును చూచి ఆనందింపలేని మోటుతాపీపనివాడు దానిలో ఎన్ని ఇటుకలుపడినవో ఎంచుకొంటాడు. అట్లే కవిత్వవిషయములో లాక్షణికుడు కూడాను. లాక్షణికుడున్నూ, విమర్శకుడున్నూ, ఇతర శాస్త్రజ్ఞులవలె కళాప్రతిభావంతులయిన కవులపాలిటి రాక్షసులు. అట్టివారు కవికంఠపాశములు, కవిసర్పగరుడములు వ్రాసి కవిరాక్షసుల మని తమ్ము పిలిస్తే సిగ్గుపడక గర్వముతో సంచరిస్తారు.

అయినా, విమర్శతో కూడిన అనుభవము కొంతవరకు లాభకారి అని ఒప్పుకోక తీరదు. చక్కని శిల్పమునుగాని, చిత్రమునుగాని, గానమునుగాని అనుభవింపగలవారు వాటినిర్మాణమును గురించి కొంత ఆలోచిస్తే అంతకంటె ఎక్కువ అందముకలిగే మార్గమును సూచించగలరేమో. ఇది సందేహాస్పదమే, కాని అట్టి ఆశగలవారి ఉత్సాహమునకు భంగము కలిగించడము అన్యాయము. వారినిమాత్రము ఆయావస్తువులను స్పృశించనీయకూడదు. ఆలలితవస్తువులు తాకుడు కోర్వజాలవు. అసలును చెరపకుండా విమర్శకులు తమయిష్టమువచ్చినమేరకు భేదనము చేసుకోవచ్చును.

తిక్కన కవిబ్రహ్మ అనిన్నీ, అతడు అద్భుతావహమైన ఆంధ్రకవితా సృష్టిని కల్పించినవాడనిన్నీ మనకు తెలియును. విరాటపర్వము ఆరంభమునుంచి శాంతి వరకున్న ఒక్కసారిగా, ఒకదీక్షతో ఎత్తినపుస్తకము దించకుండా నిద్రాహారములుమాని మైమరచి అతని కవితాసృష్టిలో మనము సంచరింపగలము. ఆపిదప మడిగట్టుకొని శాంత్యనుశాసనికములను పారాయణము ముగించుకొని, తరువాత ఉబుసుపోకగా పాండవులకు స్వర్గారోహణమునందు తోడ్పడగలము. ఈరీతిగా తిక్కన వ్రాసిన పదిహేను పర్వములున్ను మూడు ఊపులలో చదువవలసిన గ్రంథము. చదువవలసినది కాదు; చదువజేసే గ్రంథము.

ఇందుకుకారణము నన్నయవలె, తిక్కన భారతమును ధర్మగ్రంథముగా కాక, కావ్యసృష్టిగా, కవితావేశముతో రచించడమే అని వేరే చెప్పనక్కరలేదు. అట్టి దృష్టికలవాడు గనుకనే దానినతడు ధర్మశాస్త్రముగా గాని, వేదాంతముగా గాని, నీతిశాస్త్రముగా గాని, లక్ష్య సంగ్రహముగా గాని, ఇతిహాసముగా గాని, పురాణ సముచ్చయముగా గాని, దిద్దలేదు. ఆయా విషయముల నాతడక్కడక్కడ చేర్చుకొంటే, కవిత్వదృష్టితో చేర్చుకొన్నాడు కాని, మరియొక దృష్టితో కాదు. భగవద్గీతాది భాగముల నాతడు సంగ్రహపరచడమున్ను, కొన్ని భాగములను వదలివేయడమున్ను కూడా ఇందుకోసమే గాని, ద్వేషకులనుండి ఆధ్యాత్మిక విషయములను దాచిపెట్టుటకు కాదు. అతడొక కవితాకన్యను సృష్టింప సంకల్పించినాడు. ఆకన్యక కుండవలసిన ఆకార సౌందర్యాది విషయముల నన్నిటిని మనస్సునందు రూపించుకొన్నాడు. అతని మనస్సులో ఏర్పడిన ఆ అనవద్య సౌందర్యాకారమునకు తగిన భావసంపదను ప్రకటింపగల అవ్యక్తశబ్దబ్రహ్మమునుండి, బాహ్యవ్యక్త రూపమును గ్రంథరూపముగా వెలువరచినాడు. ఈ రూపమునందు గల అంగసౌష్ఠవలావణ్యవిభ్రమములను అనుభవింపగల రసికులు ధన్యులు.

ఇట్టి కవితాసృష్టినిగురించి ఆలోచించునప్పుడు, దానిని మరియొకసృష్టితో పోల్చిచూడడము వ్యర్థము. ఈ పద్యమునకు మూలములో ఏమున్నది? ఇదిదక్షిణదేశపు ప్రతుల ననుసరించిన అనువాదమా, ఉత్తరదేశ ప్రతుల ననుసరించినదా? తిక్కన ఏ కాలపువాడు? ఎక్కడ జన్మించినాడు? ఎంతధనము సంపాదించినాడు? అతనికెంతమంది పిల్లలు?—ఇటువంటి చర్చలన్నీ నిరర్థకములు. చారిత్రకదృష్టితో చూచువారికి అవి ఆవశ్యకములు కావచ్చునుగాని, కవితావిమర్శకునికి వాటితో పని లేదు. విమర్శకుడు కళలోని అందమునకు కారణములు ఊహించుకొంటే చాలును.

తిక్కనకవితాసృష్టి

౧. శబ్దసామగ్రి

తిక్కనరూపము నిచ్చిన ఈ కవితాకన్యక జీవ ప్రతిమను నిర్మించిన సామగ్రిని (౧) శబ్దసామగ్రి (౨) ఛందస్సామగ్రి—అని రెండువిధములుగా ఏర్పరచుకో వచ్చును. నన్నయవాడిన ఆచ్ఛికపదముల సంఖ్య సుమారు ౧౨౦౦ ఉంటుంది. సంస్కృతపదములు ఇంతకు అయిదింతలు ఉంటవి. మూడు పర్వముల కథమాత్రము గనుక ఇంత కొంచెము శబ్దసామగ్రిని నన్నయ ఉపయోగించుకొన్నాడని మనమనుకోవచ్చును. ఇదిగాక ఆచ్ఛికపదములు తిరిగితిరిగి అనే అనేకపర్యాయములు ప్రయోగింపబడి ఉండడముచేతను, ఆతడువాడిన సంస్కృతపదము లొక్కొక్కటి సాధారణముగా ఒక్కటేసారియు, కొన్నిమాత్రము రెండుమూడుపార్లకంటె ఎక్కువ రాకపోవడము చేతను, ఆచ్ఛికశబ్దములకంటె సంస్కృతశబ్దములే ఎక్కువగా ఏర్పడినవి. కాని, తిక్కన భారతములో ఆచ్ఛికపదముల సంఖ్య నన్నయగ్రంథములోకంటె 15 పర్వముల గుటచే అయిదింత లెక్కువగా ఉండవలసి ఉండగా పదిహేనింతలైనా ఎక్కువగా ఉండడమున్ను, సంస్కృతపదముల సంఖ్య నన్నయ గ్రంథములోకంటె మూడింతలు మాత్రము ఎక్కువగా కనబడుతుంది. తిరిగితిరిగివచ్చినప్పుడెల్ల పదములను ప్రత్యేకముగా లెక్కిస్తే, నన్నయ గ్రంథములో తెనుగు సంస్కృతపదము లించుమించుగా సమానముగాను, తిక్కన గ్రంథములో తెనుగుపదములు సంస్కృతపదములకంటె సుమారు రెనిమిదిరెట్లు

ఎక్కువగను ఉన్నట్లు తెలుసుకోవచ్చును. ఇందువల్ల నన్నయకు సంస్కృతమార్గముమీద ఎక్కువ అభిమానమున్నిన్ని, తిక్కనకు దేశీమార్గ మెక్కువ ఇష్టమునిన్ని మనకు తెలియగలదు. నన్నయ తిక్కనలకు పదముల కూర్పులో కూడా ముఖ్యభేదమున్నది. నన్నయ సాధారణముగా సంస్కృతసమాసములను ఎక్కువగ వాడుతాడు. తిక్కన సంస్కృత శబ్దములను వాడినా సాధారణముగా వాటిని వ్యస్తముగానే వాడుతాడు. సమాసములను వాడవలసి వచ్చినప్పుడు రెండుమూడుపదములనుమాత్రమే సమసింపచేస్తాడు. నన్నయ సంస్కృతపదములను వాడినరీతి కొక్క ఉదాహరణము.

భువదురితానుబంధ కలి
కాలజకోపతమోపహారసంహతిన్
దన యూపయుప్రభావమున
దప్యగతోఽపి జగజ్జనాదరం
జనమగు రాజ్యసంతతిన
సంతతనిత్యాంత విభూతి నెంతయుం
దనరుఁ జనుశ్శ్రీ మన్మథుఁడు
ధర్మదయార్ద్రనిబద్ధ బుద్ధియై.

అతని దేశీమార్గమునకు అరుదుగా కనబడు ఉదాహరణములు:

నిండు మనంబు నవ్యనవ
నీతసమానము, పల్కు దారుణా
ఖండల శస్త్రతుల్యము జ
గన్నుత, విప్రులయందు నిక్కమీ
రెండును, రాజులందు విప
రీతము గావున విప్రుఁడోపు నో
పం డతిశాంతుఁడయ్యు నర
పాలుఁడు శాపముఁ గ్రమ్మరింపఁగన్.

నుతజల పూరితంబులగు
నూతులు నూటికంటె సూనృత
వ్రత యొక బావి మేలు మఱి
బావులు నూటికంటె నొక్క స
త్క్రతువది మేలు తత్క్రతుశ
తంబున కంటె సుతుండు మేలు త
త్సుత శతకంబుకంటె నొక
సూనృతవాక్యము మేలు సూడఁగన్.

తిక్కన సంస్కృత మార్గమును చూడండి:

మ. బకవిధ్వంసి జటాసురాంతకు
హిడింబ ప్రాణ హారిణు గీ
చక నిర్మూలన కేళిలోలు సమరో
త్సాహైక శీలప్రవ
ర్తకు నాగాయుత సామ్యకీర్తితబలో
దగ్రుం బ్రతివ్యూహదా
హకు భీముం గొనివచ్చు ధర్మజుఁడు బా
హాటోపముం జూపఁగన్.

ఈపద్యము వెనకే వచ్చినది. ఈమార్గమే తిక్కన కిష్టము లేదు. ఆతడు సంస్కృతము నుపయోగించినా, తెనుగుపదముల నుపయోగించినా “అలతి యలతిపుని యల గాఢార్థ సంఘటించిన విధంబు నమరగవలయు”నే కాని మఱియొకతీ రాతని నోటికి రాదు. అట్టి వాక్యమునుండి మనోహరగానము బయలుదేరి తీరవలెను.

ఉ. వచ్చినవాఁడు ఫల్గునుఁ; డ
వశ్యము గెల్తుమనంగ రాదు; రా
లచ్చికిఁ బెనంగిన బ
లంబులు రెండును గెల్వనేర్చునే
హెచ్చుగుఁ గుందగుం దొడరు
టెల్ల విధంబుల గోర్చునట్లుగా
నిచ్చఁదలంచి యొక్క మెయి
నిత్తఱిఁ బొందగుచేఁతయుం దగున్.

చ. ఇది యొక పెద్దగట్టి మొన
యీమొనముందట గోగణంబుతో
నదె యొక యల్పసైన్య; మట
యాతల వేఱొక కొంతసేన యు
ల్లదె యిటువంచి పెట్టఁజనె
నన్నిటిలోన నృపాభిమానదు

ర్మదబహుభాషియైన కరు
 ణాశైశవటం జనుమన్న వాఁడొకో:

ఈ మార్గము నన్నయకు సర్వసాధారణము గనుక చాలును. తిక్కనకు దీర్ఘసమాసములంటే ఇష్టము లేకపోలేదు. కాని, అవి పడవలసినచోట్లనే పడి తీగవలె సాగుతవి. చూడండి:

శా. సింగంబాఁకటితో గుహాంతరమునం
 దేడ్పాటుమై నుండి మా
తంగస్ఫూర్జిత యూథదర్శన సము
 ద్యత్క్రోధమై వచ్చునో
జంగాంతారనివాసఖిన్నమతి న
 స్మత్సేనపై పేరెడి న
చ్చెం గుంతీసుతమధ్యముండు సమర
 స్థేమాభిరామాకృతిన్.

శా. దుర్వారోద్యమబాహువిక్రమ రసా
 స్తోక ప్రతాపస్ఫుర
ద్గర్వాంధ ప్రతివీర నిర్మథన
 విద్యాపారగుల్ మత్సుతుల్
గీర్వాణాకృతులేవు రిప్పు వినుదో
 ర్లీలస్వ్యపం గిట్టి గం
ధర్వుల్ మానముఁ బ్రాణముం గొనట త
 థ్యంబిం బెమ్మెయిం గీచకా!

సంస్కృత సమాసఘటనమునందు నన్నయమార్గము వింతగా ఉంటుంది. "ప్రకటిత భూతసంతతి; సంప్రదికారాజిత సర్వలోకుడు; అనతరాత్రవుఁడు;" అని యీరీతిగా బహువ్రీహిసమాసముల కూర్పు, శతృశానచ్ ప్రత్యయములతో నారంభించిన సమాసములనువాడుట నన్నయ శిష్టము. ఇది తిక్కనకవితలో కానరాదు.

తిక్కన సంస్కృతశబ్దములను, తెనుగుపదములను పద్యములలో కూర్చుటయందు చూపిననేర్పే అతని కవితకు శోభ తెచ్చినది. ఒక్కొకచోట అతడు కేవల సంస్కృత శబ్దములనే విడివిడిగా ప్రయోగిస్తాడు: మధ్యమధ్య తెనుగుపదములతో టంకము వేస్తాడు:

ఉ. కూర్చుట మాన్ని రత్నముల
 సుం గనకంబున వందగున్ జనా
శ్చర్యితమైన భారతము
 పావకృపాపర తంత్రవృత్తి మైఁ
జెప్పిన దేవదేవువకుఁ
 శ్రీతిగ నిచ్చుట సర్వసిద్ధి నా
నేర్చినభంగిఁ జెప్పి పర
 నీయుడ నయ్యెద భక్తకోటికిన్.

కొన్నిచోట్ల తెనుగుపదములతో పద్యములు సాగించి మధ్యమధ్య సంస్కృతశబ్దములతో బిగువు తెస్తాడు.

ఇది అతని సర్వసాధారణ మార్గము:

ఉ. ఒప్పెదు మేను; పెంపుగల
 యుల్లము నాగరికంబుఁ జెందముం
జెప్పక చూప కీతని వి
 శేషముఁ దెల్పెడుఁ గొల్వు పెంతయున్
దెప్పర మేమి సేయుదుఁ గ
 డింది విచారము పుట్టె; నెట్టితం
డప్పరి సంచరించు నొకొ
 యన్యు లెఱుంగకయుండునట్లుగన్

చ. ఇది గడుముద్దరాలు; సను
 లేమి కఁ జేయఁ గనేర దెంతయున్
వ్వ్రను వొక కీడు పాటుగను
 మేకొవఁజాల; దురాత్మచిత్త; రొం
టిడికుడాని కోర్వ కొక
 టిం దనుదా సవరించు చొప్పెఱుం
గదు; తగ నొండులం గొలువఁ గా
 వెర వెమ్మెయిఁ గల్గునక్కటా!

కొన్నిచోట్ల సంస్కృతపదములను వరుసగా పేర్చి, కూర్చి దప్పన దేశ్యపదరచనకు దిగుతాడు. ఈ విధము పరమ మనోహరము:

చ. అకుటిలుఁ; డార్యసమ్మతుఁ; డ
 హంకృతిదూరుఁడు; నీతివిర్మలా
త్ముఁడు; జనవద్యశీలుఁడు; స
 ధర్ముఁడు; దాంతుఁడు; గొంతి ముద్దునే

యొకొఁడుస; మేఘ లేఁత; తన
యొల్ల ముమ్మెత్తిన; యిట్టి యీతి జె
ట్లాకొ యొదు నాశ్రియాంచు; విధి
యొాపదె యెవ్వరి నెట్లు సేయఁగన్.

ఇట్లు కూర్పుటవలన సంస్కృతపదముల అందమున్ను, తెనుగుపదముల ఇంపుసొంపులున్ను ప్రత్యేకముగా గోచరించి, రెండింటి మూర్తభేద ప్రకృతి ప్రదర్శనమువల్ల ఆనందావిర్భావ మెన్నియో మడుంగు లెక్కువగా పొంగిపొరలుతూ కలుగుతుంది.

ఈ రీతిగా తిక్కన పదములకూర్పు, తూగు పొందికలు, తీరు, అనేకవిధములుగా గమకము పొంది ఆ కవితాసౌందర్యమునకు తోడ్పడినవి. రెండేసి, మూడేసి, నాలుగేసి, అక్షరములు గల పదములు ఒకదానితో నొకటి అనేకవిధములుగా చేరి పదగమనము భరతశాస్త్రరీతి ననేకరీతులుగా పోషించినవి. ఈ పద్యముల నడకవిషయమై ముందుముందు తెలుపబోతున్నాను.

ఛందస్సామగ్రి

శబ్దసామగ్రినిగురించి ముచ్చటించినప్పుడు తిక్కన రచనలో ఆచ్ఛికపదము లెక్కువగానున్నవని చెప్పినాను. ఆచ్ఛికసంజ్ఞ తద్భవదేశ్యశబ్దములకు మనలాక్షణికు లుంచినది. కాని, దేశ్యశబ్దములు కూడ తద్భవములేఅనిన్ని, అవి ప్రాకృతభవములనిన్ని నామతము. ఈ విషయమై ఎట్టి సందేహమున్ను నాకులేదు. శబ్దరత్నాకరాదులలో దేశ్యములని ఉదాహరింపబడిన పదములలో చాలావరకు ప్రాకృతభవములే అని నేను దృఢముగా చెప్పగలను. మిగిలిన కొద్దిశబ్దములుకూడా ప్రాకృతభవములని కొలదికాలములో నిరూపింపగలనని నా ధైర్యము. నేను రచించిన "ద్రావిడ భాషాతత్త్వ" మను గ్రంథములో ఈ వాదమును నిరూపించినాను. మన లాక్షణికుల అభిప్రాయముకూడా అంతే కాని, ఆంధ్రముగాని, తక్కిన ద్రావిడభాషలుగాని, ప్రాకృతభాషావికారము లెట్లగునో వారెవ్వరున్ను నిరూపించలేదు. కొన్ని శబ్దములకు మాత్రము వారు ప్రాకృతమూలముల నిచ్చి తృప్తిపడినారు. నే నావిషయమును నా గ్రంథములో కొంచెము లోతుగా విమర్శించినాను. కాల్డ్వెల్ తన ద్రావిడభాషల పరస్పరసంబంధమునుగురించి వ్రాసిన గ్రంథములో ద్రావిడభాషలకు సంస్కృతముతో సంబంధములేదని వ్రాసినాడు. అవిమర్శకముగా మనవారున్ను, ఐరోపీయులున్ను ఆవాదము నంగీకరించి, అదియే సిద్ధాంతమని నమ్ముతున్నారు. మనదేశములో కాకపోయినా యూరోపులో నాపుస్తకము ఈవిషయమై కొంతసంచలనము కలుగజేసినట్లు కనబడుతుంది. సర్ జార్జి గ్రియర్సన్, స్టెన్ కానో, బ్లాక్ మొదలయిన యూరోపియనువిద్వాంసులు కొంతతలలూపినారు. ఇంకను పరిశోధన కావలెనని వారు వ్రాసినారు. నా గ్రంథమును జర్మను, ఫ్రెంచిభాషలలోనికి పరివర్తనము చేసుకొన్నారు. లండనులోని ప్రోబ్‌స్టేను కంపెనీవారు నూరుప్రతులనుకొని, పాశ్చాత్యవిద్వాంసుల కందజేస్తున్నారు. ఈ ప్రశంసలంతా ఎందుకంటే, ఆంధ్రభాష ఒక ప్రాకృతభాష అనిన్ని, దానిని తిరిగి సంస్కృతముతో అంటగట్టి ప్రాకృతమునకే ప్రాశస్త్యము కల్పించి దానిని సంస్కృతముకంటె మిన్నగాతీర్చి దిద్దుటకై తిక్కనవంటి మహాకవులు ప్రయత్నించినారనిన్ని చెప్పుటకే. ప్రాకృతముమీద అభిమానము ఈదేశములో చిరకాలమునుంచిన్ని ఉన్నది. సంస్కృతము పురుషభాష అనిన్ని, ప్రాకృతము స్త్రీభాష అనిన్ని కాంతాసమ్మితమైన కావ్యమునకు ప్రాకృతమేగాని సంస్కృతము అందము నివ్వదనిన్ని కొందరు ప్రాకృతకవు లన్నారు. ప్రాకృతకావ్య మమృతతుల్యమనిన్ని దానిని చదివి దాని అందమును గ్రహింపలేనివాడు రసికుడు కాడనిన్ని కొందరన్నారు. "ఉత్తివిసేసో కబ్బో భాసా జాహోఇ సాహోఉ" ("ఉక్తి విశేషం కావ్యం భాషాయాభవతి సా భవతు") అని ఒకరన్నారు. ఎట్లయితేనేమి సంస్కృతభాష సామాన్యజనుల కందరానిపండుకాగా ప్రాచీనప్రాకృతకావ్యములు బయలుదేరినవి. ఆప్రాకృత భాషలున్ను దురవగాహములు కాగా వాని వికారములయిన దేశభాషలలో కావ్యములు బయలుదేరినవి. కొందరు సంస్కృతభాషను మన్నింపనేలేదు. ఇట్టివారు తమిళులు. అయినా

వారిభాష ప్రాకృతభాష కాకతీరదు. కొందరు సంస్కృతమును మన్నిస్తూ దేశభాషలలోకూడా ప్రాశస్త్యమున్నదని గ్రహించి వాటిలో కావ్యరచనకు పూనినారు:

దేవతల భాష కావున తెనుగుకన్న
సంస్కృతమె మిన్నయని యెంద్రుఁ సరిరాు తెలిసె
రసికుఁడగువాఁడు తినదు జొరుపీగలోన
బెలసె నే యిడుకొనునొ జాజులనె యిడునొ.

అని ఒకకవి అన్నాడు. హరిహరమూర్తి తనతో భారతమును "తెనుగుబాస వినిర్మింపఁ దివురు టరయ, భవ్యపురుషార్థ తరుపక్వ ఫలముగాదె, దీని కడ నియ్యకొని వేడ్కనాని కృతిప,తిత్వ మర్థించి వచ్చితి దిక్కశర్మ" అని పలికినట్లు తిక్కన్న వ్రాసుకొన్నాడు.

తెనుగుభాష ఎట్లు ప్రాకృతజన్యమో తెనుగు ఛందస్సుకూడ ప్రాకృత జన్యమే. దేశియచ్ఛందస్సులన్నీ మాత్రాగణబద్ధము అని మనకు తెలుసును. అట్లే వైదిక ఛందస్సులన్నూ. తైత్తిరీయ ఐతరేయ ఆరణ్యకములలో ఛందః పురుష వర్ణన మున్నది. ప్రాకృతచ్ఛందస్సులు వైదికచ్ఛందస్సంప్రదాయములోనివి. సంస్కృతచ్ఛందస్సులు, వృత్తాదులు క్రొత్తగా ఏర్పడినవి. పూర్వ సంస్కృతకావ్యములలోకూడా మాత్రాగణబద్ధ శ్లోకములు కానవస్తవి. వీటినే ప్రాకృతకవులు ఎక్కువగా వాడుకొన్నారు. ఛందఃపురుషుని శీర్షకమే, ప్రాకృతములోని "సీసఅం"; మన సీసమున్నూ అదే. అతని స్కంధకమే ప్రాకృతములోని "ఖంధఅం"; మన కందమున్నూ అదే. సంస్కృతములో "హస్తవృత్తి" అనే పద్యములేదు కాని, ప్రాకృతములోని "అర్ధణిఅడి" అనేది మన ఆటవెలది అవుతుంది. ఇది ఛందఃపురుషుని హస్తవృత్తికావచ్చును. ప్రాకృతములోని "తేఅ గీదిఆ" మన తేటగీత. మన ద్విపద సంస్కృతనామముతోనే ఉన్నది. ఇది ప్రాకృతములో "దువఇ, దువది" అనే పేర్లతో ఉన్నది. మన అక్కరలు "అక్షర" వృత్తముల వికారములు. మన తరువోజ "త్రిపద్యా" శబ్దవికారమైనట్లు తోస్తుంది. ఈ రీతిగా ఆంధ్రకర్ణాటక ఛందస్సులన్నీ ప్రాకృతచ్ఛందోవికారములైనట్లు స్ఫురించకపోదు. ఆ ప్రాకృతచ్ఛందస్సులో ఛందఃపురుషుని ఆకారమునకు ముఖ్యములయిన శీర్షమున్నూ, స్కంధమున్నూ, హస్తవృత్తినిన్నీ, ద్విపదమున్నూ మనవారు ఎంచుకొని ఉపయోగించుకొన్నారు. కాని, ప్రాకృత మాత్రాగణచ్ఛందస్సులకున్నూ, ఆంధ్రదేశియచ్ఛందస్సులకున్నూ చిన్న చిన్న వ్యత్యాసములు లేకపోలేదు. అట్లే, ఆంధ్రచ్ఛందస్సులకున్నూ కర్ణాటకచ్ఛందస్సులకున్నూ స్వల్పభేదము లున్నవి. ఇట్టి భేదములవల్లనే ఈ రెండుభాషలకున్నూ ప్రత్యేకత్వమేర్పడినది. ఈవిగ్రహనిర్మాణములో శీర్షముకంటె, స్కంధము చాలా ఎక్కువ పరిమాణము కలిగి ఉండవలెను గదా. అందుచేత కందపద్యముల నెక్కువగాను, దానికి తగిన పరిమాణములతో తక్కిన అంగములనున్నూ నిర్మిస్తే చక్కని విగ్రహమేర్పడుతుంది. అట్లు చేయడమే శిల్పిచాతుర్యమును ప్రకటిస్తుంది. తక్కిన వృత్తములుకొలదిగా ఉంటే అందము. అన్నీ వృత్తములే అయి శరీరములేకుండా గాని, చిన్నదిగా గాని చేయడము కవిత్వశిల్పము కానేరదు. శిల్పి మనోహర విగ్రహమునుమాత్రము నిర్మించి తృప్తిపొందడు. ఆవిగ్రహమునకు తగిన పీఠముపై, గద్దెపై దానిని నిలుపుతాడు. గద్దెలేకుంటే విగ్రహమునకు గౌరవములేక, నేలపై పొర్లాడవలసి ఉంటుంది. అందుచేత క్రింద గద్దెనుంచి, దానిపై సుందరవిగ్రహమును ప్రతిష్ఠాపించి, దానిచేత మనోహర భావగానమును చేయించువాడే కవి. ఈఉద్దేశముతోనే చంపూకావ్యములు బయలుదేరినట్లు తోస్తుంది. గద్యమే కావ్యవిగ్రహమునకు గద్దె; గద్య శబ్దవికారమే 'గద్దియ, గద్దె' అయితే మన నిర్వచనము సరిపోతుంది. గద్దె అనగా ఉన్నతపీఠమని తెనుగులో అర్థమున్నదిగాని, సంస్కృతములో ఆ అర్థమున్నట్లు సంస్కృత నిఘంటువులు చెప్పవు. కాని, శబ్దరత్నాకరకారుడు గద్దెశబ్దము వైకృతమని చెప్పినాడు. ఎట్లు చెప్పినాడో తెలియదుగాని, ఆయన ఊహమాత్రము మన కిప్పట అనుకూలించినది. తిక్కన ఈశిల్పరహస్యమును తనభారతరచనయందు బాగుగా గుర్తించినట్లు తోస్తుంది–అతను రచించిన పదిహేనుపర్వములలోను గద్యపద్యముల మొత్తము ౧౫౬౬౫. వీటిలో వచనములు ౭౫౬౦, అనగా

మొత్తములో ౨౯% కందములు ౫౨౮౯, మొత్తములో ౩౩ ౧/౩%. తేటగీతములు ౧౫౬౬, సుమారు ౧౧%. ఆటవెలదులు ౧౦౧౧, ఇంచుమించు ౬%. సీసపద్యములు ౧౧౦౦, ఇంచుమించు ౭% తరువోజలు ౬, ఉత్సాహములు ౭. మొత్తము దేశీయచ్ఛందస్సులు ౧౩౫౪౦, అనగా మొత్తములో ౭౬.౪౨%. ఈ దేశ్యకావ్యశరీరమునకు అలంకారములుగా ఉత్పలమాలలు ౬౭౦, సుమారు ౩%, చంపకమాలలు ౯౫౩, సుమారు ౫%. శార్దూల విక్రీడితములు ౧౨౦, మత్తేభవిక్రీడితములు ౨౪౦. ఇవి విగ్రహమునకు హానికలుగకుండా కాపాడడానికి. వైవాలుగున్న కలిసి ౧౯౯౯. ఇక తిక్కన చిల్లర అలంకారములు, స్రగ్ధరలు ౯, మహాస్రగ్ధరలు ౧౫, తరలములు ౫; వసంతతిలకములు ౨, మత్తకోకిలములు ౮, ఇంద్రవజ్ర ౧, తోటకములు ౭, కవిరాజ విరాజితములు ౨, దోదకము ౧, మంజుభాషిణి ౧, ఉపజాతి ౧, తోదకము ౧, భుజంగప్రయాతములు ౨, మానినులు ౩, మణిమాల ౧, స్వాగతము ౧, వనమయూరము ౧, నర్కుటములు ౨, బంధురము ౧; ద్రుతవిలంబితము ౧, శుద్ధవిరాటి ౧, లయవిభాతులు ౨, ఉపేంద్రవజ్ర, స్రగ్విణి ౧, ప్రణవము ౧, జలధరములు ౨, రుక్మవతి ౧, మేదిని ౧, క్రౌంచపదము ౧, అంబురుహము ౧, ప్రహరణకలితము ౧, శిఖరిణి ౧, మణిగణనికరము ౧, లయగ్రాహులు ౪, మంగళమహాశ్రీ ౧, సరసిజము ౧, భాస్కరవిలసితము ౧, మందాక్రాంతము ౧, మొత్తము ౧౨౯. వీటిలో చాలామట్టుకు ఇంచుమించుగా అన్నీ స్త్రీపర్వములో ఉండడము విశేషము. ఇన్నిటిని స్త్రీపర్వములో ఎందుకు చేర్చినాడంటే స్త్రీపర్వము సరికి విగ్రహస్వరూపము స్పష్టముగా ఏర్పడినది గనుక అలంకరణమును కవిసాగించినాడని నాసమాధానము.

నిర్వచనోత్తర రామాయణమును తిక్కన ఈ దృష్టితో నిర్మించలేదు. దానిలో కావ్యవిగ్రహస్వరూపమే ఏర్పడలేదు. ఇందులో విగ్రహమునకు గద్దలేదు. మొత్తము ౧౨౩౩ పద్యములలో ౭౮౦ దేశీయచ్ఛందస్సులు; ౪౬౩ సంస్కృతచ్ఛందస్సులు. కందములు ౫౨౫, సీసములు ౬౫, ఆటవెలదులు ౭౮, తేటగీతములు ౭౩.

ఇట్లా శకవెుద్దుస్వరూప మేర్పడినది. ఈవిగ్రహము వికారమును కప్పిపుచ్చడమున, అలంకారములను ఎక్కువగా చేర్చినట్లు కనబడుతుంది. నన్నయ కవితాకన్య విగ్రహము ఛందోవిన్యాసమున సౌష్ఠవమైనదే గాని విగ్రహము చిన్నది. దానికితనము చాలా పెద్దది. అనగా నన్నయ వచనముతో చాలాభాగము కథను నడిపినదన్నమాట, అవచనములు కూడా చాలా పెద్దవి. తిక్కన వచనము లట్లుగాక ముద్దుగా, ముక్తసరిగా ఉంటవి. నన్నయ కందములు ౧,౬౫౫; వచనములు ౨౦౨౧: తే. గీ. ౨౭౬; ఆ. వె. ౨౯౦; సీసములు ౩౧౬; తరువోజలు ౧౩; మధ్యాక్కరలు ౩౦; మధురాక్కరలు ౩; ఉత్సాహలు ౫; మొత్తము దేశీయ చ్ఛందస్సులు ౪౪౪౪; సంస్కృత చ్ఛందస్సులు ఉత్పలమాలలు ౩౧౬; చంపకమాలలు ౩౬౬; శార్దూల విక్రీడితములు ౪౧; మత్తేభవిక్రీడితములు ౧౨౬; మాలినులు ౭; స్రగ్ధరలు ౩; మహాస్రగ్ధరలు ౪; కవిరాజ విరాజితములు ౨, మానినులు ౨; లయగ్రాహులు ౪; పద్మకము ౧; తరలములు ౩౩; తోటకము ౧; మత్తకోకిలలు ౨౪; పృథ్వి ౫; వనమయూరములు ౨; వసంతతిలకములు ౩; స్వాగతము ౧; ద్రుతవిలంబితము ౧; రథోద్ధతము ౧; అంబురుహము ౧; మణిభూషణము ౧; దండకము ౧; స్రగ్విణి ౧; మొత్తము ౯౫౬. మొత్తము నన్నయవ్రాసిన గద్యపద్యములు.

నన్నయ సీసములు నియమబద్ధము లని చెప్పినాను. అనియమమునుగురించి నామిత్రులు గిడుగు సీతాపతిగారు చక్కగా పరిశోధించినారు. నేను నన్నయ ఆటవెలదులన్ను తేటగీతములన్ను కూడా నియమబద్ధములని నిరూపించి ఉంటిని. అట్టినియమము లేవి తిక్కన గ్రంథములో లేవు. నన్నయ విగ్రహము తలగాని చేతులుగాని కాళ్లుగాని, ఆడించడమునకు వీలులేకుండా కట్టుబడి పోయినది తిక్కనకావ్యకన్య అట్టి బంధములకులోను గాలేదు. అందుచేతనే తిక్కన కవిత్వము జీవకళలతో ఒప్పుచున్నది.

"కందము చెప్పినవాడు కవి. పందిని పొడిచిన వాడు బంటు" అనుసామెతను వినియెరుగుదురు. ఈసా

మెంత తిక్కనవాడుక ననుసరించి వచ్చినది. కవిచౌడప్ప ఈవిషయమున తాను తిక్కనతో సమానుడనని అనుకొన్నాడు. కాని, తిక్కనకందముల కవిచౌడప్ప కందములు కావు. కవిచౌడప్పకందములు వెలితివాలకములు; తిక్కనకందములు తెనుగుభాష. కామసాకరి కూర్చిన అందములు. తిక్కనకందములకూర్పి ఆలోచించక పూర్వము ఈకంద పద్య చరిత్రమును కొంత తడవవలసియున్నది. సంస్కృతములో కందమను పేరు లేదు. దానిలోని ఆర్యాగీతి మనకందమువలె సరిపోతుంది. కాని సాధారణముగా సంస్కృతకవులు ఆర్యావృత్తమునే వాడినారు గాని, ఆర్యాగీతులను వాడలేదు. ప్రాకృతములో ఈ ఆర్యాగీతికి "ఖందఅం" స్కంధకమ్ అని పేరు. ప్రవరసేనుడు సేతుబంధమహాకావ్యమును ఈ స్కంధకములలో వ్రాసినాడు. ఈకావ్యములో కొలదిగా ఇతర వృత్తములు కూడా ఉన్నవి. కాని అతనికి ఈగంధమే ఇష్టమయినది.

కందపద్య లక్షణము:

చఉమత్తా అట్ఠగణా
పువ్వద్ధే ఉత్తరద్ధ హోంతి సమా అ
సో ఖంధఅ విఆణహు
పింగల పభణేఇ ముద్ధి బహుసంఖేఅ."

దీనికి ఛాయ:

చతుర్మాత్రా అష్టగణాః
పూర్వార్ధే ఉత్తరార్ధే భవంతి సమాః
తం స్కంధకం విజానీత
పింగలః ప్రభణతి ముగ్ధే బహుసంఖ్యేయమ్

స్కంధకమునకు మరియొకలక్షణము కూడా ఉన్నది.

స్కంధకమపి తత్కథితం
యత్ర చతుష్కల గణాష్టకే సార్ధం స్యాత్
తత్తుల్య మగ్రిమదలం
భవతి చతుఃషష్టిమాత్రికశరీరమిదమ్."

పై లక్షణము ప్రకారము కందములో రెండర్ధభాగము లుండునవనిన్ని, ఒకొక్క భాగములో నాలుగేసి మాత్రలుగల ఎనిమిదిగణము లుండునవనిన్ని తేలినది. ఆంధ్ర కర్ణాటక కందములో ఈ లక్షణము కొంత మార్పుగా చెప్పబడినది. మొదటి పాదములోను, మూడవ పాదములోను నాలుగేసి మాత్రల మూడుగణముల చొప్పున పండ్రెండుమాత్రలున్ను, రెండు నాలుగు పాదములలో నాలుగేసి మాత్రల అయిదుగణముల చొప్పున ఇరవై మాత్రలున్ను, మొత్తము ౬౪ మాత్రలున్న కందములో ఉండవలెనని కన్నడకందపద్యలక్షణము. బేసిని జగణముండకూడదను నియమము ఆంధ్ర కర్ణాటక లక్షణములోనున్నది. అట్లు బేసిని జగణముండుటల్ల "గండనిల్లద శీలవదసెగె గర్భమాద తెఱవోల్ కెడుగుం", "మగడు లేని శీలవదికి గర్భమయిన తెఱగునచెడు" నని నాగవర్మ చెప్పినాడు. ప్రాకృతస్కంధకములలో కూడా ఈ నియమమును పాటించినారుగాని, లాక్షణికులు ఆనియమమును నిర్ణయించలేదు. సంస్కృత ప్రాకృతములలో ఈవృత్తమందు ప్రాసనియమములేదు. కన్నడములోను, తెనుగులోనున్నది. తెనుగులో యతిస్థానములో అక్షరమైత్రి ఉండవలెనని కర్ణాటకములో కంటె ఎక్కువ విశేషమున్నది.

తిక్కన్న నియమములు మన్నించేవాడు కాడని మనవిచేసి ఉంటిని. నియమము లతని ననుసరింపవలసినవే కాని, అతడు నియమముల ననుసరించే వాడుకాడు. అంటే, అతని పద్యములలో స్వాతంత్ర్య మెక్కువ అనిన్ని, పద్యగమనమున్ను, భావవ్యక్తిన్ని మాత్రమే అతడనుసరించినాడనిన్ని నాఅభిప్రాయముగాని, అతని పద్యములలో గణనియమము కనబడదని నాఅభిప్రాయము కాదు. కాని, లాక్షణికులు ఏర్పరచినలక్షణము ప్రకారము అతని పద్యములను ఛేదింపకూడదని నాఉద్దేశము. అట్లు ఛేదిస్తే తిక్కన పద్యలక్షణముచెడును. అఛేదించిన భాగములు అర్థసంకితములుగా ఉండవు. ఒక కందపద్యమును లాక్షణికుల ప్రకారము ఛేదించిచూతాము:

క. భూరిభ| వత్కా| మ్యా|
క్షీరాం| బుధినా| దుకున్ను| చిత్తం| బునవిన్|
తారవ| హీఠముగ| మనిచితి|
వారము| నచ్చెర| వుగాదె| యఖిలాం| డపతీ.

ఈ రీతిగా ఖండింపడమునకు మనముల వాటు పడిపోయి నాము గనుక, మనకది వికారముగా కనబడదు. తిక్కన తన పద్యములను లాక్షణికులు ఖండింపడమునకు వ్రాయ లేదు. వాటిని చదివి ఆనందింపవలెనని వ్రాసినాడు. అందుచేత, వాటిని చదువవలసిన తీరెట్లు అని ఆలోచింపుకోవలెను. ఈ విషయమై చాల కాలమునుంచిన్ని ఆలోచిస్తున్నాను గాని ఒకత్రోవ దిక్కలేదు. తిక్కన పద్యముల గతిని అతిశీఘ్రముగా మార్చివేస్తాడు. అందుచేత లక్షణమున్నిటికిని ఒకటే అయినా, అర్థవంతముగా వానిని ఛేదించడానికి కూడా ఒకమార్గము దొరుకగలదని నావిశ్వాసము. పద్యము విరుపుల ననుసరించి ఈవిభాగము చేసుకోవచ్చును. విరుపు ఎక్కడ ఉంటే అక్కడ విరామమని అనవచ్చును గాని, రెండోపాదములో మూడోగణము తరువాత విరామము అని చెప్పకూడదు.

క......లాపిక, తనమున నిపుణుండనైయు తని మెప్పింతున్.

క......అని కడఁగు నిన సుతునకు, మ్మిత్రో ణుఁడు ద్రోణనందనుఁడుఁ గృపుఁడును శాంతివపుడు.

వీటిలో యతిస్థానమువద్ద విరామముంచుతే అర్థము చెడిపోతుంది గదా. అది విరామస్థానము కాదు. ఎక్కడ అర్థవంతముగుటకు మన విరామము కావలసి ఉంటుందో, అదియే విరామస్థానమను కొనడము భావ్యము గనుక, అర్థవద్విరామము ననుసరించి తిక్కన విరాటపర్వము మొదటి ఆశ్వాసములోని కందపద్యములు ఆలోచింతుదాము:

క. పరమశివనిరత సంయమి
వరమానసకమలహంసవ ర్తనచం ద
చ్ఛరణనఖ చంద్రికా వి
స్ఫురణా చిత్రప్రకార శోభాధుర్యవకుస్

ఈ పద్యము నంతటిని ఒక్క గుక్కలో విరామమక్కర లేకుండా చదువవలెను:

క. జలనిధి హిమశమయూఖకర
కలిత జననకేళి శాతుకవ్యక్తా వ్య
క్త లలిత సౌందర్యస్ఫుగ
దలఘుతమ శ్రీపనాథ! హరిహరనాథా!

దీనిని రెండు గుక్కలలో చదువవలెను. అనగా ఒక్కటే విరామము.

క. మనవంశంబును పృత్తం
బును పెంపును గావఁజాలు పుణ్యాపతివి! దు
ర్జనులగు తులువల తలఁపులు
గనుఁగొని! యేమఱక మెలఁగగావలయుఁ జుమీ.

దీనిని రెండు విరామములు పుచ్చుకొని చదువవచ్చును:

క. వనుఁ గుచ్చితంపుఁ బనులకుఁ
బనుపక రొంగిలికి లోనుపఱుపక తగుమ
న్ననతోడ నరయువారల
కనురాగముఁ జెఱుపడకు రస్మత్ప్రభులున్.

దీనిని మూడు విరామములతో చదువవచ్చును:

క. అనుటయు! దరహసితము మో
మునకుఁ దొడవుగాఁగఁ బలుకు ముద్దియ ! యేఁ గృ
ష్ణునిదేవి! సత్యభామకుఁ
బనిసేయుదుఁ దొల్లి! పిదపఁ బాంచాలికడన్.

దీనిని నాలుగు విరామములతో చదువవలెను.

క. తెలుగుల పొడియొక దపం! జె
య్యల దామెన యొక్కవలన ! నమరై యుండెన్
మొలవోపి! పెక్కుచుట్లం
బలు ప్రాఁతజుట్టి గోపభావం బలరన్.

దీనిని అయిదు విరామములతో చదువవలెను:

క. అని చెప్పిన విని! యుసుఁ బొ
మ్మని! కైకొని! ధర్మతనయుఁ! డంపఱమను! ని
ట్లనపాయత వర్తిల్లుదు
మని! తమ్ములతోడ నిశ్చయంబుగఁ బలికెన్.

దీనిని ఆరువిరామములతో చదువవలెను.

క. పెనుఁబొడవు! బలుపు! సొంప
మ్మును గలయది! దీన నెల్ల పురుషులకుఁ బ్రబో

జన మొక్కఁడు లేడు! నీకం
జన! జూడఁగ! వరయు! నెక్క ఘనుకట్టంగన్.

దీనిని ఏకు విరామములతో చదువవలెను.

ఈరీతిగా విరాటపర్వము మొదటి ఆశ్వాసము లోని ౧౨౨ కందపద్యములలోను ఒక ప్రక్కలో చదువ వలసినది ౧; రెండు ప్రక్కలలో చదువవలసినది ౧; మూడు ప్రక్కలలో చదువవలసినవి ౧౨; నాలుగు ప్రక్కలలో చదువవలసినవి ౭౩; అయిదు ప్రక్కలలో చదువవలసినవి ౮౫; ఆరు ప్రక్కలలో చదువవలసినవి ౯౧; ఏడు ప్రక్కలలో చదువవలసినవి ౧౩; ఎనిమిది ప్రక్కలలో చదువవలసినవి ౬ను ఉన్నవి. అయిదు ప్రక్కలలో చదువవలసిన కందములే తిక్కన గ్రంథములో తరుచుగా కానవస్తవి. ఇట్లే ఇతరపద్యముల విషయ ములోకూడా, అర్థవంతముగా విరామముల చేర్పరచు కొని తిక్కన పద్యములనుగాని, మరియొకరి పద్యములను గాని చదువ నేర్పుగొనవలెనుగాని లాక్షణికులమార్గము ప్రోక్కుట సమంజసముకాదు. ఈప్రక్కలలో కూడా, ఒక్కొక్క ప్రక్కలో ఎన్నెన్ని యక్షరములు సాధా రణముగా చేర్చినాడో ఆనే విషయమును బట్టికూడా పద్యములు ఏర్పాటు చేసుకోవచ్చును. లేదా, కంద పాదముల ఎత్తుబడిని పట్టి అయినా విభాగము చేయ వచ్చును. ఏయేగణములను పద్యముల మొదట చేర్చినా డని కూడా విమర్శించుకోవచ్చును. ఈరీతిగా తిక్కన తనకందపద్యములకు స్వేచ్ఛయైన గతి కల్పించి కందము నకు గౌరవము కల్పించినాడు. ఎన్నిరీతులుగా దానిని కదము త్రొక్కింపవచ్చునో అన్నివిధములు త్రొక్కించి నాడు.

ఇంతవరకును తిక్కన కవిత్వ సరణిలోని బాహ్య రూపమును మాత్రము కొంతవరకు పరిచ్ఛేదించి చూపి నాను. భావస్వరూపమును భేదించుటకు వీలులేదు. ఆలంకారికులు ఆపనికి ప్రయత్నపడినా విఫలమనోరథు లౌతారని నావమ్మకము. భావమువలన పుట్టే ఆనందము అనిర్వచనీయమైనది. అందులో తిక్కన భావప్రకటన మును నిరూపించుటకు ఇప్పటి అలంకారశాస్త్రము చాలదు. దానిని అనుభవించియే తీరవలెను. ఆవిషయమై మరిఒక వ్యాసములో ప్రసంగిస్తాను.

చందనము

ఉభయభాషాప్రవీణ మిన్నికంటి గురునాథశర్మ గారు

ద్రోదము శౌనాస్య మంగము పటిష్ఠమునై తగు దుష్టవంశముల్
బృందములై పరస్పరనివిష్టనిఘర్షణముద్భవాగ్ని చే
నెందు స్వవంశమున్ వెలుపనేల? వనంబునె కాల్చు మానవా
నందన చందనా! మలయనందన! వీరల పొందు మానుమా!

కొల్లగ నెల్లదిక్కులను గొల్లలుగొట్టెడు సీపరీమళా
భ్యల్లన మారఁ బిల్వ మలయోద్భవమా! చను దెంచినాఁడ నీ
యుల్లసికల్ గనుంగొనఁగ నేమిట నుండెను? దొట్టిలోపల
న్నల్లనిపాముగాక; యిఁక నన్నిడు నీకు శుభమ్ము పోయెదన్.

కాంతాస్వైరవిహారకేళి కుపయుక్తంబౌ తరుల్ తేండ్లకు
న్సంతోషంబును గూర్చు ప్రామఁకులు, ఫలౌన్నత్యంబుచేఁ దృప్తివి

భ్రాంతుల్ గొల్పెడి చెట్లు నీసమమె? భద్రశ్రీద్రుమంబా! భవా
త్యంతోష్ణంబును బాపనేర్తు స్వతనూత్యాగోపకారమ్ముచే.

కొమ్మలపై విహంగములు కోటరమందు భుజంగముల్ ప్లవం
గమ్ము లొగిన్ సిరన్ వికచక్రమ ఘుమంఘుమ గంధనవ్యపు
ష్పమ్ముల భృంగముల్ చెలఁగు చందనపాదపమా! గణింపశ
క్యమ్మెట మాకు నీతనువునం దెటలేవు వనీపకావళుల్?

మోటు తండ్రి; కొండపొలము కాఁపురము; ద్వి-జిహ్వాకులముతోడి చెలిమి; మొండి
కట్టెజాతి; యైనఁ గానిమ్ము చందన-మా! స్వసుగుణములనె యసముఁగంటి.

కంటికిఁగన వేఁడుగా నేమ్ము కులకాంత గడప దాటియుఁగూడఁ గదియరాదు
కడుపు చుమ్మలుచుట్టఁగా వందిరెడితల్లి కాటివఱకుఁగూడఁ గదియరాదు
గడియించుసర్వమ్ముఁ గైకొన్న సుతుఁడెల్ల కాలుదాఁకంగూడఁ గాంచఁబోఁడు
కడుమేళ్లుతనవల్ల గన్నవారు తిలోదకములొసంగుటకేని కానఁబడరు
ఔ నె! బ్రదికినన్నాళ్లు నిన్ సానఁబట్టి-నట్టిగృహమేధి తొఱఁగి కాయంబు చితిని
గాలుచుండఁ దోడుతికి యంగంబువాయు-చుండు నీవంటివారేరి చందనంబ?

పాపిష్ఠమనుజులు దురా-శాపరులయి స్వీయలాభసంపాదము క
తొయ్యో పాపము! నీరూపము-మాప మురియుచుండ్రు సిగ్గుమాలి మలారా!

"భళిరే! యెంతటి దైవభక్తిపరుఁ డీపాటీరుఁడం చన్న ని
స్తులకీర్తిం గననో? బలిష్ఠు నొక మొద్దున్ శ్రీజగన్నాథుకై
జలమార్గంబునఁ బంపుదంట; మఱి వేసంగిన్ నృహార్యర్చనా
దుల సింహాచలమందు నుండువఁట; యెందు న్నేమ్మెలె ప్రత్యాశయున్ ?

నీమూలంబున నాకృతిం బడసి నీనీడం బ్రవర్ధిల్లి నీ
యామోదంబును బొంది నీసముఖముం దావాసముం జేయు నీ
వేములులోనగు వన్యజాతితరువుల్ వే లోకముం జొచ్చి య
య్యో మేమేసుఁడీ చందనాఖ్యులమటం చున్నారయా! చందనా!

నీపేరుసెప్పికొని యె-న్నో పాట్లంబడుచు బ్రదుకుచున్న వగవఁగా
నీపేరునకె కళంకం- బాపాదింప నోరు, లెట్టులాఁగుదు సఖుఁడా!
ఘ్రాణతర్పణంబు గావింప లేనినీ-నామధారకులను నరులు నమ్మి
"పేరుగొప్ప" గాని యూరుదిబ్బయటంచుఁ-బలుకఁజొచ్చి రెంత భంగపాటు?

(అడవిపువ్వులు)

ఆంధ్రగ్రంథవిమర్శన ప్రకారలేశము

మహామహోపాధ్యాయ వేదము వేంకటరాయశాస్త్రిగారు, "కళాప్రపూర్ణ"

కామాన్ దుగ్ధే ఆవిర్భూత

సాహిత్య మీమాంసయే కావ్యవాఙ్మయ విమర్శ విద్యకు మూలాధారము.

మన దేశము దప్పు లేనందునను, పృథ్వి (ఇండియా) అతివిపుల మగుటయును, షట్పంచాశద్దేశముల నుండియును కావ్యవాఙ్మయ ముత్పత్తిల్లుచునే యుండుట చేతను, సంస్కృతవాఙ్మయవిషయములో మన పూర్వులు ప్రత్యేక కావ్యవిమర్శలు వ్రాయరైరి. మఱి యెల్ల కావ్యముల గుణదోషములను ఎఱుంగుటకు సాధనమయిన శాస్త్రమును రచించినారు. అదియే సాహిత్య మీమాంస. అదియే మనకు కావ్య ప్రకాశము, భావప్రకాశము, సరస్వతీ కంఠాభరణము, సాహిత్య చింతామణి, కావ్యానుశాసనము, కావ్యాలంకారము, కావ్యాదర్శము, రసార్ణవము, సాహిత్య రత్నాకరము, రసార్ణవసుధాకరము, ప్రతాపరుద్రీయము, సాహిత్య దర్పణము ఇత్యాదిగ్రంథ రూపమున లభించియున్నది.

ఆ మీమాంసలో గుణదోషస్వరూపదర్శనము గలదు.

పూర్వోక్త గ్రంథములయందెల్ల గుణపరిచ్ఛేద మొకటియు దోషపరిచ్ఛేద మొకటియు గలవు.

దోషములు రసదోషములు, పదదోషములు, వాక్యదోషములు, పదవాక్యదోషములు, అర్థదోషములు అని అయిదు తెఱంగులు.

ఔచిత్యము గుణములకు మూలము. అనౌచిత్యము దోషములకు మూలము. క్రమముగా:— నైషధాదులందలి మానుష నాయికా నాయక శృంగార వర్ణన; కుమార సంభవమునందలి పార్వతీ పరమేశ్వరశృంగార వర్ణన.

అశ్లీలతా గ్రామ్యతా ప్రభృతి దోషములు పెక్కులు అలంకార గ్రంథములందు నిరుక్తములు.

కవిసమయములు స్వభావ విరుద్ధములయ్యును అవిలంఘనీయములు.

ఆకాశము నల్లపు; పాపము నల్లుపు; యశఃకీర్తి హాసములు తెల్లుపు; క్రోధానురాగములు ఎఱుపు; నదీ సముద్రములందు తామరలు, కలువలు వర్ణింపబడును; జలాధారములందెల్ల హంసాది జలపక్షులు విహరించుచుండును; చకోరములు వెన్నెలం ద్రాగును; మేఘాగమమున హంసలు మానససరోవరమునకు తరలిపోవును; పూఁబోఁడుల పాదతాడనముచే నశోకమును, నోటి సుర నుమియుటచేఁ బొగడయును పూచును; విరహ తాపముచేత యౌవనవంతుల యొడలి హారములును, హృదయమును వ్రస్సిపోవును; మదనునికి ధనుర్బాణములు పువ్వులు, అల్లెత్రాడు తుమ్మెదలబారు, ఇతని బాణమునకును స్త్రీకటాక్షమునకును యువజనుల హృదయము చీలిపోవును; పగలు తామర, రాత్రి కలువయును వికసిల్లును; శుక్ల పక్షమందున వెన్నెల కాయును; ఉఱుమునకు నెమళ్లాడును; అశోకమున కాయలు లేవు; వసంతమున జాతిపుష్ప ముండదు; గంధపుఁ జెట్లయందు పూవులుం గాయలు లేవు; ఇంకను ఇట్టివి పెక్కువిధ బంధములవలన తెలియంగఁ దగును.

కాళిదాసును ఖూనీచేయించిన శ్లోక కవిసమయ మెఱుఁగనిదైనందుననే భోజునికి పట్టుపడినది:—

"రాజన్ త్వన్ముఖాంభోజే దృష్ట మిందీవరద్వయమ్, కుసుమే కుసుమోత్పత్తిః శ్రూయతే న చ దృశ్యతే."

వర్ణ్యము నేపదములతో నుద్దేశింపఁ దగునో, వేనితో నుద్దేశింపఁ దగదో కవిసమయము బోధించుచున్నది.

సీ. మదిరాక్షి చెవులతో మిన్నది లెక్కలవరాదు
  ముద్దియా కనులు తమ్ము లనరాదు
శుకవాణి బుగ్గలు ముకురంబు లనరాదు
  చెలిపండ్లు మల్లెమొగ్గలనరాదు
గజయానచంట్లు బంగరుగిండు లనరాదు
  పతిబొడ్డు సుడి ని మెచ్చదనరాదు
సరసిజాననముక్కు సైకతం బవరాదు
  హరిమధ్యకాళ్లి సుళ్లనఁగరాదు
గీ. క్రమతివినికి వీనులు కన్నుదోయి
చెక్కులను బలుపరుసయు నిక్కఁ జన్ను
గవయుఁ బొక్కిలి పిఱుఁదు చొక్కంపుటడుగు
లనుచు మును వాడి రవియ చేకొనఁగవలయు.

ఈ కాలమందు కువిమర్శకులు తండోప తండము. వీరి కారణమున సుకవులు గ్రంథరచన మానుకొనుటయుం గలదు. కొందఱు కువిమర్శకులు సమకాలికకవియొక్క ధీరతను సహింపరు. ప్రాచీనకవుల యాత్మశ్లాఘను మెచ్చుకొందురు. నక్కవినయమునకు హర్షింతురు. కవి దొట్టివాఁడయిన నేమి విమర్శనీయవాఙ్మయము అతనిగ్రంథమేగాని యాతఁడే కాఁడు.

ఉ. అంకకుఁ దార్చునే రసిక
  సంగలభారతి ప్రౌఢసీతి, వా,
కింకిరి వాంధ్రి ద్రావిడియుఁ
  గేలును దైవియుఁ గూడి రవ్వనిక్,
జంకు కళంకు లేని కవి
  చంద్రుఁడు తోపెల్ల కోవిదేంద్రుఁ డా
వేంకటరాయశాస్త్రి కృతి
  బెంగలిమూక కెఱుంగ శక్యమే?

ఆ. కవితఁ జెప్పి యుభయకవిమిత్రు మెప్పింప
నరిది బ్రహ్మకైన నతఁడు మెచ్చఁ
బకఁగ దశకుమారచరితంబుఁ జెప్పిన
ప్రౌఢ నన్నె చేసె పొగడ నేల.

మన్దః కవియశః ప్రార్థీ గమిష్యామ్యుపహాస్యతామ్;
ప్రాంశులభ్యే ఫలే లోభా దుద్బాహు రివ వామనః.

ఇందు తొలి యుదాహరణమున సూత్రధారుఁడు ప్రరోచనార్థము కవి నగ్గించుచున్నాఁడు. ఇది సంప్రదాయమాత్ర నిర్వాహమనియు, దీనిచే కవియొక్క సౌజన్య దౌర్జన్యాదవ్యవసాయములం దూహికక్కఱవని యీ కువిమర్శకు లెఱుంగవలయును. రసార్ణవసుధాకరము(III—94, 95, 96) తృతీయ విలాసమును బరికీలించిన ఈ విషయము స్పష్టపడును.

"కవయస్తు ప్రబంధార స్తే భవేయు శ్చతుర్విధా,
ఉదాత్త ఉద్ధతః ప్రౌఢో వినీత ఇతి భేదతః.
అంతర్గూఢాభిమానోక్తి రుదాత్త ఇతిగీయతే."

యథామాలవికాగ్నిమిత్రే:—

  పురాణమిత్యేవ నసాధుసర్వం
తథాపికావ్యం నవమిత్యవద్యమ్
  సంతః పరీక్ష్యాన్యతరద్భజంతే
మూఢః పరప్రత్యయనేయబుద్ధిః

"పరాపవాదా త్స్వోత్కర్ష వాదీ తూద్ధత ఉచ్యతే."

యథామాలతీ మాధవే:—

యేనామ కేచిదిహ
నః ప్రథయంత్యవజ్ఞాం
జానంతి తే కిమపితాన్ప్రతినైష యత్నః;
ఉత్పత్స్యతేఽస్తి మమకోఽపి సమానధర్మా
కాలోహ్యయం నిరవధి ర్విపులాచపృథ్వీ.

"యుక్త్యానిజోత్కర్ష వాదీ ప్రౌఢ ఇత్యపదిశ్యతే"

యథామమ ఇవ:

నేదానీ స్తనదీపికా కిము తమ స్సంఘాతమున్మూలయేత్,
జ్యోత్స్నా కిం నచకోరపారణకృతే తత్కాలసందోహినీ,
బాలః కిం కమలాకరా న్దినమణి ర్నోల్లాసయే ద్దక్షసా
తత్సంప్రత్యపి మాదృశా అపి వచః స్యాదేవ సత్ప్రీతయే."

"వినీతో వినయోత్కర్షాత్ స్వాపకర్ష ప్రకాశకః."

యథా రామానన్దే:—

గుణో న కశ్చి న్మమ వాఙ్నిబంధే
లక్ష్యేత యత్నేన గవేషితోఽపి;

తథా ప్యముం రామకథా ప్రబంధం
సన్తో ఒనురాగేణ సమాద్రియన్తే.

వార్తాప్రతికలందలి విమర్శలు

కొందఱు వార్తాపత్రికాధిపతులు విద్వాంసుల గ్రంథములపై ఎవరో కువిమర్శ వ్రాసి పంపినను నిజ పత్త్రికలో ముద్రింతురు. తాము స్వయము గుణ దోషము లెఱుంగని యపండితులై యిట్లుచేయుటచేత భాషాదేవతకు తామొనర్చుచున్న చేటును వారెఱుంగరు. వారి లోఁగుట్టేమనఁగా అప్రముక్కుడి విమర్శ నందుకొని గాసింబడి యాసెత్తి ఆ విద్వాంసులు ఆత్మగౌరవముం గాచికొనుటకై వ్రాసెడి వైదుష్య ధురీణుల వాదప్రతివాద ఖండనమండన ఖండన మండన వ్యాసములతో తమ పత్రికలు నిండి జనరంజకములై 'చందా'లం బెంచుంగాక యని.

అట్లే ఒకానొక పత్రికాపతి, 'శవనాసికా ఇతోయుంచీవభాతి' అని వాదమునకు పిలుచుటగా మదీయ ప్రతాపరుద్రీయనాటకమందలి కవి వాక్యమును "అంకెట నిద్రితుండు రాజు ప్రవేశించుచున్నాడు" అనుదాని నిట్లాక్షేపించు వ్యాసమును ప్రకటించుకొన్నాడు:—"నిద్రితుఁడెట్లు ప్రవేశించును? ప్రవేశించుటకు మెలఁకువ వలయును. నిద్రలో గమన మెక్కడిది! ఈ ప్రకారము మేము చిరకాలము ప్రశ్నలు వేయుచుండెదము, దీనికిని భావివానికిని శాస్త్రిలవా రుత్తర మీఁ గలిగినయెడల నీయవలసినది." అని. దీనికి నేను భయపడి యుత్తర మీయ లేదు. పత్రికాధిపతికి మదీయ వ్యాసములు లేక పోయినవి. ఇట్టి యవిద్వత్సంపాదితము లగు పత్రిక లంతరించుటయు, సాధు విమర్శలం బ్రకటించు విద్వత్సంపాద్యమాన పత్రికలు చిరాయువు లగుటయు సహజమేగదా.

కొందఱు కవులు నిజగ్రంథములు బహుళములై వానియందు దోషములు మెండయి దూషకులు దండిలైనప్పుడు తామే పత్రికలు నడపుచుండు వారగుదురేని వానియందు, లేనిచో శ్రోత్రిగా వైరినిబర్హణార్థము పత్రికలం బెట్టికొని వానియందేని పూర్వోక్త దూషకులను గసితీఱ తిట్టుదురు. ఎట్లన—ఇంచుక యుదాహరణము:—"అశోకవనికం బెకలించిన యాంజనేయా, నా గ్రంథమును విమర్శించిన యల్లయాశాస్త్రి గానిని సమూలముగా పెకలించి వైపుము." ఇది విమర్శకు నుత్తరము.

కవి కావించిన భాషాచిత్రవధ కాయాసపడి విమర్శకుఁడు విమర్శలోఁ జూపు కటుత్వమును తొలఁగఁ బెట్టి పఠితలు విమర్శయొక్క పటుత్వాపటుత్వములనే పరికించికొనుట మేలు.

దొంగలకును, నరహంతలకును అధికరణకుండు వోలె కాకవికి సాధువిమర్శకుఁడు దోషోద్ఘాటకుఁడును శాసితయు నగును. దొంగను "శ్రీయుతులైన యో దొంగయ్యగారూ, తమరు ఇట్టి చౌర్యమును కావింప వలసినవారు కారు, మహానుభావులరు. మఱి తమరు ౮ సంవత్సరములు కారామందిరంబున వసకంబు గావించి రాజకీయమైన విందారగించుచు మమ్ముఁ గృతార్థులం గావింపుఁడు." అని యధికరణకుఁడు వేడుకొనుట లేదు. అట్లే సాధువిమర్శకుఁడును కాకవిని వేడుకొనవలసిన పని లేదు.

గ్రంథకర్తలు అచ్చునుండి తమగ్రంథము వెలువడిన వెంటనే మెచ్చువాక్యములకై పలువురకుం బ్రతులం బంపుదురు. గ్రంథమును పంపిన గౌరవమునకు లోఁబడి యా పలువురలో పెక్కుఁడు ఈ కర్తను ఏతదీయగ్రంథమును స్తుతించుచు బదులు వ్రాయుదురు. వీరిలో నెవ్వఁడేని గ్రంథమందలి దోషములను బయటఁ బెట్టినా, అంత నాయిరువురకును గజకచ్ఛపయుద్ధము. వీరికై శ్రీమన్నారాయణుఁడు చేయి చేసికొనఁడు గావున నీ యుద్ధము తీఱదు. మఱి ఉదయించు నప్పుడు పూర్ణచంద్రుడు "రాత్రి శైలూషికీ, వరుస నాటకీక పట్టమై విటలమై వక్త్రంబునై" దోఁచి లోకమెల్ల వెన్నెల వెదచల్లునట్లు వాదప్రతివాద వాఙ్మయోదయము, జాబులై, పుస్తకములై, పత్రికలై దేశమంతెల్ల తొమ్మిదవ యుట్టంపుఁ బారాయణముగా పర్వుచుండును.

ఇప్పటి మన బుద్ధిమంతులు తాము పూర్వాంధ్ర సారస్వతమున నలవరించికొన్న పాటి వైదుష్యమును ఆంధ్ర సారస్వతమున నలవరించుకొని యుండినచో దేశమునం దసాధువిమర్శలు, అసాధు ప్రతివాదములును దగ్గును. సాధువిమర్శలే హెచ్చును.

సాధువాఙ్మయసంరక్షణార్థ మొక విద్వత్సంఘము అపేక్షణీయమై యున్నది. అందులకై నేను రెండు మూఁడు మాటలు యత్నించి నెలవేలక మానితిని.

అదిలేమిచే

" దేవునాన మున్ను దేశాన కొక్కఁడు
కవియుఁగలఁడొ లేఁడొ కలియుగమున
ఇపుడు వీథివీథి నింటింట నూరూరఁ
గవులు గలరు జగతిఁ గలివృతోఁడ."

అని పెద్దలు చెప్పినను కవిగానివాఁ డేనియు నుండుంగాని విమర్శకుడుగానివాఁ డుండఁడు. ప్రతివిద్యార్థియు విమర్శకుఁడే [తప్పులు పుస్తకములు వ్రాసి పండితులచేత దిద్దించుకొనియో, దిద్దింపకయో ముద్రించుకొని దారి రొక్కఁగి పాఠశాలలలో పఠనీయములుగఁ బెట్టించికొని జీవించువాఁడునువిమర్శకుఁడే.] పండితప్రణీతగ్రంథములకును, వానికిని అరుణాపటబలీవర్ద న్యాయము. వీనికి అర్థముగాని దెల్ల కఠినము; మృదుమధురము గాదు; సంస్కృతపదము కంటిపోటు; శ్రోత్రపదము ప్రాణగోష్ఠము.

" శ్రీ సాధుండు ధరాధరం
బుడుప నాజించెట్టుడుం
దాన వీరానీకంబులరక్షితాధ్వ
మున డాయం దూయ నెవ్వాఁడు క
న్గొనా లేనియ పట్టాకో తిత
ఉవాకోఁవాఁగ కీర్త్యర్థి యా
భాసం జేనపజార్జి లోకపతి
సర్వశ్రీయుతుఁడై జీయుతఁడై."

విద్యాధికారి—అయ్యా, యీ వేంకటరాయ శాస్త్రిని కవనమెవరు పింగటించమన్నారయ్యా—తితవే మిటండీ తితవు! ఇటువంటి శబ్ద ముంటుందండీ భాషలో! దీని కర్థంకూడా వుంటుందండీ! నేనెప్పుడు రెండుగ నండీ యీలాంటి శబ్దాన్ని!

శాస్త్రి—అయ్యా, తితవుమనఁగా జల్లెడ. 'చాలనీ తితవుః పుమాన్' అని యమరుఁడు.

విద్యా—నాందీపద్యంలో జల్లెడవర్ణనేమిటండీ శివకేశవస్తుతి యుండవలయుగాని. అయినా గానీ మన తెలుగుకీ సంస్కృతంతోటి సంబంధం వదలాలండీ, అప్పటికే గాని మనభాష బాగుపడదు.

శాస్త్రి—వదలాలంటారు, మళ్లీ మీరే సంస్కృతశబ్దాలు ప్రయోగిస్తారు. సంస్కృతమేమిటి? సంబంధమేమిటి?

విద్యా—అది భాషపేరు, ప్రాపరునేము. ఇది వాడుకమాట.

శాస్త్రి—ప్రాపరునేము ఇంగ్లీషుభాషాదేమిటి? కానీ సంస్కృతమనడానికి వేల్పుబాస యనవచ్చునే! సంబంధానికి తగులాటమనవచ్చునే! భాషకు బాస అనవచ్చునే! అప్పటికి మీ తెలుగు బాగా కీసటబాసటు అవుతుంది. పోనీ మీరన్నట్లు సంస్కృతమాటలు వాడడం వాడుకే గనుక మీలాగే ఇతరులనుకూడా వాడనిస్తురూ.

విద్యా—శాస్త్రుర్లవారూ, మీతో వాదంచెయ్యలేమండీ. మీకు నమస్కారము. ఈ బల్లారి సరసవినోదినీసభవారిచాత ఈ శాస్త్రిగారి పద్యాల నాటకాలని గుఱించి ప్రహసనమాడిస్తామండీ. నాటకమంటే పాటలమయంగా వుండాలి.

ఇట్టి విద్యాధికారి విమర్శకులం గూర్చియే పూర్వులు:

" విపులహృదయాభియోగే
ఖిద్యతి కావ్యే జనో నమూర్ఖే స్వః
నిర్దతి కణ్ఠ్యక మేవ
ప్రాయ శ్శుష్కస్తనీ నారీ."

"పనిఁజెడినారికేళ ఫల
పాకమునం జవిగొన్న ధిట్టహా,

ష్టని కవితానుసంధములు
పోనరిపోవులు కొంద అయ్యెలో,
నని కొనియాడనేర
రది యట్టిద లేజపరాలు చెక్కఁగేఁ
టివ పసగల్పు బాలకుఁడు
డెందమునం గలగంగ సేర్పునే.

ఇందుల మూలము—

"మదుక్తిశ్చేదన్తర్మదయతి సుధీభూయ సుధియః
కిమస్యా నామ స్యాదరసపురుషానాదరభరైః;
యథా యూనస్తద్వత్ పరమరమణీయాపి రమణీ,
కుమారాణామన్తఃకరణహరణం నైవ కురుతే."

ఇందు తోడిదే ఇంకొకటి:

"గ్రన్థగ్రన్థిరిహ క్వచిత్
క్వచిదపి న్యాసి ప్రయత్నాన్మయా;
ప్రాజ్ఞమ్మన్యమనా హఠేన పఠితీ
మాస్మిన్ ఖలః ఖేలతు;
శ్రద్ధారాద్ధగురుశ్లథీకృత దృఢ
గ్రన్థిః సమాసాదయ
త్వేతత్కావ్యరసోర్మిమజ్జనసుఖం
వ్యాసజ్జనం సజ్జనః.

"ఇతర పాపఫలాని యథేచ్ఛయా
వితర తాని సహే చతురానన;
అరసికేషు కవిత్వనివేదనం
శిరసి మాలిఖ మాలిఖ మాలిఖ."

ఇందులకు తెలుఁగు మదీయము—

"ఇతరపాపఫలము లిచ్చవచ్చిన యట్లు
వ్రాయవయ్య నోసట వనజభవుఁడ!
అరసికాళి మ్రోల రసకావ్యము చెప్ప
వ్రాయవలదు వలదు వలదు వలదు."

అని హెచ్చరించినారు.

ఇప్పటి గ్రంథనము లిరుదెఱంగులు—ఎ. తర్జుమాలు, బి. స్వతంత్రములు.

తర్జుమాలయందు (1) మూలార్థము తెలియక రసమును పాడుచేయుటయు, (2) లక్షణము తెలియమిచే భాషను పాడుగావించుటయు నత్కూటకోటికములు. ఇవి పద్యకావ్యములుగాని, నాటకములుగాని, ఇతరములుగాని పూర్వోక్తదోషములతో నిండియుండినచో వీనిని విమర్శించువారి కిందుం బొగడుట కేమి మిగిలియుండును? ఇట్టి గ్రంథములను విమర్శించువారిని 'దోషములనే చూపిరి; గుణములను చూపరైరి' అని నిందించుట న్యాయ్యము గాదు.

మూలమునకు మెఱుఁగువెట్టిన శృంగారనైషధ కవిని పొగడని రసికులెవ్వరు?—

మ. రణకండూభరదుస్సహాంబయిన
యారాజేంద్రదేవేంద్రు ద
క్షిణబాహాగ్రమునం జనించిన మహా
కీర్తిప్రవాహంబు కా
రణసంక్రాంతగుణానుషంగమున
నొప్పెన్ దిఙ్మత్తవా
రణగండస్థలకుంభకూలములపై
రాయుం దివారాత్రముల్.

ఇందులకు మూలము:

"యశో యదస్యాజని సంయుగేషు
కండూలభావం భజతా భుజేన;
హితోద్గుణాదేవ దిగాపగాళీ
కూలంకషత్వ్యాపనం తదీయమ్."

దిక్కులు ఆపగలయిన వీని వానిం జెప్పిన కూలములయినవో తెల్పమి యిటు సొంపుగాదని శ్రీనాథుఁడు కీర్తిని ప్రవాహముం గావించి దానికి దిగ్గజగండస్థలకుంభములను కూలములం జేసినాఁడు.

ఉ. ఇప్పటి నీతలంపు తెఱఁ
గిట్టిద యింక నటమీఁద నెప్పుడే
చొప్పున నుండునో నిజము
సుద్దిరమెఱుంగముగాని యయ్యమ్మలీ
చెప్పెడి కేమి బాలికల
చిత్తము లంబుతరంగలోలముల్
తప్పునొ తాఁకునో కుసుమ
ధన్వని యేటులు దైవికంబునన్."

ఇందుల మూలము—

"త్వచ్చేతసః స్థైర్యవిపర్యయంతు
సంభావ్య భావ్యస్మిత మజ్ఞ ఏవ
లక్ష్మీర్హి బాలా హృది లోలతీతే
దరాపరాధేషురపి స్మర స్వాత్."

"బాలికలచిత్తము లంబుతిరంగలోలములే" అను నుపమ దీనిపై ఆతురలకులు చేయుము.

మ. ఇది వీక్షింపు చకోరశాబకనిభా
క్షీ, దీర్ఘికాహంసి యి
ద్ధదకాంతిః ప్రతిబింబితుఁగా
గగన మధ్యోపస్థితుఁ జంద్రునిఁ
మది దర్శించి నిజాధివాసముఁ
డనుచుఁ వాత్సల్య మేపారఁగాఁ
జనుదోప్పం బరిచుంబనం బొ
నరచెఁ జంమాప్రుటాగ్రంబునన్.

ఇందుల మూలము:

"ప శ్యోర్థప్స సౌధస్థితి సోమ్యత్యే
త్వశ్చోలికలాన్యంబుని బింబ మిద్దోః,
చిరం నిమజ్జ్యాహ సతః ప్రియాస్య
భ్రమేణ యచ్చుంబతి రాజహంసీ."

"గగనమధ్యోపస్థితుఁ" అను విశేషణము దీనికి జీవాతువు.

అధునికులలో ఇట్టి పరకువేధి యొవనికిఁ గలదు! చెత్తను బంగారమను టెట్లు!

మఱి స్వతంత్రగ్రంథములన్ననో

1. ఔచిత్యబాహ్యత, 2. భాషాసంహారము అను నీ రెండు దోషములతో నిండియున్నచో నవి పూర్వోక్తములైన ముక్కుడి తర్జుమాలతోఁ గూడ పరీక్షలకుం బెట్టుటకు యూనివర్సిటీ వారికిని, తిట్టుచుం బాఠము చెప్పుటకు మునిషీలకును, ఏడ్చుచుం జదువుటకు విద్యార్థులకును, 'చోరాయ గడ్డిలాభాయ' అని దబ్బుగడించు కొనుటకు కవికిని బొట్టి బుక్కులుగా పనికివచ్చునే గాని భాషానాశకములుగాక యెట్లు తప్పును? విమర్శకులకును రసజ్ఞులకును నెట్లు గ్రాహ్యములగును? నాదన సోముని హరివంశము పనికిరాదట! అది బూతట! అందు స్త్రీ ప్రస్తావమున్నదట! కాకవికృతి పనికివచ్చునట! ఏలయన వాఁడు మనవాఁడట! కటకట!

యూనివర్సిటీవారు పరీక్షలకు పాఠముంచుట గ్రంథప్రాశస్త్యమూలకమని తలంపఁగూడదు. తద్విక్రయకారణమని మాత్రము తలంపనగు.

ఒకానొక పాతు గ్రంథమును యూనివర్సిటీ వారు పరీక్షకుం బెట్టిరి. దానిం బెట్టుదురని పండితు లెవ్వరును తలంపలేదు. పెట్టినందుల కాశ్చర్యపడిరి. గ్రంథకర్త అందలి యవంతిదోషములను లోకు లుద్ఘోషింపఁగా విన్నవాఁడై పరీక్షకై విద్యార్థులు చదువందొడంగు నాలోన ఆతోలంతటి ముద్రణమును యూనివర్సిటీవారు నిషేధించిన దానిని నాశనముచేసి పండితులచే కొన్ని వందల తప్పులు సవరింపించికొని శోధించిన కొన్ని వందలతప్పులతో ద్వితీయముద్రణమును ప్రకటించి విద్యార్థులకు విక్రయించును. అందులకు యూనివర్సిటీవారు తెలియనవారు టను ఎఱిఁగియున్నారము.

స్వతంత్రగ్రంథములం దెక్కుంట లక్షణమును, ఔచిత్యమును సర్వమంగళంబులు. ఒకానొక స్వతంత్ర నాటకమున రంగమట! ఆ రంగమంతయు దర్శించినను అందు చేతులు, వృషములుం దిరుగుచున్న పాత్రము లెవరో తెలియదు.

ఇట్టి కవనములుం గలవు: 'పడతీ విన నటి పలికిన పలకులు, విడచుము దానిని బిలచిన బలకడు.'

ఇంతకన్న వీధినాటకము ఈ విషయమున మేలు. అందు 'వందార్ వందావర్ వేదవిద్యాశేర్ వందార్ వందానరే' అని, 'చంద్రమార్కులరుగు దెంచెను, అను రేంద్రసభకు చండామార్కులరుగు దెంచెను.' అని ఆయా పాత్రమే తన పేరు చెప్పుకొనుచుం బ్రవేశించుట లేని కలదు.

ఇది సంస్కృతము రాక భరతనూత్ర మెఱుంగక, నాట్యశాస్త్రము తెలియక,

"నానూచితస్య పాత్రస్య ప్రవేశో నిర్గమో౽పి వా."

అన్న నియమమును వినియుండక, ఆంధ్రగీర్వాణ విద్యలయందు సున్నయు విసర్గయునై, కతిపయహూణాక్షరదుష్పరిచయముచే ఆకాశబాణములవలె సాహసించి రెుగసినవారు గావించినది, నేలవిడిచినసాము.

ఒకానొక స్వతంత్రనాటకమున మంత్రిరాజును "ఓీ నరనాథ, యీావవటనోర్వర" అని రెుాదార్చుచున్నాఁడు.

ఇంకొకదాన (అది కూడ బరీక్షకుంపఁబడినదానిలెమ్మఁడే) కథానాయికయయిన యమ్మాయి తండ్రిగారి మంత్రిని 'మామర' అనియు 'ఏలరా సుమతీ' అనియు పల్కరించుచున్నది. ఇందుకై నాయన హర్షించి దానికి మంచి వరుని వెదకుచున్నాఁడు. రాజును దాసీ "విక్రమవర్మమహాప్రభూ" అని పేరుపెట్టి సంబోధించుచున్నది. అందుకై ఆరాజు ఆదాసికి ముండనకశాఘాతాది సత్కారములం గావింపక కేవలము హర్షించినాఁడు. నాయిక (మహారాజపుత్రి) నాయకుని (ఒకానొక మహారాజ కుమారుని)గూర్చి 'వాఁడు', 'వానిని' అనియే పలుకును. ఇంతకన్న విజయసేనుఁడో ఎవఁడో వాని పేరే పెట్టి 'ఆ విజయసేనిగాఁడు, ఆవిజయసేనిగానిని' అన్న మెఱుఁగని నాభావము. ఒకానొక మహారాజపట్టమహిషి దాసిని 'భర్తగారు వచ్చినారా' అని యడిగెను. ఇంతకన్న 'మా-లేక మదరాసు మర్యాదప్రకారము వవ-మగఁడుగారు వచ్చినారా'అన్న మేలని నాతాత్పర్యము. "మగఁడుగాఁడు" అన్నను మేలే. గాఁడుచేత ననురాగాతిశయము రూఢికెక్కును. గాఁడుపట్టిరెుక దానాటకముల కెక్కుట.

నాయిక చెలులు స్వయంవరసమాగత మహారాజకుమారుల నుద్దేశించి "వీఁడో, వాఁడో, ఎవఁడో నీకు భర్తయగునులే" అని నాయికతోఁ బల్కుట. ఇది యీ క్రిందిపాటకుఁ దివిసిపోకయున్నది.—

అవల్ వందా వందాండీ
పోనా పోవాండీ. అవల్.
అవల్ పోనా నమకేండీ
వందా వందాండీ.

కట్టుమిల్లే మెత్తయిల్లే
కాలిపుడిక్క-తాళియిల్లే
అవల్ వందా......

ఇంతకన్నను శృంగారము వలయునేని "నితంబముల్ పెద్దది యోాట" అను ప్రయోగమం దున్నది. ఇందలి 'పెద్ద' శబ్దమును ఆగ్రంథమునం గల శృంగారరసమును పిడఁచెట్టి యూసారమునం జేసిన గడ్డలుగాఁ జెప్పవచ్చును. దీనిని ఆధునిక రసికులు 'సులభశైలి' యందురు. ఈశృంగారమును సైకము మించవలయునన్న ఇందలి 'నితంబములను' త్రోసివైచి ఆలసాని పెద్దవాదులకు సమితము కైవసముగాని 'పిఱ్ఱలు' పెట్టుటయే సాధనము. అప్పటికి శృంగారము పరమావధిం బొందును. దానిని గూఢమించవలయునేని 'ముడ్డి' యనవలెను. అప్పటికి శృంగారము పరమావధిం దాటి చక్రవాళపర్వతమును దుప్పికొని వెలికి వెళ్లిపోవును. అప్పకవి 'సరసిజానన ముడ్డి సైకతం బనరాదు' అన్నాఁడే గాని 'పెద్దది యనరాదు' అనలేదు గదా! ఈ పెద్దనితంబములు పరీక్షలకిడంబడినవే.

పెట్టవేదాంతులని కొందఱు గలరు. వారు విమర్శకులం గొందఱను లక్షణవిరోధమాత్ర విమర్శకులని నిందింతురు. లక్షణ మనఁగా ఛందోవ్యాకరణములు మాత్రమని యూవేదాంతుల యభిప్రాయము. వాస్తవ మట్లు గాదు. విమర్శనీయ విషయమెల్ల లక్షణగ్రస్తమే. అదిఁగాక! ఈ ఛందోవ్యాకరణ విరోధమాత్ర విమర్శంబును అత్యావశ్యకమే. వ్యవహారోపదేశమేని, మూలానుసరణమేని, కవనసౌభాగ్యమేని లేక అనఁగా నుపాదేయమేమియు లేక కర్ణకఠోరములయిన ముక్కుడిగ్రంథములలో శబ్దమాత్రమేని సాధువుగా నుండవలదా? కావ్యేందిరకు శబ్దార్థములు దేహముగదా?

"తనువగు శబ్దార్థంబులు
ధ్వనిజీవ మలంక్రియా వితానము సొమ్ముల్
తనరు గుణంబులు గుణములు
ఘనవృత్తులు వృత్తు లౌర కావ్యేందిరకున్."

నరసభూపాలీయము.

దేహము నాశమయిన దేహి యెట్లుండును?

ఔచిత్య పరీక్షలో నీక్రింది విషయముల నవధరింపవలయును.

౧. ఒకానొక రుక్మిణీ పరిణయ నాటకమున రుక్మిణికిని చేటికలకును విశ్వామిత్రాహల్యావాదము — అతితీవ్రమ్ము.

౨. ఇంకొక రుక్మిణీపరిణయ నాటకములో బ్రాహ్మణుఁడు రుక్మిణీ సందేశమును శ్రీకృష్ణులవారి కందిచ్చును. శ్రీకృష్ణుఁడు, ఇప్పటి యింగ్లీషు స్టూడెంటువలె కన్నెను చూడక విద్యాధిశేషములు సంభాషించి కనుంగొనక వివాహమాడనని చెప్పి ఆమెను కలసికొనుటకై కుండినపురమునకు బ్రాహ్మణునితో వచ్చి యొకానొకయింట వేచియుండుట. బ్రాహ్మణుఁడు కృష్ణాగమనమును నివేదించుటకును; ప్రయనవనమున సమాగమము కల్పించుటకును ఉద్యుక్తుఁడై రుక్మిణికడకుం బోవును; బ్రాహ్మణుఁడటు తరలఁగానే బ్రాహ్మణి (అనఁగా నాతనియిల్లాలు) కామక్రీడకై శ్రీకృష్ణులవారిని పైకొనుట.

ఇది భాగవతకథపై యింప్రూవుమెంట్లట.

3. రంగమందు చావుంజూపుట. పైగా నృపుని సోఫాపైని పరుండఁబెట్టి, తద్భార్యను సోఫాకొల్లకుం గూర్చుండఁగట్టి శోకవరాళిం బాడించుట. దీనిపేరు 'ప్యాథా'సట.

(4) హిందూప్రభువు, చక్రవర్తి, క్షత్త్రియపుంగవుఁడు, సదాశివ, కృష్ణదేవరాయనియల్లుఁడు, తురకదాని నుంచుకొని దానిగర్భమున జనించిన నొక తురక కొమరుని ద్రోహముచేత రణనిహతుఁడగుట. అంతటితో దక్షిణహిందూస్థానమున హిందూరాజ్య మంతరించుట. ఆతని యాతురకసంబంధమునకు పెద్దలెల్ల తలవంచుకొనుట. అందులఘుమైన క్షత్త్రియరాజ్యనాశమునకు చాతుర్వర్ణ్యమెల్ల దుఃఖించుట. దీని పేరు 'ట్రాజెడీ'యట

(5) మఱియొక నేఁటికాలపు స్వతంత్రనాటకమున సుభద్రాదేవిని దుర్యోధనునికి ఉంపుడుగత్తెగా నిత్తమా, మాఱు మనువు పెండ్లాముగా నిత్తమా, అని యామె యన్నలకు పెనురగడ జరిగినది, కాని తుద కామె రాక్షసవివాహమునం దన్నుం గొనిపోయిన యర్జునునికే చిన్నన్నమాట ప్రకారము వదలంబడినది. ఔచిత్య లోపము లేకుండుటకై యామె 'వాడవదినెగా'రనియుఁ జెప్పఁబడినది.

ఆధునికులలోఁ బలువురు (1) ఛందశ్శత్రువులు గాను (వీరి మతమును నేను మఱియొక యుపన్యాసమున విమర్శించెద) (2) సమాసశత్రువులుగాను, 'మాహిష్మంతీ శరచ్చంద్రచంద్రికాధవళం దధి' అను కాళిదాసప్రోక్తార్థ శ్లోకమునకు సమాసమున్నను అక్షరలక్షలు వచ్చినవి. ...సమాసమును విడఁదీసిన ఆగేదపెరుఁగు గడ్డ విడిగి చిద్రుపలై విడిపోయిన పాలపెరుఁగై పనికిరాకపోయి యాలక్షలంగోలుపోయి కక్షలం దెచ్చికొనును. (3) అలంకారశత్రువులుగాను, 'కైతకశిఖాలీలాయితామ్మన్న యుపమకే భవభూతికవనముకన్న కాళిదాసకవనము భ్రాంతికర్ణావతంస కహ్లారకలికా మధూళీమాధుర్యముచేత సుకృత్యుప్తమై శ్రోతలలో ప్రొద్దుపూచినది. అట్లే 'జంబూఫలాని పక్వాని పతన్తి విమలే జలే, తాని మత్స్యా న ఖాదన్తి జాలగోళకశంకయా' అను శ్లోకమువ కడపటి సాలంకారపాదమునకు మాత్రమే యక్షరలక్షలువచ్చినవి. (4) లక్షణశత్రువులుగాను నడికట్టుకొను. ఇందులో మహాజన ప్రార్థన నంగీకరించి యానివర్సిటీ వారును దొరతనమువారును వ్యాకరణశత్రువులను నివారించినారు. కాని వారి కపజయము జయతుల్యమే యయినది. ఎట్లన వారి ప్రభావముచేత పాఠశాలలయందు వ్యాకరణ ప్రవచనము మాన్పఁబడినది.

శబ్దశత్రుత్వమెల్ల నశక్తత్వము గాని మఱియొకటి గాదు.

శ్రీనాథుఁడు శృంగారనైషధములో తెనుఁగించిన యాంధ్రీకరణకవనప్రకారము నిట్లు వక్కాణించినాఁడు. "ఆ శేషనృపీడి వ్యాపయుంగడుంబుగా, శబ్దంబనుసరించియు, వళిప్రాసంబు గుడించియు, భావం బుపలక్షించియు, రసంబు పోషించియు, నలంకారంబు భూషించియు, ఔచిత్యం బాదరించియు, ననౌచిత్యంబు పరిహరించియు మాతృకానుసారంబుగఁ జెప్పఁబడిన యీ శృంగారనైషధకావ్యంబు...విలసిల్లు నాచంద్రతారకంబు"

మఱియు "మృదుమధురచిత్ర విస్తర కవితా విలాస వాగీశ్వరులగు కవీశ్వరులును.........పరివేష్టిం పం గొలువుండె" అని నైషధకృతినాయకుని వర్ణించి నైషధకావ్యము మృదుమధురకవనమని నిజాభిప్రాయముం దెలిపినాఁడు. దానినే యిప్పటి కొందఱు కొందఱు ఇనుపగుగ్గిళ్ళనియు, శిలావర్షమనియు వ్రాయుచున్నారు. నాఁటికిని నేఁటికిని కవిత యింతటి తీసికట్టయినది.

మఱియు నీకాలమున దోషములు-గుణములుగాను, గుణములు దోషములుగాను ఎన్నఁబడుచున్నవి.

గ్రంథచౌర్యము=బహుగ్రంథపాండిత్యము

అజ్ఞానము=వినయము

పేలపము=లలితము

దుర్వాదము=జయభేరి

అనౌచిత్యము=ప్రతిభ

తప్పుడుప్రయోగములు=భాషాభివృద్ధి

శృంగారము=బూతు

అత్యంత మనోహరములయిన గ్రంథములు కొన్ని ముద్రణవిశరణాంధ్రీకరణములచే పాడగుట కొకటెన్నియుదాహరణము లొసంగి యీయుపన్యాసము ముపసంహరించెద.

పాండురంగ మాహాత్మ్యము 1-167.

క. స్మరశశితటిదజపవమా
వరవిధుభాసలిలమయ్యనంతాకృష్టా
సురమృత్యుజ్వలనఁ జెలఁగు
సురవేశ్యలు గొలిచిరంత సుబ్రహ్మణ్యున్.

ఇందులకు టీక:

'స్మర.......జ్వలన్=మన్మథుఁడు చంద్రుఁడు మెఱుపురొక్క ప్రకృతినాయువు సూర్యుఁడు అమృతము జలము సప్తమహర్షులు భూమిశివుఁడు వీరిరొక్క ప్రకాశముచేత, చెలఁగు=అతిశయించునట్టి.'

ఈక్రింది కాదంబరీ వాక్యముం గన్నం బహ్వర్థసాధుపాఠములు తెల్లమగును.

యథావిబుధసద్మ న్యప్సరసోం వాసకన్యకాస్సన్తి. తాసాం చతుర్దశకులాని. ఏకం భగవతః కమలయోనే ర్మనసః. అన్యద్వేదేభ్య స్సంభూతమ్; అన్యదగ్నే రుద్భూతమ్ అన్యత్పవనాత్ప్రసూతమ్. అన్యదమృతా న్మథ్యమానా దుత్థితమ్. అన్యజ్జలాజ్జాతమ్. అన్యదర్క కిరణేభ్యో నిర్గతమ్ అన్యత్సోమరశ్మిభ్యో నిపతితమ్. అన్యద్భూమే రుద్భూతమ్. అన్యత్సౌదామినీభ్యః ప్రవృత్తమ్. అన్యన్మృత్యునా నిర్మితమ్. అపరం మకరకేతునా సముత్పాదితమ్. అన్యత్తు దక్షస్య ప్రజాపతే రతిప్రభూతానాం కన్యకానాం మధ్యే ద్వేసుతే మునిరరిష్టాచ బభూవతుః, తాభ్యాం గంధర్వ్యసహకులద్వయం జాతమ్. ఏవమేతా న్యేకత్ర చతుర్దశకులాని.

కాదంబరి. పూ. భా. ౨౩-౪ పు. బొంబాయి ము.

గీ. తప్పుగల్గిన చోటనే యొప్పుగల్గు
నరసి కావలి కవితల యనుగుణములు
సరసఁ గవితావళోత్తములనరణిఁజూఁడు
సమృతిధారా ప్రవాహంబు లదరుఁగాదె. -౧. ౧౪

క. శ్రీద్యుతి సువర్ణరేఖా
విద్యోతిత సదవనికవ. విద్యదనీక
ప్రద్యోతన సుతనుకృత
వేద్యారామానతేంద్ర వేదాద్రీశా! -౫. ౧

ఇందులి టీక:

ప్రద్యోతన=సూర్యుఁడా-విద్యాంసుల యొరయిక చేత త్వష్టచేత సానపెట్టఁబడిన సూర్యునివలెఁ బ్రకాశించువాఁడా!

గీ. అవమూరువు యూథంబుఁ ద్రోచిపఱచె
వింట నమ్మేర్చి బోయ వెన్వెంటఁ దఱుమ
లోల జిహ్వాకరాళ విశాలముఖత
నోలిఁ ఖేలెందు మృగశాబమో యనంగ.

బోయ రాహువు; వానిచేతి యలుగుతోడి మండలీకృత చాపము రాహువురొక్క లోల జిహ్వాకరాళ విశాలముఖము; వమూరువు ఇందు మృగము యూథము ఇందుఁడు. మోవిగాని నోటిగాదు.

అముక్తమాల్యద, ౨-౪

క. నీయుప్పుకొను విన్నకపో
వోయి మునిప్రవర విన్న మెప్పింతును భూ
నాయక సభ నిండుల కై
నీయత్నము వలన దవల జేసు వ్వాఁడన్.

మెప్పింతుననిన యతిభంగము. ఒప్పింతుననవలయు. సిద్ధసమాస మేని భూనాయకసభయన ఆఁవలయు.

ఉ. సగరు నలుం బురూరవుఁ
ద్రిశంకుసుతున్ బురుకుత్సుఁ గార్తవీ
ర్యు గయుఁ బృథున్ భగీరథు
సుహోత్రు శిబిన్ భరతున్ దిలీపునిన్
భృగుకులు యౌవనాశ్వు శశి
బిందు ననంగుని నంబరీషుఁ బూ
రుఁ గురుని రంతి రాఘవు మరు
త్తుని గాలము కోలుపుచ్చదే.

ఇందుల టీక:

“షోడశమహారాజులను ౧. గయుని, ౨. పృథుని ౩, భగీరథుని, ౪. సుహోత్రుని, ౫. శిబిని, ౬ భరతుని, ౭. దిలీపుని, ౮. పరశురాముని, ౯. ౧౦. శశిబిందుని యౌవనాశ్వుని (అనఁగా మాంధాతను) ౧౧. అనంగునిన్, ౧౨. అంబరీషుని, ౧౩. పూరుని, ౧౪. కురుమహారాజును, ౧౫. రంతిదేవుని, ౧౬. రామునిన్, ౧౭. మరుత్తుని. వీరలను” అని పంచపాండవుల లెక్కకు విపరీతముగా నున్నది. పూరుగురుని అనునది సమాసము. యయాతినని యర్థము.

“గయాంబరీషౌ శశిబిందవనంగౌ
పృథుర్మరుత్తో భరతస్సుహోత్రః
రామాదిలీపౌ నృగరంతిదేవౌ
యయాతిమాంధాత్రు భగీరథాశ్చ.”

వీరు షోడశమహారాజులు.

“హరిశ్చంద్రో నలో రాజా
పురుకుత్సః పురూరవాః
సగరః కార్తవీర్య
శ్చ షడేతే చక్రవర్తినః.”

వీరు షట్చక్రవర్తులు.

మ. పవిధారాపతనంబు నైకొనని
యప్పౌలస్త్యుపై సప్తధా
తువులం దూఱఁ బరిక్షేపంబునకు
మిక్కిలించె నానాప్రసా
లవిభేదం బొనరించి నిల్వక వెసం
జన్నట్టి యమ్మన్మగు
జ్జవనాస్త్రం బోపగు న్నిరుల్
రఘుసలప్యావిరమావల్లభా. ౪-౨౬.

ఇందు మూఁడవపాదమున లజయతి. ‘ఖరీంజన్న’ అని పఠింపవలయును.

చ. రయమున వృష్టి కై యొదిఁగి
రచ్చలపై విధియించు రుగ్రతన్
హయపతిమీఁద దంతిపతి
నాతనిపై నృపతిన్ గజాదిని
గ్ణయముల మొత్తులాడుదురు
మజ్జ్వలయించుక విప్పు వచ్చు వెం
గయి మఱి పాలిపోగుదు స
మస్తదిశాగతులైన యన్యులన్.-౪. ౧౩౧

ఇందు మూఁడవ పాదమున ర్ణమయతి. ప్రమల్లని పఠింపఁదగు.

శా. వీణీకాబవిలోలనేత్రి కనుఁగొం
టే వీరు విద్యాధరుల్
మాణిక్యోజ్జ్వలరత్నకుండలులు వ
న్మార్గైకచారుల్ లస
స్త్స్వణాపాణులు చంద్రికామలశిరో
వేష్టుల్ త్రిపుండ్రాంకితుల్
వాణీయ స్తనతారహారులు శివ
ధ్యానైకనిష్ఠాపరుల్.

—పారిజాతాపహరణము

ఈ ముద్రణమున ‘శిరోవేష్టుల్’ అను పుల్లింగము చేసిన శిరోవేష్టనుచేతను (అనఁగా తలపాగాచేతను) సూచితులైన పురుషులకు చతుర్థపాదమున స్తనములు చెప్పంబడుట యాశ్చర్యము. ‘వాణీయుస్త్సర’ అని పఠింప

వలయు. 'కరముదొడ్డ'యని యర్థమగును. ఇది నాకా వించిన సవరణ. ఇందులనైతిహ్యముగా. ఇప్పటికి రమారమి ౩౬ సంవత్సరములకుమున్న ఈ పద్యముగల పారిజాతాపహరణ భాగము యఫ్. ఏ. పరీక్షకు పఠనీయముగా నుండినది. ప్రవచనక్రమమున నీపద్యము రాఁగా, మదరాసు క్రిస్టియన్ కాలేజిలోని యాంధ్రప్రధానపండితులు శ్రీమాన్ గిళ్ళింత శేషప్పెరుమాళ్లయ్యగారును, పూర్వము వారు నార్మల్ స్కూలులో నాంధ్రోపాధ్యాయులుగానుండి యేతత్వ్యత్తాంతకాలమున ప్రెసిడెన్సీ కాలేజిలో నాంధ్రప్రధానోపాధ్యాయులుగా నుండిన శ్రీవదలవాడ సీతారామశాస్త్రులవారును, దీనికర్థము సమ్యగ్యోజించి చెప్పెదమని విడిచివైచిరి. ఆకాలములో నేను కార్యవశమున మదరాసులోనుంటిని. అప్పుడు నాయొద్ద క్రిస్టియన్ కాలేజి యఫ్. ఏ. విద్యార్థి నాబాల్యమిత్రము శ్రీయుత ద్రోణంరాజు వేంకటకృష్ణారావుగారు నిత్యము మాయింట నీపుస్తకమును చదువుచుండిరి. ఆపాఠసమయమున నొకనాఁడు మద్గురువర్యులు సీతారామశాస్త్రులవారు నాయున్న వీథికి కార్యాంతరమున వచ్చి నాకును తమ దివ్యసాన్నిధ్యము ననుగ్రహించి, "గ్రంథమేమి? ప్రకృతమేమి?" అని ప్రశ్నించిరి. ఇప్పుడే 'ఏణీశాబకము' అర్థము చెప్పితినని విన్నవించితిని. ఎట్లు చెప్పితివనిరి. స్తనములు తిరస్కృత్యయములుగా మార్చితినంటిని. సవిస్తరముగాఁ జెప్పుమని యానతిచ్చిరి. ఇట్లువాక్రుచ్చితిని. "ఇటఁ బద్యమున విద్యాధరుల శౌరహారములు చెప్పఁబడినవి. మేఘోద్భవమౌక్తికములు కుక్కుటాండప్రమాణములనియు, అవి నేలంబడకముందే అంతరాళముననే విద్యాధరులు హరింతురనియు రత్నపరీక్షా గ్రంథమందు చెప్పఁబడియున్నది. అణీయస్ అన కడుం జిన్న. నాణీయస్ అనిన కడుం దొడ్డ. వాణీయస్తర అన్న కడుంగడుం దొడ్డ. కుక్కుటాండప్రమాణములగుటచే నట్టి వర్ణన విశేషాభాయకము; విద్యాధరు లగుటచే సముచితము. న అణీయస్ అనిభేదమున్నందున ధాన్యశబ్దములోని 'యతో' యతిసరిపడును" అని. అతంట వారు ఇయస్ తరప్రత్యయములు సమార్థకములు. ఇవి యొకదానిపై నొకటి రాఁగను నా యని యాక్షేపించిరి. "శ్రేష్ఠతమాయకర్మణే ఆప్యాయధ్వమ్" అని శ్రుతి నుదాహరించితిని. అది వైదికప్రయోగము, లోకమున నెట్లు పనికివచ్చునని రి. లోకమునం గూడవని నిషేధము లేదని చెప్పుకొంటిని. ఇట్టి ప్రయోగాంతరము భాషలో చూపఁగలవా అనిరి. ఈపద్యము నుదాహరించితిని:—   ఆముక్తమాల్యద ౪౫-౫

ప్రశ్వేణి:—

"అస్థితాహీంద్ర శయ్యా ఒపీయ స్తర
ప్రస్థితాంఘ్రి శ్రితగాత చేతోభువా
కస్థల ప్రస్ఫురత్కౌకళియకీర్తి మా
రస్థలీ వృత్తమస్తిల్లి వాల్లీసకా."

అంతట వారు "అంగీకరించితిని, సంతోషించితిని. ఈపద్యమునకు నేను అర్థము చెప్పక విడిచితిని. నేఁడు చెప్పెదము" అని సెలవిచ్చిరి. అంతట నేను ప్రాంజలినై కృతార్థతం దెలుపుకొంటిని. నాఁటినుండియు అప్పుడప్పుడు ప్రసంగవశంబున ఎఱుఁగఁగలవారితో నేను నాకడమసవరణలతో దీనినిం బ్రస్తావించుచు గలను. పిమ్మట నేను పారిజాతాపహరణమును ఈసవరణతో ముద్రించితిని. ఇతరుల తదనంతరముద్రణలకును ఈసవరణ యెక్కినదని తలంచెద.

జక్కనవిక్రమార్కచరిత్ర—శరదృతువర్ణన-౩ ఆ.

ఉ. పారిజాతయుగళ విభ్రమము
        లందలఁ జెందఁగఁ దద్విలాసముల్
    తారలఁ జేరఁ బుష్పితక
        దంబ విజృంభణ సప్తపర్ణవా
    రారుచిర ప్రసూనభజ
        నం బొనరించి శరత్సమాగమం
    బౌరయ నంబుదాగమ మ
        హోమహిమోన్నతి నాక్రమించినన్.

ఉ. బాలలు లీలతోఁ బసుపు
        బంతులనాడఁ దనర్చి పంకిలై
    ప్రాలిన రాజవంబులకు
        నచ్చు కుంకుమంబులఁ జేరనీక పోఁ

దోలి రవంబుతోఁ జెలువఁ
దోఁటల నీడలనుండి పాసి రు
క్మ్మలికపోవభావ రమ
ణీమకరాంకుని సాహసాంకునిన్. ర–3౯.

రవము విని వీరున్నారని రొంటింగి చిలుకలు తొలఁగిపోవునని భావము.

దండయాత్ర

మ. దివిజస్త్రీకుచ కుంభసంకుమముతో
దివ్యాంగనా పేటికా
వపఃరూప్యాగ రజంబుతో వనురకాం
తాదేవాహోంద్ర పం
కవిశాలోన్నతితో సుధీనిటల భా
గన్యస్త కస్తూరితో
వపనీరేణువు సాటిరైా పరఁగ
నాశాకాశ సీమంబులన్. ర–౧౭.

పీటికార్థ మేగదా పేటికలో నుంచుట; నులియు పేటికలో నంచుటకన్న బరిణలో నుంచుకొనుట స్వాభావికము. వస్త్రములను పేటికలో నుంచుకొందురు. కావున పీటికా అనవలయు. ప్రక్రమము దివిజస్త్రీ సంబంధి వస్తువులైయుండ నదుము సుధీసంబంధి వస్తువుఁ జెప్పుట ప్రక్రమభంగము గాదా. పైగా సుధీమౌళులకు కస్తూరీ తిలక మేమి? ప్రభువులకైనం దగుఁగాక. కావున సురీ అనవలయు.

సురతాంతసౌందర్యవర్ణన

సీ. తొంగలి కెప్పుల కుదలఁ గైవ్రాలిన
కొసరుఁ జూపులయందు మిసిమిదోఁపఁ
దారహారముల వర్తనఁ గళాపించిన
కుచకుంభములు మీఁదఁ గొంతనిక్కఁ
గుంతలంబుల ప్రస్ఖలింతలు వడలిన
కొమ్మావిచుంబనక్రీడ కెలయ
మణికాంచివెలయుంబు మానంబు గైకొన్న
యూరువితంబము కేళి కుత్సహింపఁ
గీ. తెఱట చిత్తమి మైపూఁత దెమలి చనిన
నెమ్మనంబువఁ దమకంబు నివ్వటిల్ల

నన్న జలజాక్షి యొప్పు నృపోత్తమునకు
మదన పునరుద్భవ నికారమంత్రమరయ. ర–౧౨౬.

కుదలన్, వర్తనన్ అను పదములు ప్రథమాంతములుగా నుండవలయు. కైవ్రాలిన, కళాపించిన, వదలిన, గైకొన్న అను భూతార్థక క్రియావిశేషణములు చేదాద్యర్థకములుగా నుండవలయును. పునరుద్భవనికారమంత్రము పునరుద్భవకారిమంత్రము గావలయును. తదనుగుణముగానే దీనికనంతరము ప్రాయమున నవ్వాహితపూర్వపద్యము.

క. సురతావసాన లీలా
పరిరంభముమీఁదరతికిఁ బ్రారంభముగా
దరుణియు నరుఁడు రమించిరి
కరమరుదుగఁ జతురరతికళాప్రౌఢిన్.
ర–౧౨౭.

ప్రమదవనవిహారము

చ. అలరుల తోఁటలోన విరు
లన్నియుఁ గోసితిరంచు బోటుఁ రా,
పాలయఁగ నేల బాల యిటు
చూడఁగదే లతికావనీరుహం,
బులదెసఁ బ్రవ్వి రండుముల
పువ్వము లన్నవియొంచుఁ బ్రోడవై,
పలుకుమయూప్య నేర్పుకల
భామినుపెల్లను మెచ్చి రిప్పలన్. ౪–3౫

ఇటువయాస్యపల్కున నేర్పేమున్నది? ప్రౌఢిమేమున్నది? ఒక్కన ప్రతిపద్యము చోద్యముగాఁ జెప్పం బతినపట్టినవాఁడు.

క. ప్రతిపద్యము చోద్యముగాఁ
గృతి చెప్పిన నొప్పుగాక కృతినొకపద్యం
బతి మూఢుఁడైన జెప్పెఁ
బ్రతిపాదింపఁడె ఘుణాక్షరన్యాయమునన్.
౧–౧౬.

ఇందు చోద్య మేమున్నది? పువ్వులు కోయకు లేవారెవని యులయుచున్న ముగ్ధను విక్రమార్కచక్రవర్తి

నవపద్మపువు తదీయవీక్షణమాత్రముచే "తిలకోపేక్షణేన." అని దోహదకళయందుఁ జెప్పినరీతిగా తిలకములు పూచుచు గావున ప్రౌఢవయస్క వానిని చూచుచున్నది. ఇందలి చమత్కారమును వివరింపంబనిలేదు. ఉన్న భామినులు కోపనలంకారము: కోపనా నైవ భామినీ" నవ్వి రనుటయుండదు. మాటనేర్చినకు మాటనేర్పరులు హర్షించి రనుట సుందరము; కావున "తిలకానవీరుహాంబు" ననియు "కలభాషిణు"లనియుం బఠింపవలయు.

రాఘవపాండవీయము.

సీ. పదువాల్గు జాతులఁ గ్రీడించు కాంతలవిూఁదు
 పద్మినీజాతిసౌభాగ్యవతులు

౧ కథాదంభము, ౧౫.

" అఖిలదిగ్దేశభూప సమర్పితంబు
 లగుచు నరణముగతిఁ దోన ను రుసు దేరఁ
 దను వహించు జయశ్రీలఁ గొనుచు మనతండు
 పురికిఁ జనుదెంచు సొంపు వాగగోచరతఁ బొఁగె.

అని వాక్యశేషము. దశరథమహారాజునకును పాండురాజునకును వారిచే దిగ్విజయమున జితులైన రాజులు పదునాల్గుజాతుల పద్మినులను అర్పించిరని టీకాసారము ఆ పదునాల్గుజాతులను టీకాకారుఁడు ఇట్లు పరిగణించినాఁడు:—"బ్రాహ్మ, క్షత్త్రి, వైశ్య, శూద్ర, వ్యాపారిక, గోరక్షక, శిల్పక, పంచాహ్వా, కంథకార, తంతువాయ, క్షౌరక, రజక, వస్త్రచ్ఛేదక, చర్మకర, తిలఘాతక, లుబ్ధక, చండాల, మాతంగ లనెడి పదునెని మిది జాతులలో బ్రాహ్మణజాతియు వర్జనీయులయిన లుబ్ధక చండాల మాతంగజాతులును వినా కడమ పదునాలుగు జాతులయందుము". అరిగాఁపు లిచ్చిన యీ పద్మినులయందలి రజక, చర్మకరపద్మినులను దశరథపాండులకు భోగ్యలా? కాకేని వారి పద్మినీత్వ ప్రస్తావనయేల, తద్వర్ణనమేల? 'పదునాల్గు జాతులఁ గ్రీడించు కాంతలకా" అని సమాసముం జేయవలయును. పై పాండురంగమాహాత్మ్యగత "స్మరకళ" త్యాది పద్య ముద్రణమునందుఁ జెప్పఁబడిన పదునాల్గు తెగల యస్వరసలర్థము. వారిని విూఁదు పద్మినులను అరిగాఁపురాజు లిచ్చిరనుట సమంజసము.

గీ. జగతిఁ గోసల కేకయ మగధపతుల తన
 యలవరించిన యజ్ఞలో వెలుఁగఁ జేసె,—

ఇటు టీకాకారుఁడు రామాయణార్థమున "కోసల ... తనయలకా" అని సమాసముగాఁ గొని, భారతార్థమున "మగధులకా" అని విడఁదీసి "కురుదేశములరాజులను" అని యర్థము వ్రాసి గ్రంథకార్యము రామికి గతి వ్రాయక దాఁటినాఁడు. 'మగధుల, ఇందలి తురియ కారము అనిర్ధారణార్థకము. లక్ష్మణచే కోసలకేకయ మగధరాజులు సమితము, అనఁగా అంతటి గొప్పరాజులుకూడ' అని యన్వయము సేయవలయును.

భారతము-ధర్మజవాక్యము: కర్ణునిగూర్చి

క. అనికి వాకుసుం గలిగె
  నాహవ మిందులకున్న యందుఁ బా,
 ర్థుఁడును సత్యకాత్మజుఁడును
  కాంచనవాంతకదురంకు ద్రౌపదీ,
 సుతులను జూడగా వచ్చెఁడు
  మూర్ఛాయుఛ్వాస పాటనంబు నే
 సి, తనపుఁడే ప్రకాంపమునఁ
  జెండఁగ నే వెగడింకితిం గదుఁకా.

కర్ణ. ౩ఆ. ౩౧౫.

ఇట్టిపద్యము ప్రాచీనభారత ముద్రణమందును శబ్దరత్నాకరమందును గలదు. ఇందలి తిద్రపాసము గని కొందరిదానింతనులు తిద్రపాసముం బ్రయోగించిరి; ప్రమాణముఁ జీవవారికి దీనినే చూపించిరి. ఇందలిది పార్షత శబ్దముగాని పార్థ శబ్దముగాదు. పృషతుఁడను రాజర్షి యొక్క గోత్రాపత్యమగుటం బట్టి ధృష్టద్యుమ్నుఁడు, పార్షతుఁడు, ద్రౌపది పార్షతి. ఇందుకపాఠఁబాటు ఇంత చెట్టం దెచ్చినది.

శృంగార నైషధము ౭—౯౭.

గీ. తరుణి నత నాభిమండల లోదం వనాభి
 రామ రోమావళీ జ్యోతి రాజమాన

నీను తమవుండఁజేసి తా నెఱఁగఁజేయు
రతిఁ బుడుచు హంసకులికల రాజ'దన.

వసుథాంతిని ఉండఁజేసిన విన్నట పెండ్లివారికి? ఎవరి నెఱుఁగుటకు వేయుటకు. ఆ మెనే గోత్రములో కట్టి ఎముకలు విఱుఁగఁగొట్టుటకా? ఇట్లు పఠింపవలయు. "ఉండఁజేసి తా" అనుదానిని "ఉండవిలుసేసి" అనియు, "రాజవదనము" "రాజహంసు" గాను పఠించునది. ఇందుల మూలము:—

" త్వద్గుచ్ఛాఖిమా క్తికావిసులితా
స్తం రాజహంసం విభో
త్వేద్యం విద్ధి మనోభువః స్వమసితాం
గ్రక్షాం ధనుర్మౌక్తికీమ్
యన్నిత్యం బహువిహారలాలితే తేమ
జ్యాభుజ్యహంసంలస
న్నాభీమధ్యవిలాసపంఖిలం
రోమాళి రాలమ్యతే"

౩-౧౨౬.

మ. స్రగ్ధర:—

" రతిక్రీడాహంసమోహాగ్రహా
శశిధృత్ప్రార్థనోన్నిద్రతారా
పతిసై దుఃఖించు సత్యప్రస్ఫురన్
నిజసృగ్వామృతధారాగ కుండుకా
ప్రతిబింబప్రాప్తలాభప్రమదిత
మతియైకం శిలుకా రాత్రిం లేతత్
ప్రతిపక్షక్షోణిపాలప్రమద
గిరిదరీప్రాంత కాంతారభూమిః."

ఇది యశుద్ధముద్రణపాఠము. ఇందు పూర్వార్థమునం దనేకాక్షరదోషములున్నవి. 'రతిక్రీడా' 'గ్రహా' 'శశి' 'ప్రార్థనో' 'సత్య' 'కుండుకా' అను వానియుండ్లను మార్చి యీ పూర్వార్థము నిట్లు పఠింపవలయును:—

" రతిఃక్రీడాహంసమోహా
గ్రహాశశిబద్ధృత్ప్రార్థితోన్నిద్రతారా
పతిసై దుఃఖించు సద్యః ప్రస్ఫురన్
నిజసృగ్వామృతధారాగ రేందు."

ఇందులమూలము:—

" ఏకద్విత్రిచతుస్త్రిబిలవిగళ
ద్వారవాన్నిశ్వరత్స్త్రీ
స్వక్రీడాహంసమోహగ్రహిళశశ
భృత్ప్రార్థితోన్నిద్రచంద్రా;
ఆక్రందద్మార్భరిమాత్తన్న శవన
జలమిళన్పంద్రహంసాసుబింబ
ప్రత్యాసత్తిప్రహృష్యత్తనయ
విహసితైరాశ్వసీన్నశ్వసీచ్చ."

౧౨-౫౮.

అంగ్రప్రసన్నరాఘవ నాటకము—V

ఇందు ఈ క్రింది శ్లోకమున కశోభమును ఆంధ్రీకర్త యేవాక్యముగాని కాకర్షించిరో కనుటకై దాని తెలుఁగుం గవఁగా అది యిట్లుండినది. దహాభాసము నేను చెప్పనక్కఱలేదు.

"మాతస్తాతః క్వయాతః సురపతిభవనం హాకుతః పుత్రశోకాత్, కోఽసౌ పుత్రశ్చతుర్ణాం త్వమవరతయా యస్యజాతః కిమస్య. ప్రాప్తోఽసౌ కాననాన్తం కిమితి నృపగిరా కింతథాఽసౌ బభాషే, మద్వాగ్బద్ధః ఫలం తే కిమిహ తవ ధరాధీశతా హా హతోఽస్మి".

ఇదిమాతుల గృహాగత భరతకైకేయీ సంవాదము:

శా. అమ్మా యెక్కడికేగె దండ్రి సుత
యింద్రస్థాని కేలా పియో,
సమ్మంపగ్గన నాత్మపుత్రమునిడా
గా నేల యాతం డహ్,
ద్యమ్ముంగూర్చి నృపోక్తివాతఁ డెటు ల
వ్యాఘ్రాంబుగం బల్కె నా,
కృత్యమ్మే బంధము గాగఁ నాదిఫలమే
మా నీకు రాజ్యం బయో"—V

జామదగ్న్యుఁడు—(విలోకించి) మీఁ దర్థముగఁ గదా? ఏఁడున్నను నవక మీనిఁ గామించుచున్నాఁడు. చెప్పుటకుం దను రాముఁడని పలుక్కుచున్నాఁడు — IV.

ఇందులకు మూలమైన దుష్టముద్రణము
"అర్ధముగ్ధశిల్ప్యయఃజనః, యుదేవం కామయత, నాక్తన్యోరామ ఇతి జల్పతి." అంధ్రీకర్త 'కామయాః' అను పదమును 'కామయతే' అనునర్థమునం గొనెఁగా వలసూ. ఇందులకు సాధుముద్రణము—అర్ధ....... .. కామ ఇతివక్తవ్యే రామ ఇతి జల్పతి". కామ అనుటకు రామ అనుటలో మా పరి, రా తప్పు. కావున సగమే మూఢుండనుట.

మానసికోద్బోధము

పిసుపాటి నారాయణశాస్త్రి గారు

కలఁగకు మెంతలేసి కడగండ్లకుఁ బాలయినన్, దురాశమై
మెలఁగకు మోపరానిపని మిడ్కొదనంచు నహంకరించుచున్
దొలఁగకు సత్యమార్గము నతుల్యము లౌల్యమునన్, జగంబుపై
నలుగకు మెన్నఁడున్, ముదమునందకు కుందకు పిచ్చిడెందమా!

"హితముగఁ దోఁచుదానిని గ్రహించెదఁ బ్రీతిఁ, దదన్యమున్ జగ
ద్ధితమయినం ద్యజింతు నెవరేమనినన్ గణుతింప"నంచుఁ ద్వ
త్ప్రతిభను జాటఁజూచెదవు బాపురె? యెంతటివెఱ్ఱి! యున్న నే
గతు? లిటువంటిమార్గములఁ గాలిడువారికి, మూఢచిత్తమా!

మతకర్తృప్రతిపాదితోచ్చపదవిం బ్రాపించి పాండిత్యస
మ్మితధీగోచర చిత్సుఖానుభవ మేమేఁగాంచఁగా లేక మూ
ర్ఖతమైఁ గ్రొమ్మిడిమేలపున్ మతములం గాలుంచనుంకించె దౌ
హాతబుద్ధీ! సతిఁ బాసి పుంశ్చలి వివాహం బాడుచందంబునన్.

పెద్దలమాటలన్ వినఁగఁ బ్రీతివహింపవు, వేదశాస్త్రపు
బద్ధతులం దలంపవు, ప్రపన్నులపై దయనింప, వెప్పుడుం
గ్రుద్ధత హద్దుమీఱి ప్రజలన్ వ్యతిరేకముగాఁజరింతు నే
మిద్ధి? కుమార్గగామి కగునే పరసౌఖ్యము? మూఢచేతమా!

అనుమానింపవు మంచియంచుఁ జెడుగం చావేళ యీవేళ యం
చనయమ్ముఁ శ్రుతిదూష్య కార్యములు సేయఁ జేసి హస్తాదులన్
ఘనతంబొందఁగఁ జూతు విశ్రుతన శ్లాఘాపాత్రమౌదో? జగ
జ్జననిందంబడి దుర్గతిం గనెదవో; స్వాంతంబ! చింతింపుమా.

*   *   *   *   *   *

నాలుగునాళ్ల భోగములనమ్మి యిహమ్ము పరమ్ము రోయ గ
ర్వాలసవై యథేచ్ఛఁ దిరుగాడఁగఁ జూచెదు కాని; యిందిరా
లోలుని పాదపంకజములోని మరందమునాని శాశ్వత
శ్రీలకు మూలమౌపదవిఁ జేరఁగఁ గోరవదేమి? చిత్తమా!

కరణపరంపరన్ నడుపఁగల్గిన మేటివి నీవు, నీనుడిన్
గరచరణాదులేగు, నటుగావునఁ దత్కృతమౌఫలంబు ని
న్నారయకమాన దెన్నడును, బూజ్యపదంబున నున్నవారికిం
బరాపతివోవుకార్యములు భావ్యములౌనటె? మూఢచిత్తమా!

“నిరవధికోగ్రసంసరణ నీరధిభంగపరంపరాహతిన్
గరలిచి క్రోధబాడబశిఖిం బడఁద్రోయఁగ, మోక్షరాజ్యసు
స్థిరు నొనరింపఁగా, వలఁతి చిత్తమె” యంచువచించెఁ దొల్లి శ్రీ
హరి, చెడుచేతరోఁతయని యాత్మరతిం బదమూఁచు చిత్తమా!

చిక్కనదానితో నెటులొ చేయుము మెల్లగ జీవయాత్ర, లోఁ
బొక్కకు మేమి లేదనుచుఁ బొమ్ముపకారము సేయు నాపదన్
స్రుక్కినవారి, కాఁకటను శోషిలుప్రాణికి నింతగంజియే
నక్కటికమ్ముతో నిడఁ బ్రయత్నమొనర్పుము చాలుఁ, జిత్తమా!

కానికిఁగానిదట్టి యధికారము మేరువుగాఁ దలంచి యె
వ్వానిని జీకిఁ గొనవు, పాపము పుణ్యమనంగఁ బోవు, నే
నే నిఖిలాశ్రయుంబనని యెంతయు గర్వము నొందె, దద్దివో
దేనికిఁ జేతఁగాక జగతిం జెడుదానవు, మానసంబరో!

సమతయు జీవకోటియెడ, శాంతశమాదిగుణైకరక్తియుఁ
శమితభవప్రసక్తియును, సాధుజనావన పాదభక్తియుఁ
గ్రమముగఁగల్గి దుర్లభ మఖండసుఖావహమైన యాత్మత
త్త్వమును నెఱుఁగకుండిన వృథాగద జన్మము? మూఢచిత్తమా!

సుతునకుఁ దల్లిదండ్రులును, సుందరికిం బ్రియభర్త, శిష్యసం
తతికి గురుండు కోడలికి నారత మత్తయు, ఘోరదుర్గుణా
న్వితునకు సద్గుణాఢ్యుఁడును, బిన్నకుఁ బెద్దయు, లోఁగియుండునీ
చతప్రబలేక హితాహితవిచార మిఁకెక్కడ నీకు? డెందమా!

ఎవఁడెటుపెట్టిపుట్టె నటులేజరగుఁ సకలంబువాని, కీ
వివరమెఱుంగలేక యవివేకముకల్మి నసాధ్యకార్యముల్
దవిలియొనర్చి యెక్కుడుగ ద్రవ్యము మున్నగువానిఁగూర్చి పే
రువడయనెంతు వాము మెయిఁ, గ్రుంగెదవాపయి, మూఢచేతమా!

ఆరయ నాఱుచక్రముల కావలఁ గేవలదీప్తితో సహ
స్రారజలేజమందు విలసద్గతి వెల్గువెలుంగుఁ గానఁగా
నేరక యూరకే తిరుగనేర్తువు లోపలిచూపుఁజూడ వే
తీరున నీవు ముందు కడతేరుదు? వక్కట, మూఢచేతమా,

"హితముగఁ బల్కకంటెను హితేతరమార్గముఁ ద్రొక్కకుండుటే
హిత" మనిచెప్పి రార్యు, లిఁకనేమి? శ్రుతిస్మృతిబద్ధ సత్క్రియా
తతిని గ్రమమ్ముగాఁ జలుపు దార్ఢ్యము నీకడలేదయేని; య
న్యతమమతంబులం దిగక హాయిగ నీశు భజించు చిత్తమా!

శ్రీకృష్ణశాస్త్రిగారి "వెఱ్ఱిపాట"

శ్రీకర్లపాలెం కుటుంబశాస్త్రిగారు

"కృష్ణపక్షము"లోని "వెఱ్ఱిపాట" నాకేమీ బాగాలేదు. William Blake (విలియం బ్లేక్) అను ఆంగ్లకవి వ్రాసిన "Song of Innocence" అను పాటలలో మొదటిదాని కనుకరణ మనుకుంటాను యీ "వెఱ్ఱిపాట". స్వేచ్ఛాప్రియులుకనుక మనకవిగారు స్వేచ్ఛగా అనుకరించారు. వేరువేరుకవులకు ఒక్కే భావం కలుగవచ్చునని నేను వొప్పుకుంటాను కాని, యీ"వెఱ్ఱిపాట"లోని భావే నుసాధారణమైన దగుటవల్లనూ, కృష్ణశాస్త్రిగారాంగ్లసారస్వతమును బాగుగా చదివినట్లగుపడుట వల్లనూ, వీరికీభావము స్వయముగా కలిగినదనుకొనుట కవకాశము లేదు. బ్లేక్‌కవి వ్రాసిన పాటలలో వొకశిశువు మబ్బుపైనుండి గొఱ్ఱెపిల్లనుగూర్చి యొకపాటపాడుమని కవి నడుగును; కవిపాడును. ఆపాటవిని ఆశిశువు "ఇంత యేడ్చుచు నింత నవ్వును." "వెఱ్ఱిపాట"లో మబ్బులోనుండివొక చిన్నిబాలుడు "చిన్నమేకనుగూర్చిపాడుమ"ని తమ నడిగినట్లునూ, తాము పాడినట్లునూ, ఆ పాటను విని ఆబాలుడు "ఇంత యేడ్చుచు నింత నవ్వి"నట్లును మనకవిగారు చెప్పుచున్నారు.

ఇరువురుకవులూ పట్టుమని ప్రతిపాటల కంటే ఎక్కువ వ్రాయలేదు. ఇరువురిల్లోనూ ప్రధానభావ మించుమించు వొక్కటే. అదైనా, వేరువేరుకవులకు పరస్పర జ్ఞానము లేకుండా కలుగగల సామాన్యభావముకాదు. కనుక నేనిది అనుకరణమన్నప్పుడు పాఠకులు నాతో యేకీభవిస్తారనుకుంటాను. ఇల్లాంటి స్వేచ్ఛానుకరణములు నాకు ఇష్టమే. కాని "వెఱ్ఱిపాట"లో రసాభాసమైనది. కనుక దీనిని విమర్శింపవలసివచ్చినది. బ్లేక్‌కవికి శిశువులందూ, గొఱ్ఱెపిల్లలందూ చాలా యిష్టం. చిన్నబిడ్డలను గురించీ, గొఱ్ఱెపిల్లలను గురించీ ఆనందంతో పాడుకునేవాడు. ఇంతేకాకుండా, ముగ్ధత్వమునకూ, (Innocence) సాధుత్వమునకూ, శిశువులునూ, గొఱ్ఱెపిల్లలునూ, పెట్టినదిపేరు (ముఖ్యముగా ఆంగ్లసారస్వతములో). "Lamb" అను ఆంగ్లపదమును గొఱ్ఱెపిల్లలకేకాక, మహనీయుడగు "క్రీస్తు"కుకూడా వాడుతారాంగ్లసారస్వతంలో, శిశువులనూ, గొఱ్ఱెపిల్లలనూ తలుచుకొన్నప్పుడల్లా క్రైస్తు జ్ఞాపకంవచ్చి తన్మయత్వంతో తాండవం చేసేవాడు బ్లేక్. అతడు రవీంద్రునివలె Mystic. ఇన్ని కారణాలవల్ల గొఱ్ఱెపిల్లను, శిశువును తనపాటలలో చేర్చాడతడు. మన కృష్ణశాస్త్రిగారు శిశువును చిన్నిబాలునిగానూ, గొఱ్ఱెపిల్లను మేకపిల్లగానూ మార్చుటయేకాక ముగ్ధగేయమును (Song of Innocence) "వెఱ్ఱిపాట"గానూ తయారు చేసినారు! బ్లేక్‌కవి పాటలలో సారస్యమున్నది. "వెఱ్ఱిపాటలో" సారస్యం లేకపోగా కపటభావ ప్రకటనం కనిపిస్తుందనుకుంటాను. ఒక చిన్ని

బాలుడు పాడమనడ మేమిటో తా మొక మేక పైన పాడడమేమిటో యెంత సహృదయత్వం తో చూతామన్నా అంతుపట్టడంలేదు. పైగా, పాటపాడింది తామేనని చెప్పుచూ, "ఆ వెఱ్ఱి పాటకుడెవ్వడో" అన్న అసందర్భపుప్రశ్నతో ముగించారు. "మరచి విశ్వము నన్ను నేనే మరచి కన్నులుమూసి పాడుకొన్నానని చెప్ప కొను కవిగారి నింత విమర్శించడం బాగుండ దేమొ! పిడముర్తి సత్యనారాయణమూర్తి గారు కృష్ణశాస్త్రిగారి భావప్రకటనము విశ్వాసార్హము కాదన్నారు. ఇది చాలా తీవ్ర మైనవిమర్శన. నే నీలభిప్రాయముతో సంపూ ర్ణముగా యేకీభవింపలేకపోయినా "వెఱ్ఱిపాట" లోని భావానుభవము మాత్రము విశ్వసించు ట కేవలమసహ్యమనియే నావుద్దేశము. "వెఱ్ఱి పాట"లోని "వెఱ్ఱిమాత్రం భావోన్మత్తులవలె రమించు వెఱ్ఱిగాని అన్యము కాదు" అని శ్రీ శివశంకర శాస్త్రిగారు అన్నారు. ఇందలి వెఱ్ఱి అంత ప్రశంసనీయమైనది కాదను చిన్న విషయ మును "సింహావలోకనం" చేస్తున్నారు కనుక వారవ్వడు గ్రహించలేదేమో!

బ్లేక్ కవి గొఱ్ఱెపిల్లమీద వేరే కొన్ని పాటలు వ్రాసినట్లుగా కృష్ణశాస్త్రిగారుకూడా "ఏదో పాడితిన్" అని పూరుకోకుండా, తాము మేకపిల్లనుగూర్చి యేమనిపాడినారో అది వేరే పాటలుగా వ్రాసినట్లయితే కొంతవరకు బాగుం డేది. మీరు నిజంగా "భావోన్మత్తులవలె రమిం చింది" "రండురండు ప్రాణేశుడు రాకరాక వచ్చెనేడు" అని పిలిచినప్పుడే మొ. "కలుష దుర్దాంతపంకసంకలిత కుహారముల జనించు" నశ్రుధార "స్వామి" "పాదదేశమున బారి" పరమపావనజాహ్నవీప్రతిభ గాంచి" నప్పు డేమో. అంతేకాని "వెఱ్ఱిపాట"లో కాదు.

ఆంగ్లకవులను అనుకరిస్తూ, అనుసరిస్తూ, అనువదిస్తూ వ్రాయు తెనుగువారు జాగ్రత్తగా వుండకపోతే కలుగు లోపాలను చూపుటకే వ్యాసమును వ్రాసితినే కాని కృష్ణశాస్త్రిగారి నాక్షేపణచేయుటకు కాదు. "కృష్ణపక్ష" మొక ప్రశంసనీయమైన గ్రంథము. అందులో కళంక మీ "వెఱ్ఱిపాట."

మా వ్యాసకర్తలకు

వ్యాసములు చిన్నసైజు కాగితములపై ఒకవైపున మాత్రమే విడిఅక్షరములతో బంతులు దూరదూరముగా, దిద్దుబాట్లు లేకుండ, తిన్నగా వ్రాసి వర్ణక్రమమునను తప్పులు లేకుండ చూచుకొని పంప వేడికోలు. లేకున్న ముద్రణకార్యములయందు మిగుల కష్టము కలుగుటయే కాక తప్పులుకూడ నిలిచిపోవునని మనవి.

సంపాదకుడు, 'భారతి'

భాద్రపదశుక్ల పంచమినాటికి మధురనుండి రామనాథమున కుదయన్ సేతుపతి బదులు రాజలేఖ యొకడు పోయినది. ఇంకొక నెల పైగా సేతుపతి రాజనగరమున నిలువక తప్పదు. కుట్టాన్ శౌర్యమునకు, రాజనీతి వేత్తృత్వమునకు రాజు మెచ్చెను. కానుకలు పంచెను. తిరుమలనాయకుడు చెలికానికి పొగడిక యుత్తర మొండు వ్రాసెను. క్రొత్తసైన్య మారువందలు వెంటనే మధురకుఁ జేర్చవలయును. కుట్టాన్ తండ్రివచ్చువరకు రామనాథముననే యుండవలెను. దశమినాడు బయలుదేరి క్రొత్తసైన్యములు గోవిందనాథుడు నొగగా మధురకు ప్రయాణమయ్యెను. కుట్టాన్ పేరు విన్న చుట్టుపట్లఁ బాళెగాండ్రకు, దోపిడికాండ్రకుఁ బోర్చుగీసువాండ్రకు సింహస్వప్నమైనది. భాద్రపదము గోరంటపూవులతో వెనుకపట్టెను.

మధురపై నాకాశమున తెల్లని మేఘములు గాలికి కదలు దోమతెరలవలె కదలఁ జొచ్చెను. పవళ్లకు సూర్యకాంతి మొగము వాపు తగ్గెను. మీనాక్షీ దేవాలయమున కాంధ్రద్రావిడస్త్రీలు సాయంకాలముల చేమంతిపూవులు కుట్టిన పెద్దజడలతోఁ బోవుచుండిరి. నందీశ్వరుని యొడలరాచిన నూనియు యాయన కొమ్ములపై వ్రేళ్లుంచి తద్విషాణమధ్యమునుండి శివలింగదర్శనము చేయు భక్తులుంచిన వీభూతి పులుముకుని తెల్లఁబడఁ జొచ్చెను. యామ్యదిశ నేకచుళుకాహంకారనిశ్శేషశోషితపాథోధిపయస్కుఁడైన ముని తోఁచె.

వైఁగైనది పతిప్రేమ జారిపోవుట తోఁచిన కాంతమొగమువలె తనచివరల తెల్లఁబడఁ జొచ్చెను. ఆమెలోని రాగచ్ఛాయ విరిగిపోఁ జొచ్చెను. కంఠేకాలుని శిరఃకోటీరమునకుఁ జంద్రకాంతమాలలు సమృద్ధిగా దొరకెను. శరల్లక్ష్మి యొకనాటిప్రొద్దున నున్నట్లుండి దిగంతవిశాలరమ్యకీర్ణహాసము చేసెను. గుజ్జపువాళ్లపిల్ల అమృతముకూడ నాటిప్రొద్దున సెలవివాఱ దిగంతవిశాలరమ్యహాసము చేసినది. అమృతము తెలివిగల పిల్లయని గ్రహించి యొకబ్రాహ్మణుఁడామెకు బదినాళ్లుగా జదువుచెప్పుచుండెను. ఆమె పదినాళ్లలో నక్షరములు నేర్చి మాటలు చెప్పుడని యాయనను బలవంతపెట్టగా నాయన 'ఆతిమ్మాడి'లో మొదటివాక్యము 'ఆరంభేవిఘ్నంబు' అని యామెకు నేర్పెను. ఆమెయు నామాట తెచ్చి బొగ్గుతో నేకవీరసౌధకుడ్యముమీఁద వ్రాసెను. ఏకవీర యది మరునాడుచూచి యేలొకో భయముపడి పారిపోయెను. ఈసంగతి యమృతముచూచి యెందుకో దానికి తెలియకుండనే యొకపెద్ద నవ్వు నవ్వినది. ఆనవ్వు శరత్కాలము తేతయెండలో కలసి జాజిపందిరిమీఁద ప్రాకి

పోయెను. సౌధకుడ్యముల సున్నముకాంతిలోఁ గలసిపోయెను.

ఎండలు వెల్లినఁ గాసెను. వర్షవేళ గొడ్ల త్రొక్కుడిబురదలైన ప్రదేశములు వాని కాలి గిట్టల గుర్తులుగుర్తులుగానే బిగియఁ జొచ్చెను. జిల్లుపూవులు దూదుపు టెండ పొరలలోఁ దళతళలాడెను. పంటబోదెలవెంట తెల్లని యొండు విరిగిపోయిన కొబ్బరి పాలవంటి నీరము సన్నగాఁ బ్రవహింపఁజొచ్చెను. బోదెమలుపులలో జాలరులు మావులు నిలిపిపోయిరి. పచ్చని వరిపైరు సలుపుతిరిగి గుమ్ములుకట్టి పైని యాకపచ్చనీలిమకుఁ బ్రతిగానుండెను. కొత్తిమెర చేలు నాగటిచాళ్లలో చిన్నిచిన్ని మొక్కలుగా గాలి పొరలలోఁ జిన్నితలలాడించెను. సెనగచేల మొక్కలు లేతప్రాయపు బుల్లతనమున రాతురులపుడు కొంచెము కొంచెము మంచులకు గొంచెముగొంచెముగా దినదిన మెదుగుచుండెను. ప్రొద్దుటిపూట చల్లని లేయెండ మధ్యాహ్నమున వేసగియెండ సాయంతనసమయముల నెండ యనిపించని యెండ రాత్రి రెండుజాములవరకు పలుచనిమేఘముల చాటున విరియఁబోసికొన్న చిక్కని పాలవంటి వెన్నెల రాత్రి రెండవజాము మొదలు మంచు కురియుట యిది శరత్కాలపు దివారాత్రములకు సహజమయ్యెను.

అమృతమును శిక్షించవలెనని ఏకవీర. ఏకవీరకుఁ గనపడకుండ నమృతము. మేఘపు మఱుగున నున్నపలుచని చీకటులు వెన్నెల యొకదానినొకటి పారద్రోలగా దప్పించుకుని తారాడగా నొప్పినట్లు వారిర్వురు శరద్రాత్రుల కొక సాటువ తెచ్చుకొనిరి. శరద్రాత్రుల గగనభాగ మొకవింతకళ తాండవించినది. కొంతసేపు తెల్లని చిక్కని మేఘములు గాలిచేత పరువులై మనుజుల పశువుల పాదఘాతములు లేని యిసుకతిన్నెలు గాలిదుమారముల చేత నొక్కులు నొక్కులుగా నైనట్లు సముద్రపు కెరటములు వెనుకకుపోవుచు నొడ్డున నున్న యిసుకనేలఁ జిన్నిచిన్ని మెట్లుగా నమరించినట్లు తెల్లనిచేప యొకలిపొరలట్లు ఒకటి రెండు కాన్పులైన ముగ్ధపురంధ్రీరహోవేళాస్పృష్టము దీపపువెలుగున మెరయు పొత్తికడుపట్లు రమ్యముగా నుండెను. మరికొంతసేపు వలయాకారమండందు చెడిన చిన్నచిన్న తెల్లనిమేఘములు వాని నడుమ నల్లని మేఘములు, తెల్లనివి చంద్రకాంతిచే మెరసి, నల్లనివి చంద్రకాంతి నాపి, హూణదేశపుటావు నొడలివలెఁ దామరగొడుగాకులు పూవులు నీటిపైకి లేచిన చెరువు పైభాగమువలె పూలుపూచిన సొరపామువలె మనోహరమయ్యెను. మరికొంతసేపు పడమటి గాలి వినరి, యాదిక్కున చలువచేసి యారవైచిన ఖద్దరువస్త్రముల వలెఁ జిక్కని తెల్లమొగిళ్లు, తూర్పునకుగాలి విసరున నెగిరిపోవుచు నక్షత్రములను, చంద్రుని, పడమటిదిక్కునకుఁ బరుగెత్తించుచున్నట్లు కనిపించుచుండెను.

ఆయొక శరద్రాత్రి. కుట్టా భార్య కొక లేఖ వ్రాయ సంకల్పించి నాల్గుసార్లు వ్రాసి చించి

వేసి కొంతసేపు మేఘములవంకఁ జూచి శరజ్జ్యోత్స్నలో నేకవీరకన్నుల తళతళ యున్న దనుకుని యామెకుఁ దనప్రేమ హఠాత్తుగాఁ దెలియఁజేసి యామె గాఢతర పరిష్వంగము లోతులు త్రవ్వుకొందమనునాస లేఖ వ్రాయుట మాని తెల్లవారలామెనే ధ్యానించుచుండెను. ఏకవీర తన్ను కుట్టాన్ ప్రేమించుట స్వప్నగత వృత్తాంతమనుకుని యాపరాని తన పూర్వ ప్రేమోపమూర్తిని ప్రయత్నముచేత మనసు చొరకుండ నాపరాని వానిని శరత్కాలపు వెన్నెలల తెలి కాంతులవలనఁ దాను ధరించుఁ దెలిపట్టుచీరలలోని యొక్క విశేషానుభవము వలన మరియుమరియుఁ దనయూహాలోనిలుచు వానిని చూచి యూహించి సాత్వికభావములకు లోనయి యొకతెల్ల పులకించి యాసుఖము తనరక్తమాంసములలోనికిఁగూడఁ జొచ్చిపోవు నట్లు భావించుకుని యింతలో నమ్మృతము తన వంకఁ దొంగిచూచుచున్నట్లులికిపడి 'అరంజే విరుంబు' తన చెవులలో ధ్వనించి మరలకుట్టాన్ ప్రేమమూర్తి పరిణతభావుని భావించి నేలకుఁ గాక మింటికిఁగాక పరితపించుచుండెను.

తెల్లవారి లేయెండలు కాచి దొడ్డిలోని కాకరపూలు బీరపూవులు బంగరునాణెముల వలె పొట్లపూవులు వెండినాణెములవలె వంగపూలు నీలాలవలె గన్నేరులు పచ్చల వలె మాణిక్యములవలె నకాలదోహదపుష్పిత మల్లికలు సూచీముఖపుష్యరాగముల వలె నిత్యమల్లిక లెఱ్ఱవి, తెల్లవి యెఱ్ఱని రాళ్లవలె, వైక్రాంతముల వలె దొడ్డియంతయు ధనలక్ష్మి తాండవించినట్లయ్యెను. ఏకవీర మనస్సులో మాత్రము దారిద్ర్యము తాండవించెను.

౨౩

కృష్ణానది కుత్తరమునఁ దెలుగునాడులో విజయవాడకు దిగువ కూచిపూడియని బ్రాహ్మణాగ్రహారము గలదు. అందు సిద్ధప్ప యను బ్రాహ్మణయువకుడు, మందబుద్ధి, సోమరి, అమాయకుడు, నిరక్షరాస్యుడు, ఆయూరందఱకుఁ బరిహాసపాత్రము. ఆయూరిలో మరియొక బ్రాహ్మణుని కూతురు సిద్ధప్పకు తగిన పెండ్లమని ఆమెతండ్రి తనకూతునకుఁ దగిన వరుని తేలేకయు సిద్ధప్పయందు జాలిచేతను అతని కిచ్చి పెండ్లిచేసెను. పెండ్లితో జీవిత భారము తెలిసిన సిద్ధప్ప చదువుకోరిక బలిసి కృష్ణదాటిపోయి నానాపండితుల శుశ్రూషచేసి వేదశాస్త్రములు, సంగీతము, నాట్యము, భరతము సర్వాంకషముగా నేర్చెను. అతనిచదువు పూర్తికొరకు వ్యక్తురాలయిన యతనిభార్య స్వగ్రామమున మనస్సులో, నామె తల్లితండ్రి బహిరంగముగాఁ బ్రతీక్షచేయుచుండిరి. విద్యాపూర్తియయి యింటికి తిరిగివచ్చు సిద్ధశాస్త్రి మనస్సునానావిద్యలచేత పరిపక్వమయియున్నను భూతగృహస్థాశ్రమమను భూతదశనందినట్లయి తురీయాశ్రమమునుదెసఁ బరువెత్తెను. కాని మాయాలేశములో వదలక మనస్సును నిశ్చయమునకుఁ దేలేదు. కృష్ణవద్ద కిట్టియూహాలతో వచ్చిన శాస్త్రి యిట్లు నదిచూచుచును కదా

కృష్ణ యీవొడ్డావొడ్డు మోచియున్నది. తెప్పకొయ్యకూడ లేదు. ప్రొద్దు గ్రుంకుచున్నది. గ్రామము కొరకు వెనుదిరిగిన నావడ పోవలయును. ఇంటిమీద యాస లేచుచున్నది. సాహసించి కృష్ణకడ్డుపడినాడు. నగమీదు వరకు మానిసిపని 'త్రాహిత్రాహి' యయినది. తన కంత్యకాలము సమీపించిన దని యతడు మనసా మోక్షార్థి సన్న్యసించెను. ప్రయత్నరహితుడై చేతులు కాళ్లు కదపక యూగిన యతనిని తాలోత్తాల మొక కెరటము జంఘుదఘ్నమగు నీట నిలిపెను. ప్రాణాయామము చాలించిన యతనికి కృష్ణ అందినది. రేయి కూచిపూడి చేరినాడు. అల్లుడు తేజస్వి, సకల విద్యారాశి, వచ్చిన యానందము మరునాటికి గర్భాధానలగ్నము కుదిర్చినది. గృహారామక్షేత్రదర్శికి సిద్ధపండితునకుం గృష్ణ నడుమ పూనిన యాతురసన్న్యాసము జ్ఞప్తికి రాలేదు. ఆరాత్రి ఏకాంతమున భార్యాచేలాంచలాకర్షి యతడామెచే వారితుడయ్యెను. నిజమునకు సిద్ధప్పగాని, యతని భార్యగాని మందబుద్ధులుగారు. అంత ద్రష్టలు. ఆమె యోగిని. తనభర్తయందు సన్న్యాసిని చూచెను. శృంగారచిహ్నాలు లేని, నిదుర బడలికలులేని, ఆనకదలికలు లేని వారి కన్నులు నలుగురమ్మలనోళ్ల నాట్యమాడి రహస్యము వెలికి తెచ్చెను. సిద్ధపండితుని మనస్సులో తనయందు యతిని గాంచిన భార్య మాటకు కృష్ణయీతకు ముడిపడి యతడమరుకుని మేనపర్యటించిన యాదిశంకరుడు సురేశ్వరుని వాక్కులచేతవలె ప్రబోధితుడయ్యెను. తత్క్షణము క్రమసన్న్యస్తుడై శిష్యులకు విద్యాదాత యయ్యెను. మందబుద్ధియగు సిద్ధప్ప సిద్ధేంద్రయోగి కాగా నాయూరెల్ల నాతనికి శిష్యకోటి యయ్యెను. ఆయనలో నిగూఢమై యున్న కవితాబీజము ఆకస్మికముగఁ బ్రత్యవభాసించి నియచ్ఛింపఁబడి మూకీభూతమైన శృంగారభావ సర్వస్వము భగవంతునియందుఁ బర్యవసించి యతడు కదలిపోయెను. ఆయనలోఁ బరిపక్వములైన భరతము, నాట్యము, సంగీతము, దేశభాషాజ్ఞానము కవితాబీజమునకు రూపమేర్పచినవి. నేర్చిన షట్ఛాస్త్రములు మనస్సుగా మారినవి. అలంకారశాస్త్రమంతయు బుద్ధియయినది. సత్యభామాకృష్ణుల ప్రణయ మాత్మ యయినది. ఈదివ్యకవితారూప పరిణామముచేత తెలుగునేల నాలుగుదిక్కులు సంగీతసాహిత్యములను పేరికుచద్వయ మల్లలాడ భాషాదేవి కాలిగజ్జెలు గల్లుగల్లు రని మ్రోగినవి. సిద్ధేంద్రయోగిగ్రంథము రెండు భాగములు. మొదటిది గొల్లకలాపము. రెండవది భామకలాపము. గొల్లకలాపము షట్ఛాస్త్రమునకు నిలుకడ. భామకలాపము పడకట్టిన యలంకారభరతశాస్త్రములు. నాటకమున కృష్ణదేవునకు స్థానములేదు. సత్యభామ ప్రధానురాలు. సత్యభామయే శృంగారరససర్వస్వమున కాలంబనవిభావమని తెలిసినవారు సృష్టిలో ముగ్గురన్న ముగ్గురే. మొదటివాడు శ్రీకృష్ణదేవుడు. అతడు శృంగారసర్వస్వమును చూరగొన్నాడు. అతనికి

రుక్మిణి వైకుంఠమునుండి తెచ్చుకున్న నిధానము కావచ్చును. ఆమె పాతివ్రత్యమునకు మచ్చుముక్క కావచ్చును. సత్యభామ శృంగారాధిదేవత. సర్వవిధనాయికలను సర్వభావములను సృష్టించినదామె. ఆసృష్టి యాతల్లిభర్త యగు భగవంతుని కంకితము చేసినది. ఆమె యాలంబనవిభావత్వ మెరిగిన రెండవవాడు నందితిమ్మన. పాదతాడనము కూడ శృంగార రసమునందు పర్యవసింపఁజేసిన యాదేవి రసమూర్తి యాయనకుఁ గొంచెముగాఁ దెలిసినది. కృత్రిమకవితాలక్షణము పెంచుకున్న యాకాల మతనిని సత్యాశృంగారదేవతాత్వము సంపూర్ణముగాఁ దెలిసికొననీయ లేదు. అతని రచనలో శాఖోపశాఖలై మొదలుతుద తెలియరాని యలంకారశాస్త్ర మొక్క యాశ్వాసముతో ముగిసెను. మూడవవాడు సిద్ధేంద్రయోగి. ఆయనసృష్టి యాయనకే తెలియును. శృంగారరసము భగవంతుని చెప్పినపుడు ఆలంబనవిభావము (కృష్ణునితోపాటు) సత్యభామయగుచున్నదని తెలిసికొనుట తేలిక కాదు. వంగదేశకవులు జయదేవ విద్యాపతులు రాధ కాపదవి కట్టిపెట్టిరి. ఆశృంగారము చైతన్యుని తన్మయత్వము ధ్వనించునుగాని శంకరుని విజ్ఞానమును ధ్వనించదు. సిద్ధేంద్రయోగి జయదేవవిద్యాపతులవలె భక్తుడు కాదు. యోగి, జ్ఞాని అందుచే నితడు కృష్ణునితోపాటు సత్యభామ నాలంబనవిభావము చేసెను. సత్యభామ నిఖిలభావములకు నొరిపిడిరాయి. శృంగార రసలేశములను కూడ సంతరించి సిద్ధేంద్రయోగి 'భామకలాపము' అలంకారసర్వస్వముగా సృష్టించెను. నాట్యము, అభినయము, భావము సంగీతము నీనాల్గింటి మహాసమైక్యము తెలిసిన యాకవి తనగ్రంథమును కూచిపూడి యగ్రహారీకులకుఁ దారకోపదేశమట్లుపదేశము చేసి కవికాలము పరిణతమైనకొలది మీకిది వంశపరంపరగా భుక్తికి ముక్తికి నాధారమని చెప్పి యావిద్య పరిత్యజించినవారు ముక్తిదూరు లగుదురని శాపమిచ్చి కొందఱు శిష్యులను తయారుచేసెను. వారు తెలుగుదేశము నాల్గుమోసల నీవిద్య వ్యాపింపజేయుచుండిరి. ఈవిద్యమూలమున సర్వశాస్త్రములలోని రహస్యములు సర్వజనులకుఁ దెలియుచుండెను. ఆనాటకము చూచిన కొలదిజనులకు హృదయములు కోమలములు మనస్సులు భావపూరితములు ఆత్మలు రసనిమగ్నము లగుచుండెను. అది తెలుగువారందఱికి నేర్పని విద్య యైనది. అజ్ఞానులుకూడ జ్ఞానులగుచుండిరి. కూచిపూడివారి భామకలాప మన్నచో నారోజులలోఁ బసిపిల్లల దగ్గరనుండి పారవశ్య మైనది. భామకలాపమునకు శరత్కాలపు వెన్నెలరాత్రులు కామధేనువులు. శరత్తు వెన్నెలలు మధురవీథులలో తలతల లైనవి. నాడు ఆశ్వయుజ పూర్ణిమ. మీనాక్షీసుందరేశ్వరుల కల్యాణమహోత్సవము. కల్యాణమంటపము వీరభూపతి యింటి కెదురుగా నున్నది. కూచిపూడివారి భాగవత

ము కల్యాణమంటపమున కెదురుగా నాటి రాత్రి యాడబడును.*

మీనాక్షి శ్రావణశుద్ధ దశమినాడు సేతుపతుల సౌధమున కేగినది. మరల నే డేగినది. ఏకవీరను భాగవతము చూచుటకు పిలుచుకొని రాతిరి జాముప్రొద్దు పోయినతరువాత వచ్చినది. ఇద్దరును పలుచని తెరచాటున వారి యరుగులమీదఁ గూర్చుండిరి. ఒకవైపునఁ గల్యాణము జరుగుచుండెను. మరియొకవైపున హాంగు మేళము చేయుచుండిరి. జామున్నర ప్రొద్దు పోయినది. గొల్లకలాపము ప్రారంభ మయినది. గొల్లభామయు హాస్యగాడును తెరవెనుక నుండియుండి చాకలివాండ్రు దగ్గరగాఁ బెట్టిన రెండుకాగడాలమీదఁ జల్లిన గుగ్గిలము మెరుపులో ద్రుతతాళముద్ధతనాట్యముగ తెర వెలికివచ్చిరి. హాస్యగాని హాస్యమునకు, గోపికాభినయమునకు దాని యుచ్చారణకు దేశీయభాషాప్రయోగమునకు జనము కదలిపోవుచుండిరి. గోపిక 'చల్లోయమ్మచల్ల యనుచు తనజాతిలక్షణములు పసువులమేకల గొఱ్ఱెల స్వభావములతో పశుశాస్త్రము చదివి షట్ఛాస్త్రముల యర్థ ముపన్యసించి రాగములు, తాళములు, భరతము అలంకారము చర్చించి గర్భధారణము, గర్భోత్పత్తి, నవమాసములలో శిశువు పరిమాణము ఆత్మతత్వము సృష్టికారణము సర్వమును చెప్పి సభికులముగ్ధులచేసి తెరవెనుకకుపోయెను. ఏకవీర తదేకధ్యానముతో వినుచున్నది. మీనాక్షి కొంతసేపు నాటకమును చూచుచుఁ గొంతసేపు కళ్యాణమువంకఁ జూచుచుఁ గొంతసేపు జనమున కవతల చరించు వీరభూపతిని కన్నులతో వెంబడించుచుండెను. రాత్రి రెండుజాములు దాటి మూడవజాముకూడ సగము గడచినది. అప్పుడు భామవేషమువచ్చి జడ తెరమీఁదవైచి తెర వెనుకనుండి తన కథ చెప్పుచున్నది. సభ్యుల కందఱి కనిమిషత్వము వచ్చినది.

మీనా— ఆజడ తెరమీఁద వేయుట యెందుకో తెలియునా?

ఏకవీర— తెలియదు.

మీనా— భరతశాస్త్రమందు తమకు సాటివారు లేరని పందెము చరచుటయట.

ఏక—అట్లయినఁ బండితులకుఁ గోపము రాదా?

మీనా—రావలయుననియే, వచ్చినచోఁ దమ శక్తి చూపించవలయు ననియే.

ఏక—కొందఱీర్ష్యాళువు లుండవచ్చును. వారు ప్రయోగముచేసి పగదీర్చుకొందురు.

మీనా— మంత్రశాస్త్రమున కూచిపూడి వారు మహాఘనులట. వారి శక్తి యపరిమితమట.

ఇంతలో విరహిణి యయిన సత్యభామ తెరవీడి వచ్చి భగవంతుని దశావతారములు

* ముత్తువీరప్పనాయకుని కాలమునాటికి కూచిపూడివారి భాగవతము క్రొత్తగా దేశములోనికి వచ్చినది. సిద్ధేంద్రయోగి పదునేడవ శతాబ్దమువాడు. ముత్తువీరప్ప 1610 లో రాజ్యమునకు వచ్చెను. అప్పటికే కూచిపూడివారి భాగవతముపేరు మోగిపోయెను. చుట్టుపట్ల వేయిగ్రామములనుండి జనములు గుంపులు గుంపులైవచ్చిరి.

నభినయించెను. ఆ హస్తవిన్యాసము ఆయ
వయవచాలనము, ఆ ద్రుతతాళము, ఆ సు
ష్ఠూచ్చారణ, ఆ భ్రూవిక్షేపము ఆ భావా
నుగుణ్య నేత్రవిస్తారతానిమీలనములు
సాక్షాత్ భరతముని వచ్చి నేర్పినాయన్నట్లు
న్నవి. తరువాత 'భామ' వేషగాడు ముగ్ధమ
ధ్యాప్రగల్భ లాధారముగ విప్రలంభ శృంగార
మభినయించుచు మానావస్థయందలి మధ్యా
ప్రగల్భల ధీరా, అధీరా, ధీరాధీరా భేదములు,
నందులో మరల జ్యేష్ఠ కనిష్ఠల భేదమును
సూచించి విప్రలంభావస్థలు పదియును నారం
భించి యభిలాష చింతాస్మృతిగుణకీర్తనో ద్వేగ
ప్రలాపోన్మాద వ్యాధులను నెనిమిది యవ
స్థలు నభినయించెను. రసజ్ఞుల హృదయములు
తల్లడిల్లిపోయెను. పామరులందరు హాస్యగాని
మాటలకు వశంవదులగుచుండిరి. హాస్యగాడు
కూడ 'భామ' భిన్నభిన్న నాయికల నభినయించు
నపుడు వాగ్రూపమున తత్తదుచిత సఖీ నిరూప
ణము చేయుచు పండితుల హృదయము చూర
గొనుచుండెను. భావయోగ్యములయిన పతా
కాది హస్తములతోడి, స్వాధీనమైన నేత్ర
తారకాభ్రమణముతోడి, నిత్యాభ్యాస వశమై
న నృత్యకౌశలముతోడి, యతని యభినయ
మునకు, సర్వవిద్యలకు జన్మస్థానమై బీజాక్షర
రూపమున రాగివిగ్రహమున నావేశించియున్న
శివుడు నాదతనుడు సుందరేశ్వరస్వామి పుల
కితుడై కనులు తెరచి చూచుచుండెను. మీ
నాక్షీదేవికూడ ముగ్ధయై యతనివంకఁ జూచు
చుండెను. తద్వీథీ వాయువులలో మృదంగస్వాన
ములు తాళగజ్జెలరవములు విరజిమ్మిన లయ
రమ్యాతిరమ్యమైన భాగవతుల సంగీతపు ధ్వని
ప్రతిపొరలో నాడుచుండెను. ద్రష్టలైన లక్ష
జనములలో పసిబిడ్డకూడ రెప్పవేయలేదు. తొలి
కోడి కూసినది. 'భామ' జడతావస్థ నభినయిం
చుచున్నది. రాగము మారినది. తాళము మా
రినది. అది యొక క్రొత్తకీర్తన ప్రారంభించిరి.
మీనాక్షీకనులు నాట్యప్రదేశమునందు నిశ్చల
ముగా నతుకుకున్నవి. ఏకవీర ప్రాణములు
పూర్వములైన యెనిమి దవస్థలు మానసికము
గా ననుభవించినవి. జడతావస్థాభినయవేళ నా
గీతమునకు తాళమునకు దించుకునిపోయినవి.
ఆమె యొడలు విదల్చుకుని చెవులు, మూసి
కొని, చప్పుడు లేకుండ వీరభూపతి యింటిలో
నికి పోయినది. ఆయిల్లామెకుఁ గొంత భాగము
పరిచితము. మంచము వేసియున్న గది యామె
యెఱుగును. కాని మీనాక్షీవీరభూపతులయు,
వీరభూపతి పూర్వప్రణయినియు చిత్రములున్న
గదిలోనికామె వారింటికి వచ్చిన మూడు
సార్లలో నెప్పుడును పోలేదు. మీనాక్షి యామె
కాగది చూపించలేదు. ఏకవీర పోయి మంచ
మున్న గదిలో నొకచోఁ గూర్చున్నది.
కూర్చుండ లేకపోయి పండుకున్నది. సుకుమార
మైన యామె దేహమునకు నేల గ్రుచ్చుకుని
యామె యవిచారితముగాపోయి మంచము
మీద బండుకున్నది. బయటనుండి యాజడ
త్వము కలిగించు రాగము తాళము సన్నగా
వినిపించుచుండెను. ఈమెను జడత్వము సన్న
గా నాక్రమించెను. బయట 'భామ' వేష

గాడు విధవావస్థ యమంగళ మని పరిత్యజించి వాసకసజ్జికాభినయము మొదలుపెట్టెను. రాగ తాళములు మరల మారినవి. క్రొత్తగీతిక యారంభించిరి. వాయుపథమెల్ల నింతకుపూర్వ ము విషాదభావపూరిత మైనది. మరల సం తోషభావములు చెలరేగినది. తాళము చిత్ర గతుల నడచుచున్నది. ఏకవీర కెదలోని దిగులు సన్నగిల్లినది. ఆమె నేదో కోరిక కలచి వేసినది. పండుకున్నది. లేచి యేమియుఁ దోచక నటునిటు తిరిగినది. ఇట్లు తిరుగుచుఁ బ్రక్కనున్న గదిలోనికి పోయినది. దీపము తేగంటవలె వెలుగుచున్నది. మీనాక్షీచిత్ర ము, వీరభూపతి పూర్వప్రణయినీచిత్రము, పైన వస్త్రాచ్ఛాదితములై యున్నవి కావున నామె కవి గోచరించలేదు. వీరభూపతిచిత్రము గోడ కాన్పబడి యున్నది. ఏకవీర కనులు మిఱుమిట్లు గొనెను. ఆమె నిలువున జలించి పోయెను. ఆమె కెదురుగా తనపూర్వప్రణయ మూర్తి సాక్షాత్కరించిన ట్లుండెను. ఏక వీరలో చైతన్యము లేదు. ఆమె మనస్సు జడత్వము తాల్చెను. ఆమె కన్నులు తెరచుకొనియే యున్నవి. ఆ నేత్రము లలో జీవచిహ్నము లేదు. ఆమె గోడ కాను కుని నిల్చుండుటచేత క్రింద బడిపోలేదు. మనోరథము నిశ్చలమయ్యెను. చల్లనిగాలికి గవాక్షము తెరచుకొనెను. బయట నభఃపరి హాసము వినవచ్చెను. ఏకవీర ప్రబోధితయ య్యెను. తాను నాయిక. ఆచిత్రస్థితివలన నది తననాయకుడు వర్తునన్న స్థలము. తాను వా సకసజ్జిక. ఇది దేవుడా! వాయానకు. అప్పుడామె స్థితిలోని యుఁగుల్పనకును రసజగత్తును దాటిన యునికి లేదు. ఆమె మనస్సులో మీనాక్షీ లేదు. అది మీనాక్షీ యిల్లని లేదు. తాను సేతుపతి భార్యనని లేదు. తా నెవరో కూడ లేదు. తానున్నది రసజగత్తు. ఆమె నాయిక. అందులో వాసకసజ్జిక. నాయకునికొఱ కెదురు చూచుచున్నది.

తూర్పు రేకలు తోచినవి. బయటసామగ్రి సంపాదనపు గడబిడ తోచినది. ఏకవీర గది యొక తెలివివచ్చి చీరసర్దుకున్నది. తలవెంట్రు కలు గోళ్లతో చిక్కుతీసికొన్నది. తన నాయ కుడు తన్ను వచ్చి కౌగిటఁ బూను ననుకున్నది.

మరల బయట మార్గవిలోకనను చేష్టా భినయము సంధి గీతము మొదల్లు 'ఇటువచ్చు చున్నాడే, అటువచ్చుచున్నాడే' యనునవి వినఁబడెను. ఏకవీర కనులు అప్రయత్నముగా ద్వారమువంకకుఁ దిరిగినవి. ద్వారము తళతళ లాడినది.

బయట నాట్యసౌందర్యము కన్నులు విచ్చి చూచుచున్న సుందరేశ్వరుని కంటివేడికి పూజారిచేతి చామరము మండిపోయినది. పూ జారి చాకలివానిచేతి కాగడా యంటుకొన్నదని వానిని కోపపడినాడు. నాటకమాడుటకు వేయ బడిన పందిరి మూకుల చివర లెత్తబడినవి. 'భామ' వేషము వేసినవాని కోకచివరలు తగులఁబడి నవి. అదోషము కూడ చాకలివానిపై మోప బడెను. ఎవరో ప్రయోగము చేసిరన్న భ్రాం

తివలన మేళమునకు నాథుడైన వృద్ధబ్రాహ్మణుడు దిగ్బంధము చేసెను. అప్పుడే కృష్ణవేషము వచ్చెను. సుందరేశ్వరునిచూపు చల్లపడి గందరగోళమంతయు తగ్గిపోయెను. తెల్లవారెను. వచ్చిన కృష్ణునియెడల సత్యభామ సమాదరము చూపుచున్న ధ్వనులు మరల లోనికి వచ్చినవి. ఏకవీరకనులు ద్వారమందున్నవి. అందు వీరభూపతి నిలుచున్నాడు. వారిద్ద రొకరివంక నొకరు చూచుకొనుచున్నారు. నాటి కారేండ్లక్రింద సంబాసముద్రమునకు వీరభూపతి వెళ్లినప్పుడు యామెతండ్రి యంతఃపురమున గవాక్షమునుండి యేకవీరచూపులు వీరభూపతి చూపులతో కలిసిన నిమేషమునకు నారేండ్ల తరువాత చెప్పరానన్ని మార్పులు జరిగి యిప్పుడొకరికొకరు తెలియకుండ నాకస్మికముగా మరల చూపులు కలసిన యీ నిమేషమునకు వారి యిర్వురి మనస్సులలో వ్యవధి లేనట్లు తోచెను. ఇరువురును తామొకరి నొకరు తప్ప యింకొకదేమియు నాసమయమున చూడలేదు; ఊహించలేదు. శరీరములతో బాటు మనస్సులతో నాత్మలతో వారిరువురాస్థలమునకే యా భావమునకే లగ్నింపబడిరి. ఆమె యిప్పుడు కోటలో బంధింపబడిలేదు. ఇతడు వీథియందు నిలబడి చేయునది లేక కాదు. వారి యిర్వురి ఈ సంయోగమెట్లు గలిగినదన్న ప్రశ్న రాలేదు. ఆమె యచ్చట నతడచ్చట నేల యున్నారన్న యూహ పోలేదు. వీరభూపతి పరిష్వంగార్థము దగ్గరదగ్గరకు వచ్చుచుండెను. ఏకవీర చేతులు చాచుకొని నిలంబడినది.

ఆమె యొడలెల్ల చెమ్మట పోసెను.

సవ్వడి లేక వీరభూపతి వేయు నడుగు లొక్కటొకటి యేకవీర కామె ప్రాణముల మీద వేయుచున్నట్లుండెను. ఆమె యొడలంతయు స్తంభించెను.

వీరభూపతి కౌగిలించుకొనదగినంత దగ్గరకు వచ్చెను. ఆమెపాదములక్రింద భూమి యుల్లలనాడెను. ఆమె నిలువున పులకించినది.

అత డామెచేతులు తనచేతులతోఁ దాకెను. ఆమె దేహముమీద కొక విద్యుత్ప్రవాహము ప్రవహించెను. ఆమె యొడలంతయు కదలిపోయెను.

అతనిచేతు లామెదేహముచుట్టు చుట్టుకొనెను. అంతవరకు వినవచ్చిన యతనినిశ్వాసవాయువు యొక్క మనోహరమృదుస్వానము వినబడలేదు. ఆ నిశ్వాసవాయువు లోకము పూవులన్నియు పూచిన వనముమీది మందమారుతమువలె నామెఘ్రాణేంద్రియముఁ జొఅగొనెను. ఆమెచక్షుస్సు లతని చక్షుస్సులే చూచుచుండెను. ఆమెకన్నులలో వైవర్ణ్య ముదయించెను. ఆమె త్వగింద్రియము చర్మదఘ్నముగా శిశిరాతిశిశిర మయ్యెను.

అత డామె నెదురొమ్మున కాన్చుకొనినాడు. ఆమె నేత్రములు తెరుచుకొని యుండియు నతనివంక జూచుటలేదు. వానికి చూచునట్టి గుణము పోయినది. కన్నులనిండ నశ్రువులు నిండియుండెను. అతని యాకౌగిలింతలోని చల్లదనము ఆమెరక్తములో ప్రవేశించెను. ఆమె

కు భూమధ్యరేఖాప్రాంతస్థుని నుత్తరధ్రువ సమీపమున కొక్కసారి కొనిపోయినట్లయ్యెను.

అత డామెను గాఢాలిగాఢముగా కౌగిలించుకొనెను. ఆమె ఘ్రాణేంద్రియమున కతని నిశ్వాసపరిమళ మనుభవించు శక్తిపోయినది. గట్టిగా కౌగిలించుకొనుటచేత నామె హృదయమునుంచి ధ్వనికితి వచ్చినగాలి యామెకంఠమందు స్తంభించిపోయెను. అతని యా కౌగిలింతలోని చల్లదనము ఆమెలో నరమునరమున వ్యాపించినది. ఆమె హృదయములోని సర్వనాళములు నామహాస్పర్శసుఖ మనుభవించినవి.

అత డామె పెదవిపై నొక్క ముద్దిడెను. ఆమె జిహ్వేంద్రియ మాముద్దురుచి తెలిసికొనలేదు. అతనిస్పర్శ యీసారియామెలోని యస్థిసంచయమునకుఁ గూడ తాకినది. ఆమెకు హృదయసంచలనమునందు మాత్రమే స్థితి. తక్కిన సర్వాణువులయందుఁ బ్రళయము. చక్షుశ్శ్రోత్ర ఘ్రాణజిహ్వేంద్రియ జ్ఞానమంతయు త్వగింద్రియమందు లీనమయి యాస్పర్శగుణ మతిక్రాంతమర్యాదమై యామెయున్న పదార్థవాచ్యమైన సర్వమునందు నిండినది. మంచుగడ్డను కౌగిలించుకొన్నట్లుగాఁ జైతన్యపువేఁడి కానరాని యామె కౌగిలి వీరభూపతి కప్పుడు తెలిసినది. వెంటనే యతనికి ప్రబోధము కలిగినది. ప్రబోధము వెంట ప్రపంచ మంతయు గోచరించినది. తాను స్థానాపతి. ఆమె తా నాజేండ్లకుపూర్వము ప్రేమించిన యువతి. ఆమెపేరు తనకు తెలియదు. ఆమె యిచ్చట యెందుకున్నదో తనకు తెలియదు. తాను చేసినతప్పు సర్వము తత్క్షణ మాతని మనస్సులో స్ఫురించెను. అతడు దిగ్భ్రాంతి పొందెను. ఆ వెనుకటి నిముసమున మహానందము. మఱునిముసమున మహాసంశయావస్థ. ఆమెలో ప్రాణమున్నట్లు లేదు. ఆమె మూర్ఛపోయినదా ? గతించినదా ? వీరభూపతి తొందరపడెను.

బయట నాటకము చివరకు వచ్చినది. మీనాక్షి వెనుతిరిగి చూచెను. వెనుక నేకవీర లేదు. పరుగెత్తుకొని మేడమీదికి వచ్చెను. ఆమె గదిలోనను లేదు. క్రిందకు మరల దిగఁబోయి యయినఁ జూతమని రెండవగదిలోనికిఁ బోయెను. నేలపడియున్న యేకవీర, ఆమెవద్ద విషణ్ణుడైయున్న తనపతి. ఏకవీరలో మీనాక్షి తనపతి పూర్వప్రణయినీరూపము గుర్తించినది. కాని తనపతికిఁ జెప్పలేదు. ఈదృశ్యముచూచి యామె మనస్సు పరిపరివిధములఁ బోయినది.

వీరభూపతి యామెను చూచిన వెంటనే వచ్చి అతిదీనుడై జరిగిన సర్వము నామెకు నివేదించెను. అసంభవమైనది యతనిమాటల లోనను, అయథార్థమైనది యతనిమొగము లోనను, యేమియు కనంబడలేదు. మీనాక్షి పోయి యేకవీరను ప్రబోధించు ప్రయత్నములు చేసినది. ఆమె స్పర్శవలన నామెకు మరల హృదయమునుండి వేడినెత్తురు నరములలో నెత్తురులో ప్రవహించెను. చర్మమున

కు వేడిమి వచ్చెను. నిశ్వాసమాడెను. కన్నులు తెరువుడు పడెను. చెవులకు శబ్దము విన వచ్చెను. సర్వేంద్రియజ్ఞానము కలిగెను. ఆమె మనస్సు సహస్రధా పరుగెత్తెను. ఆమె తొందరలో లేచి లజ్జావనతవదనయై మీనాక్షి వెనుక నిలంబడెను. వెన్నెలలో దీపము దగ్గర నొక వస్తువునకు రెండు నీడ లుండును. దీపపు చిక్కనినీడ; వెన్నెల పలుచని నీడ. వీరభూపతికి వారిద్దరా తని కా రెండు నీడలు. మీనాక్షి దీపపు నీడ. ఏకవీర వెన్నెలనీడ. బయట నాటకమయిపోయినది.

౨౪

దిగ్భ్రాంతులయి యల్లే ముగ్గురును అర గడియసేపు నిలుచుండిరి. ప్రతివిలిప్తయు నేక వీరావీరభూపతులకు నొక మహాయుగమంత భారముగా నుండెను. వీరభూపతి యెవ్వరో యేకవీరకుఁ గొంచెమర్థమయినది. కాని నిశ్చయము కాలేదు. వీరభూపతి కేగోడును తెలియ లేదు. కొంత సేపటికి అతడు మాట పెగుల్చుకుని మీనాక్షిని ప్రశ్నింపఁబోయెను. మాట రాలేదు. మీనాక్షి యతని యభిప్రాయము తెలుసుకుని యామె కుట్టాన్ సేతుపతి భార్య యని చెప్పినది. వీరభూపతిమీదఁ బిడుగుపడినట్లయ్యెను. నిలుచున్నవాడు పెద్దపెట్టున కేక వేసి నేలఁ జదికిలఁబడి 'అయ్యయ్యో!' అని తలవంచుకుని కుడియరచేతితో మాడపట్టున మోదుకొనెను. ఆ మఱునిముసమున నాతనికి స్మృతిలేదు. ఈసంఘటనము వలన నేకవీరకు సర్వ మవగతమయ్యెను. మీనాక్షి పైగా విప్పి చెప్పెను. "ఈయన యేనాపతి. స్థానాపతి. కుట్టాన్ మహారాజు ప్రాణస్నేహితుడు. ఏకవీరా! ఇది విచిత్రసంయోగము. నీవివాహమునకు పూర్వము నీవీతనిని నావివాహమునకుఁ బూర్వము నేను కుట్టానును ప్రేమించితిమి. వారు మనలను ప్రేమించిరి. దైవసంఘటనము వ్యత్యస్త ఫలితమైనది. వారిద్దరు పరమమిత్రులైరి. నేను పరమమిత్రుని భార్యనగుట తెలిసి నీభర్త తన ప్రేమబంధము కోసివేసి నాయందు సోదరీప్రేమ నిలిపినాడు. నేను మీ యింటికి రాకపోకలకు కారణమిదియే. పాప మాకుట్టాణ నాడుగా నీయందలి ప్రేమచేఁ బరిభ్రమించుచున్నాడు. కాని రాచకార్యము లతనిని నీనుండి దూరము చేసినవి. ప్రేమోద్వేగియగు నతడు నేడు వచ్చునో రేపు వచ్చునో. ఉదయుఁ సేతుపతిగారు రామనాథమునకు బయలుదేరి నాల్గునాళ్లయినది. నీయంతఃపురవర్తనము వీరభూపతికి నీదగు కుట్టాన్ భార్యాత్వము తెలియనీయలేదిన్ని సంవత్సరములు. నేటిరాత్రి యీవిచిత్ర సంయోగము. నీవింతయుద్వేగ ప్రణాయినివి."

ఈ చివరమాట లేకవీరకు వినంబడలేదు. తనయెడల కుట్టాణ ప్రేమచలితుడని విన్నప్పుడు, అతడు నేడో రేపో వచ్చునన్నప్పుడు నామె నేత్రములలో నొకవిచిత్రసంచలనము కలిగినది. మీనాక్షి మాటలాడుచునే యున్నది. ఏకవీర త్రాచుపామువలె చర చర మేడదిగిపోయి కల్యాణమంటపమున కెదురుగా నిలుచున్నది. భాగవతు లందఱు వెడలిపోయి

రి. జనము నవ్వడి పదింటికి తొమ్మిదివంతులు తగ్గెను. స్వామిని కదల్చుటకు పూజారులు ప్రయత్నము చేయుచున్నారు. ఏకవీర తూర్పు దిక్కునఁ జూచెను. సూర్యభగవానుఁడు ఎఱ్ఱని నిప్పులు గ్రక్కుచున్నాడు. ఏకవీరకు భయమై కనులు మూసికొన్నది. తన దేహమందు బ్రత్యణువునందు వీరభూపతిస్పర్శసుఖ చిహ్నములు ముద్రితము లైనట్లు తోఁచిన దామెకు. కనులు తెరచినది. ఎదురుగా గుఱ్ఱపువాళ్లపిల్ల యమృతము నిలుచున్నది. చింపిరిజుట్టు. మాసిన పరికిణీ. చొక్కా లేదు. దానికన్ను లెఱ్ఱగా నున్నవి. ఇంతకుముందా తూరుపుదూరాలఁ దోఁచిన సూర్యబింబ మీపిల్లగాఁ దనదగ్గిరకు వచ్చినట్లున్న దామెకు. ఆమె నిలువెల్లఁ జలించిపోయినది. కనులు మూసికొన్నది. సూర్యబింబ మొకకంటికి, నా పిల్ల యొకకంటికిఁ గనంబడిరి. వా రిద్దరు తన దేహమునందుఁ బ్రవేశించిన ట్లయిరి. ఆమె కన్నులు గిర్రున తిరిగినవి. ఓర్చుకోలేక కన్నులు తెరచి తూర్పువంకఁ జూడక, యమృతమున్న మొడఁ జూడక సుందరేశ్వరునివంక జూచెను. చాలనాళ్లుగా దేవుని కొక సంకల్ప మున్నది. ఆనాటి నాటకప్రదర్శనమువలన స్వామి యా సంకల్ప ముత్తేజిత మైనది. స్వామి కనులు తెరచు సంకల్ప వికల్పములు సహస్రముఖముల విజృంభించు మనస్సునకై ప్రతీక్షించుచుండెను. ఆసమయమున నేకవీర మనస్సున సంకల్ప వికల్పములు శతసహస్రముఖముల విజృంభించుచుండెను. ఏకవీర కనులు భగవంతుని కన్నులతోఁ గలసెను. స్వామి యా చూపు వెంట నామెలోఁ బ్రవేశించెను. ఏకవీర భగవంతుని ప్రవేశభారమున కాగలేక మూర్ఛపోయినది. స్వామివిగ్రహము పూజారులచట నుండి కదల్పలేకపోయిరి.

రాబర్టు డి నోబిలియను నొకపోర్చుగీసుక్రైస్తవమతవ్యాపకుడు సన్న్యాసివేషము వేసికొని తత్త్వబోధకస్వామి అని పేరుపెట్టుకుని పరిబోధితులుగాని సామాన్యులను మతాంతరులఁ జేయుచున్నాడు. విగ్రహారాధన దూషించుచున్నాఁడు. నాలుగేండ్లుగా నతని యాపని భగవంతుడు హర్షించినాడు. నేటి కతని ప్రాబల్యము మితిమీరుచున్నది. వాని పని కాపు చేయవలెనని చొక్కనాథశివుని యాజ్ఞ. ఏకవీరలో స్వామియాజ్ఞ వినంబడినది. ఆమె లేచి నిలంబడినది. స్వామికదలినాడు. జన మపుడే చుట్టును మూగిరి. వార్త పురమెల్ల వ్యాపించెను. అంతఃపురస్త్రీ; అప్సరస; మేలిముసుగు లేక దేవుని వెంటఁబోవుచుండెను. జను లామె సౌందర్యమునకు, నామెకన్నులలోని యగాధత్వమునకు మెచ్చుకొనుచుండిరి. భయపడుచు నుండిరి. అందఱును చొక్కనాథశివుని యాలయముముందున కేగిరి. స్వామికళ్యాణమున కచ్చటపెద్ద పందిరి వేయబడెను. ఏకవీర యచట నిలుచున్నది. స్వామివాహకులు నిలువబడిరి. జనము దూరముగా గ్రిక్కిరిసి పోవుచుండిరి. జాముప్రొద్దెక్కెను. వీరభద్రభట్టరు నతని వెంట నలుగురు దాసీలును వచ్చి యేకవీరకు

ఎడ్లబండి

[ఇండో పరిషియను విధానము] చిత్రకారుడు: అబుల్ హసన్.

(కాశీవాసి శ్రీ సీతారాం షా గారి చిత్రసంచయమునుండి)

శ్రీ త్రివేణీపత్రికా సంపాదకుల దయతో నొసగినది.

నమస్కారము చేసిరి. ఆమె మాటాడలేదు. దాసీలు 'అమ్మా! ఇదియేమి? పోదమురమ్మ' నిరి. ఇంకొక దిక్కునకుఁ జూచెను. మీనాక్షి వచ్చెను. ఏకవీర "ఇంటికి పోదము రా. అంతఃపురస్త్రీ లిట్లు వత్తురా? ఇదియేమి యాగడ మమ్మా" యనెను. ఏకవీర భ్రూభంగము చేసెను. ఆమె నెవ్వరును బలవంతముగా లాగుకొనిపో బ్రయత్నించలేదు. ఆమె యెవ్వరికోసమో యెదురుచూచుచున్నట్లుండెను.

ఎవరో రాజస్త్రీ యంతఃపురము వదలి వచ్చి పిచ్చియెక్కిన దానివలె బజారులవెంట బోవుచున్నదన్న వార్త నోబిలికి తెలిసినది. తన మతములో గలసిన యిద్దరు ముగ్గురు శిష్యులను వెంటఁబెట్టుకొని వలలో పిట్ట బడినదని తెలిసిన వేటకానివలె బరుగెత్తుకొని వచ్చెను. పగలు రెండుజాములైనది. చొక్కనాథసుందర శివునికంటిమంట భగ్గురని మండిపోవుచుండెను. నోబిలి జనమును తోసుకొని లోనికివచ్చినాడు. ఏకవీర కన్నులు విచ్చిచూచెను. నోబిలి ఆచూపు సాగలేకపోయెను.

ఏకవీర మందహాసము చేసినది. నోబిలి నిలువ ద్రొక్కుకొనెను.

జనము నిశ్శబ్దమైనది. సూది పడిన ధ్వని వినంబడుచున్నది.

* * *

తరువాత నేకవీరకు నోబిలికి వాగ్వాదము జరిగెను.

అందులో నోబిలిసిద్ధాంతము లేకవీర ఖండించి తనమతమును నిలబెట్టుకొనెను.

* * *

చివర కేకవీర యిట్లు తన వాదమును ముగించెను.

ప్రతిదేశములోనను జనసామాన్య ముందురు. సంఘమున నుచ్చస్థాన మాక్రమించువారు నుందురు. అందఱకు వివేకము సమానముగా నుండదు. ఏదేశమందైనను జనసామాన్యమునకు మతసారస్వతాది విషయములలో విశేషము తెలియదు. వారి కెవడేమాటచెప్పిన నదియే వేదము. విద్యగలయొకసంఘభాగమున గూడ మూఢు లుందురు. వారిని నీమతములోనికి ద్రిప్పి నీబుజములు చట్టలు పొంగ నక్కఱలేదు. ఇంకొకసంగతి జెప్పెదను వినుము. బుద్ధి యెవనిసొమ్ము? వేళనుబట్టి యొకని బుద్ధి పనిచేయదు. ఒకమందబుద్ధియే సంతోష వేళ లోకములు జయించిన వానివలె మాట్లాడును. అర్జునుడంత మహావీరు డొకసమయమున కర్ణునిజూచి బెదరినాడు. అది వేళావిశేషము. వాదమునకు బైవాద మెప్పుడు నున్నది. తీవ్రతరవాదివచ్చినపుడు లొంగిపోవుసిద్ధాంతములు ప్రతిపాదించియేమి ప్రతిపాదించకయేమి? లోకమందరు మూఢులై యొక నీచమత మవలంబింతురనుము. ఆమతముండియేమి? లేకయేమి? నేఁడొకవందమంది నీమతస్థులైరి. రేపు నీతల దన్నినవానిమాటచే వారు వానిమత మవలంబింతురు. ఇది వృథాప్రయాస. మహావిజ్ఞాన

ఖని తనమోక్షము తాను సాధించుకొనును. సనాతనధర్మము యుగములతరబడి నిలచినది. నీమత ప్రాబల్యము బౌద్ధమత ప్రాబల్యముతోఁ బోల్చుకొమ్ము. దానిని గోట జిదిమినాడు శంకరుడు. తురుష్కులు కత్తిచూపి, తమమతము చూపి అదా యిదా అన్నారు. ఉత్తరమున చైతన్యమీరాబాయి ప్రభృతులు, పడమర రామదాసు శివాజీప్రభృతులు, తూర్పునవిద్యారణ్యులు నుదయించి శివునకు ప్రీతిచేసిరి. మీరింక నీమతమిట్లే ఘోషింతురా మీకుఁ దగినవారు మీకు నుదయింతురు. అవివేకుల యందలి యేకదేశఫలితము వలన లోకవంచనముగాక బ్రహ్మప్రీతిలేదు. భగవద్గీత చదువుకొనుము. "యదాయదాహిధర్మస్య గ్లాని ర్భవతి భారత! అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్." ఆమెగొంతు చివరకు రాను రాను పెద్దదైనది. కనులు నిప్పులు గ్రక్కెను. నిలువెల్ల కదలిపోయెను. 'సృజామ్యహం' అని విరుచుకుని పడిపోయెను. ప్రొద్దు గ్రుంకుచుండెను. దాసీలు వీరభద్ర భట్టరు మీనాక్షియు నామె నింటికి దీసికొనిపోయిరి. ఊరిలోని నగముజన మచ్చట నుండెను. ప్రొద్దుటినుండి యెవరికిని భోజనములేదు. డినోబిలి యచ్చట నిలువలేకపోయెను. జనుల నిందావాక్యములు వినలేక తలవంచుకుని యదేపోత పోయెను. అతడు గతించిన నాలుగేండ్లుగా నిర్మించిన సౌధ మానాటితో నేలకు గూలెను. అతని శిష్యులు తలా ఒకత్రోవ పట్టిరి. జనులు సంజ చీకటులలో నొకరినొకరు త్రోసికొనుచు నిండ్లకుపోయిరి. భర్తజీవితమును సుఖపరచవలెనని తల్లి నేర్పించిన యేకవీర చదువు సుందర చొక్కనాథ శివుని కుపయోగపడినది.

౨౬

ఏకవీర మరునాడు ప్రొద్దు తిరిగి నిదుర లేచినది. ఆమెకు వెంటనే స్మృతికి వచ్చిన సంగతి వీరభూపతి కౌగిలింత. ఆపరిష్వంగపారవశ్యముపోయి దానిలోనున్న యొక మహానుభూతి యామెసర్వావయవములయందు రక్తనాళములయందు వ్యాపించినట్లే యున్న దామెకు. రెండవది విపరీతమైనయాకలి. ఆ వెనుకటిదిన మేమిజరిగెనో యామెకు స్మృతిలేదు. పరిచారికలు వేన్నీళ్లుపెట్టి తలంటి సుగంధద్రవ్యము గలంది స్నానము చేయించిరి. దీర్ఘములైన యామె కేశపాశము దులిపి యగురుధూపములు వేసిరి. ఒడలినిండ సువాసనా ద్రవ్యములు పూసిరి. జరీయంచులు పూవులుగల తెలిపట్టు చీర కట్టిరి. సుకుమారములు తేలికలైనవి మధురములైన పదార్థము లారగింపించిరి. ఒడల నగలు కొద్దిగా నలంకరించిరి. ఇంతలో నొక సేవకుడు పరుగెత్తుకునివచ్చి కుట్టాన్ సేనాపతి మహారాజు వచ్చుచున్నాడని యీపాటికి నగరద్వారము చేరియుండునని తన ప్రేమచిహ్నము దీర్ఘరమణీయ స్ఫాపదదామము భార్యకు పంపెనని తానామెను మాచునపు డది యామె ధరించియుండవలయునని చెప్పి నోధుమువన్నె త్రాచువలె తళతళలాడు నానగ నిచ్చెను. ఒక పరిచారిక తానది యందకొని యేకవీర మెడలో

వైచెను. ఏకవీర వలదనలేదు. ఆమె మొగమున నంగీకారము లేదు. ఆహార మామె కాంచీప్రదేశమువరకు వ్రేలాడెను. అసూత్రము రైకలేని చోట మెడమీదఁ దగిలి యామెకువిపరీతమైన సన్ననికత్తివాదర యంటుకున్నట్లయినది. ఆమె తాళలేక దొడ్డిలోనికిఁబోయి, తెక్కినయాకులు కోయబడి సన్నని తెల్లని విరిసిన మువ్వాకుగల యరటిబోదె మొదల నిలుచుండెను. ప్రొద్దు మూడుజాములు దాటినది. ఆమె యటనుండి కదలలేదు. పరిచారిక లొకరిద్దరామెను పలుకరించుటకు భయపడిపోయిరి.

నురుగులు క్రక్కుచున్న గుర్రములుగల రథమునుండి కుట్టాన్ దిగెను. స్నానముచేసెను. స్నానము చేసినంత సేపు ఏకవీరను గూర్చియే ప్రశ్నించెను. దాసీ లేకవీర నిన్నటికథ చెప్పిరి. అత డాశ్చర్యపోయెను. అల్పాహారము తీసికొనెను. తీసికొనినంత సేపు ఏకవీరను గూర్చియే ప్రశ్నించుచుండెను. ఏకవీర యంతఃపురమును వదలి య ల్లుగుట యెట్లున్నదన్న దొకదాసీ. కుట్టాన్ సమాధానము చెప్పలేదు. అతని యెదలో నేకవీర దేవతామూర్తి యనిపించినది. పసపు పచ్చని సన్ననిపట్టు దోవతి బూదిరంగు జరీపూవుల పసపు పచ్చని పట్టుత్తరీయమును ధరించెను. తలకు ఘుమఘుమలాడు మందార నూనె రాచెను. కర్పూరపు తావులు చిమ్ము తాంబూలము సేవించెను. ఇంతసేపు ఏకవీరను గూర్చియే ప్రశ్నించుచుండెను. ఒకదాసీ ఏకవీర చదువుకు నంద ఱాశ్చర్యపడి రనెను. కుట్టాన్ మనస్సులో ప్రేమప్రవాహము కట్టలు తెగి పోయెను. ప్రొద్దు మూడుజాములు దాటినది. కుట్టాన్ ఏకవీరను చూచుట కామె గదిలోనికి బోయెను. ఆమె యచ్చటలేదు. ఒకపరిచారిక దొడ్డిలో నున్నదని చెప్పెను. అచ్చటికి పరుగెత్తుకొని పోయెను.

ఒంటి మువ్వాకువిరిసిన యరటిచెట్టుక్రింద నిలుచున్నది యేకవీర. ఆమె మెడలోఁ దాను పంపించిన హారము తళతళ యెండపొరలో మెరయుచున్నది. సౌదామినీగర్భమైన సితమేఘమలంకరించుకున్న శరల్లక్ష్మివలె నామె కుట్టాన్ కన్నులు మిరుమిట్లుగొలిపెను. కుట్టాన్ పరుగునపోయి కౌగిలించుకోవలె ననుకొనెను. ఏకవీర మొగము విషణ్ణమై యున్నది. కుట్టానామెను సముత్సాహపరుపనెంచి నవ్వెను. ఏకవీర మొగము వికృతమయ్యెను. కుట్టానామెను సమీపించెను. ఆమె వెనుక వెనుకకుఁ బోయెను.

కుట్టాన్ కన్నులలో ప్రేమ కురిసినది. ఆమెకన్నులలో భయము విరిసినది. కుట్టాన్ మాటాడుద మనుకున్నాడు. ఆమె పరాంగన కాదు. ఇదివరకే తన్ను ప్రేమించినది; తాను ప్రేమించలేకపోయినాడు. ఇప్పు డా ప్రేమ ముసురుకొని వచ్చినది. 'బాగుగా నున్నావా? ఏమి చేయుచుంటివి?' మొదలగు ప్రశ్నలకు తావు లేదు. తన ప్రేమకు దగిన దొక్కటియే. అది యొకగాఢ పరిష్వంగము. తాను మాటాడలేక పోయినాడు. అతని కన్నులవెంట నీరు గిర్రున తిరిగెను. గొంతుకలో గాద్గద్య మేర్పడెను. ఏకవీర యతని నాగుమన్నది. అతఁ డొకయడుగు

ముందునకు వేసెను. ఏకవీర యూంచపెట్టినది. కుట్టాన్ నిలచిపోయెను. ఏకవీర యేడ్చినది. కుట్టాన్ మరల నొకయడుగు వేసెను. ఆమె తన్ను తాకవలదన్నది. తాకినచో చచ్చిపోయెద నన్నది. ఈమాటలు కుట్టానునకు వినిపించలేదు.

అతనిగొంతుక విడివడెను. ప్రశ్నమీదం బ్రశ్నగా నొక లక్షప్రశ్న లతనినోట వెలువడెను. 'ఇంతచదువెవ్వరు నేర్పితివి? క్రైస్తవ సన్న్యాసి నీముందు నోరు మెదపలేక పోయెనట కదా? అంతఃపురము వదలిపోవుట కెట్లుసాహసించితివి? నిన్ను సుందరేశ్వరు డేమైనం బూనెనా? నేను నిన్ననైన వచ్చితిని కాదు. వచ్చినచో నీవిజయమున కెంత సంతోషించి యుందును!' మరల నింకొకరీతి ప్రసంగము చేసెను. 'ఇన్నాళ్లుగా నిన్ను ప్రేమించజాలనందుకు క్షమించుము. దానికిఁ గారణము నీకు జెప్పితిని. ఆకారణము నాల్గునెలలక్రిందనే కారణము కాకుండ బోయెను. దుర్విధి నన్నుమధురనుండి తరిమినది. హఠాత్తుగా నిన్ను కలుసుకుని పొందుమహానందమునందలి యాశ నీకు నాచేత నుత్తరము వ్రాయించలేదు. నామిత్రుడు వీరభూపతి భార్య మీనాక్షి—'అని కుట్టాన్ మొదలుపెట్టగనే యేకవీర పారిపోజొచ్చెను. ఆమె వీథివాకిలిదాటి బజారముదాటిపోయెను. కుట్టానామెవెంట బరుగెత్తెను. అరజాము ప్రొద్దుండెను. వీథిలోనికివచ్చి యేకవీర తలయెత్తి చూచెను. మీనాక్షీదేవి దేవాలయ శిఖరపుబంగారపు తొడుగు యెండలో ధగధగ మండిపోవుచుండెను. ఇంతలో కుట్టాన్ ఏకవీరను గలసికొనెను.

కుట్టాన్—ఎక్కడకు పోవుచుంటివి.

ఏకవీర—వైగై నదికి.

కుట్టాన్—ఎందుకు?

ఏక— నా యెడల మహాఘమున్నది. అది కడిగివేయుటకు.

గుర్రపువాళ్లపిల్ల యమృతము దువ్విన తలతో పరికిణీ తొడుగుకొని చొక్కా తొలిచి - బడి వదలిపెట్టిరి - యింటికి వచ్చుచు 'అరంజేవిరుంబు', 'అరవదు శినం' అని పిచ్చిపిచ్చిగా పాడుకొనుచు వచ్చుచుండెను. ఆమె యేకవీరనుచూచి భయపడి పారిపోయెను. ఏకవీర మరల బరుగెత్తెను. కుట్టాన్ వెంబడించెను. వైగై చూపుమేరలో నిలచెను. కుట్టానున కేకవీరకు మధ్యవందగజముల దూరముండెను. ఏకవీర గాలి పొరవలె నెగిరిపోవుచున్నది. కుట్టాన్ పర్వతమువలె గదలలేకుండెను. ఏకవీర కెదురుగా నొకసన్న్యాసి వచ్చుచుండెను. ఏకవీర యతనినిజూచి నిలువున గంపించిపోయి కన్నులు రెండుచేతులతో మూసికొనెను. సన్న్యాసి యామె వంకనైన జూడలేదు. ఆమె యున్నయెడ దాటి సన్న్యాసి నెమ్మదిగా గుట్టాన్‌దగ్గరకు వచ్చుచుండెను. కుట్టాన్ చూచెను. ఏకవీర నిలుచున్నది. సన్న్యాసివంకజూచెను. కుట్టాన్ ఒక మహాశ్చర్యము పొందినట్లు దేహమువెనుకకు గదల్చెను. సన్న్యాసి తలయెత్తలేదు. కుట్టానతనిని పలుకరించెను.

కుట్టాన్—వీరా! ఇది యేమి?

(సన్న్యాసి తలయెత్తెను. ఎదుట కుట్టానును చూచెను. వీరభూపతి కన్నులలో బాష్పము లేర్పడబోయి వెనుకకు మరల్పబడెను—కుట్టానున కనేకములగు నూహాలు తోచెను. తన మీనాక్షిప్రేమ యితని సన్న్యాసమునకు గారణమనుకుని

'స్థానాపతీ! క్షమింప లేకపోతివి!'

అన్నాడు. వీరభూపతి కన్నులలో జాలి పొడసూపెను.

దూరమున నేకవీర మరల నడచుచుండెను. కుట్టాన్ వీరభూపతిని వదలి యామెను మరల ననుసరించెను. ఈసారి యేకవీర నడువలేక పోయెను. కుట్టాన్ యేకవీర నందుకొనెను. ఇరువురును గజమెకముగా వైఁగై నీటి పొరవద్ద నామెయు నివతల నతడు నుండిరి. కుట్టానునకుఁ గోపమువచ్చెను.

కుట్టాన్—'అడుగు వైచితివా! నిన్ను బలవంతముగ నింటికిఁ దీసికొని పోదును.' ఏకవీర కదలలేదు. వీరభూపతి, తన ప్రేమ, దాని విచిత్ర పరిణామము పూసగ్రుచ్చినట్లు చెప్పెను. తన దేహములోనున్న ప్రతి యణువు వీరభూపతి స్పర్శ ననుభవించుచున్న దని చెప్పెను. అది యింకొక విజాతీయస్పర్శ తాళుకోలేద నెను. కుట్టాన్ చివరిమాటలు వినలేదు. అతఁ డాలోచనలోఁ బడెను.

పడమట లోకబంధుఁ డస్తమించఁ బోవుచున్నాడు. విచిత్రముగఁ జీకట్లును ఎర్రని కాంతులు నొక్కసారి లోకముమీఁదికి వచ్చెను. ఏకవీర మొగము తూర్పునకుఁ దిరిగి యున్నది. కుట్టాన్ పడమటికిఁ దిరిగియున్నాడు. ఏకవీర మొగమునఁ జీకట్లు, కుట్టాన్ మొగమున వెలుతురు వ్యాపించినవి.

కుట్టాన్ చివరకు మాట్లాడెను. 'ఇది యొక విచిత్రకథామంటపము. దీనికి మనమిద్దరము, మీనాక్షీ వీరభూపతులు నాలుగు స్తంభములము.' ఏకవీర యొకవిచిత్రమైన ప్రశ్న వేసెను. 'మీరు నన్నింకను ప్రేమింతురా?' ఆమె పెదవులనందుండి యొకసన్నని నవ్వు వినంబడెను. తపస్వియైనకుట్టాన్ తా నామెను ప్రేమించుచున్నా నన్న సంగతి చెప్పలేదు. అతఁడు ప్రేమచే కదలిపోయెను. ప్రేమప్రవాహ మతనిమీఁద విఱుచుకొని పడినది.

హఠాత్తుగా కుట్టాన్ రెండుచేతు లామె దేహముచుట్టు చుట్టుకొనెను. అంతవరకు వినవచ్చుచున్న వైఁగైతరగల చెపకలసవ్వడి గాలి రివ్వుమన్న సడి యామె చెవులకు వినంబడలేదు. ఆమె కన్నులు చీకట్లను చూచుచుండెను. ఆమె ఘ్రాణేంద్రియమునకు గాలిలో నొక వగరువాసన తోచెను. ఆమె త్వగింద్రియము చైతన్యరహిత మయ్యెను.

అతఁ డామెపెద వొమ్మున కాన్చుకొనెను. ఆమె నేత్రములలో చూపు తప్పిపోయెను. ఆమె దేహములోని రక్తము ప్రాణవాయువును భరించలేకపోయినది. ఆరక్తమంతయు మృత్యుస్పర్శవలనఁగలుగు శైత్య మలవరించుకున్నది.

అతడామెను గాఢాతిగాఢముగా నొక్కు-కొనెను. ఆమె నాసారంధ్రములలోని శ్వాస మాడలేదు. ఆమెనోరు కొంచెముగాఁ దెరచుకొనెను. ఆమెలో నాడి నిలిచిపోయెను.

అతడామెపెదవి తనపెదవితోఁ దాకెను. ఆమె హృదయములో ప్రాణవాయువు నిలచిపోయెను.

ఇదియంతయు కన్నుమూసి కన్ను తెరచునంతలో జరిగెను. కృట్టానునకు ప్రబోధము గలిగెను. తనకౌగిలిలోని నిర్జీవపదార్థ మతడు వెనుకకు ద్రోసెను. అది మోకాటిబంటి నీటిలోబడి చప్పుడయ్యెను.

చీకటులుక్రమ్మి పల్లనిగుడ్డ కప్పబడిన గతప్రాణివలె వైఁగై తరలిపోయెను.

అంకితము

ప్రభల రామబ్రహ్మానందమునకు

నీలోన నవవవల్ నించుకొన్న మనీష పూతావివలె దెసల్ ముంచకుండ
నీయందు నీరత నెగడినదాతృత యెల్లదిక్కుల ముసురెత్తకుండ
నీమై సహజమై జనించినట్టిరసాత్మ తరమైనలోతులు తడవకు
నీయెడందపసందు నిల్పుశిల్పజ్ఞత కృతి మేడ నిటుకలు నతుకకుండ
నైకగుణచిహ్నముల సమాహారమైన-నీయెడదవాని నిండు నిండించకుండ
నీయొండలితోడిపాటుగ మాయెడందఁ-గూడఁజిచ్చిడితివి నన్ను గాఢకోపి!

గురువయి మిత్రమై తలచుకొంటిని నీరచితంబు లౌకృతి
స్ఫురణల నాకు నంకితము సొంపులునింపులు నింపుడంచు నా
సరసము తారుమారయి విషాదపుటుద్ధృతి పుక్కిలింతయై
విరచిత మస్మదంకితము విస్పద నీయొటనున్న కోసమై.

అలప్రతిపద్యముం జదువునంతకుఁజంపెదు, విందు, దానియం
దలి ప్రతియక్కరంబుకళనంబును దానఁబొసంగు నర్థమం
దలి వలనంబు వాని యవినాస్థితి యూరక మెచ్చిమెచ్చి మీ
రలు కవిసార్వభౌము లవురా! యనుచుందువు నేటి కిచ్చటో!

నిను మెచ్చఁబోవుచుంటిని-నను మెచ్చుచునుంటి నీవు నను మెచ్చుటతో
డన జీవితంబు ఫుచ్చిలి-నినుమెచ్చగ వేరుత్రోవ నే నెఱుగమికిన్.

నాకయి నిల్వయుండిన దినంబులు నీగతి వెళ్ళఁబుచ్చి యెం
దో కలియంగ పిలుకలదో నిను నంచని యూహ నేతు, నీ
లోకమునందు పూర్వజనిలో స్మృతియుండదు, నీవసించుపై
లోకపుజీవులందు స్మృతిలో జనిపూర్వత గూడియున్నదో?

౧

నాగయ్యశాస్త్రి నవనవనగర ప్రఖ్యాత పౌరులలో నొకఁడుకాఁడు. పిత్రార్జితమగు స్వల్ప భూవసతి నాధారముచేసికొని, సంతృప్తి సకలైశ్వర్యములుగ నెంచి, కాలము గడుపుచుండువాఁడు. అట్టివాని పిండివలె నింటనణఁగియుండెడి వానికింత ప్రశస్తి యిపుడెట్లు వచ్చెను? పురమువంకఁ జూచినను నాగయ్యశాస్త్రిని గుఱించి చెప్పుకొనువారే కానఁబడుచున్నారు. బజారులలోను, బహిరంగ ప్రదేశములందును, ప్రజల ప్రసంగములకు ప్రధానవిషయము శాస్త్రియె! నీరాటరేవులందలి సెలఁతలు మొదలుకొని, పాఠశాలలలోని బాలుర వఱకును పట్టణవాస్తవ్యులు శాస్త్రి ముచ్చటలే ప్రస్తావించుచుందురు. చిన్నలు పెద్దలు, స్త్రీలు పురుషులు,—ఎల్లరును నాగయ్యశాస్త్రి చరితమునే రామస్మరణముగఁ జేసికొన్నారు. దీనికిఁ గారణమేమి?

ఏదేని గొప్పవిశేషమున్నఁ గాని యొకనిగుఱించి యైన జను లింతగఁ జెప్పుకొనుచుండరు. ఏలాటరీలో బహుమానమో, ఏ పెద్దపరీక్షలోని గెలుపో, ఏ గొప్పవారితోడి వియ్యమో, అసామాన్యలాభ మెవరికైనఁ జేకురినప్పుడె యిట్టి మూఁడునాళ్ళ ముచ్చటలు ప్రబలుచుండును. అశుభము సంభవించెననుకొన్నను, దగ్గరవారి కెవరికో యాకస్మిక మరణము, ధనాపహరణము, ఉద్యోగనష్టము,- మొదలగు కష్టము లేవియో సంప్రాప్తింపవలెను గదా! నాగయ్యశాస్త్రికిఁ గాని, అతనిబంధువులకుఁ గాని యిట్టి యాకస్మిక శుభాశుభము లెవ్వియు నిటీవల సంభవింపలేదే! అట్లైన ప్రజల కాతని గుఱించి యింత యాశ్చర్యము, ఆందోళనము నేలఁ గలుగవలయును?

౨

పాఠకుల కుతూహలము తీర్చుటకుఁ జెప్పవలసిన దేమనఁగా—నాగయ్యశాస్త్రిమీఁద నగర వారాంగనలలో మిన్న యొకతె తరుణమున కభియోగము గొని వచ్చెను! ఆసత్యకాలపు బ్రాహ్మణుని మీఁద నిజముగా వనజాక్షి వ్యాజ్యము వేయుట, ఎవరి కాశ్చర్యము గొలుపదు? మొదలు, నాగయ్యశాస్త్రి యనునొకఁడు జను లెఱుఁగనప్పుడు, అనంత గౌరవము, అతని నిష్ఠానియమములు నెవరు నెఱిఁగెదరు! ఆపురుషుని చిరపరిచితులు సయితము మనుజుల గుణశీలముల రహస్యము వారి మొగమున విశదము గాకపోవచ్చునని యనుమానింపఁజొచ్చిరి! బాగుగ నెఱిఁగినవారు మాత్రము, ఆద్విజునికి విలాసినీ జనులతోటి సంసర్గము కేవల మసంభవమనియె విశ్వసించిరి. ఇట్లు వారివారి మనోభావానుగుణముగ నాగయ్యశాస్త్రిని గుఱించి పురవాసులు భిన్నాభిప్రాయులైయుండిరి.

ఒరుల జోలికిఁ బోకుండెడి నైష్ఠికునిమీఁది కిట్టి యపవాదములు రాఁగారణమేమి? లోకమనఁగా, వివిధ చిత్తవృత్తులతో నొప్పెడి జనాళిగదా! పత్రములు, చాడీలు చెలకొల్పు సజ్జనులును, దారులలో ముండ్లు గొట్టు తుంటరులును, జగతిని గలసి మెలసియే మనుచుందురు! నాగయ్యశాస్త్రి నిరాడంబర జీవితము సాధుపుంగవులకుఁ జాటుపడియుండినను, కుజనుల కన్నులకు గంతలుగట్టఁ జేరకుండెను. ఒక ప్రాతఃకాలమున నదిలో స్నానముచేసి, మంత్రోచ్చారణచేయుచు నింటికి వచ్చుచుండు శాస్త్రి కెదురుగ, సీమసారాయి సేవించి యొడలెఱుఁగక బాటప్రక్కఁ బడిపోయిన యొక యువకుఁడు గానఁబడెను. పరిచితునివలెనుండిన వాని మొగము శాస్త్రి పరీక్షింపఁగా, న్యాయవాది నారాయణశర్మ కనులు తెఱచి, బిడియముగున మనసునందలి మైకము మాయమైపోఁగా, దిగ్గునలేచి కూర్చుండి యాయనకు నమస్కరించెను. ఈచిన్న సంగతి శాస్త్రి మనస్సునుండి తోడని తొలఁగి పోయెనుకాని, తన తప్పు పరుల కంటఁ బడెనని శర్మ మిగులఁ గనలెను. సంకేతయోగ్యుల కన్నియు నాపదలవలెనే తోఁచును. ఒకనాఁడు నరసింహ

నారాయణుఁడు లోకరీతి నొకరు చెట్టబట్టికొని, గుమ్మము ముందుండి సాగిపోవునప్పుడు, వీథియరుఁగుమీఁదఁ గూర్చుండు నాగయ్యశాస్త్రి వారిని తేఱిపాఱిచూచెను. చిన్ననాఁడు కళాశాలలో సహాధ్యాయులుగ నుండెడి వీరిప్పటికి నన్యోన్యానురాగమున నొప్పుచున్నారు. సామాన్యముగ సమశీలురకే స్నేహసఖ్యములు సమకూడుచుండును. న్యాయవాది నారాయణశర్మవలెనే, వైద్యుఁడగు నరసింహారావు నాయఁడును, స్వప్రవృత్తిని మంచిలాభము నందఁజాలక, యుపవృత్తిని గాలము గడుపుచున్నారు. తాము జీవనమున కెంతయో గాసిపడుచుండునప్పుడు, ఇతరులనాయాససౌఖ్య మేల యనుభవింపవలెనని వీరు సైరలుకఁ బూని యుందురు. పదిమంది రోగులు తన యొద్ద కెప్పుడు పరుగెత్తికొనివత్తురా యని నాయఁడును, చిక్కులలోఁ జిక్కిన నలుగురు కక్షిదారులు తనకెట్లు కండ్లఁబడెదరా యని శర్మయును, సతతము వ్యగ్రపడుచుందురు! తను కుపకరింపనివారు నిరర్థకులనియు, మీఁదు మిక్కిలి విరోధివర్గపువారనియు వీరు తలపోయుచుందురు!— తమ కేకీడును దలంపని నాగయ్యశాస్త్రిని గురించి యాస్నేహితు లంత నిట్లు ముచ్చటించుకొనసాగిరి.

నారాయణ: "ఒరే ముంగివలె నుండు ఈ శాస్త్రి కెంత గర్వమనుకొన్నావు! ఆమధ్య నొక నాఁడు ప్రొద్దున విస్కీడోజు ఎక్కువై పెద్దవీథిని నేను క్రింద పడిపోయినప్పుడు, తన సొమ్మంతయూ పడిపోయినట్లు వీఁడు నాదగ్గఱకువచ్చి ముఖము గుర్రుపట్టెనురా! మాటామంచీ లేకుండ, కనులు పెద్దవిచేసి, తలయూఁచి, యంగట చెదలిపోయినాఁడు! వీఁడు పట్టి తంత్రగొట్టుమనిషీ! నాఁటి నాసంగతి యందఱికిని వీఁడు ప్రచురించుచున్నట్లు నే ననుమానపడుచున్నాను!"

దీనికి నాయఁ డిట్లు ప్రత్యుత్తరమిచ్చెను:— "దానికి సందేహమేమి? వీనికి మన సంఘముమీఁద ప్రబల విరోధము — మన జాడలు వెలికిఁదీసి ప్రకటింపవలెనని వీనియుద్దేశము! రంగయ్య పంతులుం, నేనును ఆమధ్య రిఫ్రెష్మెంటు రూములో టీఫ్రుచ్చుకొనుచుండఁగా, తనప్పుడె మునిగిపోయినట్లు వీఁడు తలుపుత్రోసి చూచి, మంచుగడ్డకోరకు వచ్చితివా యని యడిగి, లేదని బట్లరు చెప్పుచున్నను లోనికి చొరబడుకొనివచ్చి, ముఖములు పరిశీలించి మరలిపోయెను! ఎవడికైనా రోగము వచ్చునుగాని, వీడికి పడిసెమైనా పట్టదుగదా! తమ యింట్లో వాండ్రకి టీబవలనవచ్చిన జ్వరమునకు నాచే వైద్యము చేయింపుమని పున్నారావుచేత కబురుపంపగా "మాష్టారు మాష్టారు శూద్రవాడి చేతినీళ్లు మందుపేరుచెప్పి మేమెట్లు త్రాగఁగలము!" అని శాస్త్రులు చెప్పివేసి, బ్రాహ్మణ వైద్యుని పెట్టినాడు. ఆప్పు సంగతి నాటికి నేడు జ్ఞాపకము వచ్చినది కాఁబోలు, శాస్త్రులు నన్నిప్పుడు తేఱిపాఱి చూచి, మనము దాటిరాగానే, నను కన్నె కాండ్రించి ఉమిసినాడు! మనసుజూచి బొత్తిగా లెగిచాడే కాదు!"

నారాయణ: "ఇంక తెలిసినది. వీడిసంగతి వీడి భరతము పట్టితేనే గాని, మనకు మింగుడుపడదు! ఈసాయంత్రము వనజాక్షిని చూడఁబోవుచున్నాను. అది జాణ. వీణ్ణి వంచించే యుపాయము చెప్పఁగలదు! శాస్త్రిమీఁద ఏ జట్టిఇచ్చినా, మనకన్ని విధాలా లాభమే కదా! ఈమధ్య కేసు లేమీరాక, చేతులు కట్టివేసినట్లున్నదిరా! చూదాము మన అదృష్టము!"

3

తనకంటె వయస్సున చిన్నదైనను వలపున నారాయణ పెద్దయని భావించి వనజాక్షి మొదటినుండియు నాతనికే కానియుండు తీఅని మోహమునఁ దవిలియుండెను. చెన్నపురి నుండునప్పుడు నారసిపుని వ్యయములకు వారవనిత చేతిడబ్బు పెట్టుచుండెనని చెప్పుకొనిరి. నారాయణ చెప్పిన నాగయ్యశాస్త్రి వృత్తాంతము ఆవెలయాలు శ్రద్ధతో వినెను. అనుదినమును శాస్త్రి స్నానము చేసి తమయింటిముందుగాఁ బోవుచుండువాఁడైనను, ఆతనికి వనజాక్షికిని పరిచయ మేమియును లేదు. నిష్ఠాగర్వమున సహ్యాంగు శాస్త్రి నొక "ఉఁపు ఉఁపి" పాదాక్రాంతుఁడైన పిదప వానిని వదలిపెట్టెదనని ప్రియుఁడు మందహాసమునఁ బలికినప్పుడు, తన కాఖ్యానమునిమీఁద వైరబుద్ధి గలిగియున్నను, వాని నాడించి కాలమునకు వినోదము

గలిపింపవచ్చునని వారకాంత సన్నైయసెను. ఆప్రేయసీ ప్రియులపు డేర్పఱచుకొనిన విధానమేమనగా ఆబాల్యము తాను నాగయ్యశాస్త్రి యుంపుకత్తెననియు, ఇటీవల నేకారణముననో యాయనకు తనమీద మొగ్గలము తగ్గి తనను పోషింప విరమించెననియు, తనకును, తను కిరువురకును గలిగిన కొమార్తెకును, మనుగడకు వలసిన భరణ మిప్పింపుడనియు, వనజాక్షి న్యాయస్థానమున నిపు డభియోగము తెనివచ్చుటకుఁ బూనుకొనెను! నాగయ్యశాస్త్రి దెస నేకోశమునను వైరబుద్ధి వహింపని వనజాక్షి తనవలపుకాఁడును కేవలము వినోదార్థమే యీనాటకమునఁ బాల్గొనుచున్నాడని భ్రమపడెను. కాని, శాస్త్రి మీఁద పగఁబూనిన నారాయణ, "ఊరక యాకొమ్మ నూఁపుటకె" కాక, అదలి పండ్లతో తానొడినింపుకొను దురుద్దేశమున, వలసినచో నద్దాని విఱిచివేయుటకును సంకల్పించుకొనెను!

౪

న్యాయసభలో నిపుడు వనజాక్షి నాగయ్యశాస్త్రియు వాది ప్రతివాదులుగ నిలువఁబడిరి! పనిగలవారికి లేనివారికిని, ఈనాటకము చూచి వినోదించు పెద్దపని గలిగెను. వ్యాజ్యము విమర్శింపఁబడు దినములందు సభాభవనము న్యాయవాదులతోను ప్రేక్షకులతోను నిండిపోవుచుండెను. అంతటి మాదుక్కఱకును, ఈ కపటనాటక సూత్రధారుఁడగు నారాయణశర్మ ముఖ్యలక్ష్యమయ్యెను. ఇట్టి చమత్కారకథను వెలయించి, ఇందఱికి వినోదము గల్పించిన నారాయణుని మీఁద తోడి న్యాయవాదు లభినందనములు కురిపించిరి. అదినంబును నోరెత్తి పలుకనేరని యాతఁ డొకసారిగ చమత్కార సంభాషణ చతురుఁడయ్యెను. సభాస్థలము, వనజాక్షి వదనసౌందర్యపరేష వాగ్విలాసములు వెలుఁగఁజల వ్యాప్తమగుట నేర్పడిన రంగస్థలమయ్యెను. నారాయణుని మాయావ్యూహమర్మ మెఱుఁగని పెక్కండ్రు ప్రేక్షకులు, ఇంతకాలము తనను ప్రేమించిన నిరపరాధినియగు నాయమ వ్రతను, నిర్హేతుకముగ విడనాడిన పాతకము బ్రాహ్మణుని ముఖమునను పంక్తులు తీర్చివ్రాసి యున్నట్టుగ భావించిరి! నాగయ్యశాస్త్రి రూపసి కాఁడు. పాడుపడినయింట బూజుపట్టినట్లు, ఆయంగవైకల్యమునకు తోడు భాండసమును, సురుసిరవస్త్రాద్యలంకారముల వల్ల విముఖతయును, వెఱ్ఱివికారమును దెచ్చిపెట్టెను! ఇంక వాక్కునకు మార్దవము వచ్చునకైన గానరాదు! సమయాసమయము లెఱుఁగని కోపోద్రేకములకు వశవర్తుఁడగు నతని వాక్పారుష్య ప్రభావమున, ఆతని పక్షమందలి సత్యము అసత్యముగఁ బరిణమించుచుండెను! అభియోగకారణముల యథార్థత అధికారి విమర్శనమునకై విడిచివైచి, శాంతమార్గమున నతఁడు తన పనులు చక్కఁజేసికొనుచుండిన యెడల పరిస్థితులు బాగుగనుండెడివి. అట్లు చేయక, ఆశుద్ధానందసుఁడు, వాది, న్యాయమూర్తి, న్యాయవాది సమూహము, ఒక్కరేల-లోకమంతయును, తన సత్యపక్షమును ప్రతిఘటించుట కవతరించిన పెద్దకలిమాయ యని తలపోసి, నిరతము దుమదుమలాడు మొగముతో జగతిమీఁదికి దాడివెడలెడి వెఱ్ఱి పావాతికునివలె వర్తించెను! తన మితభాషిత్వమునకుఁ గొంత తెచ్చెడి కటువులగు పదములు ప్రయోగించి యొక్కొక్కమాఱును, మౌనాభాసమగు నిశ్శబ్దతనూని యొక్కొక్కమాఱును, తనపక్షమునకు వాంఛరాని నష్టము గలిగించుకొనెను. పెంకెపెడసరి కట్టెలతో మనసిచ్చి మాటాడు వారెవరు? వినను, తనవైపున వాదింప సమర్థుఁడగు న్యాయవాది నేర్పాటు చేసికొమ్మని యొక్కరిద్దఱు మిత్రులు బోధింపఁబోఁగా, శాస్త్రి వారిమీఁద మండిపడి, సకలమగు న్యాయముల కాకరమగు న్యాయవాదుల సాయము ముమ్మాటికి తన కక్కఱలేదని చెప్పివేసి, వాది పక్షమున బలమగు సాక్ష్యము రుజువగుచుండఁగ, ఉపేక్షతోఁ దానూరక చూచుచుండెను!

౫

ఇప్పటికి వాదిపక్షమున సాక్ష్యము పూర్తియయ్యెను. చిన్ననాఁటనుండియును వనజాక్షిని నాగయ్యశాస్త్రి చేరఁదీసి పోషించి, తన ప్రేమమున కాస్పదయగు నాకామినీయందొక కొమరితను బడసెననియును, ఇపుడే కారణముగ నా చపలుఁ డాయబలను విడనాడె

వనితయును, మాతాపుత్రికల పరిపోషణమునకు ప్రతివాది యాదాయమునుండి సగమిచ్చినంగాని చాలదనియును, రుజువరుచ్చెను. రుజావులకేమి భాగ్యము? ఈకాలమున న్యాయసభలలో పలుకుబడికలవారెట్టి సాక్ష్యమునైన సమకూర్చి, ఎట్టి యన్యాయమునైన సమర్థించుకొను చున్నారుగదా! ఇంక, తన సాక్షులను పిలిపించి, తన వాదము జరిపించుటకు సిద్ధపడవలయునని న్యాయాధిపతి ప్రతివాదిని హెచ్చరించెను. దీనికై యాతనికిం గొన్ని దినములు గడువీయంబడెను.

ఒకానొకరు అదృష్టదేవతను తన మాటపట్టైనట నని యడుగంగా, జనుల సాధువాక్కులనని యా సరకు రాలు ప్రత్యుత్తరమిచ్చెను! నాగయ్యశాస్త్రి యాగ్రహ స్వభావుండని కనిపెట్టి, శత్రువులు వానివాదినములలో ననేకవిధములం గాకుచేసిరి. ఈవాదిప్రతివాదులకు పరూధినీ ప్రవరాఖ్యులని ప్రతినామములిడి, వారిని ప్రజలు పరిహసించుచుండురు! నగుమోమునకుండు పరూధిని కే మాటయునివం గిమకలేదుకాని, ప్రవరాఖ్యుని యందుమాత్ర మాతని సేరిటివానికిం గల శాంతిరసము మృగ్యము! పట్టుకొనువానికి పరుగెత్తువాండు లోకువ. న్యాయసభ కూడుటకు ముందును వెనుకను, అనటి యేపందనైనం గూర్చుండు నాగయ్యశాస్త్రి యొద్దకు వనజాక్షి మెల్లగంజేరి, “ఏమి బ్రాహ్మడా! నీనీమాలు, జపాలు ఎందుకు? పేళ్లకొలదీ నమ్మిన నన్ను గొంతుక కోసి, కడుపునబుట్టిన కూతురు నీదికాదని చెప్పివేసి, నీవేమి ముందుకువస్తావు? ఇంత అన్యాయము నీకేల? ....” అని నిందించుచుండును! శాస్త్రి దానిమీదం గోపించి, అనరానిమాటలని, యాచోటు విడిచి యట్టె పోవును. ఇదిచూచి పెచ్చుపెరిగి వేశ్య మఱింత గోల చేయుచుండును. వినోదమున జనులు కోలాహలము చేయుచుండురు. తన న్యాయవాది నారాయణయ్యంత గైకొని, అంతకంత కావారకాంత, ప్రతివాదిని వాని యింటికడనె ముట్టడింపసాగెను! మాటిమాటికిని స్త్రీ ఘోషించుచుండుట, పురుషుండు కోపించుచుండుటయుం గనిపెట్టి లోకులు, ఆండుదాని మాటలు నిజమనినమ్మి, శాస్త్రి సద్వర్తనమును గూర్చి సందేహింపం జొచ్చిరి.

ఇంకేల, ఇట్టి పరిస్థితులవలన, శాస్త్రిదారాపుత్రాదు లకు, అగ్నిహోత్రునినంటి వాండని పేరుపడిన గృహ యజమానునం దపోహములు పొడమసాగెను! లోక యాత్ర యింత దుర్భరమైనపుడు, తాను గృహస్థాశ్రమ మింక విసర్జింపవలకాయని శాస్త్రి యంత లోలోపలం బోయుచు, దిన మొకయుగముగం గడుపుచుండెను.

౬

ప్రతివాది సాక్ష్యము పరీక్షించు దినము వచ్చెను. పండ్రెండు గంటలకు న్యాయాధికారి యున్నతాసనా సీనుండయ్యెను. న్యాయవాదులతోను, ప్రేక్షకులతోను సభాభవనము క్రిక్కిఱిసి యుండెను

“మీసాక్షులు లేరయ్యా? మీవాదనయేమి?” అని యధికారి ప్రతివాదిని సంప్రశ్నించెను. అంతట కోప సంతోషములు తనమునాధిపత్యమునకై కొట్లాడు చుండెనా యనునట్టుగ, మొగము చిట్లించి నవ్వు నవ్వి, శాస్త్రి యిట్లనెను. “నేను మనం చేసికొనున దేమియు......” అన్నై రాగ్యవేశమున జనించిన యకాండ వైరాగ్య మహిమమున శాస్త్రి, తన కేమియు వాదన లేదని చెప్పివేసి, తనసర్వస్వమును వారవనితకుం గట్టి పెట్టవచ్చునని న్యాయాధిపతికి విన్నవింప నుద్యుక్తుం డయ్యెను. కాని యాతని వాక్యము పూర్తికాకముమునె బబ్బుబబ్బుమను శబ్దముతో నొక మోటారుబండి సభ సమ్ముఖము నొద్దకు వచ్చి నిలిచెను. అందుండి యొక పెద్ద మనుష్యుండు దిగి, లోనికివచ్చి, తాను ప్రతివాది పక్షపు బారిష్టరునని పలికెను. ఇట్లు వచ్చినవారు చెన్నపురి న్యాయవాదులలో నగ్రగణ్యులగు సర్వేశ్వర శాస్త్రి గారు. ఈ న్యాయ్యము మాటమున వీరి జూచు భాగ్యము తమకు లభించెనని సభాసదులు మురిసిపోయిరి. ఈతని సాయమున పాపము ప్రతివాది యాచిక్కునుండి బయటం బడునని పలువురు సంతసించిరి. నిశ్శబ్దముగ నుండుండని యధికారి ప్రేక్షకులను హెచ్చరించెను. ఏమి జరుగునో యను కుతూహలమున ప్రేక్షకులు తేజిపారి చూచు చుండిరి.

చెన్ననగరపు బారిష్టరు, ఈలోపుగ ప్రతివాదిని న్యాయవాది ప్రముఖులను సంప్రదించి, తనచిన్న పుస్తకమునఁ గొన్ని సంగతులు వ్రాసికొనెను. సర్వేశ్వర శాస్త్రి యంతటలేచి, "గౌరవనీయులగు న్యాయమూర్తులకు ప్రతివాది చేసికొను మనవి యేమనఁగా వాని పక్షమున ఋజువైన సాక్ష్యము ప్రతివాదికిని చాలును. అతనికి వేరే సాక్ష్య మక్కరలేదు. నాకక్షిదారుఁడు చేసికొను సంక్షిప్తమగు మనవిలో రెండే యంశము లున్నవి. మొదటిది: వారకాంతయగు వాదికి భరణమున కర్హత లేనేలేదు. ఉన్నదనుకొనిన యెడల, వాది యిఁక ముందు పవిత్రజీవితము గడపుదునని వాగ్దానము చేసెనేని, న్యాయమని తోఁచిన మొత్తమును భరణముగ విధింప వచ్చును. వాది అట్లుండ సమ్మతింప దేని, భరణమునకే యర్హురాలు కాదు. రెండవయంశము: లేఁబ్రాయమునయున్న కూఁతును వాది కూటవృత్తిని దింపకుండ, ఆమె సంరక్షణమునుండి బాలను తక్షణము తొలఁగించి తగిన శరణాలయమునఁ జేర్పింపుమని ప్రతివాది ప్రార్థించుచున్నాఁడు. అట్టి పరిహారము, ఇక్కడ లభింపనిచో, వేఱు న్యాయసభలో పొందుటకు ప్రతివాది ప్రయత్నింప నున్నాఁడు.

"వాది సాక్ష్యమును, ప్రతివాది మనవిని న్యాయమూర్తు లాలోచించి, తీర్పుచెప్పవచ్చును" అని పలికెను.

అంతట సభాభవన మంతటను, ముఖ్యముగ న్యాయవాదుల పీఠములయొద్దను, కలకలము చెలరేగెను. "బండవాదమునకు మొండివాదము జవాబు!", "వాది నోట పచ్చివెలగకాయ పడినదే!" అని మందహాసములు చేయుచు, వకీళ్లు మాటాడుకొనసాగిరి. వాది వకీలు, ఇపు డీయెదురుచూడని యుదంతమున కమితముగ నిరుత్సాహమందెను. ఇటీవల న్యాయవాదుల మధ్య మధ్యందిన మార్తాండుఁడై వెలిగిన నారాయణశర్మ, ఇప్పుడు పగటి చందురునివలె వన్నె వాసియుండెను. అతఁ డిప్పుడు తక్కిన న్యాయవాదులతో గుసగుసలు సాగింపఁజొచ్చెను. అప్పుడె ఫలాహారమునకు లేచిన న్యాయమూర్తి, తాను తిరిగి వచ్చులోపల సంగతి యేదో తేల్చుఁడని వాదిప్రతివాదుల వకీళ్లను హెచ్చరించి వెడలిపోయెను. అంతట వాదిప్రతివాదులును, వారి వకీళ్లును, తక్కిన న్యాయవాదులతో నాలోచనలు సల్పి, యొక కాగితమును తయారుచేసిరి. తిరిగి సభలోనికి రాఁగానే, తనకు దాఖలుచేయఁబడిన యా కాగితమును జూచుకొని, న్యాయాధిపతి "ఈ కేసును మధ్యవర్తిగనుండి పరిష్కరించుటకు, న్యాయవాది వాసుదేవరావుగారు ఉభయవాదుల వలనను, వారి వకీళ్ల వలనను కోరఁబడినారు. కాఁబట్టి వాసుదేవరావు గారిని ఆకార్యమునకు నియమింపడ మైనది." అని చెప్పి, వేఱుపనిని చూచుకొనఁదొడంగిరి.

౨

ఈ వ్యాజ్యమున నందఱు నమితముగ కుతూహలురై యుండుటవలనను, త్వరితముగ తమకీపీడ వదలెనని ఉభయవాదులు నభిలషించుట చేతను, ఆరాత్రియె ప్రతివాదివకీలు చెన్నపురికిఁ బోవలసివచ్చుటచేతను, ఆ సాయంకాలమె దీని విమర్శనమునకు వాసుదేవ రావు గారు పూనుకొనిరి. అందఱికిని సదుపాయముగ నుండుటకై వకీళ్లగదియె సభాస్థలమయ్యెను. ఉభయవాదుల వకీళ్లేగాక, వారి యనుమతిమీఁద నితర న్యాయవాదులలోఁ బెక్కండ్రు వటివకి వేంచేసిరి. వినోదమునకని కాపించిన యీయద్భుత కల్పనము తనకె యెదురు తిరిగి తనకక్షిదారురాలగు వనజాక్షి గొంతుక కురియగుటకు నారాయణశర్మ మిగుల వగచి, ఎటులైనఁ దానిచిక్కునుండి తప్పించుకొనుటకు తహతహపడుచుండెను. నిరపరాధిమీఁద నిర్హేతుకముగ నభియోగము తెచ్చి, నాగయ్యశాస్త్రికిఁ దానుంపుడుకత్తెనని పట్టికల్ల ఋజువు పఱచి, తుదకు తన స్వతంత్రతను గూఁతు సంరక్షకత్వము నొక్కసారిగఁ గోలుపోవ సిద్ధమైన తనదుస్థితికి వనజాక్షి యెంతయు వగచుచుండెను. ఏపాపమెఱుఁగని తనమీఁద నీతప్పు వ్యాజ్యము తెప్పించి, తనను గాసిపెట్టి యవమానపఱచిన కలికాలపురుషులగు నారాయణ నరసింహాలతోడను, వారు చెప్పిన చొప్పున నాటలాడి, తనకీర్తి ధనాదు లపహరింపఁబూనిన మాయలాఁడి వనజాక్షితోడను, తాను సమాధానపడనొల్లనని నాగయ్యశాస్త్రి మూతిముడిచి కూర్చుండెను!

ఈతగవు పరిష్కరింపఁడని న్యాయాధిపతి యుభయపక్షములవారి కోరికమీఁదను నియమింపఁబడుటచేత, తానీకార్యమునకుఁ బూనుకొనుచున్నానని వాసుదేవరావు పలికి, కాలహరణమునకుఁ గారణములగు దీర్ఘ సాక్ష్యవాదములతోను, నిరర్థకములగు కర్మకలాపముతోను తనకు నిమిత్తము లేదనియును, సత్యాన్వేషణమునకును, సంధియొనఁగూర్చుటకును సహకారములగు సూక్ష్మ సూత్రములే తామిపు డనుసరింపవలెననియుఁ జెప్పెను. త్వరితముగనె తాను తీర్పుచెప్పవలెనుగాన, ఇదివఱ కేమి జరిగినను, ఇపుడు మాత్రము తనయెదుట సాక్షులు పూర్తిగ నిజముచెప్పి, ఎటులైన వాది ప్రతివాదులకు సఖ్యసమాధానములు గుదిర్చి, తనను కృతకృత్యునిచేయుఁడని యాయన వేడెను. ఇదివఱ కెన్ని రోజులు పట్టెనో యిపుడన్ని గంటలలోనే యీవిచారణ జరిగినను, కనుకటివలెఁగాక సాక్షులందఱు కపటము విడిచి నిజము పలికిరి. అందుచేత, వినువారి కెల్లరకును మిక్కిలి యాశ్చర్యము గొలుపునట్టి పరిస్థితులు బయలుపడెను! వ్యాజ్యము యొక్క నిజమైన కారణ మిపుడు బహిరంగమయ్యెను!

అంతట మధ్యవర్తి వాసుదేవరావు, తనయెదుట నిపుడు రుజువైన సాక్ష్యమును, ఉభయపక్షములవాదమును, విమర్శించి, ఈ వ్యాజ్యమున వాదివకీలగు నారాయణశర్మయొక్క యసభ్య ప్రవర్తనము వలన న్యాయవాది లోకమునకు ప్రతిష్ఠాభంగము కలిగెననియు, అతఁడిప్పుడీ వేశ్య నడుములో దిగ విడిచి తాను తప్పించుకొనఁ జూచినను, నాగయ్యశాస్త్రి మరి యాదకు నష్టము కలిగించినందుకైనఁ దానుత్తరవాదియై భావికాలమున చిక్కులలోనికి వచ్చుట స్పష్టమనియు, కావున తానీసమయమునందె యొక్కసారిగ తనచిక్కులు విడఁగొట్టుకొనుట యుక్తమనియుఁ జెప్పి, ఈ మాయావ్యూహము గల్పించినందు కాతఁడు వాది ప్రతివాదులకేమేమి పరిహారములు చేయునో ముందుగఁ దెలియఁగోరెను! శాస్త్రి కేలోపములున్నను, గడుసుఁదనమున లోపము లేదు— వలలోపడిన నక్క గింజుకొనిన కొలఁది యురిలో మఱింతబిగియునట్టుగ, తప్పించుకొనఁ దానెన్ని యుపాయములుచేసినను, అన్నియు వ్యర్థమై తనస్థితి మఱింత విషమించుట నాతఁ డిపుడు గ్రహించి, తాను పశ్చాత్తప్తుఁడనైతిననియు, ప్రతివాదియొక్కయు, సభానాయకునియొక్కయు దయాదాక్షిణ్యములె తనకు శరణమనియుఁ జెప్పివేసెను! వనజాక్షి యున్ననో, తన స్వాతంత్ర్యమును, స్వపుత్రికాపోషణాధికారమును కోలుపోని యేపద్ధతికేని యొప్పుకొందు ననెను— నాగయ్యశాస్త్రి తన యాత్మగౌరవమునకు భంగమును, ధర్మవిరుద్ధమును గాని పథకమునకు సమ్మతింతుననెను. రాత్రి పదిగంట లగునప్పటికి, న్యాయ్యమును, సర్వజనాంగీకారమును నగుమార్గము వాసుదేవరావు సూచించెను. దాని కందఱును సమ్మతించిరి. తనమీఁద నీయభియోగము తెచ్చి, తనను గాసిఁబొందించినందుకు, వాదియు, వాది సలహాదారులును పరితపించి చేసిన క్షమార్పణము ప్రతివాది యంగీకరించెను. వాది తనకూఁతునకు వ్యభిచారవృత్తి నుప్పకుండ దానిని యోగ్యుఁడగు వరునికిచ్చి పెండ్లిచేయ సమ్మతించెను. తానికముందు ఋజుమార్గవర్తనుఁడ నయ్యెదనని నారాయణశర్మ వాగ్దానముచేసెను. కాకితమెక్కనేని యీ కడపటి యొడఁబాటు యువకుఁడగు నా న్యాయవాది పరువు ప్రతిష్ఠలకు భంగకరమగునని కాఁబోలు, మఱియు నది వ్యాజ్యమునకు సంబంధింపని యన్యవిషయ మగుటచేతను అది తీర్పునఁ జేర్పఁబడ లేదు. అంతటితో వాది ప్రతివాదుల వివాదములు తీఱిపోయెను. రాత్రి యందఱు నిండ్లకు వచ్చునపుడు పురుషోత్తమరావు తోటివకీళ్లలోఁ బలువురాపవందించినను, ఈయభియోగముపట్ల తనకు మొదటినుండియు నసమ్మతమె యనియును, ఒంటరివైనందువలనఁ దానేమియు చేయలేకుండెను న్యాయసభలో వ్యాజ్యపు వైఖరి గనిపెట్టుచు నుడకు చిక్కు దీర్చుకొనుట ప్రతివాది కల విగానస్వామి, తనకుఁ బరిచితుఁడును, నాగయ్య శాస్త్రికి దూరపుబంధువునగు సర్వేశ్వర శాస్త్రిగారికీసంగతి తాను తెలియఁబరిచితిననియు, తనకోరిక ప్రకార మాసత్పురుషుఁడు సమయమునకు వచ్చి శాస్త్రిని విపత్తునుండి తప్పించెననియు మాటల ధోరణిని జెప్పెను.

౮

గొప్పగాలివాన గృహవృక్షాదులను గూల్చివైచినను పుడమియందలి వివిధరోగాంకురములను రూపుమాపెను. ఈ యభియోగము మూలమున సజ్జనుఁడగు నాగయ్య శాస్త్రి మితిలేని యాతజిపాలైనను, నవరసనగరమందలి సాంఘిక జీవనము చాలవఱకు సుష్ఠువాయెను. నీతి నియమాదు లుల్లంఘించి స్వేచ్ఛగఁ దిరిగెడి యువకు లంతటి సొంపియు సాధువర్తనముపట్ల సుముఖులై ప్రవర్తించిరి. ఆపురమందలి యువజన పారిశుద్ధ్యసమాజమున కిప్పుడు నారాయణశర్మయే కార్యదర్శి. నరసింహారావు నాయుఁడు సంఘ సంస్కారణము నందలి యభిమానమునలన, విద్యావతియు, సన్మార్గావలంబినియైన వనజాక్షి పుత్రికయు నైన విశాలాక్షిని బరిణయమయ్యెను. వెనుకటివలె ముక్కుమూసికొని కూర్చుండక, నాగయ్యశాస్త్రి, స్నేహపాత్రుఁడై సంఘోజ్జీవనమునకు పాటుపడు సత్కార్యము లందుత్సాహము గలిగియున్నాఁడు.

అతిథులకుఁ బెట్టునది భాగ్య మవనిలోన

కవిభూషణ, కవిరాజ శ్రీరాజా వత్సవాయ వేంకటనీలాద్రిరాజుగారు

పరిణతఫలపుష్పభార భాసురమైన వర్ణనీయోద్యాన వనములోన
బహువిధోపస్కార బంధు బంధురమైన మహనీయరమ్యహర్మ్యంబులోన
వితతవాతాయనాప్లుతమారుతంబైన శశికాంతమయచతుశ్శాలలోన
నతి మనోజ్ఞవ్యంజనాభిరామంబైన లాలిత కదళీదళంబులోన
రజితపాత్రంబులో మహారాజభోగ-సురుచిరాన్నంబు చక్కెర కేళరటిపండ్లు
మిసిమిసగల యావుపెరుగుతో మేళవించి-యతిథులకు బెట్టునది భాగ్య మవనిలోన.

విశ్వచిత్రము

చిట్టాప్రగడ సీతారామాంజనేయులు గారు

౧. లోకవత్తులీలా కైవల్యం బ్రహ్మసూత్రాణి—౧-౨-౩౩.

౨. నేహనా స్తికించన పురుషా న్నపరం కించిత్—కఠోపనిషత్.

౩. సర్వం చిన్మాత్రమేవహి బ్రహ్మైవసర్వం చిన్మాత్రం బ్రహ్మమాత్రం జగత్త్రయం—తేజబిందు.

౪. ఏకమే వాద్వితీయం బ్రహ్మ - సర్వంఖల్విదం బ్రహ్మ ఇదంసర్వం యదయమాత్మా ఆత్మైవేదంసర్వం.
—ఛాందోగ్యం.

త్రివిధంబౌ నటకర్మ! దానివశమై దృశ్యప్రపంచంబు మి
థ్య, వివర్తభ్రమగూడ నౌనట! కటా! న్యాయంబె! త్వద్విశ్వరూ
ప విధానానుభవైక వేద్య రసచిత్ప్రామాణ్యసాక్షిస్థతాం
డవవిన్యాస సదాశివాత్మమయియుండన్! భక్తమూర్తీ! శివా!

భరమున్ దుర్భరమన్న భేదభయమున్ భావించి తత్తద్విధాం
తరతర్కంబున మున్గి లోఁబడుచునుండన్ సర్వలోకైకసుం
దరసూత్రమ్మును, స్వస్వరూపము, ననన్యమ్మున్, నిజమ్మున్, నిరం
తరబ్రహ్మాత్మ విలేఖ్యమున్ గనఁగనౌనా! భక్తమూర్తీ! శివా!

ఒకచో నుంచి, మఱొక్కచోఁ జెఱుపు; దుర్యోగంబొకం డొక్కచో
నొకచో భాగ్యపుఁగల్మి దేశసమయాత్మైక్య ప్రమాణాదిజీ
విక సంకోచబహూత్వదుర్విధులచే వీక్షించున ద్దానుగా
కకటా! సృష్టిత్వదన్యమన్న తలఁపేలా! భక్తమూర్తీ! శివా!

నిను, విశ్వంబును, వేఱుగాఁ దలఁచెనేనిన్; సత్య మిథ్యాదిభా
వన, లామీద నవిద్యమాయ, లటపై, వాదోపవాదార్థక
ల్పన శాస్త్రాటవిఁ ద్రిమ్మరింతలగు! సర్వజ్ఞా! సమస్తంబు, నీ
వను నద్వైతయథార్థతానుభవ మిమ్మా! భక్తమూర్తీ! శివా!

శ్రుతు లేకమ్మగు నద్వయమ్మునె పఠించున్ గాని, లోకంబునా
కనుభూతివ్యతిరిక్తమౌ ననెడి జ్ఞానాభాస సిద్ధాంతని
ద్రను మేల్కొల్పుచు—'శాస్త్రయోని' వగుటన్ తత్ త్వం, త్వమేవాహమా
నని, శాస్త్రమ్ముసమన్వయింపనలె, నయ్యా! భక్తమూర్తీ! శివా!

ముళ్లచెట్టూ, కమ్మని పువ్వూనూ

పండిత శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు

"అబ్బాయీ! పెద్దమ్మునన నాట్టే పేలించక యీపాటికి కాస్త కూకలేసుకో. ఎంత టివాళ్లయినా లోకానికి కసింత వెరవాలి"

"ఏం వచ్చిందమ్మా యిప్పుడుగా?"

"నన్నడుగుతున్నావా కోడై కూస్తూ వుండగానూ?"

"నువ్వు చెప్పరాదూ?"

"ఎన్నని చెప్పను నాయనా?"

"వుండడమే వస్తే వున్నవన్నీ చెప్పాలి"

"వుండడమేవస్తే అంటే? వున్నాయనా లేవనా?"

"నేను చూశానా విన్నానా?"

"చూడనూ చూడక, విననూ వినక యేం చేస్తున్నావ్రా?"

"నా కిదే పనా?"

"కుటుంబగౌరవం గంగలో కలసిపోతూ వుంటే దాన్ని కాపాడుకోవడం నీ పనికాదూ?"

"ఏం లోటు జరిగిందీ యిప్పుడూ?"

"నువ్విలా వెనకేసుకు వస్తూవుంటే నిన్నిక లక్ష్యపెడుతుందా అదీ?"

"ఏం జరిగిందో చెప్పమంటే సోది మొదలు పెడతా వేమిటమ్మా?"

"నామాటలు సోదికిందే కట్టేశావా?"

"సోది కాదు. నిజమే. సందేహం లేదు. ఇంతకీ జరిగిపోయిన అకార్యకరణం యేమిటి?"

"వొక్కటనా రెండనా చెప్పడానికి?"

"పోనీ వదిచెప్పూ"

"నీకు మానాభిమానాలే వుంటే వొక్కటిప్పు చాలదూ?"

"......................"

విన్నవడం యెందుకూ? ఈరోజు లలాంటివి. పూర్వకాల ప్రేమికుని నే నెంత మొత్తుకుంటే యేం లాభమూ?"

"ఏం జరిగిందో చెప్పమంటే చెప్పవు. పోనీ అని వూరుకో నేనా వూరుకోవు"

"నిజమే. నా కెందుకూ యివాళవుండి రేపు చచ్చిపోయేదానికి? కాని అలా అనుకుని కళ్లారా చూస్తూ వూరుకో లేను. ఏం చెయ్యమన్నావ్రా? మాటిమాటికీ నువ్వు చెప్పు దెబ్బలు కొడుతూనే వున్నావు. అయినా కన్నకడుపూ. నువ్వు నన్నెంత తీసిపారేస్తూవున్నా నీకు అపకీర్తి వస్తూవుంటే నేను చూడలేకుండా వున్నందుకు నువ్వు నన్నిలా అనవలిసిందే. ఎందుకులే. పద్దవాళ్లెప్పుడూ చెడ్డవాళ్లు కారులే"

"అందరూ అంతేనా?"

"ఏకర్మమూ యెరగని వాళ్లంతే"

"ఎరిగిం దెవరో చెప్పరాదూ?"

"మేలుకున్నవాళ్లని లేపడం యెలాగ నాయనా?"

"..................."

"పీసపాటి వారి యింటో పుట్టాను. కల్లూరి వారియింటో పడ్డాను. రెండూ కూడా "వో హో" అనిపించుకున్న వంశాలే. అంచేతే యిలా గుంజుకుంటున్నాను; గాని కులం తక్కువదాన్నయితే నాకీ యేడుపే లేకపోయి వుండును"

"ఇప్పుడు కులం తక్కువవాళ్లెవరూ?"

"ఎవళ్లయితేమాత్రం నాకెందుకూ?"

"ఇంకేం మరీ? అలా అని మనస్సుకి సమాధానం చెప్పుకో. ఎప్పు డేమని పోతారో అని కుర్రాళ్లు భయపడీలాగ—"

"నేనదే చెబుతూ వున్నాను"

"నువ్విలా తొందరమాటలంటూ వుంటే ఆమర్యాదా నిలుస్తుందా?"

"నిలిచే చోట నిలుస్తుంది. నిలిపేవాళ్లు నిలుపుతారు. తమకి మర్యాద కావలసినవాళ్లు యెదటివాళ్ల మర్యాదా నిలిపి తీరుతారు. మర్యాదా లేనివాళ్లూ యెరగనివాళ్లూ యేం నిలుపుతారూ?"

"మర్యాదా వున్నవాళ్లు లేనివాళ్లతో సరిగ్గా వెళ్లవచ్చునా?"

"పైవాళ్లయితే నువ్వన్నట్లే; కాని సంమ్బంధం యేడిసింది కదూ! బతికివున్నంత కాలమూ వొకయింటో నే తగులడాలి కాదూ? లేకపోతే యెవర్తిగొడవ యెవర్తి క్కావాలీ?"

"..................."

"నాకొంపకి ముప్పువచ్చి నే నేడుస్తున్నాను గాని; లేకపోతే—"

"నిం డింటో కూచుని నువ్విలా అనవచ్చునా?"

"ఏం చెయ్యను? మూలకూడు, తినమంటావా......భోగం కొంపా సంసారికొంపా?"

"ఇంతకీ మొగాడు అనాథ అయితే ఆడది నడివీధిలో భాగోతం కట్టడంలో ఆశ్చర్యం లేదు"

"అమ్మా! అరికాళ్లకింద మంట లెత్తిస్తున్నావు"

"నా మాట నీ కంత కష్టంగా వుందా నాయనా? ఇదిగో లెంపలు వాయించుకుంటున్నాను. అపరాధం వచ్చింది. క్షమించు. గడ్డి తిన్నాను. ఇక కిక్కురు మంటే అడుగు. బుద్ధి వచ్చింది."

"..................."

"ఇంకోమాటు ఈగొడవ తెస్తే చెప్పుచ్చుకు కొట్టు"

"..................."

"మంచికి రోజులా యివి? పెళ్లాంగారు వచ్చాక యిక తల్లిముండ యెందుకూ?"

"..................."

"మంచీ చెడ్డా తెలుసుకోడానికీ, కీర్తీ అపకీర్తీ గ్రహించడానికీ, ఎవళ్లని దిద్దుకోవలసినట్లు వాళ్లని దిద్దుకోడానికీ యెంతటివాళ్లు కావాలి

నాయనా! మొగాడై పుట్టగానే సరా? చదువుకోగానే తీరిందా?"

"................"

"ఎన్నేళ్లు వెళితే నేమిటి సిగ్గూ బిడియమూ లేకపోయాక?"

"................"

"ఇంతకీ దేవుడు నాగొంతు కోశాడు. ఆమహారాజుని బతకనిచ్చి నన్ను తీసుకుపోరాదూ? నాకీపాట్లు లేకపోవునే?"

"అమ్మా! ఇందాకట్నుంచి సాధించేస్తున్నావు. పేగులు తోడేశావు; కాని వొక్క తప్పు చెప్పలేకపోయావు"

"అవునోయి నాయనా! అంతే. అయితే అసలు నిన్ను కదపడమే నాకు బుద్ధితక్కువ. నువ్వింతవాడవైనాక యింకా నోరు తెరిచి— అయ్యో! నాబొందకాలిపోనూ"

"................"

"నా గ్రహచారం. వెంకు సోదెమ్మతో కాశీ వెళ్లిపోయివుంటే నాకీముప్పు వచ్చునా?"

"................"

"నిర్భాగ్యపుజన్మ. నాకు కాశీవాసం కూడా లభిస్తుందా? ఈ కళ్లతో ఎంత పాపం చూడాలో? ఎన్ని కుళ్లుమాటలు వినాలో? ఎన్నితిట్లు తినాలో? ఎన్ని చెప్పదెబ్బలు పడాలో? అప్పుడే అయిందా?"

"................"

"ఇంతకీ ఎవళ్లు చేసుకున్న దెవళ్లనుభవిస్తారూ?"

"చివరికి చెప్పవలిసిందీ, చెప్పేదీ యేమేనా వుందా యింతేనా అమ్మా?"

"వుంటేమాత్రం నాకెందుకు నాయనా? నీకిప్పటికేనా అభిమానం వచ్చిందేమో అనుకున్నాను"

"................"

"కందకి లేని దురద బచ్చలి కెందుకూ? "ఎన్నాళ్లై చచ్చావంటే ఆర్నెల్ల కిందటే" అన్నట్లు యేదియేమైనా నోరుమూసుకు వూరుకోవాలి గాని లేకపోతే మాట తక్కుడు"

"................"

"చివరికి రోస్టు నాకెందుకూ? నేను నలుగురినోళ్లలోనూ పడిపోవడం ఎందుకూ? అడ్డమైనకుంకలూ నాకు చక్కట్లు దిద్దరావడం ఎందుకూ? ఇంతకంటే యీకొంప బాగుపడి యేడిస్తేనా?"

"నేను కచేరీకి వెళ్లిపోవచ్చునా అమ్మా?"

"వెళ్లవచ్చు నాయనా! నిశ్చింతగా వెళ్లవచ్చు. కళ్లు మూసుకుంటే సరి. మొండివాడు రాజుకంటే బలవంతుడట"

"హు—"

"హాస్. దీనిపేరు పౌరుషం కామోసు. ఇలాంటి వాజమ్మలకే అలాంటిదీ?........... ....వూరికే పోవడమేం? గడ్డితిన్నట్టు తిని, కుడితి తాగినట్టు తాగే పోవచ్చు. వుందనా లేదనా? పూర్వపాళ్లు యింత మట్టి సంపాదించి పోయారుకదూ?"

౨

"ఏం వచ్చిం దేమిటి?"

"....................."

"ఎందు కలా యేడుస్తావూ?"

"....................."

"ఏం జరిగిందో చెప్పకపోతే యెలాగా?"

"నోటితో చెప్పాలా సగం చచ్చివుండి కూడానూ?"

"చెప్పకుండానే తెలుసుకోవచ్చు విసీ చూసీ వుంటే, కాని యింటో లేనుకదూ?"

.........................,"

"ఎన్ని దుఃఖకారణాలు వచ్చినా కొంచెం సమాళించుకోవాలి. ఆవురు మని యేడిస్తే యేం లాభమూ?"

"నామీాద చెయ్యి వెయ్యకండీ. నేను మాలపీనుగుని. బోగంముండని"

"ఇష్టాలు లేకపోతే యెన్ని మాటలేనా వస్తాయి. అయినా—"

"నే నేమేనా అన్నానా?"

"నువ్వే అన్నా వనలేదు"

ఇద్దర్నీ సరిచేస్తున్నారా?"

"..........................."

"ముందు కజ్జా పెట్టిన పీనుగుని చెప్ప దెబ్బలు కొడతారా?"

"..............."

"పోనీ ముందు నేను తగువు పెట్టడం యెప్పు డేనా యెరుగుదురా మీారూ?"

"....................."

"నే నిక పడలేను. నాకు బతికే యోగం లేదు. నా కేసోదారి చూపించండి"

"వొక్కటే దారి—"

"గోదారి కదూ? అవును. మీా రలా అనకపోతే మ రేమంటారు?"

"ఇంతకీ జరిగిన ద నేమిటి?"

"మీారు వినకుండా వున్నారా? మీాకు తెలవకుండానే వుందా నిజంగా?"

"నీ కష్టాలు విన లేదు కాదూ?"

"నా కష్టాలు వినా లని వుందా?"

"...................."

"ఈపాడు జన్మకి కష్టాలు కాకపోతే సుఖా లెలా వస్తాయీా?"

"............"

"రామ రామా! ఇంత దిక్కుమాలిన బతుకై పోయిందా నాదీ?"

"ఇప్పు డేం వచ్చిందో చెప్పవూ?"

"బందరు వుప్పెన. రావడానికి మ రేం వుందీ? నా చెయ్యి వదలండీ"

"ఎందుకు వచ్చిందీ?"

"నేను బతికి వుండడమే కారణం. ఎందుకు వచ్చిం దంటే యింకేం చెప్పనూ?"

"........... ....?"

"నాకర్మం కాలిపోయింది. నాఅవస్థ యింతట్లో తీరేదీ కాదు, మానేదీ కాదూ. తెల్లపోయి అలా నుంచుంటా రేం? కాఫీ చల్లారి

పోతుంది పుచ్చుకోండి. తొరగా వెళ్లకపోతే అవతల మాట పడాలి లేవండి”

“ఇంటో యిలా తగులడుతూ వుంటే నోటికి పోతుందా యేమేనా ?”

“నన్నేనా అందర్నీ అడుగుతారా అలా నిలవదీసి ?”

“అడగవలసిన మనిషి నడుగుతాను. తాబట్టిన కుందేటికి కాళ్లసీవాళ్లని అడిగితే మాత్రం యేం లాభమూ?”

“అయితే నాగతి యింతే యింక ?”

“ఆపదలు కాపరాలు చేస్తాయా?”

“చాల్లెండి నేర్చుకుపోయూరు వేదాంతాలు. ఇప్పుడేనా యింటోయిలా తగులడుతూవుంటే నోటికిపోతుందా అని అడిగారు మీరు? ఎవళ్లో తగులడుతూంటే పైవాళ్లకి మీాకే అలావుంటే స్వయంగా తగులడీవాళ్లకి — నల్లేరుమీాదకి బండిలాగ సాగుతుకువస్తూంటే దిక్కులేనివాళ్ల కెలా వుంటుందీ?”

“................”

“మాట్లాడరేం?”

“................”

“అయ్యో! నీకింత గండగత్తెర వచ్చిందా అని వోదార్చడానికేనా తగనూ నేనూ? నా వాళ్లెవరూ దగ్గిర లేరనా యీ లోకువ?”

“................”

“నేనేం తప్పు చేశానూ? నావాళ్లు మాత్రం యేంలోటు చేశారూ? అడిగినంత కట్నమూ, కోరినన్ని లాంఛనాలూ— మొగాన యెన్ని కాసులు కొడితేనేమీ? మెడాన యెన్ని చీరలుపెడితే యేమీ?”

“................”

“పెళ్లిలోనే మొదలు యేడిపించడానికి. వూరంతా ముక్కుమీాద వేలేసుకున్నారు ఆ మంకుతనం చూసీ, వొక్కపూటేనా నవ్వుతూ భోజనానికి వచ్చినపాపాన పోతేనా? ‘ఆ’అంటే అపరాధం, ‘నారాయణా’అంటే బూతూ.తిన్న వణ్ణం వొంటపట్టనివ్వలేదు యిల్లాలు”

“..............”

“కార్యం నాటికి మూాలపడ్డా పులుసు చావలేదు. వొక్కటే ధోరణి ఆజన్మకి”

“..............”

“నన్ను చూస్తే కళ్లు చిమచిమ లాడి పోవాలా? నేను విషం తాగించానా? తనకి నావంటివాళ్లు లేరూ?”

“......................”

“అంతకంటే నే నేమేనా విఘ్నం చెడ్డానా? అడిగీవాళ్లు లేక గాని తన ఆశ వంటి ఆశ కాదూ అందరికీనీ?”

“నాకేసి చూడూ”

“నే నేడుస్తూ వుంటే చూడాలనివుందా?”
“అంత రాసి రంపాన పెడితే అదేలా బతుకుతుం”దని కాస్త అడగ్గూడదూ?”

“ఇదివరకు అడగలేదూ?”

"అడిగేం లాభమూ? నింపాదిగా అడిగితే మర్యాదా తక్కించుకునీ పుట్టుకే అనీ?"

"ఎంత బాధ పెడుతూ వున్నా కన్న తల్లిని కఠినంగా మందలించడం——"

"చేసుకున్న పెళ్లాన్నయితే కోసికారత చెయ్యవచ్చు కదూ!"

"అది నీ నాభిదగ్గిరనుంచి వచ్చిన మాటే?"

"నసాళం అంటుకుంటూంటే నాభి లెక్కేమిటి? అటు యేడూ, యిటు యేడూ పధ్నాలుగు తరాల నుంచి నా వాళ్లు దిక్కుమాలిన వాళ్లయిపోతున్నారు. తన వాళ్ల నవ ళ్లేమన్నారూ?"

"ఏదో చూడూ. పూర్వకాలపు మనిషి. ఎరగవూ? ఎలాగో వారగేసుకు పోకపోతే అపకీర్తి కాదూ?"

"అయ్యో నాబతుకు బగ్గిపోతే యింకా వారగేసుకు పోవడం యేమిటండీ?"

ఇదివర కిలాగే తప్పు నీమీద లేకుండా——"

ఇంకనేం? నావల్ల తప్పు లేనప్పుడు మీదమీదకి రావడం యెందుకూ?"

మళ్లీ మొదలా——"

"మళ్లీ యేమిటి మళ్లీ యేమిటి? ఎప్పటి కప్పుడే మొదలూ. ఎప్పటి కేనా అంతం అంటూ వుంటేనా?"

"అలా అనకు"

వాళ్లు మందుకు పోతూ వుంటే అనక యేం చెయ్యనూ? "కొడుకు బాగుండాలి కోడలు ముండామొయ్యాలి" అనే రకంగా వస్తూవుంటే యెందాకానూ వోపిక పట్టడం?"

"………………"

"తనెంత తన తాహా తెంత? నా వాళ్ల మాట యెత్తడానికి తనకేం అవసరం వచ్చిందీ?"

"పూరుకోవూ?"

నాతమ్ముడు రేపు కలకటే రయిపోతాడు. సీమ వెళ్లినవాళ్లంతా పుచ్చిపోయారా? తనవాళ్లే అంత వాళ్లయితే యిక కిందా మీదా వుండునా?"

"………………"

నావా ళ్లెవరూ రైలువాళ్లకి నౌకరీ చెయ్యడం లేదు"

"నన్నేనా చూడవూ?"

"మిమ్మల్ని చూస్తున్నాను కనకనే నా గతి యిలా వుంది. తనతో సరిగ్గా నేను కూడా తూర్పారబట్టేవా న్నయితే నాకీ యేడు పేలిగా?"

"ఇంకేం మరీ? వోపిక పట్టడం యెలాగా తప్పనప్పుడు యీ శాస్త్రం మాత్రం యెందుకూ?"

"………………"

"లే, నా మాట విను, నాకు ప్రైము దాటిపోనివ్వకు"

"వుండండి, నన్ను వొదలండి, నేను లేవ గలను, మీరు వెళ్లి చేతులూ కాళ్లూ కడుక్కురండి"

"అన్నీ అయినాయి. ముందు నువ్వు లే"

"అబ్బా వులిక్కిపడ్డానూ......నన్నిట్టే బుట్టలో పెట్టగలరు. అక్కడ కిమన్నాస్తి వడ్డీ దాన్ని నవ్వించినా, నవ్వేదాన్ని ఏడ్పించినా నన్నే కదూ? వొక్కమాటేనా "నీ కిది బుద్ధి కా"దని గట్టిగా చివాట్లు పెడితే నాకీ కించ లేకపోవునే"

"చూడూ—"

"చూస్తూనే వున్నాను మీ అభిమానాలు"

"అదిగదీమాట, సెబాస్"

"వున్నమాట అంటే వులుకెక్కువ"

"వుండడమే వస్తే అంతే. కాని వుంటే యీ మొఖమొగాలూ పెకమొగాలూ యేం?"

"వేషాలు"

"నాకేసి చూస్తూ అనూ ఆమాట"

"ఏం? నాకేం భయమా?"

"లేదని నేనెరగనూ"

"ఏమిటీ?"

"ఏమయితే యేం లెద్దూ. చూడూ. గంతులేసీవాళ్లతో సరిగ్గా గంతు లెయ్యకం కాదు ప్రయోజకత్వం, వొకళ్లు గంతులేసే టప్పుడు యెదటివాళ్లు వూరుకుంటే తప్పెవరి దౌతుంది? వేరేనోటితో చీవాట్లు పెట్టాలా?"

"మరే, ఇక యెన్నైనా చెబుతారు కబుర్లు. అయితే లెండి. ఎప్పుడూ చీకటే వుంటుందా?...... ఇవాళ పొయ్యి అంటించా టప్పటికి కాలు దువ్వింది. మనస్సు మనస్సులో లేదు. పకోడీలు పాకానపడ్డాయో లేవో చూసుకు మరీ తినండి"

"నీ మొగమ్మీద చిరునవ్వు మెరిసి పోతూవుంటే నాకన్నీ బాగానే వుంటాయి."

"ఏం కమ్మగా వుందా?"

"బకాలుతీర్చేవూ? మగు పన్నది యెరగవు పాపం అయితే లే. వర్షాకాలపు మేఘం శరన్మేఘంగా మారిపోయింది నాకదే పది వేలు. మనస్సిప్పటికి కుదుట పడింది"

"కొందరికి యెదటివాళ్లేడుస్తూ వుంటే ఆనందం. ఆతల్లి బిడ్డలు కాదూ?"

"మళ్లీ యిలా తిప్పేవూ చక్రం?......ఇంకెందుకూ నాకూ? కబుర్లేనా నువ్వేమేనా—?"

"నా మొగమ్మీద చిరునవ్వు మెరిసి పోతూ వుంటే మీ కన్నీ బాగానే వుంటాయన్నారు. మీరు కులాసాగా వుంటే నాకు కడుపు నిండిపోదూ?"

"రత్నాల మూట! వెల వుందా ఆ మాటికీ? గాఢారణ్యంలోనుంచి నందనోద్యానంలో పడ్డట్టుంది. ఏదీ?"

"కీ........................"

"........................"

"అ—బ్బా! చంపేశారు"

"తొరగా కాఫీ పుచ్చుకో"

"చుర్రు మనడానికా? పన్ను దిగిందో యేమిటో? వాకట్లోకి యెలాగా వెళ్లడం?"

"మరో నాలుగు చిలక లెక్కువ తగిలిస్తే సరి రంగులో రంగు—"

"ఏం? బాగుందా?"

"దివ్యచకోరంగా వుంది. ఇప్పుడో?"

"అ—మ్మో! హుళాసం అయిపోయింది వాళ్లు. చూశారా? నాకేం?

రాజరాజు

జి. జాషువకవిగారు

నిన్నుఁబోలు మహీనేత నిక్కువముగఁ-బుట్టనో! పరాశర దివ్య మునిసుతుండు
మున్ను మాతాత, పరిహాసమునకుగాను-కల్పనముఁజేసి వ్రాసెనో కౌరవేశ!

మాతాత సత్యవంతుఁడు-పూతములగు నాల్గువేదములు వ్రాసినవి
ఖ్యాతకవీంద్రుం డాతని-చేతి కల మబద్ధములు వచింపదుసుమ్మా.

వ్యాసకల్పిత మహాభారతామ్నాయంబు గుట్టుగా నినుఁ దిట్టుకొనుచునుండ
ముగురుసత్కవుల పెంపుకు కావ్యరాజంబు పదిమందిలో బట్టబయలు సేయ
యింతలంతలు సేయు దృశ్యప్రబంధాళి మొత్తమై నిన్నాడిపోసికొనఁగ
చెప్పుకుమాటకుఁ జెవియొగ్గు భువనంబు "క్రూరాత్ముఁ" డని పండ్లునూరుచుండఁ
దొడలు తెగిన బాధతో నింత దుష్కీర్తితోఁ బరాజయంబు తోడ రాఁగ
నరకమునకుఁబోయినావొ, స్వర్గమునకుఁ-జేరినావొ! నీవు కౌరవేశ!

నీ సావాసముచేసి ముజ్జగము పిండిం జేయుగాఁజాలు, రా
ధా సూనుం డాకవ్యర్థజీవి యయి నిందాబద్ధుఁడై పోయె నీ
యానల్ భీముగదాభిఘాతమున నుగ్గై యూరు యుగ్మంబుతో
నీ సింహాసనసీమ దుఃఖపడుచుండెన్ నేడు కన్నీళ్లతో!

సవ్యసాచికరాన సాముసేరుచుకొన్న బలమైన క్రొవ్వాడి బాణములకు
వాయుసూనుని బాహుబలముతోఁ జోరాడు మొక్కవోవని పుట్టె ముక్కుగదకు
పాంచాలి నులివెచ్చబాష్పాంబువులఁ దేలు వజ్రనిష్ఠురశాపవాక్యములకు
యమతనూభవుని దీనాలోకములఁదోఁగి దీపించు శీతలాలాపములకు
సకల భువనంబు లాలించి సమ్మతించు-వనజనాభుని శుభ 'రాయబారము'నకు
సమ్మతింపక రక్తనిర్ఝరములందు-తానమాడితి వేల? గాంధారి తనయ!

అంటఁగరాని యగ్గి కెనయైనది ద్రోవది, యట్టిసాధ్వి, వ
య్యంట మొగానఁబూని, యకటా! యని యశ్రులు రాల నేడ్చెనన్
దుంటరివై సహోదరులతో సభలోనఁ బరాభవించినా
వంట, మఱందివై వదినతా మొనగానితనంబుఁ జూపుటల్.

కురుభూపాలుఁడు బుద్ధిమంతుఁడని వాకొఁ బూనితిం గాని యా
దరణీయంబులు హేతువు ల్గలుగవద్దా? నీ చరిత్రంబునన్
గరళాన్నంబును, మాయజూదమును లాక్షాగేహముం ద్రౌపదీ
పరిభావంబు భయంకరంబులయి చూపట్టున్ గురుక్ష్మాపతీ.

నీయుతనంబు లన్నియును నెత్తురుకూడు భుజించి హాయమై
పోయెఁగదా? వృథాపయశముం దలఁదాల్చిన నీకు నేఁడు నిం
డాయువుఁబోసినారు కవు లక్కట! పెందొడలూడి కుంటివై
యీ యవమానజీవితము నెట్లు సహింతువయా! సుయోధనా!


వకీలు వృత్తి బాగుండేది —
ఇన్ని పుస్తకాలు చదవ వక్కర లేక పోతే —
ఎక్కువ కేసులు వస్తే —
వచ్చినవారు బాగా పైక మిస్తే —
ఎదుట మరొక వకీలు లేక పోతే —
జడ్జి బుద్ధి చెప్పక పోతే —
కేసు పోయినవారు కోపము తెచ్చుకోక పోతే —

అన్నం రాజుపిట్ట

ఒక వడ్రంగి కుటుంబములో ఒక అన్న ఒక చెల్లెలు ఉండేవారు. వాళ్లిద్దరూ అన్యోన్యం ప్రేమతో పెరిగారు. ఇలా ఉండగా చెల్లెలికి వివాహమై కొన్నాళ్లకి అత్తవారింటికి వెళ్లి పోయింది. కొంత కాలానికి చెల్లెలిని చూడాలని అన్న బయల్దేరి వెళ్లాడు. అన్నని చూచి ఎక్కడ లేని సంతోషంతో పొంగిపోయింది. పుట్టింట వున్నప్పుడు అతనికి పరమాన్నం చాలా యిష్టంగా ఉండడము చేత ఆనాడు పరమాన్నం వండిపెడదామని చెల్లెలు అభిలషించింది. అయితే ఆపిల్లకి పరమాన్నం వండడం రాదు. తన తోడికోడలు దగ్గరకి వెళ్లి ఆవేళ తన అన్న రావడం, అతనికి పరమాన్నం అంటే ఇష్టంగా ఉండడం, మొదలైన విషయాలన్నీ చెప్పి పరమాన్నం యెలా వండాలో చెప్పమని కోరింది. తోడికోడలు ఆపిల్లని లోపల అసహ్యించుకుంటూ ఉండేది. ఆపిల్లంటే ఆమెకేమీ పడేది కాదు. అంచేత ఎలాగైనా ఆ పిల్లని మోసగిద్దామన్న ఉద్దేశంతో "ఈ మాత్రం రాదటమ్మా! ఏముంది? బియ్యం తెచ్చి పాల్లో కడిగి నేతిలో ఉడకబెట్టు. పరమాన్నం అవుతుందిలే" అంది. పాపం బాగూ ఓగూ ఎరగని ఆ పిల్ల అన్నని సంతోషపెడదామనే ఉత్సాహంతో తోడికోడలు చెప్పిన ప్రకారం బియ్యం పాలల్లో కడిగి నేతిలో ఉడకపెట్టడ మారంభించింది. గంటలకొలది పొయ్యి మంట బెడుతూ ఉంది. ఎంతకీ బియ్యం ఉడికే మార్గం కనపడడం లేదు. భోజనాల వేళ దాటింది. మూడు ఝాముల ప్రొద్దు తిరిగింది. బియ్యం ఉడకడం లేదు. పరమాన్నం తయారు కావడం లేదు. 'ఏం చెప్మా' అని తన సవతి దగ్గరికి వెళ్లి ఈ సంగతి చెప్పింది. ఆవిడ ఈ మాటలు విని "అయ్యో! వెర్రి బాగులదానా! నేతిలో బియ్యం ఎక్కడైనా ఉడుకుతవా? బియ్యం నీళ్లల్లో కడిగి పాలల్లో ఉడకబెట్టు. వెంటనే పరమాన్నం అవుతుంది" అన్నది. వెంటనే ఆపిల్ల ఆ ప్రకారం చేసింది.

బియ్యం ఉడికినవి. పరమాన్నం సిద్ధమైంది. అన్నకి పెడదామకదా అని అతన్ని పిలిచింది. ఈ ఆలస్యం చూచి కారణం తెలీక 'తనని భోజనానికైనా పిలిచింది కాదుకదా చెల్లెలు' అన్న చిన్నతనంలో 'బావగారింట తనకి అవమానం జరిగింది కదా' అన్న విచారంతో అతను ఎక్కడికో వెళ్లిపోయాడు.

ఎంతపిలిచినా అన్న రాకపోవడం చూచి ఇరుగుపొరుగులంతా వెదకి ఆలస్యానికి అలిగి అన్న వెళ్లిపోయాడుకదా తిరిగి ఆకలితో, అన్న విచారంతో, ఆపరమాన్నం ఒకగిన్నెలో పెట్టి ఓరుమాల్లో మూటకట్టి అన్నకోసం బయల్దేరిందా అమాయకపుపిల్ల. "అన్నో!అన్నో!" అనిపిలుస్తూ మార్గం తెలీక అడివిమార్గంపట్టింది. ప్రొద్దు గ్రుంకింది. నెత్తిమీద పరమాన్నం మూట పెట్టుకొని ఏడుస్తూ అడవల్లా తిరిగితిరిగి ఆచీకట్లో దిక్కు లేని ఆపిల్ల ఒకపిట్టయిపోయింది. "అన్నో, అన్నో" అని అరుస్తూ ఇప్పటిదాక అడవిలోనే ఉండిపోయింది. "అన్నో" అని అరవడంవల్ల "అన్నంరాజు పిట్ట"ని, వడ్రంగి కుటుంబములోనిది కావడంచేత "వడ్రంగిపిట్ట"ని వాళ్ళందరూ పిలుస్తారిప్పుడు. నెత్తిమీద పరమాన్నంమూట పెట్టుకోవడంవల్ల టోపీవంటి జుత్తు ఏర్పడ్డ దీపిట్టకు. వడ్రంగిపిట్ట స్పష్టంగా అన్నో అని అరుస్తూ ఉంటుంది.

—వైశాఖ (కవితాసమితి)

షట్పదా!

పురాణం కుమారరాఘవశాస్త్రి గారు

మందమలయానిలోర్మ్మల మంచుముసుఁగు
 జారఁగా, పత్రభంగముల్ సడలఁగా, స
రోవర తరంగడోలికలో మనోజ్ఞ
లీల నొకప్రక్క కొరిగి యుయ్యాల లూగు
చున్నయది, అదె పద్మిని చూచినావ ?
దానిసౌకుమార్యంబు మార్దవము విరువ
మాన; యిక నిరర్థకపరిభ్రమణ ముడిగి
తత్స్వమైక నిర్గతమరందలహరీ ని
రంతరాస్వాదమోదివై అంతరంగ
శాంతిఁగనవోయి, షట్పదా! సంశయింపఁ
బోకు, నీమీఁదగలరాగమున వసంత
మును, మునుజిలుకుచుండి లేతనగవారఁ
దెలుపుచున్నది వలపుతావులను నీకు.

రాటపు పాటలు

తుర్రా వెంకటసుబ్బారావు చౌదరిగారు

(ఏడవ సంపుటము - రెండవ సంచిక తరువాయి)

౨౧

నారాయణనుకోండి నరులార మీరు
చేసినాపాపములు చెల్లె ననుకోండి.

౨౨

గోవిందాగోవిందా అన్నవారికి
గ్రక్కునా వైకుంఠ మెదురుగావచ్చు.

౨౩

పోకంత పసుపూసి బొట్టమర బెట్టి
పొంకంపురాముని బొందితివా సీత.

౨౪

అన్నల్ని పాడేవు తమ్ముల్ని పాడేవు
నన్నేలపాడవే సింగారిదేవి
యేమనిపాడేది వెఱ్ఱిమాధవుడా.

౨౫

కాకిబాణము దొడిగి కంచురథ మెక్కి
కాముడు నావాడలకి వచ్చెననిపాడు
పూలబాణము దొడిగి పుష్పరథ మెక్కి
పుణ్యుడు నావాడలికి వచ్చెననిపాడు
నాగబాణము దొడిగి నవవజ్ర మెక్కి
నాశివుడు నావాడ వచ్చెననిపాడు.

౨౬

కాలిచేకాలిచేతూము తలకింద బెట్టి
అలిసిపడుకున్నాడు అన్నగోవిందు.

౨౭

సంద్రమునడ్డున సానిభోగముది
జలకమాడి గిలకల్ల చెంబు మరిసింది.

౨౮

సానివారిపాపి చక్కన్ని దాని
నిద్రకి అన్నల్లు నిలువుకున్నారు
నందకాశోభిన్న సానికూతురికి
సందెడుదండలిచ్చు నా చక్కనన్న
వేకుజామిచ్చిన్న వేశ్యకూతురికి
వేలియుంగరమిచ్చు నాయ్యరటన్న.

౨౯

నేరేడుపండంటి అన్న మాయన్న
నేడువస్తానని నెలకన్నా రాడు
తాను వస్తానని తమ్ముణ్ణిపంపు
యేమోయిపెద్దన్న యెన్నటికిరావు
యేటేట పెళ్ళిళ్ళు పుష్పనూర్పుళ్ళు
యెడలేదు చెల్లెలా నినుజూడరాను.

30

నిన్నగాక మొన్న నీవొచ్చివావు
యేమిమాయమ్మతో యెదురాడుతావె.

3౧

అన్నలారా మీరు విన్నారలేదా
సీతచెరబ్లింది చూచారలేదా
చిత్రకూటాలన్ని చిన్నబోయినవి.

౩౨

ఆకాశబాణాలు చంద్రదీటీలు
అచ్చమా పువ్వొత్తులు అన్నపెళ్లిళ్లు.

౩౩

వారానవారాన వారల్లు వొస్తే
వారత్తవరికూడు వండుపాసెములు
వరికూడుచుట్టాలు వల్లమరివస్తే
జొన్నకూడువండి పొద్దైనుతో బెట్టు
జొన్నకూటిరాజు సుఖమెరుగడమ్మ
జొఱ్ఱుతాగి బాజ్జ పెంచుకున్నాడు.

౩౪

జాలాదివాడలో తప్పక తిరిగి
తెచ్చుకుంటివి శివుడ జడలగంగాను
పార్వతి దేవమ్మ నివుబుట్ట మించి
పాలవంటికులము నీటిపాలాయె.

౩౫

శివశివాగంటల్లు మోగుమావాడ
శివుడు జంగముబిడ్డ వచ్చుమావాడ
హరహరాగంటల్లు మోగుమావాడ
అక్క జంగముబిడ్డ వచ్చుమావాడ
జంగమైనాడమ్మ లింగమైనాడు
ప్రత్యక్షమైనాడు బాలాజిలోను.

౩౬

పొద్దేన నేనొక్క సోమారముంటె
జోలెగట్టుక శివుడు జోగంటవచ్చు.

౩౭

తమలపాకులమీద వడ్లెండబోసి
నేబోతుక్రిష్టమ్మ నీళ్ల చెలమకి
ఊరగదెవ్వడకొంబు తేరగదెవ్వాట
చేదగడె నాచేతి ముత్యాలబిందె
అటుజూచియిటుజూచి కట్టొంకజూచి
కట్టమీదాబోను పొట్టికోమటి
మాఅత్తకొట్టింది బిందెత్తిపోవు
మీఅత్తకొట్టనేల బిందెత్తనేల
ఆవులగలవారి ఆడమనిషిని
కోడెలుగలవారి కోడల్ని నేను
మేకలుగలవారి మేనకోడలిని
బిందెత్తిపోవయ్య బిందెత్తిపొమ్మ.

౩౮

అత్తింటికోడలు వుత్తమురాలు
చేలలోజొన్నలుబోసి చేనిద్రబోను
రచ్చలోగూర్చున్న రాజేంద్రభోగి
మీఅమ్మయేరుండు లేచిరావయ్యా
అమ్మరోఓయమ్మ నను గన్నతల్లి
నీవుతెచ్చిన కోడల్ని యేమంటివమ్మ
సందకాడచాకిల్లు త్రొక్కవద్దంటి
మూడిళ్ల ముంజూరు దుయ్యవద్దంటి
వాల్చినరోకల్ని దాటవద్దంటి
పొద్దున్నేపొరుగిల్లు పోవద్దటంటి

౩౯

యెన్నిమాయలువాడు చిన్నిజంగమ్మ
యెక్కడెక్కడ దిగి వెంటబడివచ్చు

౪౦

మాయలుగలవమ్మ మంత్రాలుగలవు
మందుసంచులుగలవు మా జగతిలోను.

సశేషము.

గురుశిష్య సంవాదము

(వందనాశీర్వాదముల పిమ్మట)

శి:—20వ. శతాబ్ది కారంభమున్న మన దేశస్థితిని గూర్చి ముందు మాటాడుకొందమని వెనుక సెలవిచ్చినారు. అందుకై యే యిప్పుడు వచ్చినాను.

గు:—మంచిది నాయనా! వెన్నెల రాత్రుల పిమ్మటఁ జీఁకటి రాత్రులు వచ్చునట్లు సుఖదశ తరువాతఁ గష్టదశ వచ్చుచుండును. ఏకరీతిగా కాలమెప్పుడును గడవదు.

శి:—తలోత్పవ దేశములు చేయుచున్నారేమి?

గు:—దారిద్ర్యమునకును దలోత్పవ దేశములకును దగ్గఱ సాంగత్యమున్నదిలే. దానిమాట యటుంచి కుమారప్పగారు మరలఁ బాశ్చాత్యులనే తోనులోఁ బెట్టి సాత్మ్యమిప్పించినారు వినుము.

శి:—అలాగునవా! ఎవరెవరేమని చెప్పినారో సవిస్తరముగా సెలవిండు.

గు:—సవిస్తరముగాఁ జెప్పినఁ బెద్ద భారతమగును. సంగ్రహముగాఁ బ్రస్తుత విషయమునకుఁ గావలయు మాటలే చెప్పెదను.

శి:—చిత్తము.

గు:—"దినముల కొలఁదిఁ బ్రయాణము చేసిచూచినప్పటికిని పశువులవలెఁ బాటుపడుచుఁ, గాల్లీడుచుకొని నడచిపోవుచుండు, కటికిదరిద్రులే, ఎముకలగూండ్లవలె నుండు కుష్ఠశరీరులే, కంటికగపడుదురు గాని యితరులు గానిపింపరు. హిందూదేశము దారిద్ర్యదేవతాసదనమని చెప్పవచ్చును చక్కనిమానవలక్షణములుగల మూర్తులలో ఆదైన్యపిశాచము ప్రవేశించియుండుట నాకు మిగులు శోచనీయముగాఁ దోఁపట్టినది......హిందూదేశము పరమదరిద్రదేశమన్నమాట యభిప్రాయమాత్రము గాదు, పరమసత్యము"

శి:—ఈ మాటలు చెప్పిన వారెవరు?

గు:—ఇంగ్లండు దేశపుఁ బ్రస్తుతమంత్రి యగు "రామ్సే మెక్డొనల్డు" గారే, అసత్యములాడు వస్త్యులుగారు.

"డాక్టరు జోసెయా ఓల్డుఫీల్డు" గారు మనహిందూదేశము స్వయముగాఁ జూచి వచ్చి దానిఁ గూర్చి యొక వార్తాపత్రికకు వ్రాసినమాటలువినుము.

"గ్రామగ్రామమునకు నేఁబోయి యటనుండు పురుషుల యొక్కయు, స్త్రీల యొక్కయు, శిశువుల యొక్కయు దురవస్థఁ జూచికడుదుఃఖించినాను. పొట్టకూటికై ప్రతిదినము వారు పడరానిపాట్లు పడుచు అర్ధభుక్తితోఁ గాలము కడపుకొనుచున్నారు.

కోఁతగానుండు లండను పందు గొందులు దూఱిన యటువంటి ప్రజలదుర్దశ చూచినాను. వారైన నొకప్పుడు నాకు మతిపునర్తురు గాని, ఋజుమార్గవర్తులై మితవ్యయులై ధీరులై సదా కాయకష్టపడి చెమట లార్చి పని చేసికొనుచు మెతుకపిండితోఁ జేసిన చిన్నరొట్టెముక్కతోను వంజాకొనుటకేవో కొన్ని యుపాకుఁగాయముక్కలతోను, రోజునకు రెండుసార్లు మాత్రమే త్రాగుటకుఁ జాలిన మజ్జిగతోను కాలక్షేపము చేసికొను వీరుమాత్రము నామనో నేత్రములకప్పుడును గాన్పించుచునేయుందురు.

ఈ 1902 వ॥ సంవత్సరము కఱవు సంవత్సరము గాదట. అయినప్పటికి నేనుజూచిన యనేకగ్రామములలోని పెక్కుకుటుంబములలో, నిలువధాన్యపు బుట్టలప్పుడే దాదాపుగా వట్టివై నవి అనఁగాఁ గొలఁదిగాఁ బండిన తమపంట పన్నులు చెల్లించుటకై వారప్పుడే యమ్మి వేసికొన్నారన్నమాట; ఇఁక రెండుమాసములలో వారికిఁ దినుట కేమియు నుండదన్నమాట."

శి:—పరులకంటె కింతఘోరముగాఁ గన్పట్టు లేమి బాధ మనదేశమెట్లు భరించుచున్నదో భగవంతునికే యెఱుక.

గు:—"నేను మతప్రచారకుఁడను నా క్రింద నున్న క్రైస్తవబృందము మూఁడువందలమంది వారి యాదాయములఁ బరీక్షించి సిసలుగాఁ గనుఁగొంటిని. రోజానకం దొక్కొక్కరికివచ్చు సగటురాబడి యొక్క ఫార్థింగు నకుఁ దక్కువ—అనఁగా నొకకానియైన గాదన్నమాట"

శి:—వీ రెవరయ్యా!

గు:—లండనుమిషన్ సంఘములోని "వోల్జు" దొర గారు. మొన్న మొన్న 1927 వ॥ సంవత్సరములో "డాక్టర్ రూథర్ఫర్డు" గారు గ్రామస్థుల ఘోరకష్టములు మిక్కిలి విచారముతో వాక్రుచ్చుచు వాడినపలుకులు వినుము.

"జీవనముకై ప్రజలు పడుశ్రమ భయంకరముగా నున్నది. వారి శరీరస్థితిఁ జూడఁగా నొక్కమాటు అనాయాసముగాఁ జంపివేయకుండ నది వారిని బాధపెట్టి పెట్టి మందమందముగా మృత్యుముఖములోఁ జొరఁబెట్టఁ జూచుచున్నట్లున్నది. ప్రభుత్వమువారు పంటకై సరియైన నీటివసతు లేర్పఱిచికాని, భూమిసిస్తులు తగ్గించి కాని కఱవు లాఁపుటకుఁ బ్రయత్నించుట లేదు. నేను బ్రిటిషువారులలో నొకఁడనే కనుక నందు నాకును బాధ్యతగలదని యెంచుకొనుచున్నందువలన నాకెంతో మనోవేదన గలుగుచున్నది."

శి:—బ్రిటిషువారిలోఁ గొందఱైన దీనవత్సలులును దయాంతఃకరణులును నున్నారు!

గు:—ఉండకేమి? యోగ్యత యొకజాతి సొత్తు గాదు. ఈ మాటలం గూడ వినుము:—

"మనము చూచుచుండఁగనే హిందూదేశ మంతకంతకు దుర్బలమై పోవుచున్నది. మన పరిపాలనలో, నసంఖ్యాకులుగానుండు హైందవుల ప్రాణరక్తము, పాటువాఱుచున్న వార్ధివలె రోజురోజునకు క్షీణించి పోవుచున్నది."

శి:—ఇది యెవరి యభిప్రాయము?

గు:—అర్థశాస్త్రవేత్తయగు "హింద్మన్" దొర గారి యభిప్రాయము.

శి:—ఈసాక్ష్యములు చాలును ఇతరనిదర్శనము చూపి దేశస్థితిని దెల్పుఁడు.

గు:—పూర్వము చేతిపనులయందెంతో నేర్పరులుగానుండిన శిల్పులు, వృత్తినాశనమగుటచే, జీవికలు దొరకక, పొట్టకూటికై భూమిమీఁదఁ బడవలసిన దురవస్థ సంప్రాప్తమైనది. సంవత్సరములోఁ గొంతభాగమే వారికిఁ బనియుండును, వానలు వెనుకపట్టిన తరువాత, ఏటిపాడుగునను జేయుట కేపనియును లేక, వారు సోమరులై పడియుండవలసివచ్చుచున్నది.

శి:—పాపము! ప్రజాభివృద్ధియైన కొలఁదిని కూడు గుడ్డలకు మఱియు నిబ్బందిగా నుండకమానదు.

గు:—ఔ నామాట నిజమే, కాని ప్రజాభివృద్ధియైనను, జనాభాలెక్కలను బట్టి "గ్రేట్ బ్రిటను" తోఁ బోల్చిచూచుకొనునెడల, మన హిందూదేశములో గతించిన ౧౮౯౧—౧౯౨౧ నడిమిముప్పది యేండ్లలోను తక్కువగానున్నట్లే కన్పట్టుచున్నది.

శి:—అలాగునవా?

గు:—ఇదిగో ప్రజావృద్ధిపట్టిక:—

	1891-1901	1901-1911	1911-1921
హిందూదేశములో			
నూటికి	2.5	7.1	1.2
గ్రేట్ బ్రిటనులో			
నూటికి	12.2	11.6	5.4

కనుక హిందూదేశమునకుఁ బ్రజాభివృద్ధి బాధ అంతగా లేదు.

శి:—పోనిండు, ఉన్నబాధ లేవో యవియే చెప్పుఁడు.

గు:—స్వదేశసమస్త ద్రవ్యములతోఁ జక్కని వస్తువులు చేసి విదేశములకుఁ బూర్వము పంపుచుండిన మనదేశ మిప్పుడు, పండిన ప్రత్తి మున్నగు పంటలఁ, పండినట్టుగానే పరదేశములకంపి చదికిలఁ బడి చేతులు ముడుచుకొని చూచుచున్నది.

వెనుక విపులముగానుండు మాలినడుకుడు బట్ట నేత మున్నగు కుటీరవ్యాపారము లంతరించి పోయినవి; పోయినవానికి మాఱుగాఁ జేయుటకుఁ గ్రొత్తపను లేవియు లేవు.

ఇఁక హిందువులు పసివలు గట్టఁగలరను మాట, యెప్పటిదో పూర్వకాలపు సందిగ్ధవార్తలై పోయినది.

కడచిన యర్ధశతాబ్దిలోను కఱవుబాధలు తత్పూర్వముకంటె తఱచుగాను, ఘోరముగాను నున్నవి.

శి:—ఆబాధలు ప్రజలు నివారించుకొన కేల యున్నారు ?

గు:—అట్టిశక్తి మనకున్న, నందఱవలె నేల మనము నుందుము.

భారతమాత బిడ్డలే వెనుక గొప్పగొప్ప యుద్యోగములందుండెడువారు. వారంద రిప్పుడు కూటికి గుడ్డకుఁ జాలని కొలువులలో సుమస్తాలు మున్నగువారుగాఁ బ్రవేశించినారు. ఉన్నతోద్యోగములు విశేషముగా యూరపు వారిచేతిలోనే యున్నవి. వారివారి బాగు వారుచూచుకొందురుగాని ప్రజలక్షేమము చూడరు. ఏలచూతురు? మన దేశముతో వారి కర్థసంబంధమే కాని యనురాగ సంబంధము లేదయ్యెను. పరిపాలితుల బాధలు పరిపాలకుల నంటువప్పుడుకదా వారికి పూచి భారము లుండుట. ఉద్యోగ ముండినన్నినాళ్లు సాధ్యమైనంత డబ్బుకూడఁ బెట్టుకొనుచు, ఒండు లిక్కడను, రెండవది యింగ్లండులోను నిల్పి, యెప్పుడింటికిఁ బోదుమాయని వారు చెప్పులలో కాళ్లు పెట్టుకొని యుందురు.

విద్యమాటఁబోయిన నదియు నట్లే యున్నది.

శి:—విద్యకేమి? బి. ఏలు—ఎం. ఏలు; ఇంకేమేమోలు—ఎండలో తేగలపాఁతుఱువలె బయలు దేరుచున్నారే!

గు:—ఉన్నారు. నాయనా. ఉన్నారు! కూటికి గుడ్డకుఁ గఱవై పడియున్నారు. స్థలభాండవిసర్జనముతోఁ జదువు సాగించుకొన్నారు. పాపము! బిరుదులు సంపాదించుకొన్నారు! ఉద్యోగములు మాత్రముత్తమాటలైనవి. చేసికొనుటకుఁ బనులు లేవు, శక్తులు లేవు. ధనవాతిరైనను గడ్డపాఱ పుచ్చుకొని పనిచేయఁ గలఁడు గాని, షేక్స్పియరు మిల్టనుల జిహ్వాగ్రమందుం డునట్లు పఠించిన మన పాశ్చాత్య విద్యాపారంగతులు చేతిపనులు చేయఁజాలరు. సమర్థత తక్కువ, స్వాభిమాన మెక్కువ! గ్రామస్థులతోఁ గలసిమెలసి మాటలాడుటయే కష్టముగా నుండును. వ్యామోహపెట్టి వృత్తులనుండిలాగి అవసరమునుబట్టి యుద్యోగములిచ్చుట సుకరముగాని, యిసుక్ల తెరలవలె నేఁటేఁట బయలుదేఱు ఒక్కపాశ్చాత్య విద్యావేత్తలకు సరిపడిన క్రొత్త యుద్యోగస్థానములు కల్పించుట కష్టముగాదా ?

శి:—ఉచితముగా గ్రామములలో పిల్లలకుచదువు చెప్పుటకు వృత్తిమాన్యములిచ్చి బడులుపెట్టెడు వారని మీరు వెనుకఁ జెప్పినారే!

గు:—ఇతరములైన దేశీయపు టేర్పాటు లన్నిటి వలెనే యవియును గంగలోఁ గలిసినవి. ఆమాన్యములకుఁ బన్నుగట్టినారు.

శి:—వలలవలె దేశమంతటను రెయిలుబాటలు వైచినారే!

గు:—ఔను, వైచి మనదేశపు సిరిసంపత్తులనెడి చేఁపలను బట్టుకొని పైకిఁ బంపుచున్నారు వానిపై వెచ్చించుసొమ్ములో నల్పాంశము కాలువలు, చెఱువులు నూతులు, త్రవ్వించుటకు వినియోగించిన, నది సస్యవృద్ధికరముగ నుండును.

శి:—పరదేశపుసరకులు చక్కనివి చౌకగా మనకు దొరకుటకు, పెద్దదిగుమతిపన్నులువేయక, విదేశవాణిజ్యము నిరవరోధముగా నడపుచున్నారే!

గు:—నిజమే! అనావశ్యకమైన భోగపదార్థములపై పన్నులు తగ్గించి ఆలోటు కూడఁదీసికొనుటకై, జీవనమున కత్యావశ్యకము లగు పదార్థములపై, బన్నులధికముగా వేయుచున్నారు. ఉప్పుపన్ను, భూమిపన్ను నట్టివే.

శి:—పందొమ్మిదవశతాబ్దిప్రారంభమున, కలకలలాడుచు నంత చక్కఁగా నున్న దేశము, ఇరువదవశతా

ద్ధిలో నిట్టి పరిణతులకు గానుటతో నుండుటకుఁ గారణమే మో తెలియదు. ఇంత స్వల్పకాలములో సంక్షీణదశ రేల ప్రాప్తించినదో యోచింపవలసియున్నది.

గు:—కారణము కుమారప్పగారు అరటిపండొలిచి చేతఁబెట్టినట్లు చెప్పినారు వినుము

దేశముయొక్క భాగ్యాభాగ్యములు రెండింటిని బట్టి యుండును:—౧. ప్రజలయొక్క ప్రకృతి ౨. పరిస్థితుల ప్రకృతి. పరిస్థితులను మరల (ఎ) స్వభావసిద్ధములనియు (బి) మనుష్యకృతములనియు, రెండుగా విభజించుకొనవచ్చును.

౧. హిందూదేశపు రైతులకు స్వతస్సిద్ధముగా నుండు బుద్ధి, అభినివేశము, కష్టాతికష్టమైన స్థితిలో నైనను అతఁడగపడుచు తుమూలము—ఇవి జగద్విదితములైయున్నవి. అవి లేవని చెప్పువాఁ డింతవరకొకఁడును గాన్పింపఁడు కనుక మంత్రి "మెగ్దానెల్డు" గారి యీక్రింది యభిప్రాయముతో నేతద్విషయకమైన చర్చ కట్టిపెట్టుకొనవచ్చును.

"హైందవ ప్రజలు ప్రపంచమందలి యితర జనులందఱికంటెను ఎక్కువపాటుపడి పనిచేయువారు, వారి భూములలో నత్యధిక భాగము సారవంతమై పుష్కలముగా ఫలించును."

౨. (ఎ) ఇఁక దేశస్వభావము పరికించి చూచిన, మంచి ధనోత్పాదకములగు నిన్ని ఆకరములు గల యితర దేశము ప్రపంచములో నెక్కడనో కాని కానరాదు. ఇనుము, రాగి, మేంగనీస్, బంగారము, రాతిబొగ్గు, పెట్రోలియమ్, సీసము, ఉప్పు, సెట్లుప్పు ఇట్టి వెన్నియో భూమిలోనున్నవి. భూమిపై, వివిధములైన ధాన్యములే కాక, కాఫీ, తేయాకు, నీలిమందు, మున్నగు పెక్కుపంటలు పండును. గోఁగునార యిండియాలో నున్నంత యితరత్ర యెక్కడను లేదు. ప్రత్తిపంటలో భారతదేశము ప్రపంచమునఁ ద్వితీయస్థాన మాక్రమించి యున్నది. గోధుమలు, వేరుసెనగలు కూడఁ బరదేశములకుఁ బంపఁబడు సరకులలో ముఖ్యమైనవి. కావలసినంత విద్యుచ్ఛక్తి నుత్పాదించి పనిచేయించుకొనుట కున్నతములైన యనేకపర్వత శ్రేణులున్నవి. నిక్షేపము వంటి యిన్ని సదుపాయములుగల దేశము యొక్క కటిక దరిద్రతకు దేశమే కారణమని చెప్పుట కెవరికి నోరురాదు కనుక, విమర్శనముపై, మనుష్యప్రకృతియు దేశప్రకృతియుఁ గూడ నిరపరాధములని తేలినది.

2 (బి) తరువాత. మనుష్యకృతములైన "కృత్రిమ" పరిస్థితులఁగూర్చి విచారించుకొందము.

హిందూజాతిజనులు మితవ్యయులు, స్వల్పతృప్తులు. ఎంతచాలని జీవనాధార పదార్థములతోనైనను కాలము గడుపుకొనఁ గలరు. అందుచేతనే వారికి పదార్థోత్పాదన శక్తి తక్కువగానున్నది—అని కొందఱొక విచిత్ర సిద్ధాంతము లేవఁదీసినారు. దానికి "డాక్టరు డేవెనోర్డు"గారిట్లు ప్రత్యుత్తర మిచ్చుచున్నారు.

"ఇఁక నక్కఱలేదని పర్యాప్తకాముఁడై మనుష్యుఁ డెప్పుడు నాహారాది సౌఖ్యము లనుభవించుట మానఁడు. అవి సంపాదన క్రమార్గములు గావని తెలిసికొనినప్పుడు మాత్రము మానివేయును"

క్రమార్గములు గావని యట్టివానికై ప్రయత్నింపక ప్రజ లూరకుండుటకుఁ గారణమేమో విమర్శించి చూచుకొందము.

కృత్రిమపరిస్థితులు వివిధములుగా నుండును. అవి యన్నియుఁ బరిశీలించుట కిది తావుగాదు. దేశాయవ్యయములఁగూర్చి మాత్రము దెల్పెదను. వానితోపాటు పరిపాలకుల వశమునున్న రెయిల్వేలను గూర్చియును, స్వదేశ విదేశ నాణక వినిమయముఁగూర్చియును గొంత విమర్శనము చేయఁబడును.

శి:—నచ్చుబడినిబట్టి వ్యయముచేసికొనుచు సంసారులు తమ కుటుంబవ్యాపారములు సాగించుకొనునట్లే దేశప్రభువులు తమ దేశవ్యవహారముల నడుపుకొందురు, దానికిఁ బూర్వపక్షసిద్ధాంతముల యౌచిత్యగత యేమున్నది?

గు:—ఉన్నది. గృహస్థులకును, దేశపాలకులకును గొంచెము భేదమున్నది. గృహస్థుల రాబడి యింతయని స్థిరపడియుండును; దానిఁబట్టి వారు చేసికొనవలయు

కర్తృలు నిర్ధారణముచేసి కొందురు. ప్రభువులు దేశాశ్రయములు దోలుక స్థిరపఱచుకొని, తరువాత వానికిఁ గావలసిన వాదాయము పన్నుల రూపమున సంగ్రహించుకొందురు.

శి:—దానికి మాత్రము మితి లేదా? ప్రభునిష్టమై యున్నయాయాధికారము దుర్వినియోగము చేసినఁ బ్రజలు బాధపడరా?

సు:—సత్యము పలికినావు. అదియే చెప్పఁబోవుచున్నమాట. చెల్లించుటకుఁ బ్రజలకుఁగల శక్తి ననుసరించి రాజుపన్నులు వేయుచుండవలెను. అన్నోదకములకుఁ జాలినయర్థము ప్రజలకుంచి, హెచ్చుగానున్న సొత్తునుండియే ప్రభువు పాలనవ్యయములకుఁ గావలయు సొమ్ము పన్నురూపమునఁ బుచ్చుకొనవలయును. విశిష్ట భోగపదార్థములపై వేయుపన్నులు ప్రజాపీడకములు గావు; సామాన్య భోగపదార్థములపై వేయునవి యైనను అంతబాధకములుగా నుండవు. కాని జీవనమున కత్యంతావశ్యకములగు నన్నవస్త్రాదులపై వేయు పన్నులవలనఁ బ్రజలు మిక్కిలి క్షోభించి తిరుగఁబడుదురు. శక్తిహీనులకు వస్తూత్పాదనశక్తి తగ్గిపోవును. అది దేశానర్థకరము.

శి:— పోనీ! అంతవఱకే ప్రభువులు పన్నులు వేసి, పాలనవ్యయము తగ్గించుకొనరాదా?

సు:—అదియే సత్ప్రభువులు చేయుపని. ప్రజలనుండి పన్నురూపముగాఁ గొను ప్రతిపైసయును వారి క్షేమముకై యే వినియోగపడవలెను. ప్రజాపదార్థోత్పాదనశక్తి హెచ్చుచేయుటకుఁ బరిపాలకు లెంతవ్యయించినను, అదియతిమాత్రము గాదు; దుర్వ్యయము గాదు.

శి:—మన దేశములోఁ బన్నులనుండి వచ్చినధన మెట్లు వ్యయింపఁబడుచున్నదో యింకఁ జెప్పుఁడు.

సు:—ఇప్పటి కింతటితోఁ జాలించి, అదియింకొకసారి విమర్శించుకొందము.

శి:—అట్లైన సెలవు గురుజీ! నమస్కారము!

సు:—శుభమస్తు!

సుపార్శ్వని హితబోధ

శ్రీ వేంకట వీరరాజకవులు (కవితాసమితి)

క్రోధమేయున్న బలవద్విరోధమున్నఁ-బగతుఁడగు రాముపైఁ జూపనగును కాని
అతులసుకుమారి సీతపై నలిగి చంపఁ-గడగు టది భావ్యమా దశకంఠ! నీకు.

కనుల వియోగబాష్పములు కాలువలై ప్రవహింప నిచ్చలున్
వనటల వెచ్చనూర్చుచు నపారవిషాద కృశాంగియైన యా
వనజదళాక్షి సీత దురవస్థఁ గనుంగొన నెంతవానికిన్
మనసు కలంగదే తునుము మానసమొప్పునె దానవాగ్రణీ!

జనకుఁడు నీకు విశ్రవసు సద్గుణుఁడైన పులస్తి తాత, నీ
వనుపమధర్మశాస్త్రములు సాంగముగాఁ దగ నభ్యసించి యే
పున శతకోటిలింగములు ప్రొద్దునుగొల్చు మనీషివయ్యు కాం
తను వధియింప నెంచుటలు ధర్మమె? ఇయ్యది యుక్తకర్మమే?

“గురిగొని కుంభకర్ణుని రఘుప్రవరుండు వధింపగా భయా
తురుఁడయి వానికిన్ బ్రతి యొనర్పఁగలేక దశాననుండు భీ
కరకరవాలధారలను ఖండనచేసెను నాతి” నం
చరయఁగ నెల్లకాలములయందు జనుల్ నినుఁ బ్రువ్వఁ దిట్టరే?

అనుపమ పతివ్రతామణి ననవనిసుతను-బల్మిమై పట్టితెచ్చిన పాపఫల ము
నంగ నీసుతుఁ డీల్గె; ఈ నాతిఁజంప-నెట్టివిపరీత మొదవునో యెఱుఁగవలదె?

ధృతిని త్రింశత్కోటి దేవతాగణము నిర్జించి సేవకులఁగావించినావు
నిరతము పార్వతీపరమేశులు వసించు కైలాసగిరి నెత్తఁగలిగినావు
దండంబు దండధరుండు నీపయివైవఁ బట్టి దానిని వానిఁ గొట్టినావు
మృత్యుదేవత హుంకరించి శూలమ్మెత్తి నినుఁదాఁక గదఁగొని నిలిపినావు
బళిర! అసమాన భవదీయబాహువిక్రమమ్ము చవిఁజూపి శత్రుసైన్యమ్ముఁ దునుమ
నగునుగాని పిచ్చుకను వజ్రాయుధమునఁ జంపినట్టుల సీత వధింపనగునె?

మగటిమి కల్గెనేని యసమానపరాక్రమ బాహు విక్రమ
మ్మగుపడ రాఘవున్ గదిసి యంతమొనర్పఁగఁ జెల్లు కానిచోఁ
బగతునిఁజేరి భూసుతను భక్తి సమర్పణఁజేసి తప్పులం
దగ క్షమియింపుమంచు శరణమ్ము వహింపఁగఁ జెల్లు నీకిటన్.

ఆ గ మ ము లు

వేలాల సుబ్బారావుగారు, బి. ఏ.

హిందూ, బౌద్ధ, జైన సంప్రదాయములలో వారివారి యిష్టదేవతలయొక్క ప్రతిష్ఠా, పూజన, పురశ్చరణాదులకు జెందిన నియమములు, విధానములు గల కొన్ని ధార్మిక గ్రంథము లీయాగమము లనుపేర బరగుచున్నవి కాని

"కామికం యోగజం చింత్యం
కారణం త్వజితం తథా,
దీప్తం సూక్ష్మం సహస్రం చ
అంశుమాన్ సుప్రభేదకమ్;
విజయం చైవ విశ్వాసం
స్వాయంభువ మథానిలమ్,
వీరంచ భైరవం (రౌరవం) చైవ
ముకుటం విమలం తథా;
చంద్రజ్ఞానంచ బింబంచ
ప్రోద్గీతం లలితం తథా,
సిద్ధం సంతాన శర్వోక్తం
పారమేశ్వర మేవచ;
కిరణం వా తులం చైవ
అష్టావింశతి రాగమాః."

అని కారణాగమమందలి ప్రమాణమునుబట్టి యీ ఇరువది యెనిమిది శైవాగమములే ఆగమము లనుపేర ప్రసిద్ధికెక్కి యున్నవి సామాన్య, మిశ్ర, శుద్ధ, వీరములని శైవములో నాలుగు ప్రధానభేదము లున్నవి. వీ రందరికి వేదములంబోలి ఆగమములు కూడ అపౌరుషేయములు. ఆగమము లనగా వచ్చినవని యర్థము. ఈశ్వరునుండి వచ్చిన వగుటవలన వీని కీపేరు సార్థక మగుచున్నది. మరియు ఆఙ్ పూర్వకగమ ధాతువువలన నేర్పడిన ఆగమశబ్దమునకు నిరుక్తములోని ప్రత్యేక వృత్తి ననుసరించి సమగ్రమగు జ్ఞానమును బ్రాపింపజేయునవి కావునను ఈగ్రంథముల కీయాగమనామధేయము చరితార్థ మగుచున్నది.

జ్ఞానదాయకములగు గ్రంథము లగుటం జేసియే నాస్తికులైన బౌద్ధ, జైనులును దమ ధార్మిక శాస్త్రముల కీపేరును బెట్టుకొనిరి. మరియు వీర లీశబ్దమును దమ ధార్మికప్రమాణ గ్రంథములకు స్వీకరించుటం జేసి ఆకాలమున ఆగమపదమున కెంతటిప్రచారము ఎట్టియాదరము ఉండినదియు విశదమగుచున్నది. ఈశ్వర విశ్వాసముగల హిందువులందరు దమ శాస్త్రములను భగవద్దత్తములు, జ్ఞానదాయకములు నని గ్రహించియుండ నాస్తికులైనబౌద్ధ,జైనులు కేవలము జ్ఞానదాయకములనియే భావించుకొని యుండవచ్చును. ఆగమనామధేయము గాంచిన యన్నింటిలో నత్యంత ప్రాచీనమైనవి వేదములు. మనుష్యుల కీలోకమందు మిగుల ఆవశ్యకమైన పదార్థములెన్నికలవో వానియన్నింటిలో మరింత యెక్కువగ అవసరమైనది జ్ఞానము; ఎందుచేత ననగా, ఒక్క జ్ఞానము లభించినచో దానిప్రభావము వలన మనుజుడు ప్రపంచమందలి తక్కిన సమస్తపదార్థములం

దెలిసికొని వాని సహాయమున లాభమంద గల్గును. కావున పరమదయాస్వరూపు డగు భగవంతు డాజ్ఞానమును అగ్ని, వాయు, రవి నామక ఋషులద్వారా లోకమున కంతటికి బ్రసాదించెను. ఈలాగున లభించిన వగుటచేత నే వీనికి ఆగమములను పేరుగలిగినది. మానవ జాతియొక్క విజ్ఞానమునకు మూలాధారము లీ వేదాగమములే. వైదిక యుగమందలి వారలు వేదప్రతిపాదితములైన అగ్ని, ఇంద్ర, వరుణ, ఆదిత్య, ద్యౌ, ఉషస్ మొదలగు దేవతల నారాధించుచు, తన్నిర్దిష్టములైన యజ్ఞాద్యనుష్ఠానముల నలుపుచు, తదనుకూలములైన యాచారవ్యవహారముల బాలింపుచు వచ్చిరి. తరువాత క్రమముగ దేశకాలముల ననుసరించి మనుజుల నీతి రీతి వ్యవహారములందు బరివర్తనము లవసరమగుచురా ఆయా కాలములకు ఆయా దేశములకు అనుగుణముగ నుండులాగున బ్రాహ్మణ, స్మృతి, సూత్ర, ధర్మశాస్త్రములు లిఖింపబడినవి. కొన్నికొన్ని సందర్భములందు వీనిలో వేర్వేరువిధములైన వ్రాతలు కనబడుచుండినప్పటికి మొత్తము మీద నివి యన్నియు వేదానుకూలములే. ఉపనిషత్తు లుదయించునాటికే కొన్ని శైవాగమము లుద్భవించు టారంభమయ్యెనని కొందరువిద్వాంసుల అభిప్రాయమై యున్నది. వేదోక్తములైన దేవతలలో నప్పటికి రుద్రదేవతకే ప్రాధాన్యము లభించెను. తత్కాలమున బ్రచలితములై యుండిన సిద్ధాంతములనే గైకొని శాస్త్రజ్ఞులు ఆగమనిర్మాణమును గావించిరి.

ఈకారణమువలననే అనగా వేదోక్తసిద్ధాంతములకు అనుకూలముగ నిర్మింపబడి యుండుట చేతనే ఇవియు అపౌరుషేయములుగ బరిగణింపబడినవి. ఈవిషయమునే బలపఱుచుచు శైవసిద్ధాంతనామక గ్రంథపీఠికయం దనేకనిదర్శనములు సూచింపబడినవి. తదనుసారము "వేదమం దెట్టి ప్రాముఖ్యము అగ్నిపూజనమునకు గలదో అదేవిధమగు గౌరవము ఆగమములందలి శివారాధనమున కొసంగబడినది. వేదములోని యజ్ఞానుష్ఠాన క్రమము నవలంబించియే ఆగమములందు దేవాలయార్చనములు కల్పింపబడినవి." అని శైవాగమసిద్ధాంతమువలన వెల్లడియగుచున్నది. కాని బౌద్ధజైనులకు పూర్వము భారతీయులలో విగ్రహారాధనము ఉండినట్లు గానరాదు. సూత్రకాలానంతరము వేర్వేరు ఇష్టదేవతోపాసనములు వెలువడినప్పటికి అవి నిరాకార నిర్గుణరూపములుగనే ధ్యానింపబడుచువచ్చినవికాని సాకారరూపమున గాదు. అనేక శాఖోపశాఖలుగ వ్యాపించిన వైదిక మతము శతాబ్దములు గడచిన కొలది ననేక దురాచారములకు లోనై శైథిల్యమును బ్రాపింప తుదకు వేదబాహ్యమును, నిరీశ్వరమును నైన జైనసంప్రదాయ మావిర్భవించినది. నాస్తికు లగు వీరలు తమతమ గురువు లగు తీర్థంకరుల మూర్తులను జేయించి వానిని బూజింప సాగిరి. బౌద్ధులును కొంతవరకు ఈవిధానమునే యవలంబించిరి. ఈ రెండుమతములు భారతవర్షమం దెల్లకడల బ్రబలియుండిన కాలమందు జనుల కందరకు నొక విధమగు విగ్ర

హార్చనమం దభిరుచి జనించెను. ఈ హేతువు వలన బౌద్ధ జైనుల జయించి తిరుగ హిందూ మతమును నిలువబెట్టిన విద్వాంసులకు లోకుల మనస్సులకు తృప్తి గలిగించుటకుగాను వేరు ప్రకారము లగు విగ్రహముల సృష్టింపవలసి వచ్చెను. ఇట్టి విధానము లవలంబించిన వారిలో ప్రథములు శైవులు. అనంతరము వైష్ణవులు వీరినే యనుకరించిరి. కాని వీరు తమ మూర్తులను వేరొండువిధముగ నిర్మించుకొనిరి. ఇట్లు శైవుల ఇష్టదేవత యగు శివమూర్తి నిర్మాణమును గూర్చియు, వాని ప్రతిష్ఠా, దేవాలయరచన, అర్చనోత్సవముల క్రమము మొదలగువానిం గూర్చియు, సందర్భానుసారముగ దత్తదనుయాయులు నడచుకొనవలసిన విధులం గూర్చియు నీ యాగమములందు వివరింపబడి యున్నది. ఇది ముందు ముందు బాగుగ స్పష్ట మగును.

వేదములు ఈశ్వరదత్తము లైనటుల తదనుకూలములైన శైవాగమములును ఈశ్వర ప్రోక్తము లనుటలో అసమంజసము కాదని యిదివరకే సూచింపబడినది. శైవసంప్రదాయులు ఈ విషయమునే వేరొండువిధముగ బలపరచియున్నారు. సూత్రభాష్యములో శ్రీ నీలకంఠ శివాచార్యులవారు వేదాగమములకు శివుడే కర్త యని ప్రతిపాదనము గావించి యున్నారు. ఎట్లనగా :

"వయంతు వేదాగమయో ర్భేదం నపశ్యామః వేదోఽపి శివాగమః,
ఇతి వ్యవహార యుక్తేః తస్యతత్ కర్తృకత్వాత్,
అతః శివాగమో ద్వివిధః, త్రైవర్ణికవిషయః సర్వవర్ణికశ్చేతి,
వేదస్త్రైవర్ణికవిషయః, సర్వవిషయశ్చాన్యః, ఉభయోరేక ఏవ శివః కర్తా."
"ఈశానః సర్వవిద్యానాం"
"అస్యమహతో భూతస్య, నిశ్వసిత మిత్యాది శ్రుతౌ"
"అష్టాదశానాం విద్యానామేతాసాం భిన్న వర్త్మనామ్, ఆదికర్తా శివస్సాక్షాత్ శూలపాణి రితిశ్రుతిః."

మాకు వేదశివాగమములకు భేద మగపడదు. వేదముకూడ శివాగమమనియే లోకప్రసిద్ధి: ఎందుకనగా దానికిం శివుడేకర్త. కావున త్రైవర్ణికవిషయమనియు, సర్వవర్ణిక విషయమనియు శివాగమము రెండు ప్రకారములు. వేదము త్రైవర్ణికవిషయము, తక్కినది సర్వవర్ణికవిషయము; ఈరెండిటికి శివుడేకర్త. ఎట్లనగా సర్వవిద్యలకు ఈశానుడే కర్తయనియు, విద్య యీమహాత్మునియొక్క నిశ్వాస మనియు, వేరు వేరు మార్గములబోవు నీయష్టాదశవిద్యలకు ఆదికర్త శూలపాణియగు సాక్షాత్ శివుడనియు శ్రుతిప్రమాణములున్నవని వ్రాసి యున్నారు. ప్రశ్నించునది దేవియు, ప్రత్యుత్తర మొసంగునది మహాదేవుడు నైన ఆగమమనియు, ప్రశ్నించునది శివుడును ప్రత్యుత్తరమిచ్చునది దేవియునైన నిగమమనియు మరియొక నిర్వచనముగలదు.

"ఆగతం శంభువక్త్రేభ్యో గతంచ గిరిజాముఖే,
మతంచ వాసుదేవేన తస్మాదాగమ ఉచ్యతే."
"నిర్గతో గిరిజావక్త్రాత్ గతశ్చ గిరిశః శ్రుతిమ్,
మతశ్చ వాసుదేవస్య నిగమః పరికీర్త్యతే."

శివునిచే పార్వతికి వినిపింపబడి వాసుదేవుని సమ్మతిగాంచినది ఆగమము: దేవివలన శివు

డాలకింప వామదేవునిచే సమ్మతింప బడినది నిగమము.

శివునియొక్క నాల్గుముఖములనుండి నాలుగు వేదములు జనించెననియు, నయిదవముఖమునుండి ఆగమములు పుట్టినవనియుమరికొందరి వాదము. కాని శివునియొక్క వేర్వేరు ముఖములనుండి కామికాదులు జనించినట్లు ముందు విశదమగును.

ఆగమముల జన్మస్థానము కాశ్మీరము వీనికి స్పందప్రత్యభిజ్ఞ దర్శనములని ప్రసిద్ధికలదు. ఈ స్పందప్రత్యభిజ్ఞ ప్రవాహము క్రమక్రమముగా వింధ్యోత్తరమువరకును, పూర్వమున బిహారు ప్రాంతములవరకును వ్యాపించెను. అనంతరము పూర్వభాగమున నింకను బంగాలమునందు ప్రవేశించి మత్స్యభుక్కులగు వంగదేశవాసులలో నిది శాక్తేయమతముగ మారి నిగమతంత్రరచనకు గారణభూతమైనది. ఇటు వింధ్యపర్వతము నతిక్రమించి దక్షిణముగ బ్రవహించి వీరశైవరూపముం గొని దక్షిణాపథమునందంతట వ్యాపించెను. ఇంతకంటె ముందుగ దక్షిణముగ బ్రవేశించిన స్పందప్రత్యభిజ్ఞశాఖ మరియొకటి శుద్ధశైవాదర్శనమునకు మూలాధారమయ్యెను. ఈసంప్రదాయము లన్నింటికి శైవాగమములే యాధారములు; కాని ప్రస్తుతము బొంబయికి ఉత్తరభాగమున వ్యాపించియున్న లకుటీపాశుపతవిధానములును శివసంబంధములే కాని అవి శైవాగమములమీద నాధారపడునవి కావు. ఈ నిగమాగమములకు తంత్రశబ్దము సామాన్యముగ వర్తించును. పూర్వదేశములలోని శాక్తేయనిగమతంత్రములకును దక్షిణమందలి శైవాగమతంత్రములకును వానియందలినీతులకు, ఉపదేశములకును సంబంధమెంతమాత్రము లేదు. వీనికి ప్రకాశాంధకారముల తారతమ్య మున్నదనుట అతిశయోక్తి కాదు. నిగమతంత్రములందలి విషయములు గూఢములు. సర్వజనోపయోగములు కావు. అవినీతికరమైన విషయములతో నిండియుండుటవలన నివి నిరసింపబడియుండ తన్మతపక్షపాతులగు వారలు కొందరు జీవన్ముక్తులగు సంపూర్ణజ్ఞానులకే తక్కతక్కినవారికి అవి పనికివచ్చునవి కావని సమాధానము నిచ్చియున్నారు కాని యిది యెంతవరకు సంగతమో తెలియదు. ఆగమతంత్రములు సర్వజనోపయోగములు. వామాచారులు వీనిని విశ్వసింపరు. అటులే దక్షిణాచారు లగువారలు నిగమముల దిరస్కరించి ఆగమములను మాత్రమే ప్రమాణములుగ దీసికొందురు. వాములు శక్తిపూజాపరులు. వీరి నిగమతంత్రము లన్నియు శక్తిప్రోక్తములే. దక్షిణాచారుల అభీష్టదేవత శివుడు. వీరల ఆగమతంత్రము లన్నియు శివప్రోక్తములు. శాక్తేయు లగు వామాచారులలో పంచమకారములు ముక్తిదాయకము లు—చూడుము :

"మద్యం మాంసంచ మీనంచ ముద్రా మైథునమేవచ,
ఏతే పంచమకారాస్యు ర్మోక్షదాహి యుగేయుగే."

"నమాంసభక్షణే దోషో నమద్యేనన మైథునే,
ప్రవృత్తిరేషాభూతానాం, నివృత్తిస్తు మహాఫలా."

"నృణాంస్వభావజం దేవి ప్రియం
భోజనమైథునం,
సంక్షేపాయ హితార్థాయ,
శైవధర్మే నిరూపితమ్."

మద్య, మాంస, మీన, ముద్రా, మైథున సేవనములు ముక్తి దాయకములు. మద్య, మాంస, మైథునముల సేవించుట దోషము కాదు. ఇవి ప్రాణులకు స్వభావములు. కాని వీనిమొడల నివృత్తి కలిగియుండుట మంచిదే. భోజనమైథునములు జనులకు సహజముగా ప్రియములు. వారి కళ్యాణార్థమే వీని బరిమిత ముగ సేవింపవలయునని శాస్త్రములందువిధింప బడి యున్నది.

ఈప్రకారము శాక్తేయుల ధర్మములు వివరింపబడియుండ నివన్నియు శైవాగమము లందు మహానీచముగ నిందింపబడి యున్నవి. చూడుడు:వీరాగమములో

"క్వమద్యః క్వశివే భక్తిః, క్వమాంసం,
క్వ శివార్చనమ్
మద్యమాంస ప్రసక్తానాం దూరే
తిష్ఠతి శంకరః."

ఎక్కడిమద్యము? ఎక్కడిభక్తి? మాంస మెక్కడ? శివార్చన మెక్కడ? శంకరుడు మద్యమాంససేవులకు దూరముగనేయుండును.

"గురుస్త్రీషు పరస్త్రీషు విప్ర
స్త్రీషు చ మైథునమ్,
కరోతి శివభక్తోపి శివ
ద్రోహీ భవిష్యతి."

నియతశైవాగమాచారపరుడయ్యు ఉప ర్యుక్తదోషము లాచరించినశివద్రోహియగును.

"ఉచ్ఛిష్టం సహభోజ్యంచ చోరత్వం
జీవహింసనమ్,
భక్తానాంచన కర్తవ్యం కృత్వాచేత్ పాతకీ భవేత్."

ఉచ్ఛిష్టసేవన, సహభోజన, చోరత్వ, జీవహింసనముల, నెవ్వడును జేయుగూడదు. చేసినచో పాతకు లగుదురు. మరియు నిట్టి దురాచారము లొనరించువా రందరు బ్రహ్మ రాక్షసు లగుదురని శివుడు వక్కాణించి యుండెను.

"కలౌ ప్రాయేణ దేవేశి రాజసా స్తామసా స్తథా,
నిషిద్ధాచరణాఃసంతో మోహాయం త్యపం గ
[బహూ౯,
ఆవాభ్యాం పీతం రక్తం సురాంచైవ సురేశ్వరి,
వర్ణాశ్రమోచితంధర్మం అవిచా ర్యార్పయంతి యే,
భూతప్రేతపిశాచాస్తే భవంతి బ్రహ్మరాక్షసాః."

వామాచారులకు వేదాది సత్యశాస్త్రి ములు నింద్యములు, వేశ్యాసమానములు, కాని తమశాస్త్రిములు మాత్రము పూజా ర్హము లైన కులవధువులు. చూడుడు:

"వేదశాస్త్రపురాణాని సామాన్యగణికా ఇవ,
యా పునః శాంభవీ విద్యా గుప్తా కులవధూ రివ."

రజస్వలా, గణికా, రజకీత్యాదులతోడ సంభోగము కాశీ, గయా, ప్రయాగాది తీర్థ సంసేవనములతో సమానమని వాముల నిగమ తంత్రములందు వక్కాణింపబడియుండ శైవా గమములందు

"రజస్వలా తు చండాలీ కష్టరోగవతీ హితా,
విధవాచేటికావేశ్యాసాం రతి శ్చాండాలలక్షణమ్."

అని వ్రాయబడియుండుటవలన మీదవచించిన వారితో సంపర్కము చేయుటవలన నరులు చండాలులగుదురని నిశ్చయింప బడియున్నది. మరియు:

"ఊర్ధ్వస్రోతోద్భవా వీతే, వామ్యాధఃస్రోతపావకే."

అని లలితాగమమందు శివుడు ఊర్ధ్వరేతస్కుడై యుండ శైవాగమము లుద్భవించెననియు, అధోరేతస్కుడై యుండిన కాలమున శాక్తతంత్రము లావిర్భవించెననియు వ్రాయబడి యుండుటవలన నీరెండుప్రకారములగు శాస్త్రములు పరస్పర విరుద్ధమార్గములుగనే పోవుచుండును. నిగమాగమములందలి యిట్టివే యనేకప్రమాణముల మూలమున నీరెండు ప్రకారములగు శాస్త్రములు పరస్పరవిరుద్ధములని సిద్ధమగుచుండ ఆవలాన్ మొదలగు నిగమతంత్రపక్షపాతులగు కొందరు వీనినన్నింటి నొకే కోటిక్రింద జేర్పబ్రయత్నించియుండుట అంత ఉచితముగ గనుబడుటలేదు. ఏదియెటులైనను కాశ్మీరదేశమున జనించి వింధ్యపర్వతముల బరిశుద్ధముగ వ్యాపకమందుచువచ్చిన శైవమతము బంగాళమునందు ప్రవేశించి అక్కడ ఆకాలమున ప్రచారములో నుండిన ఆచారాహారముల కనుకూలముగ శాక్తేయమతముగ మారియుండవచ్చుననియు, దక్షిణమునందు బ్రవరించి నిరామిషులగు అచటి ద్విజాతుల ప్రభావమున వీరశైవముగ మారియుండవచ్చుననియు నిశ్చయమగుచున్నది. మీద వచించిన ఇరువదియెనిమిది ఆగమములలో కామిక, యోగజ, చింత్య, కారణ, అజితాగమములు ఈశ్వరునియొక్క సద్యోజాతముఖమునుండియు, దీప్త, సూక్ష్మ, సహస్ర, అంశుమాన్, సుప్రభేదకాగమములు వామదేవనామక ముఖమునుండియు, విజయ, నిశ్వాస, స్వాయంభువ, అనిల, వీరాగమములు అఘోరనామకముఖమునుండియు, భైరవ లేక రౌరవ మకుట, విమల, చంద్రజ్ఞాన, బింబాగమములు తత్పురుషనామకవదనమునుండియు, ప్రోద్గీత, లలిత, సిద్ధ, సంతాన, శర్వోక్త, పారమేశ్వర, కిరణ, వాతులాగమములు ఈశానాహ్వయ ముఖమునుండియు జనించినవని కారణాగమమందలి తంత్రావతార పటలమునుండి విదితమగుచున్నది. ఈయాగమము లన్నియు ముఖ్యముగ కలియుగముకొఱకుమాత్రమే సృజియింపబడియుండినట్లు ఈక్రిందిశ్లోకమువలన తెలియుచున్నది.

"కృతేతు శ్రుత్యుక్తాచారః
త్రేతాయాం స్మృతిసంభవః,
ద్వాపరేతు పురాణోక్తః కలౌ కేవలాగమః."

కృతయుగమునందు వేదోక్తాచారము, త్రేతాయుగమున స్మృతిప్రోక్తము, ద్వాపరమందు పురాణోక్తము, కలియుగమున కేవలము ఆగమోక్తాచారమున ర్తిల్లును. ఇంతవరకు వ్రాసినదానిని ఈయాగమములందలి విషయమే మైనదియు గొంతవరకు జదువరులకు బోధపడి యుండవచ్చును కాని యిపుడు మరికొంచెము వివరముగ వ్రాసెదను. వారాహీతంత్రములో

ఇద్దరుపెండ్లాలు ఈశ్వరుడ నీకు
పలువరున చక్కనిది పార్వతీదేవి
కన్నుల్లు చక్కన్న కనకదుర్గకును
ఇద్దరుపెండ్లాము లేలయ్యా నీకు
ఎద్దెక్కి తిరిగేవు ఈశ్వరుడ నీవు
బిచ్చమెత్తిందాక బిడ్డలకు లేదు
అడిగితెచ్చిందాక అలికే లేదు

* * *

౩౯
తాత, పెండ్లి

ఊచకట్టోచేత ఉగ్గమోచేత
ఊగుతూవచ్చిన్న తాతేశ్వరమ్మ
మానికానిండాను మాడలోసుకుని
మనుమరాలా నిన్ను మనువాడగవస్తి
వాడిన్నపూవుల్లు వాసనలుగలవా
ఓ తాత! ఈమనువు వొద్దయ్యనాకు.

౪౦
శ్రీరాములవారు

అయోధ్యరామయ్య అన్నయ్య మాకు
వాలుగన్నులసీత వదినమ్మ మాకు
రాములంతటివాడు రట్టుపడ్డాడు
మానవులకెట్లమ్మ మాటపడకుండ!
సీతమ్మ రామయ్య దారి గదిలీతె
పారిజాతపుపువ్వులు పలకరించినవి
సీతపుట్టగ నేల లంక చెడ నేల
లంకకు విభీషణుడు రాజుగానేల
పదుపదూయేండ్లు పదునాలుగేండ్లు
ఎట్లు లుంంటివి సీత నట్టడవిలోను
లక్ష్మయ్య నామరిది రక్షిస్తూ ఉండ
నా కేమిభయ మమ్మ, నట్టడవిలోన.

* * *

సీతపుట్టగనేల లంక చెడ నేల
లంకకు రావణుడు రాజుగానేల

* * *

దేవునంతటివాడు జననింద పడెను
మానవుం డెంతయ్య మాటపడకుండ
అన్నదమ్ములు లేక ఆదరువు లేక
తోడు లేకా సీత దూరమైపోయె.

శా. అక్షుల్నిన్గనునట్లు హస్తములు
నిన్నర్చించున ట్లాత్మని
న్నక్షీణంబుగనమ్మునట్లు చెవి
నిన్నాలించున ట్లాస్యముల్
దీక్షన్నిన్గొనియాడునట్లుకరుణ
న్వీక్షించి రక్షింపుమీ
సాక్షాన్మంగళసంఘసంఘటన
కృష్ణా బాలకృష్ణా హరీ.

క॥ యమునాతరంగిణీతో
యమునాదను మధుర నటన సముహాంసనికా
యమునా దగ సుదు సముదా
యమునాటి దినాంతదీపికావళిశేవన్

క॥ ఎంతెటి మతిమంతులకును
మంతులు గనవచ్చుఁ గృతుల మహిఁ గవిన్ శ్రీ
మంతులు సామంతులు ధీ
మంతులు మంతులు దొరంగి మంతురు గుణముల్

ఉ. స్మేరముఖుండవై యథియదిహ్నాము
జూపుచు తత్తరంబుతోఁ
జేరువ కేగుదెంచి కుడిచేయి శిరం
బునఁజేర్చి, మంత్రవా
క్పారత దెల్వి నిగ్గలయు
చక్కటి వెన్నటి కబ్బ జేతువో
తారకమంత్రదాయక గదా
ధరపాయక విశ్వనాయకా!

ఉ. యాచకకల్పవృక్షము క్రియా
చతురుండు రిపుక్షితిపార్థమా
యాచణ శేముషీనిధి నయా
చరణాదరణుండు, సద్విధే
యాచలమానసుం డురుదయాచ
తురాస్యతరుండు రూపధే
యాచమితస్మరోజ్జ్వలుఁడు యాచ
మహేంద్రుడు మర్త్యమాత్రుడే!

బాలభాష

౩౮

మంచిమాటలు

బియ్యమ్మతెల్లన్న పిండితెల్లన్న
వరుసతప్పినవాని పలికి తెల్లన్న
వరుసగానీదాన్ని వరుసలాడేవు
పాపాత్మ! నీశిరసు పక్కన్నపగులు.

* * *

కాలినిండా గుడ్డ కొయ్యందిరోత.
కానివాళ్ల కన్నెత్తి చూచిందిరోత
మంచిగంధపుచెక్క సాననే చీకు
మంచాలిదేహమ్ము మనసులో చీకు.

౩౯

ఈశ్వరుడు

లోకమ్మువారికి రెండుకన్నుల్లు
లోకరక్షక, నీకు వేయికన్నుల్లు

మండపాక పార్వతీశ్వరశాస్త్రిగారు

(1833—1897)

ని. వెంకటరావు గారు, బి. ఏ.

మండపాక పార్వతీశ్వరశాస్త్రిగారు.

అభినవాంధ్రకవితా పితామహుఁడనియు వసర్గళ కవనధారాపారీణుఁడనియు నాంధ్రలోకమున వాసిఁగన్న యీ విద్వత్కవి విశాఖపట్టణమండలమున బొబ్బిలి దరినున్న పాలతేరను గ్రామమున క్రీ. శ. 1833 సంవత్సరము జూను 30 తేదిని జన్మించెను. ఈతఁడు వెలనాఁటి వైదిక బ్రాహ్మణుఁడు. ఆపస్తంబ సూత్రుఁడు పారాశరగోత్రుఁడు. కామకవికి శోగమాంబకుఁ బుత్త్రుఁడు. వీరివంశమంతయుఁ బండితవంశము. ఈ సత్కవిపితామహుఁడు పేరయసూరి. ఇందుమతీపరిణయము, లక్ష్మీనృసింహమూర్తిస్తుతి, నిర్దుష్టనిరోష్ఠ్య దాశరథీశతకాదులను రచియించెను. తండ్రి కామకవి బ్రహ్మోత్తరఖండము, కార్తికమాసవ్రత మాహాత్మ్యము, బలరామ క్షేత్ర మహాత్త్వము, జానకీరామశతకము, సూర్యనారాయణ శతకము, రామప్రభుశతకము, శ్రీరామస్తవరాజాది సంస్కృతగ్రంథబృందము, శ్రీరామ దండకము, శ్రీకృష్ణదండకము, శ్రీమత్త్రైపురేంద్ర దండకము మొదలగు బహుగ్రంథముల రచియించెను. ఈతని యన్నయైన రామస్వామిశాస్త్రి వేదాంతకృతికదంబము (ఇందు అవధూతానుభూతిగీతలు గలవు) గంగాలహరి, గంగాష్టకము, గంగాస్తవము మొదలగు భాషాంతరీకరణములు, ద్వాదశమంజరికాస్తవము, రామార్యస్తవము మున్నగు చిన్నకావ్యములను రచియించెను.

ఈ సత్కవి తొలుత తనతండ్రియగు కామసూరి యొద్దను, పిదపఁ బెదతండ్రి సూర్యనారాయణ యొద్దను విద్యాభ్యాసము గావించి, సంస్కృతాంధ్రములయందు ఘనపాండిత్యము సంపాదించెను. మఱియు సాంఖ్యశక్తో పనిషన్మంత్రములను శ్రీమత్త్రైపురేంద్రస్వామి వారివలనఁ బడసి యద్వైతవేదాంతశాస్త్రమునఁ బ్రవీణుఁడయ్యెను.

సహజకవితాసంపన్నుఁడగు నీసత్కవి తన పండ్రెండవయేట ననఁగ క్రీ. శ. ౧౮౪౫ నుండి కవిత్వము చెప్ప మొదలిడి తనజీవితమంతయుఁ గవితావృత్తియందే గడపెను. ఈతఁడు బొబ్బిలి సంస్థానమునం దాస్థానవిద్వత్కవియైనను, వేంకటగిరి మొదలగు రాజాస్థానముల సమ్మానితుఁడై, బొబ్బిలి పురాధీశ్వరుల దయచే సకలతీర్థయాత్రలు గావించి, వినయశీలాద్యాది గుణముల చేత నొప్పి, యధునాతనాంధ్రకవిమండలికి భూషణప్రాయుఁడై యలరారెను.

౧. ఈతని కుమారుఁడు కామకవి, సోమేశ్వర క్షేత్ర మాహాత్మ్యము, సర్వేశ్వరశతకము, తిరుణీశతకము, విఘ్నమాయావిలాసము, విక్రమార్కచరిత్రము మొదలగు కావ్యముల రచియించిన ట్లీతని శివమాహాత్మ్యఖండ పీఠిక నుండి తెలియుచున్నది.

ఈ కవి తన పండ్రెండవయేట "కవితాలతాంకురము" నొక గంటకాలములోఁ బంతిగించి రచియించెను. మఱియు నాకాలమునందే "శ్రీగణపతిసరస్వతీపరకంద కదంబము"ను రచించిరి. వీరి యంత్యకవిత్వము ౧౮౮౭ సంవత్సరము జూను ౨౫, ౨౬, ౨౭, ౨౮ తేదులలో రచించిన "మృత్యుంజయ స్తవ"మను పేర నొప్పుచున్నది. ఇంక నీయేబదిరెండేండ్లలోను వీరు చెప్పిన కృతులకు లెక్కలేదు. వానిలో నెమబదినాలుగు మాత్రము మిగిలి యున్నవి. వాని నీక్రింద బొందుపఱచుచున్నాడను.

ఏకప్రాస శతకములు

౧. బ్రహ్మేశశతకము (లకారప్రాసము) "బలుగొట్టపురీనివాస బ్రహ్మేశశివా" అనుమకుటము.

౨. చిత్రిశతి (నకారప్రాసము) "మానసమా నిరంతరము మంగళదేవత నాశ్రయింపుమా" అను మకుటము.

౩. వేంకటశైలనాయకద్విశతి (లకారప్రాసము) "ఉజ్జ్వలహృదయా దయానస వికేంకట వేంకటశైలనాయకా" అను మకుటము.

౪. వేంకటశైలనాయకశతకము. (దకారప్రాసము) "ఇందిరా, స్వదహృదయాదయారసవికేంకట వేంకటశైలనాయకా" యను మకుటము.

౫. విశ్వనాయకశతకము. (రకారప్రాసము) "తారకమంత్రదాయక గదాధరనాయక విశ్వనాయకా" అనుమకుటము.

౬. విశ్వనాథస్వామి శతకము (నకారప్రాసము) "నానాంతర్యామి విశ్వనాథస్వామీ" అను మకుటము.

౭. కాశీవిశ్వనాథ శతకము (కకారప్రాసము) "శ్రీ కాశీవిశ్వనాథ సిద్ధసనాథా"అను మకుటము.

౮. పార్థివలింగ శతకము" పాపౌఘకమఃపతంగ పార్థివలింగా" యను మకుటము.

౯. పరమశివ శతకము (సకారప్రాసము) "శివా సాంబశివా సదాశివా పరమశివా!" అను మకుటము.

౧౦. సూర్యనారాయణశతకము. యకారప్రాసము. "సూర్యనా, రాయణ భక్తరక్షణ పరాయణ జన్మరుజారసాయనా" అను మకుటము.

౧౧. బాలశశాంకమౌళి శతకము, ౧౨ చంద్రఖండకలాపశతకము. ౧౩. కలి పురుష శతకము, ౧౪. ఈశ్వరశతకము, ౧౫. ఈశ్వరధ్యానశతకము.

శతకములు (౨౩) ౧. సీతారామచ్యవర్తిశతకము, ౨. శ్రీ జనార్దనశతకము, ౩. కాశికావిశ్వనాథ సీసపద్య శతకము (చిత్రబంధ కవిత్వసమేతము) "కాశికావిశ్వనాథ దుర్గాసనాథ"అను మకుటము, ౪. పరమాత్మశతకము- "పరమాత్మానిత్యబోధాత్మకా"అను మకుటము-౫. పార్వతీశ్వరశతకము, ౬. కాశీవిశ్వనాథప్రభూశతకము, ౭. సర్వేశ్వరశతకము "ఇఁక నిన్నె నందు సర్వేశ్వరా"అను మకుటము, ౮. సూర్యనారాయణ శతకము-"లోకహితచర్యా సూర్యనారాయణా" అను మకుటము, ౯. వేంకటరమణశతకము, ౧౦ వరాహనరసింహశతకము శతోత్తరావళి "వరాహనరసింహా సింహశైలాధిపా"అను మకుటము, ౧౧.జగద్రక్షకశతకము "పన్నగనగాధ్యక్షా జగద్రక్షకా" అనుమకుటము, ౧౨. రమానాయకశతకము-"రామారమానాయకా"అను మకుటము, ౧౩. ఆంజనేయశతకము, ౧౪. రామరక్షాశతకము, ౧౫. గోపాలకృష్ణశతకము, ౧౬. బాలకృష్ణశతకము, ౧౭. రఘుపతి శతకము, ౧౮. జగన్నాయక శతకము, ౧౯. రామలింగేశ్వర శతకము, ౨౦. సర్వకామదాశతకము, ౨౧. గణపతి శతకము, ౨౨. హరి శతకము, ౨౩. హరిహరేశ్వర శతకము.

కావ్యములు

౧. శ్రీరాధాకృష్ణసంవాదము, ౨. శ్రీబొబ్బిలి మహారాజవంశావళి, ౩. ఉమాసంహిత (యాంధ్రము), ౪. కాంచీమహాత్త్వము, ౫. అమరుకము, ౬. అక్షరమాలికాఖ్యనిఘంటువు.

మాలికా పద్యములు

౧. ఉపన్యాస విలాసభూషణము, ౨. ఈశ్వర ప్రార్థనార్థచంపకమాలిక, ౩. కొల్లాపుర ప్రభుచరిత్రము,

౪. శ్రీగురుచరిత్ర, ౫. శ్రీవేణుగోపాల నక్షత్రమాలిక, ౬. జగత్పతి నక్షత్రమాలిక, ౭. జగదీశనక్షత్రమాలిక, ౮. మారీరోగభీతిహరేశ్వరనక్షత్రమాలిక, ౯. శ్రీవేంకటకృష్ణ యాచేంద్రప్రభు సమాగమనోత్సవవర్ణన సీసనక్షత్రమాలిక, ౧౦. జగదీశతారావళి, ౧౧. పంచరత్న నవరత్న యతివృష్టికష్ట హరణాష్టకాదిస్తుతికదంబము, ౧౨. మత్తకోకిలాష్టకాదివర్ణ పద్యావళి, ౧౩. తిత్తి దుక్స్వాది వర్ణనార్థమాలికాది పద్యావళి, ౧౪. సమస్యాపూరణాది చిత్రకవనము, ౧౫. గేయమంజరి.

దండకములు

౧. శ్రీరామ, ౨. శ్రీ సూర్యనారాయణ, ౩. శ్రీజగదంబాదండకము, ౪. జాబిలీదండకము.

గద్యకవనము

౧. యాత్రాచరిత్ర, ౨. గురుచిత్రకథ, ౩. లఘు చిత్రకథ, ౪. శ్రీ బొబ్బిలి మహారాజ వంశావళి.

ఉపన్యాసములు-ప్రకీర్ణకములు

౧. సకలమతసామరస్య సంగ్రహోపన్యాసము, ౨. దైవతానుపోపన్యాసము, ౩. కర్మవిపాకోపన్యాసము, ౪. స్త్రీపునర్వివాహ ధిక్కారోపన్యాసము, ౫. భావనామతోపన్యాసము, ౬. ప్రబంధసంబంధబంధ నిబంధనగ్రంథము.

సంస్కృతగ్రంథములు

౧, సుగాకశ్లోకాదిచిత్రరచన, ౨. కవితావినోద కోశము, ౩. శ్రీ గురుషోడశోపచారస్తుతి, ౪. సీతా నేత్రస్తుతి, ౫. శ్రీకృష్ణనవరత్నావళీస్తుతి, ౬. శ్రీ దేవీనవరత్నావళీస్తుతి, తత్పూజాపద్ధతి, ౭. బీజాక్షరస్తుతి ౮. కాశీశ్వరాష్టకము, ౯. మంగళాష్టక చతుష్టయము, ౧౦. శ్రీవేంకటగిరి ప్రభుద్వ్యర్థిశ్లోక కదంబము.

పైగ్రంథపట్టికఁ దిలకించినచో నీమహాకవికవితా వైదుష్యము తేటపడగలదు. పై గ్రంథములలో రాధాకృష్ణసంవాదము, అమరుకము, కృష్ణాభ్యుదయము మొదలగు కావ్యములు దేశమందు వ్యాప్తమైనవి. అం దొకటి పండితమండలిచేఁ గొనియాడఁబడి యాధునికాంధ్రవాఙ్మయమున ముఖ్యప్రబంధములలో నొకటిగఁ బరిగణింపఁ బడినది.

చతుర్విధ కవితావిశారదుఁ డగు నీకవికి బంగారమునకుఁ బరిమళ మబ్బిన భాతిని నుభయభాషాపాండిత్య ముగూడ గలుగుటచే నిర్దుష్టకవనధోరణియం దాకాలము నీయనను మించిన వారు పెక్కురు లేకుండిరి. చిత్రబంధ కవితయం దీకవికి గలసామర్థ్యము పూర్వోదాహృత కవితావినోదకోశమునను, ప్రబంధసంబంధబంధనిబంధన గ్రంథమునను, రెండుమూడు శతకముల వలనను దెలియ నగును. ఒక శివరాత్రియంతయు నుపవసించి, లింగోద్భవ కాలమున నం దుపక్రమించి తెల్లవారుసరికి పార్వతీశ్వరశతకము రచియించుటయు "పాపౌఘవిముఖపతింగ పార్థివ లింగా" యనియు "శ్రీకాశివిశ్వనాథ సిద్ధసనాథా" యనియు మకుటములుగా నుండి రెండేకప్రాసశతకములు పంతము పైని మూడుదివసములకు రచియించుటయూ, రెండుమూడువందల చరణములుగల మాలికావృత్తముల నెట్టి దుష్కర ప్రాసతోనైన ననర్గళధారతో రచియించుటయు నీకవి యాశుకవితాశక్తికి నిదర్శనములు. ఇట్టి యీతని ప్రతిభ బిందుపూర్వకదకార ప్రాసముతో నైదునందల చరణములకుఁ బైగా రచియించిన శ్రీమత్ త్రైపదేంద్ర గురుచరిత మునఁ గనఁదగును. వీరి యాంధ్రీకరణశక్తికి, అమరుక కావ్యము నుదాహరణముగఁ గొనవచ్చును. ఇఁక యమకములు, ద్విప్రాసలు, త్రిప్రాసలు, చతుష్ప్రాసలు, పంచప్రాసలు మొదలగు వానితో కవనము చెప్పుట యీ సత్కవికి మంచినీళ్లప్రాయము. అయిన వీరిశతకములు కొన్ని బహుమనోహరశైలితో గ్రాలుచున్నవి.

ఈవిద్వత్కవికీర్తి లోకమున వెల్లివిరియుటకు తొల్లి నెల్లూరుపురముల ప్రకటింపఁబడిన యముద్రిత గ్రంథచింతామణిపత్రికయే కారణము. ఈపత్రికవలననే యీకవీంద్రుని నామ మాంధ్రదేశమున సుప్రసిద్ధమైనదని చెప్పుట సత్యోక్తియేగాని యతిశయోక్తిగానేరదు. ఈ పత్రికయందే శాస్త్రిగారి గ్రంథములు, మాలికలు, లేఖలు, పెక్కులు ప్రకటింపఁబడినవి. పైగ్రంథములలో ప్రబంధ సంబంధబంధ నిబంధనగ్రంథము శరత్తారావళి యను పరా

హనరసింహాశతకము, శ్రీమత్ తైర్థపదేంద్ర గురుచరిత్రము, శ్రీకృష్ణాభ్యుదయము, ప్రాస్తావికపద్యావళి, అ. గ్ర. చింతామణి ప్రకటితము. మఱియు నుపన్యాసవిలాసభూషణము ఈశ్వరప్రార్థనమాలిక, జిజ్ఞాసా విజ్ఞాపనము, శార్దూలనక్షత్రమాలిక, విశ్వేశ్వరీయప్రశంస, స్వీయ దినచర్య మొదలగు మాలికలు అముద్రితగ్రంథ చింతామణి ప్రకటితములు. అముద్రితగ్రంథ చింతామణ్యధిపతులు శ్రీ పూండ్ల రామకృష్ణయ్యగారు శాస్త్రిగారి కవితయం దధికాదరము గలవారు. కావుననే సందర్భము గలిగినపుడెల్లఁ దమ పత్రికలో శాస్త్రిగారి కవనమును మించిన రసపుష్టిగల కవనము లేదనియు, నిప్పుడీ కవన మనఁ జేమియో శాస్త్రిగా రెఱుఁగరనియుఁ బలుమారులు ప్రశంసించిరి.

మఱియు రామకృష్ణయ్యగారు పార్వతీశ్వర శాస్త్రిగారి చిత్రమును వ్రాయించి, తమ పత్రికయందు ప్రకటించి యాంధ్రులకృతజ్ఞతకుఁ బాత్రులైరి. ఇయ్యది 'నాత్మపర్యాయపర్యాయసపర్య' అను నామాంతరము గలిగి హరిహరేశ్వర శతకమను పేర వెలయుచున్నది. ఇంతియేగాక శాస్త్రిగారి ప్రతిబింబము నాంధ్రలోకమున కొసంగినది వీరే. అయినను రామకృష్ణయ్యగారు భాషావిషయమై మిక్కిలి పట్టుదలగలవారు. ఒకప్పుడు బిందుపూర్వకటవర్గయుతు గూర్చి వీరికి వాదప్రతివాదములు జరిగినవి. అప్పటికి శాస్త్రిగారి వయస్సెనుబది మూఁడేండ్లు దాటినది. ఆయన నీసందర్భమున నూటయెనిమిది చరణములు గల మత్తేభమాలిక రచించిరి. అందు వాదప్రతివాదయుక్తులెట్లున్నను మాలికయందలి ధారాశుద్ధి వర్ణనీయము, శాస్త్రిగా రంతిమావస్థయందును యౌవనంబునందుఁబోలె మేధాశక్తియు, కవితాస్ఫురణయు గల్గియున్నారని యీమాలిక చెప్పకయే చెప్పుచున్నది. శాస్త్రిగారు ప్రాణోత్క్రమణ సమయమున మృత్యుంజయునకు నమస్కరింతుఁ దరింతుఁ జో అను మకుటముతో మృత్యుంజయస్తవ పద్యములఁ జెప్పుచు, నసువులు విడిచిరట. ఇందు ముప్పదియైదుపద్యములు మాత్రమే గలవు. ఈ విధముగ నెబదిరెండేండ్లు కవితావృత్తియందే జీవనముగడపి శాస్త్రిగారు హేవిళంబిసంవత్సర జ్యేష్ఠ బ॥౧౦కి సరియైన క్రీ. శ. ౧౯౫౭ సంవత్సరము జూను నెల 30 దిని శివసాయుజ్యముం బొందిరి.

ఉభయభాషాకోవిదుఁడగు నీవిద్వత్కవి, యాంధ్రశతకవాఙ్మయమున నత్యున్నతస్థాన మలంకరింపఁ దగినవాఁడు. నల్వదేవేలు భగవత్కవి శతశతకములు రచియించి యున్నట్లు చెప్పుచున్నాఁడు కాని యవి నేఁడు కానరావు. పార్వతీశ్వరశాస్త్రిగారు రచియించిన శతకములు దేశమునందు వ్యాప్తిలోనుండి, బహుమనోహరమైన శైలితో నలరారుచున్నవి. ఈ శతకములన్నియుఁ బ్రత్యేకించి ప్రకటించిన శాస్త్రిగారి ప్రతిభ యింకను నాంధ్రలోకమునకు విశదము కాగలదు.

శాస్త్రిగారి కవన ధోరణిఁ దెలియుట కీక్రింద పద్యము లుదాహరించి యింతటితో నీ "జీవితము"ను ముగించుచున్నాను.

సీ. చిత్రజాతునిఁ గన్న సుత్రకాశిని బత్తి
ఁజొత్తిలి రొమ్మున నొత్తుచుండ
చిత్రవతీయశో విత్తయౌ చిత్తరి
పాత్తుమై నొకపదం బొత్తుచుండ
నుత్తుంగరుచు లీనురొత్తి హస్తములు
కట్టుత్తమాంగస్థలంబ హత్తివెలయ
దత్తపుమర్థసంపత్తికై ప్రజలు
ప్రపత్తిమై కేల్గవ లెత్తి మ్రొక్క
మెత్తనగు పాపరామెత్త నొత్తిగిలఁగ
నత్తమిలి బత్తులకు సెల్ల బుత్తిముత్తి
లిత్తువట శ్రోత్రయే యిట్టి వృత్తినీవు
భక్తజనపాలకృష్ణ! గోపాలకృష్ణ.

శా. విశ్వంబంతయు నీవుగాఁగనుచు
శ్రీవిన్నిన్ను సేవించునా
కైశ్వర్యం బిహమందు నొంది
పరమందైక్యంబు ప్రాపింతుర
న్విశ్వాసంబునఁ దత్ఫలార్థినగుచు
న్నిన్గొల్చుచుంటిం జామీ
శశ్వన్మంగళసంఘసంఘటన
కృష్ణా బాలకృష్ణా హరీ!

వైటమిన్సు (Vitamines)

జల్లేపల్లి జగన్నాథరావుగారు, బి. ఏ.

మనము వైటమిన్సునుగురించి పత్రికలలోను, కొన్ని పుస్తకముల కాగితములలోను తరచుగా చూచుచున్నాము. మనము భోజనము చేయు పదార్థములందు వైటమిన్సు లేనిచో మనశరీరాభివృద్ధియు, కొన్ని వ్యాధులనుండి బాధపడకపోవుటయు జరుగదని మొదటసారిగా (1911 లో) కనిపెట్టబడినది. ఇప్పటికిని వైటమిన్సుయొక్క రసాయనశాస్త్రము స్పష్టముగా తెలియలేదు. వానితో కలసియున్న యితరపదార్థములను తీసి వైటమిన్సు ఒక్కటినే ఎవరు విడదీయుండలేదు. మరియును రికెట్సు(Rickets) అను వ్యాధి వైటమిన్ డి ఆహారములో లేనప్పుడు వచ్చునని ఒకయభిప్రాయము కాని ఆహారములో కేల్షియమ్ (Calcium) (ఎముకలలో నుండునది) తగ్గి ఫాస్ఫరస్ (Phosphorus) హెచ్చినను, కేల్షియమ్ హెచ్చి ఫాస్ఫరస్ తగ్గినను రికెట్సు అను వ్యాధి వచ్చునని పరిశోధనవలన తెలియుచున్నది. అందువలన వైటమిన్సు డి. కిని రికెట్సుకు సంబంధములేదని కొందరి యభిప్రాయము. ఇట్లే వైటమిన్సునుగూర్చి మీమాంసలున్నవి.

ఏది యెట్లున్నను, కొన్ని పరిశోధనల బట్టి మనము తినెడి యాహారములో కొన్ని పదార్థము లున్నగాని (వైటమిన్సు అన్ననుసరే మరేమన్ననుసరే) మనము జీవింపనేరమని స్పష్టముగా ఏర్పడినది. ఆపదార్థము లెక్కువగా నాహారములో నుండవలసినపని లేదు. దీనికి సంబంధించిన పూర్వచరిత్ర కొంచెము చూచిన అంతయు స్పష్టమగును.

చాలదూరము ఓడ ప్రయాణము చేయువారు స్కర్వీ (Scurvy) అనువ్యాధినుండి బాధపడుచుండెడివారు. ఎక్కువకాలము ఓడలో నుండుటచే వారికి క్రొత్తగాకోసిన కూరకాయలును, మంచిపండ్లును దొరకవు. వాడినపండ్లును, ఎండిపోయిన కాయలను తినుటవలన వారు స్కర్వీబాధనుండి పీడింపబడిరి. కాని వారు నిమ్మపండ్లరసము, కమలాపండ్లయొక్క రసమును, ఎండిపోని కూరకాయలను తినినప్పుడు అరోగము లేకయుండెడివారు. ఈసంగతి 1600_1700 సం. లందు కెప్టను కుక్కు, డాక్టరు లిండు (Captain Cook, Dr. Lind) అనువారు తెలిసికొనిరి. కాని తగినకారణము వారికి తెలియలేదు. మనము వైటమిను శాస్త్రజ్ఞులతో పాటు కారణము చెప్పగలము. వైటమిన్ సి అనునది స్కర్వీకి మందు. అది మన ఆహారములో లేనప్పుడా వ్యాధి వచ్చును.

వైటమిన్ సి పండ్లరసములోను (నిమ్మ, కమలా మొదలగు) కూరకాయలలోను ఉన్నది. కాని అది ఎండి నిలవయున్నచో వైటమిన్ సి. నశించును. కాబట్టి పై చెప్పిన ఓడప్రయాణికులు ఎండినవి తినుటవలన అరోగముచే పీడితులైరి.

మరియును బెరిబెరి (Beriberi) అనువ్యాధి జపాను (Japan) లందు, కొంచెము తక్కువగా మలయ పెనిన్సులా, డచ్ ఇండీస్, ఫిలిప్పైను ద్వీప
లోను ఉండెను. దీనికి కారణము డాక్టరు ఈ
(Dr. Eijkman) అను హాలండుదేశస్థుడు
పంటిన కనుగొనెను. జపాను మొదలైన దేశములం
వగా యంత్రములతో బాగుచేసి తెల్లగానుండు
యను వండి తినుచుండిరి. అట్లెక్కువగా యం
బాగుచేయుటచే బియ్యములోనుండు ఒకవస్తువు
టవలన బెరిబెరి వచ్చునని ఈక్మను చెప్పెను. అ
ఇప్పుడు వైటమిను బి. తో పోల్చిరి. దీని
యెక్కువగా బాగుచేసినబియ్యము తినరాదని
చున్నది. వైటమిను బి బియ్యపుగింజపై తెల్ల
పొరవలె కప్పియున్న పొట్టునందుండును. మన యెక్కువగా కడిగినచో ఆకడుగులోనికి అది పోవును.

మన ఆహారములో ముఖ్యముగా కార్బోహైడ్రేట్సు, ప్రొటీన్సు,ఫ్యాట్సు,మినరల్ సాల్ట్సు (Carbo-hy

drates, Proteins, fats, mineral salts, water) ఉండును. ఇవికాక మరికొన్ని వస్తువులుకూడ ఆహారములో నుండవలెనని చాలాకాలము క్రిందటనే తెలిసికొనబడెను. కాని వైటమిన్సు అను పేరు ఫంకు (Funk) అనునాతడొసగెను. 1911 గౌలెండు హాప్కిన్సు (Gowland Hopkins) అను ఇంగ్లాండు దేశస్థుడు ఫంకునకుపూర్వమే పెక్కు ఆహారపరిశోధనలు ఎలుకలపై చేసెను. (1907-1909) హాప్కిన్సుకు అప్పుడు వైటమిన్సు సంగతి తెలియకపోయినను వానిపరిశోధనలబట్టి మనము ఇప్పుడు వైటమిన్సుయొక్క విలువ తెలిసికొనగలము. ఎనిమిదిరెండెలుకల కాహారపదార్థములను వేరువేరుగా తెచ్చి కలిపి ఇచ్చెను.

క్యాసినోజెన్, స్టార్చు, కేన్‌షుగర్, మినరల్ సాల్టు, ఉదకము (Caseinogen, Starch, Cane Sugar, mineral salt and water) వైటమిన అవసరములేనిచో, ఈవస్తువులు శరీరమును కాపాడుటకు చాలును. మరియెనిమిది ఎలుకలకు పైచెప్పిన ఆహారమును దానితోపాటు ఒక టీస్పూను పాలును ఇచ్చెను. ఈ రెండెలుకలగుంపులను ప్రతి మూడవరోజున తూచు చుండెను.

...కలు	౦ రోజు	18 వ రోజు
...లుకలు	45 గ్రాములు	50 గ్రాములు
...కలు	45 గ్రాములు	75 గ్రాములు

... వ రోజునుండి ౧ వ ఎలుకలకు పాలిచ్చి, ...కిచ్చుట మానివేసెను. వెంటనే మొదటి ఎలు...గు, పాలు త్రాగుట మానిన ౨ వ ఎలుకలు ... క్షీణించి బరువు తగ్గెను. దీనంతటికిని పాల...మినులే కారణము. కాబట్టి పాలలో పెరు...ంచెడి వైటమిన ఉన్నది. దానికి వైటమిను ఏ. అని పేరు పెట్టిరి.

మొట్టమొదట 3 వైటమినులు కనిపెట్టబడి రానురాను వానిసంఖ్య హెచ్చి ఇప్పుడు ముఖ్యముగా ... ఉన్నవి. వైటమినులను ఆహారముతోపాటు ఉడికించినచో నవి నశించి మనము తినెడి యాహారము ప్రయోజనములేక యుండును. అందువలన ఉడికించని కూరకాయలను, చేపలను తినుట మంచిది. కాబట్టియే అడవులలో తిరుగు మనుష్యుడు పచ్చిమాంసమును, పచ్చి దుంపలను తినుచుండి ఎక్కువ బలవంతుడుగా యుండెను. వైటమినులు ఆరింటిని కొంచెము తెలిసికొనుట మంచిది.

వైటమిను ఏ. ఇది మనుష్యుడు పెరుగుట కాధారము. ఇదిలేనిచో మనిషి క్రమేణ క్షీణించి బరువుతగ్గును. ఇంక నొకవిధమైన కంటిజబ్బు 'జరోఫ్తాల్మినా' (Xerophthalmina) వచ్చి ప్రాణహానికూడ కలుగును. ఈ వైటమిన్ ఎక్కువగా పాలలోను కోడిగ్రుడ్డు (పచ్చనిభాగము)లోను, కాడ్లివరుఆయిలులోనుయున్నది.

వైటమిను బి$_1$ ఇది పైదానివలె నారోగ్యమును కాపాడి బెరిబెరి అనువ్యాధిని తొలగించును. ఈ వ్యాధి అనేకవిధములుగా వచ్చును. దీనివలన అవయవములలో సత్తువ పోయి మనిషి నీరసించును. ఎక్కువగా యంత్రములో బాగుచేసిన బియ్యము తినుటవలన జపాను మొదలైన దేశములవారు ఈవ్యాధినుండి బాధపడుచుండిరి. వైటమిను బి. కోడిగ్రుడ్డు (పచ్చనిభాగము)లోను, కూరకాయలలోను, గోధుమ మొదలైన ధాన్యములలోను ఉన్నది.

వైటమిను బి$_2$ ఇది వైటమిను బి. ఉన్నచోట్ల దానితో కలసియుండును. ఇది పెల్లగ్రా (Pellafra) అను వ్యాధి రాకుండచేయును. దీనివలన అజీర్ణము, నోటినొప్పి, నాలుకనొప్పి, చేతులు, ముఖము, మెడ మొదలైనవి వాచుట సంభవించును. ఈవ్యాధినుండి మొక్కజొన్న లాహారముగాతీసికొన్న ఇటలీ, ఉత్తరఅమెరికా, రుమేనియాదేశ ప్రజలు పీడింపబడుచుండిరి.

వైటమిను సి. ఇది స్కర్వీ అను రోగమునకు మందు. ఈ వైటమిను ఎక్కువగా పండ్లరసములోను కాయలలోను ఉండును. స్కర్వీవలన శీఘ్రముగా సత్తువ తగ్గి, నోటిమాంసముచెడి పండ్లూడుటకూడ సంభవించును. బలముతగ్గి శరీరముపై నీలవర్ణముగల మచ్చలు లేచును.

"సృష్టిశ్చ ప్రళయశ్చైవ, దేవతానాం యథార్చనమ్;
సాధనం చైవ సర్వేషాం పురశ్చరణ మేవచ.
షట్కర్మ సాధనం చైవ ధ్యానయోగ శ్చతుర్విధః,
సప్తభి ర్లక్షణై ర్యుక్తం ఆగమం తద్విదు ర్బుధాః."

అని యాగమలక్షణము చెప్పఁబడుట వలన సృష్టి, ప్రళయ, దేవతార్చన, సాధన, పురశ్చరణ, షట్కర్మ, ధ్యానయోగములకు సంబంధించిన విషయము లిందు వర్ణింపబడి యుండుట స్పష్టమగుచున్నది.

మఱియు,

"శివదేవస్య కర్మాణి సుమహాంత్యద్భుతానిచ,
అవతారాశ్చ సోమస్య తథా శ్రీ ధర్మసాధనాః,
మహాంతిచైవ దానాని వ్రతాన్యపిచ కృత్స్నశః,
శివదీక్షాస్వరూపంచ శివధర్మానుకీర్తనమ్,
అష్టావింశత్యాగమేషు కీర్త్యంతే భూరిశః ప్రియే."

అను ప్రమాణమువలన పరమేశ్వరుని మహాద్భుతకార్యములు, అవతారములు, తక్కిన ధర్మసాధనములు, మహాదానవ్రతాదివిధానములు, శివదీక్షాస్వరూపములు, తత్సంబంధము లైన సంకీర్తనములు మొదలగునవి ఈ ౨౮ ఆగమములలో సవిస్తరముగ లిఖింపబడి యున్నవి.

అదిగాక వేరువేరుమతముల ఇష్టదేవతలు సమస్తజగత్తునకు కర్తలు, హర్తలుగ నైకొనబడి వారినుండియే సకలచరాచర సృష్టి యుత్పన్నమైనట్లు వ్రాయబడి యుండుట ఆయా సంప్రదాయములవారి ధార్మిక గ్రంథముల నవలోకించుటవలన విశదము కాగలదు. అదేవిధమున ఆగమము లన్నింటిలో ప్రధాన దేవత శివుడు. అతని నుండియే సంపూర్ణ బ్రహ్మాండ మావిర్భవించినది. శివుడే సృష్టి, స్థితి, లయకర్త. కావున ఈశ్వరునుండి జగదుత్పత్తియైన విధానము, తద్విలాసవిహారాదులు, ఈశ్వరపూజాక్రమనియమములు, తదీయప్రతిష్ఠాసేవనములు, తదీయారాధనోత్సవాది కార్యకలాపములు, విస్తృతరూపముతో నాగమములందు చిత్రింపబడియున్నవి. మఱియు నీయాగమప్రమాణము ననుసరించి శివుని నాభినుండియే సమస్తదేవతలు జనించిరి. కుమారుడు హృదయసంజాతుడు. మఱిపంచాశత్ కోటి దేవతలు, ఋషులు శివునిస్వేదమునుండి పుట్టిరి. బిందురూపనశాంశమునుండి శక్తు లావిర్భవించినవి. స్మృతి, సూత్ర, ధర్మశాస్త్రముల లోని విషయములన్నియు మరికొన్ని నూతనవిషయములతో నీయాగమములందు లిఖింపబడినవి. ఇందుకు కారణాగమమందలి ఆహ్నికవిధిపటలమును తిలకింపుడు. శైవోపాసకుడు మహేశ్వరుని ధ్యానించుకొనుచు బ్రాహ్మముహూర్త కాలమున శయనమునుండి లేచి గ్రామము వెలుపలికిఁబోయి నద్యాదినిషిద్ధప్రదేశములకు దూరముగ కాలకృత్యములం దీర్చుకొని పిదప దంతధావనము జేసికొని స్నానముచేయవలయునను విషయములు యాజ్ఞవల్క్యాది ధర్మశాస్త్రములలోని ఆహ్నికవిధులనుబోలియేయున్నవి. ఇదేవిధమున మఱియ నేకనియమములు స్మృతి ఆగమములకు సామాన్యముగ గలవు. మఱియు నిందు అకారాది క్షకారాంతము గల వర్ణముల లింగభేదములు, బీజములు, దేవతలు వానివానిరంగులు వానివాని ఫలములు, వి

యక్కర మెక్కడ నేవిధమున లిఖింపవలసి నదియు లోనగు వృత్తాంతములు విశదీకరింపబడి యున్నవి. చక్రనిర్మాణప్రకారము, దాని వేరువేరుదళములందు బీజాక్షరముల వ్రాయు విధానములు, బునాదులలో వర్ణవిన్యాసముఁగల రేకులనువేయించి వానిమీఁద గోడల నెత్తించి దేవాలయముల గట్టింపవలసిన రీతులు, అక్షర సంఖ్యాక్రమమున పంచ, షట్, అష్ట, నవ, దళ వర్ణోపేతము లగు మంత్రముల స్వరూపములు, వానిశక్తులు, వానివలన గలుగు ఫలములు, వానిప్రయోగించువిధులు, వాని ప్రభావమువలన శివసాన్నిధ్యప్రాప్తి, సాకల, శాంభవ సౌఖ్య, సావశ్య, సయుజములను అయిదుప్రకారములగు ప్రణవభేదములు, వానిజపించుటచేత గలుగుసిద్ధులు మున్నగువిషయము లనేకము లీ యాగమములందు వివరింపబడి యున్నవి.

నీ వెవండవో?

తుమ్మపూడి వెంకటరత్నం గారు

నేనొకనాడు సాదుజననీ కరడోలికయందుఁ దూఁగుచు
న్నా; నటువంటి నాడు నయనాల కొంకొక్క ముహూర్తమందు న
మ్మానిని నేత్రగోళములమధ్య వెలింగెడు జ్యోతులందు నీ
లేనగు మోము కన్పడె బలే! వివరింపుము నీవెవండవో?
మెఱుఁగుల తోటలోన వసమించెడు మేఘరథంబు పైన నం
బరమున వాయువేగమునఁ బైన మొనర్చుచు నీ చరాచర
స్ఫురితజగత్ప్రబోధక విశుద్ధగళధ్వనితోడ నన్ను హె
చ్చరిక యొనర్చుచుఁ మొగము చాటొనరించిన నీవెవండవో?
'తళతళ'లాడిపోయితివి తళ్కు మెఱుంగు మఱుంగు లోపలన్
'మిలమిల' లాడిపోయితివి మింట 'మినుక్కను'చుక్క లోపలన్
'పలపల'లాడిపోయితివి పర్వపువెన్నెల సోగలోపలన్
'కిలకిల' లాడిపోయితి శుకధ్వనిలోపల నీవెవండవో.
తుమ్మెదపాటలో నెమలి తొయ్యలియాడెడు 'బొంగమాట'లో
కమ్మనిపాలపాపల మొగంబులఁ బర్వెడు తేనెతేటలో
సొమ్ములమూటలో నెదుటఁ జూడఁగనయ్యెడు బొమ్మలాటలో
'గమ్మని'పించునట్టి లయ కాఁడవురా బళి నీవెవండవో?
ఎక్కడ నీదుశక్తియొ మఱెక్కడఁ జూచిన నీదు వ్యక్తియే
ఎక్కడ నీదురాగమె యిఁకెక్కడఁ జూచిన నీదుభావమే
పెక్కు లిఁకేల సృష్టికిఁ బిపీలిక యాదిగ బ్రహ్మదాఁక నీ
వొక్కడవే కనంబడుచు నుంటివి చెప్పుము నీవెవండవో?

ఔరంగజేబు

మొసలికంటి సంజీవరావు గారు

భ్రాతృసమరము: సముగరుయుద్ధము

ధర్మతుయుద్ధమునందు జయించిన యౌరంగజేబు బలమధికతరమాయెను. అతని నక్కడనే వారింపకుండుట యపాయకరము. తత్కార్యభారము దానే వహింపవలయునని దారా గుర్తించెను. అట్లుగాక, వృద్ధుఁడగు షాజహాను తానే సైన్యాధిపత్యము వహించి, నయభయ దండనోపాయములచేత మురాదౌరంగజేబులను వారి రాష్ట్రములకంపివేయవలయునని యోచించెను. అతఁడటు లాచరించెనేని, దారాకును, దనకును క్షేమకరముగ నుండెడిది. ఔరంగజేబెంతటి బలాఢ్యుఁడైనను, ఎంతటి ధీరుఁడైనను, ఎంతటి యుపాయశాలియైనను, మహాసామ్రాజ్యభారధురంధరుఁడగు తండ్రియే సేనాముఖంబునఁ దోఁచునప్పుడు, నిలిచి పోరాడనేరఁడు. అతని సేన లాతనిఁ దప్పక విడనాడియుండును. కాని, షాజహాను మంత్రులు వేఱువిధ మాలోచించిరి. పాదుషా యాస్థాన సభ్యులు భోగలాలసులై, యౌరంగజేబు పక్షపాతులై రణవిముఖులై యుండిరి. ఏకగర్భసంజాతులు యుద్ధమాచరించుటయే యసంబద్ధమనియు, నరియు, జనకుఁడు తన కుమారులపైఁ దాడివెడలఁబూనుట మఱియు ననుచితమనియు వారనుడివిరి. మురాదౌరంగజేబు లాగ్రానగరమున కరుదెంచిన యనంతరమే మహాసామ్రాజ్యశాసకులగు పాదుషావారు తమ ధూర్తపుత్రులను మందలించి వారి వారి రాష్ట్రములకు మఱల్పవచ్చునని యాస్థాన సభ్యులు హితవొసఁగిరి. తన యభిమతము గూడ నట్టిదే యగుటచేత, షాజహాను వెంగలియై వారి మాట విశ్వసించెను. దారా కుపితుఁడై వారినిఁ దీవ్రముగ నిరసింప నాయాస్థానసభ్యులు సేనానులు నాతనియెడ మఱియు విముఖులైరి. వారి వైరుధ్యమువలనను, సులేమాను జయసింహాదులు షుజాపై దాడివెడలి యవ్వల నుండుటవలనను, దారాకుఁ జాల యనర్థము వాటిల్లెను.

దారా తీవ్రముగ సమరసన్నాహము నొనరించెను. తన కధీనులగు సామంతులను, సైనికోద్యోగులను వారివారి సేనలతోడఁ దనరాష్ట్రములనుండి రావించెను. తత్సేనలకు పలయు తుపాకులు ఫిరంగులు మొదలగు యుద్ధోపకరణములే గాక ధనముగూడ నవిరళముగ షాజహానొసంగెను. దారా సైన్యమును, రాజధానియందలివారును గలసి యరువదివేలాయెను. సమరసన్నాహములు పూర్తియైన యనంతరము తన జనకునకు నమస్కరించి యాశీర్వాదము వడయుటకు దారా షాజహాను చెంతకుఁ బోయెను. ఆతండ్రికుమారుల వియోగము వర్ణనాతీతము. తన యాత్మసంజాతుఁడు తనలో లీనమగునట్టు లాతని దృఢాభిమాన పూర్వకముగా గాఢాలింగన మొనరించి, పవిత్రధాతువగు మక్కాపవిత్ర మోముద్రిప్పి, యశ్రుధారార్ద్రనయనుఁడై పాదుషా దీవించెను. తన ప్రియపుత్రుఁడు తన కిఁకఁ గావరాఁడని యాతని కెట్టులో స్ఫురించెను గాఁబోలు. ఆముసలి ఱేఁడు విషణ్ణహృదయుఁడై చూచుచుండ, నౌరంగజేబును బట్టి తెచ్చువాని వలె వైభవముతో సగర్వముగఁ దన యనంతసేనాముఖంబున దారా యుద్ధమునకు బయలుదేఱెను.

దారా సైన్యవిభాగ మొకటి మేనెల ౧౨వ తారీఖున వెడలెను. ౨౨ తారీఖున దారాకూడ ఛాంబలనదీతీరస్థమగు ధోల్పురము జేరి, యౌరంగజేబు సేనావాహిని నావాహిని దాటిరాకుండ ఘనతరమగు ప్రయత్నము లొనరించెను. లోతుసీరులేని పాటిరేవు లన్నింటిని కట్టి, మార్గము లన్నింటిని బంధించుటయే గాక, నదీతీరమున సమున్నతవేదికలు గట్టించి, వైరులను భస్మీభూత మొనరింపఁజాలు శతఘ్నుల నాపై నెలకొల్పి, యనవరతాప్రమత్తుఁడైయుండెను. ఆలోపునఁ దనకుమారుఁడు జయసింహాది యోధజన మండితుఁడై యరుదెంచునంతనే సోదరుని భంజింపవలయునని యాతఁడు తలంచెను. పాపమా మందభాగ్యుఁడింకను నౌరంగజేబుధీశక్తియుఁ గార్యదక్షతయును గుర్తింపఁజాలకపోయెను. ఆతఁ డప్రమత్తుఁడై నిశ్చలముగ నిబ్బరముగఁ గాచికొని యుండఁగనే, నలుబది మైళ్ల దూరమున నౌరంగజేబొకపాటిరేవు గనిపట్టి, ససైన్య

ముగ, సురక్షితముగ నదిదాటెను (23 తారీఖు). కేవల మిన్నియు దారా కాచెనుగాని, మాఱుదారులనన్న యొక్కటి మాత్రము పేక్షించెను. ఔరంగజేబున కిదియే యక్కరకువచ్చెను. ఆవార్త తెలిసినంతనే, దారా భయభ్రాంతుఁడాయెను. దీర్ఘముగ నాతఁడాలోచించిన మహోపన్యాసములన్నియు వ్యర్థములుటయేగాక, యాత్రని సేనాపృష్ఠ మరక్షితమాయెను. దారా యట నిలువనేరక, రయమ్ముగఁ బాఱి, యాగ్రానగరమున కెనిమిదిమైళ్ల దూరమున సముగరుక్షేత్రమున విడిసెను.

సముగరుక్షేత్రము యమునానదీతీరమువలను తమై, విశాలమై, ప్రవంచిప్రాత్మ్యపరమున కనుకూలముగ నుండెను. దారా యాప్రదేశము జేరికొని రణమునకు సిద్ధముగనే యుండెను. ఔరంగజేబుసైన్యము 28 తారీఖునఁ బ్రత్యక్షమాయెను. యుద్ధసన్నద్ధులైయుండిన దారా తిట్టుచు నా సేనను గదిలించక బాయుండెడిది. ఔరంగజేబుసైన్యము విశ్రాంతినియుండెను. అయ్యది దారాసేనకంటెఁ దక్కువబడినది. ఈ రెండుకారణములేగాక, యుద్ధాతురంబగు సైన్యమును విశ్వాసముగ నాపియుంచుట యసాధ్యము. దాన, వారి యుత్సాహము చల్లారుటయే గాక, తమ నాయకునిపైఁ గల విశ్వాసము తొలంగును. ఐనను, దారా ప్రమత్తుఁడు గాక, తన సేనలను జక్కఁగ వ్యూహము దీర్చికొని యుండెను. ఇసుకమయమగు నా మరుభూమియందు భాస్కరుఁ డుగ్రుఁడై యనలము గ్రక్కుచున్నను, అతని సైనికు లాయుధపాణులై తమ నిర్దిష్ట ప్రదేశములందు యథావిధంబున నిలిచియుండిరి. అగ్నికుండమువంటి యారణభూమియందుఁ గవచము ధరించిన యోధులబాధ వారికే తెలియవలయును ఆయు పరాష్ణమే గాక, రేయియెల్లను గూడ దారాసైన్య మట్టులే యుద్ధమున కాయత్తమై యుండెను.

అవధరిజ్ఞుఁడగు నౌరంగజేబు సముగరుక్షేత్రము జేరినంతనే తనసేనలకు విశ్రాంతి యొసఁగెను. తన యోధులు రాత్రియెల్ల సేనారక్షణ మొనరింపుచుండ, నౌరంగజేబు వారిని ప్రోత్సహించి వారి రణోత్సాహము పెంపుజేసెను.

అరుణోదయము కాకపూర్వమే యౌరంగజేబు సేనావిభాగములు నిర్ణీతస్థానములు క్రమముగఁ జేరి, తమ నాయకుఁ డేర్పఱిచిన తావులందు నిలిచిరి. ఆసేన యేఁబదివేలుండెను. దశసహస్ర సంఖ్యాయుతమగు పురోభాగ మౌరంగజేబు కుమారుఁడగు సుల్తాను మహమ్మదు నధీనమున నుండెను. ఆ రాజకుమారునకు సహాయుఁడుగ నజబతుఖాను బాసటయై యుండెను. జుల్ఫికారు, సఫ్షిఖానులు ఫిరంగులతోడ నా సేనకు రక్షగా ముంగల నుండిరి. ఇస్లాముఖాను దక్షిణభాగమును శాసింపుచుండెను. ఇందు మహమ్మదీయులే గాక, ఇంద్రద్యుమ్నుఁడు చంపతిరాయ, బుందేలుఁడు, హాదా భగవంతసింహుఁడు మొదలగు రజపుత్రసేనానులుగూడ నుండిరి. మురాదు తన పదివేల సేనతోడ నెడమనుండెను. అతని విభాగమును సమయానుకూలముగఁ బోషించుటకు షేకుమీరు అనువాఁ డైదువేల యుత్తమసైన్యముతోడ సిద్ధముగ నుండెను తన్మహాసేనామధ్యమునఁ గొండవంటి మదగజంబారోహించి యౌరంగజేబు విశాలరణక్షేత్రమును బరిశీలింపుచుండెను. బహదూరుఖాను, ఖానిదౌరాని యను ప్రసిద్ధసేనాను లాతని పక్షముల కధినాథులై యుండిరి. దృఢమగు నినుప కవచమును ఇనుపముండ్లను తొండమునఁ బ్రచండాయుధములను దాల్చిన సమున్నతమత్తేభము లుచితప్రదేశములందు భయంకరముగ నిలిచియుండెను.

ఔరంగజేబు సైన్యముతోఁబాటు దారాసైన్యము గూడఁ గ్రమముగ బారులుగట్టి యుద్ధమున కాయితమయ్యెను. సేనాముఖంబున దీర్ఘముగ శతఘ్నిదళమును, ఆవెనుక తుపాకిదళము నుండెను. చిన్న మరపిరంగులైదునంపల యొంట్రెముల మీఁద నాపియుండ నుండెను ఆవెనుక గజయూథమును, అశ్వికదళమును, కాల్బలమును గ్రమముగా నమరియుండెను. దారా రజపుత్రులనే విశ్వసించెను. హాదా, కచ్ఛోదియా, రహతూరు, గౌరుశాఖల రజపుత్రులు, సేనాముఖమున నుండిరి. నిరుపమాన ధైర్యస్థైర్యసమన్వితుఁడై, మహమ్మదీయులకుఁ గూడ నాదర్శప్రాయుఁడైన ఛత్రసాలుఁడు—

బూందీరాజు—ఆ విభాగమును పాలింపుచుండెను. విశ్వసనీయుఁడగు దిలేరుఖాను ౪౦౦౦ ఆఫ్ఘనులతోడను, ౩౦౦౦ ఉత్తమాశ్వికదళముతోడ వాహ్వదుఖానును గూడ నుండెనండ్రి. ఈ విభాగములు సుశిక్షితుల్గ ధారవలె రిపుదమానివహమును ఛేదింపవనియు, దిక్కుంగల సైన్యముతోడ తానావిచ్ఛిన్నసేనానివహమును జెండి విజయముగాంచుననియు దారా విశ్వసించెను. ఆ సైనికలను ఆమాయకులను భయకాపట్యము లెఱుంగని సేవకులనుఁజేత, దారా యంతనిశ్చయముగ నుండెను. అతని ద్వితీయకుమారుఁడును, యశోచంద్రుఁడైన మహావీరుఁడు రుస్తుముఖానను వామభాగమును శాసింపుచుండెరి దక్షిణభాగము కాలీలుల్లాఖాను పాలనమునందుండెను. ఈఖానుఁడు పాదుషాయున్నను దినిదిని కడుమాననీయుఁడై వృద్ధుఁడాయెను. అట్టి సేవకుఁను యుద్ధమున స్వామిహితము మఱచి యన్యథా చరించుట శోచనీయము. సేనాముఖమువనున్న విభాగము పైనకేఁ బదివేల సైన్యముండెను. అయ్యది యావిభాగమునకే గాక, పార్శ్వములకుఁ గూడ సమయానుకూలముగఁ దోడ్పడుట కేర్పడి యుండెను. తద్వికాలసేనామధ్యమున దారా యొక్క సమున్నత గజరాజ మారోహించి క్షేత్రముఁ బరిశీలింపుచుండెను. అతని క్రిందఁ బ్రత్యేకముగ ౧౨౦౦౦ సేన యుండెను.

దారా మహాసంరంభముతోడ ఫిరంగులు ప్రయోయింప, నాయునంతరణక్షేత్రము సాంద్రధూమాక్రాంతమై కంపించెను. ఔరంగజేబట్టి వృథావ్యయము నొనరింప నొల్లక, మార్గసత మాత్రము దానును ప్రత్యుత్తరపూర్వకముగాఁ గొన్ని శతఘ్నులు ప్రేల్చెను. తదనంతరము, దారా తనచతురంగబలంబులతోడ పడిపడిఁబోయి రిపుసైన్యమును దాఁకెను.

యుద్ధ మొక్క పెట్టునఁ దీవ్రమై తీక్ష్ణమై దుర్నిరీక్ష్యమాయెను భానుఁ డుజ్వలముగ వెలుఁగుచున్నను, కాలుమేఘములఁబోలు ధూమపటలములు గ్రమ్మివేయు రణాంగణ మంధకార బంధురమాయెను. దారా వామపార్శ్వాధినాథుఁడగు మహాయోధుఁడు రుస్తుముఖాను తనసేనతోడఁ బాతి రిపుశతఘ్నుల నాక్రమింపఁ గడఁగెను. కాని, యౌరంగజేబుఫిరంగిదళము ప్రశంసనీయముగఁ దనకేర్పు మూపుచేతి నటుపోఁగాలక, రుస్తుము ప్రక్కకునుఱికి, ఫిరోజ్ భాగమును వెంబడింపఁ దాఁకెను. ఔరంగజేబు మధ్యసేనం బాలించుబహదూరుఖాను తదపాయము గుర్తించిరయముగ నటుపోయెను. ఐనను, అతని సేన యల్పమగుటచే, నావీరుఁడు క్షతగాత్రుఁడై కూలఁబడెను. అతనిసేనావశిష్టుల వెంటాడిరి. ఇఁక నావార్తశేషులు పాఱవలసినదే. అట్టి సంకటసమయమున నిస్లాముఖాను షేకుమీరులు నయ్యెడ నరుదెంచి శత్రుసంహారమునకుఁ దలపడిరి. అధికతరమగు శత్రుసైన్యము నఁగాంచియు, రుస్తుము చలింపకపోయెను. తుదకొక తుపాకిగుండాతని హస్తము ఛేదించెను. మరణ మింక ధ్రువమనియెంచి యా మహావీరుఁ డశ్వముపై నుండి, తనుఁదోలు పంద్రెండుగురు ధీరులతోడ రిపుసేనాకదంబమును జెండిచెండి వీరస్వర్గము గాంచెను. హతశేషమగు నల్పసేనతోడ దారాకుమారుడు వెనుకకుఁబాఱెను.

రుస్తుముఖానువలె ఛత్రసాలుఁడుఁగూడఁ బిడుగువలె శత్రుసైన్యమును దాఁకెను. ఛత్రసాలుఁ డుద్దండసాహసంబున శాత్రవశతఘ్నుల నడుమఁ దనసైన్యముతోడఁ జొరఁబడి, యౌరంగజేబు నుండి మురాదును వేఱుపఱిచి యాతనిఁ గదిసెను. రసపుత్రుల శౌర్యమద్వితీయము. యుద్ధ మొకక్రీడవలె విహరించు నావీరులు వివాహార్థ మరుదెంచు పెండ్లికుమారులపగిది హరితాంబరధారులై, వివిధాలంకారవిరాజమానులై యశ్వారూఢులై, యాత్మరక్షణ చింతావిమూఢులై, క్రూరశార్దూల విసరణప్రాయముగ రిపువధ మాచరించిరి. రామసింహ నామధేయుఁడగు రహతూరురాజు తనశిరోవేష్టనమునందలి యాణిముత్యములు తెల్లనికాంతులు వెల్లిగఁబఱప నొక్కత్రుటిలోన మురాదుగజంబును దాసి "దారాసింహాసన మాక్రమించువాఁడవు నీవా" యని నిందింపుచుఁ దనశూల మాతనిపై విసరెను. కాని వీరుఁడగు మురాదు వాడినారాచము గుఱిమాఁది యాప్రతాపవంతునిఁ బరిమార్చెను. ఐనను అతని యనుచరులు నిరు

త్సాహపడక ఆ యూథంబును జుట్టి మురాదు నడంప ప్రయత్నించిరి. మురాదు ధైర్యస్థయిర్యము లమోఘములగుటచేతనే యాతఁడు వెనఁజాలెను. రజపుత్రబాణము లవిరళముగ నాటుటచేత నాతని యంబారి యేదుపందివలెఁ గాన్పించెనని వర్ణింతురు. రజపుత్రులకు దావూదుఖానుగూడఁ దోడాయెను. మురాదు సేనాను లనేకులు మరణించిరి. మూఁటి మగణించెను. ఆమహోత్సాహుఁడును క్షతవదనుఁ డాయెను.

మురాదు నట్టి యవస్థకుఁ దాల్చేసిన రజపుత్రులు తన భ్రాతృహత్యమునకై యరుదెంచుచుండిన యౌరంగజేబును గూడ గడిసిరి. యుద్ధ మతిదారుణమాయెను. రజపుత్రుల శౌర్యము సర్వత్రప్రసిద్ధము. ఔరంగజేబు సైనికుల ధైర్యస్థయిర్యములుఁ గూడఁ బ్రశంసనీయములు. కాని, యుద్ధపరిశ్రాంతులగు రజపుత్రులోటుపడుట స్పష్టము. ఐనను తాము లసియున్నను, వైరులు చిచ్చువలె గ్రమ్మి దహించివైచుచున్నను, రజపుత్రులు తమప్రాణములుఁ దృణీకరించి యౌరంగజేబును జెండఁజలయుననియే ప్రయత్నించిరి. ఛత్రసాలాది నాయకులు తెగటారిరి. రహాతూను రాజరూపసింహుఁడు మహాసాహసియై తనయశ్వము డిగ్గి, యౌరంగజేబు మదేభము సమీపించి, యాతని భూపతను నొనరింపవలయునని సంకల్పించి ఆయంబారి త్రాటిని నఱకఁబోయెను. ఆ వేటున దేనుగుకాలు తెగెను. ఔరంగజేబు సహితే మాశూరుని యతిసాహసమున కలరి, యాతని రక్షింపవలయు నను చుండగనే, యంగరక్షకు లారజపుత్రసింహమును ఖండించిరి.

రుస్తుము ఛత్రసాలులవలె దారాయను దనతావు వీడి యుద్ధమున కుఱికెను. ఔరంగజేబును దాఁకి, విజయము చూఱఁగొనవలయునని యాతఁ డాసించెను. కాని, యుద్ధరంగమంతటినిఁ గలయఁ జూచుచు సమయానుకూలముగఁ దనసేనావిభాగములను నడిపించి పోషింపవలసిన సర్వసేనాధినాయకుఁడు తదుచితస్థానము వీడి యొక సామాన్యునివలె యుద్ధమునఁ జొరఁబడుట యవివేకము. మఱియు, తన ఫిరంగులముందు తానే యుండుటచేత, శత్రుశతఘ్ను లాతని సేనను దహించుచున్నను, దారా ఫిరంగులు యూరకుండవలసినవారాయెను. ఆయరిష్టము తెల్లముయినంతనే, తన ఫిరంగులను ముందునకుఁ దేవలయునని యాతఁ డాజ్ఞాపించెను. కాని, తమ్ము శాసించు బలమచట లేమింజేసి, ఫిరంగిభటులు యుద్ధము దలంపక తమ శిబిరములనే దోపిడిచేయుటకుఁ బోయిరి. కొందఱున్నను, ఎండవేడిమికోర్వఁజాలక వృషభములు మరణించుటచేత నాకార్యమసాధ్యమయ్యెను. శాత్రవశతఘ్నులిలోపున నొక్కసారి యనలవృష్టిఁ గురిపించి దారా సేనను మిక్కిలి చీకాకు పఱచెను. యూవరాజట నిలువఁజాలక కుడివైపుదిరిగి షేకుమీరాను సేనం దాఁకెను. దయ్యములవలెఁ బడి నురుమాడు రుస్తుముఖానాది మహాశూరులను వారించుటకుఁ దనచెంతనుండు సేనావిభాగముల నంపియుండుటచేత, వాసనుయమున నౌరంగజేబల్పసేనాపరివృతుఁడై యపాయకరమగు స్థితియందుండెను. అట్టి యవసరమున దారా విద్యుద్గతిఁ బాఱి యాతని గదిసెనేని, యా దౌర్భాగ్యుఁడు విజయాధికృతుఁడై వెలింగెడు వాఁడు. ఏకారణముననో గాని యట్టి మహావకాశ మాతఁడు పోనిచ్చెను. అలసి యుండుటచేతను, శీఘ్రగమనమున కాప్రదేశ మననుకూలముగ నుండుటచేతను దారా వెడలఁజాలక పోయెనని మనోక్రీ వ్రాయెను. ఏమైనను, పోయిన మహావకాశము మగుడ వచ్చుట దుర్లభము. ఔరంగజేబాలోచనఁదన లోటు బూటుచేసుకొనెను. దారా యాతావునుండి ఛత్రసాలునకు సాయపడుట కట్టుఁబోయెను. తనవామపక్షమునుండి యాతఁడు దక్షిణపక్షమునకుఁ బరుగిడెను. అట్టి వ్యర్థప్రయత్నమువలన నాతని సేన శత్రుశతఘ్నుల కాహుతియై కొంతయు, గొంత దుస్సహ సూర్యాతపంబునను నాశనమాయెను. తమ పురోభాగమును జేరునప్పటికి మిగిలిన సైనికులు మృతప్రాయులైరి.

మురాదు వైరిశరవిరాజమానుఁడై, యుద్ధండ పరాక్రమము నూని, యాత్మరక్షణ మొనరించుకొనెను. మహాసేనాని యగు నౌరంగజేబు కష్టావసరమునఁ గలవరపడక, స్థిరచిత్తుఁడై, సేనారక్షణ మొనరించుకొనెను. దారా పక్షములు, పురోవిభాగమును విచ్ఛిన్నములాయెను. మిగిలిన సేనలు వ్యూహము చెడియుండెను. ఔరంగజేబు కుమారుఁ డగు మహమ్మదుసుల్తాను

అదియే సమయమని కోదండసింహమువలె దారాపైఁబాఱెను. ఔరంగజేబు దక్షిణవిభాగ మటు వైరినిఁ జుట్టెను. శతఘ్నుల శబ్దము నిర్భయముగా పట్టుఁదిరిగెను దారా యెట్టులుండెను! తన ప్రసిద్ధసేనానులు పెక్కండ్రు మరణింప, సేన తఱుఁగ, ఫిరంగులు నిరర్థకములుకాఁగ నాతఁడు కడుబెదరి బలహీనుఁడైయుండెను. అట్టి సమయమునందైనను కాలీల్లాఖానుఁడు స్వామిభక్తిహీనుఁడాయెను. మురాదు మీఁది కాతఁడే ముందుముఁకెను. అయ్యది కేవల మారంభశూరత్వము, కృత్రిమము: అనంతర మానాయకుఁడు యుద్ధమునఁ బాల్గొనలేదు. ఆహా, అట్టి స్వామిద్రోహులు రణమునకు రాకుండుటయే స్వామికి శ్రేయస్కరముగదా. విజయలక్ష్మీసమాక్రాంతుఁడై రాజధానికిఁ దిరిగిపోదుమని విశ్వసించి యుద్ధమున కుఱికిన యువరాజున కిపుడు పరాజయము దయ్యమువలె గోచరించెను. ఐన నాతఁడు పందయైపోఁడక, ధీరుఁడై తనసైన్యమును హెచ్చరించి యంత్యప్రయత్నమున కాయత్తుఁడాయెను. కాని, ఆ యల్పసేనానౌక యవిరళ రిపుసేనాతరంగ ఘూర్ణిత సముద్ర మధ్యస్థమై యెంతకాలము నిలువఁగలదు? రిపుసేనాతరంగము లనుక్షణముఁ జెలఁగుచుండెను. గుండెపట్టక వర్షించు ఫిరంగిగుండ్ల చేత నాసేన క్రమముగ క్షీణించుచుండెను. దారాతో మాటాడు సేనానులు సహితము మాటాడుచుండఁగనే నేలఁగూలుచుండిరి. ఐదారు వీశలభారముగల శతఘ్ని గోళములు దారాచుట్టును తాండవమాడుచు నానాబీభత్సమొనరింపఁ దొడంగెను. గజారూఢుఁడైన యువరాజే పగతుర తుపాకిగుండ్లకు గుఱియాయెను. భక్త్యభిమానపూరితులై భయవిహ్వలులై యాతని మిత్రు లాక్రోశింప, యువరాజు చేయునది లేక యున్నతగజరాజమును డిగ్గి యశ్వారూఢుఁడాయెను. తమ నాయకుఁ డగోచరుఁడైనంతనే, శత్రుమారణ సూర్యాతపదాహబాధలింకను సహించి పోరాడు హతశేషమగు సేనయును ఆత్మరక్షణోపాయాతురంబునఁ దిక్కు బాయిమాలఁది రణావని నుండి పలాయన మొనరించెను.

తాను నిలిచియుండఁగనే తనసేన విచ్చి పాఱుట గాంచి దారా క్రుప్పడెను. అతనికుమారుఁడగు సిఫీర్షుకో తదాకస్మికభయంకర పరిణామము వలన మతిచెడి యేడ్చెను. దారా దట్టికిఁ దూణీరము బంధింపఁబోయిన సేవకుఁడు గుండు దెబ్బతిని యొక్క క్షణముక్రిందటనే మరణించెను. దారా యింకను సహింపఁ దడయుచేసిని, శాత్రవాధీనుఁడగుట తగ్గునని యెంచి, స్వామిభక్తిపరాయణు లాతనియశ్వఖలీనముఁ బట్టి యా మృత్యురంగమునుండి సపుత్రికముగ నాతనిఁ దొలంగించిరి.

యువరాజు నాలుగైదుమైళ్లు పడిపడి పాఱి, పరిశ్రాంతుఁడై, యూపిరాడక యొక తరుచ్ఛాయ నాశ్రయించెను. పాదుషాప్రియపుత్రునకా యిట్టి దురవస్థ! అట్టి హేయంపు విశ్రాంతియైనను లేకపోయెను. శాత్రవవృత్తుల ఘంటానినాదములు వెంటనే వీనులు దాఁక, దారా మనుదశలు దిగ్గునలేచెను కాని, దేహమధిక శ్రమమున్నన దుర్బలమాయెను; విపరీతపుఁ దాహమున్నఁ జిత్తము వికలమాయెను. అట్టి యవస్థఁ బాల్పడిన యువరాజు జీవితాశవిడి యట నిలుచుటయే హాఁడియని తలంచెను. శాశ్వతనర్యశోమగ్నుఁడై తాను మనఁ జూచుట కన్న శత్రువాధీనుఁడై మరణించుటయే వాంఛనీయమని యాతఁడు భావించెను. కాని, యింకను ఒక సంవత్సరము భయంకరబాధ లనుభవించి భయంకరమరణమునకుఁ బాల్పడవలసిన దారా నిజమిత్రహితోపదేశమున సత్వరము హయారూఢుండై రాజధానికిఁ బాఱెను.

దారా రణక్షేత్రమున గజావరోహణ మొనరించినంతనే యాతనికి మహాపజయమును, ఔరంగజేబునకు మహావిజయమును ప్రాపించెను. అతనిసేనయందాక్షణము జయజయధ్వానములు చెలంగెను. రణభూమి శీఘ్రముగ నిశ్శత్రవమాయెను. విజయ మలవడినంతనే యౌరంగజేబు భూమికి నెగ్గి, మోఁకరించి, కడువినమ్రుఁడై పరమాత్మునకుఁ బ్రణామము లొనరించెను. అనంతర మాతఁడు తన సేనానుల యభినందనములకు గుఱియాయెను. అతఁడును వారివారి పౌరుషమును సముచితముగ నగ్గడించెను. తన సోదరుఁడగు మురాదును భ్రాతృప్రేమ మిగియునట్లు సంభావించి, అతని యమోఘశౌర్య పరాక్రమంబులను గొనియాడి, నేఁటిమహావిజయసంప్రాప్తి కాతఁడే కారకుఁడని స్తుతియించి, నాఁటి నుండియు

శాకని రాజత్వము ప్రారంభమాయెననియుఁ బ్రీతికరము గఁబలికి, ప్రస్తుతము యుద్ధమునఁ దగిలిన గాయములను మాన్పుటకొఱకు నిపుణులగు ఘనవైద్యుల నౌరంగజేబు నియమించెను.

సముగరు యుద్ధవిజయి భావిచక్రవర్తి యని విస్పష్టమాయెను. ఔరంగజేబు రాజధాని కరుదేఱకుండ వారింపఁగల సైన్యము లేదు. భ్రాతృసమరమునందలి ద్వితీయాంకము సమాప్తమాయెను. ఇఁక, ఆగ్రానగరాక్రమణము, పితృనిర్బంధనము, మురాదు రాజత్వపరిణామము, ఔరంగజేబు కిరీటధారణము గురించియును అరయవలయును.

వే ద న

తురగా వేంకటరామయ్యగారు

ఊరు పేరులు లేనివాడా!
ఉండియును గతిలేనివాడా!
ఏడ డాగితివోయి లోకా
లేలజాలని ధీరుఁడా!

దారితెన్నులు లేని నీకథ
దాసరయ్యలు పాడుచుంటే
మోహవాహిని నావజాలక
మోసపోతిని క్రూరుఁడా!

ఏమిలంచముఁ బోసితివిరా
ఈ యసత్యపుగాథలన్నీ
పాడుకొంటూ లోకమంతా
పాడుచేసేవారికీ?

మాయ నెఱుఁగను మర్మ మెఱుఁగను
మనసు మెత్తనిదానవై నీ
పాదయుగమే శరణమని నే
పాడుచున్నది నిజమురా!

పొంగి లోకము నిండజాలి త
రంగలించే యూహలన్నీ
మాపు రేపు లనే తుపానుల
మాసి రూపే వీడెరా!

పెద్దపులియై పాడుకాలము
గద్దరించుచు మ్రింగనుంటే
గుండె పగిలేవేళనైనా
కోమలిని దయ జూడరా!

ప్రకృతి సుందరి నిత్యమైతే
పాటలన్నీ సత్యమైతే
పాటలాధరివలపుబూ లే
పరిమళింపకవాడునా!

వద్దురా ఈపాడులోకము
వద్దురా కన్నీటిపాటలు
పాడి విఫలమైన జీవము
వీడితేనే మేలురా!

ఉండజాలఁ దమోగ్నికీలల
మండిపోయే లోకమందున
సుందరోద్యానముల నీతో
నుందురా! కరుణింపరా!

సూర్యుడు

నిడుమోలు కనకసుందరం గారు, యం. ఏ.

ఏ మండలమునకు మనము నివసించియున్న భూమి ఆకర్షణశక్తివలన గట్టుపడి సంవత్సరమున కొకసారి ప్రదక్షిణముచేయుచు వలయు ఉష్ణమును వెలుగును గ్రహించుచున్నదో సకల చరాచరజీవకోటికి ప్రాణాధారభూతమగు నట్టి సూర్యమండలము భగవదంశ సంభూతమని హైందవులును – తదితరాస్తికులును – గ్రహించియున్నారు. "ఆదిత్యుడు" అను నామాంతరము ననుసరించియుండిన మత సాంప్రదాయములను వేరొకచో వ్రాసియుంటిని. ఇందులకు సంబంధించిన ఆధ్యాత్మిక చర్చలు నాకు అపరిచితములు కావున నేనావిషయమున వ్రాయ నవసరముండదు. సూర్యమండలముయొక్క భౌతిక లక్షణముల కొన్నిటి నిట నుదహరింపదలచితిని.

ప్రథమమున మనము నివసించియున్న భూమియు నింక తొమ్మిది గోళములును సూర్యుని చుట్టును నియమితమార్గముల ప్రదక్షిణమొనర్చుచుండెడి గ్రహములని తెలిసికొనవలెను. ఈతొమ్మిది గ్రహములును సూర్యుని చుట్టును వలయాకారమున వేర్వేరు త్రోవలవెంట తిరుగుచున్నవి. సూర్యుడీవలయములకు కేంద్రమున నున్నాడు. గ్రహములు నియమితమార్గముల తప్పకుండ నాకర్షించుచున్నాడు. అనగా, అతిశయమగు నీజగన్నాటకమునకు సూర్యుడు సూత్రధారుడు!

సూర్యమండలము చదునైన పళ్లెరమువలె మన కంటికి కనుపడుచున్నను అదియొక గోళమని యెల్లరు నెఱిగిన విషయమే. దూరదర్శకయంత్రమువలన చూచిన నిది విదితమగు. గెలీలియోయను ప్రసిద్ధ గ్రీకుశాస్త్రజ్ఞుడు కనిపెట్టిన యీయంత్రమువలననే పరిశోధకులును శాస్త్రజ్ఞులును నక్షత్రగోళముల భౌతికలక్షణములను సాధించియున్నారు. ఆగోళములయొక్క పరిమాణము మొదలగు నంశములను ప్రత్యక్షముగ గజముబద్దతో కొలిచిచూపుట మానవునకు దుస్సాధ్యమైనను పరిశోధనలవలన వానిని నిర్దుష్టముగ నిరూపించుట కీయంత్రము సాధకమగుచున్నది. ఈరీతిని నిర్ణయించిన అంశములను తెలిసికొన్నపుడు అనంతకోటి గోళములతో కూడిన యీబ్రహ్మాండము నందు మనకు నివాసస్థానమగు భూగోళ మొకపరమాణువని విస్పష్టముకాగలదు. ఈజ్ఞానము ప్రకృతిసామ్రాజ్యమును వశీకరమొనర్చుకొన యత్నించెడి మానవునికి తలవంపు.

మనకు వాడుకలోనున్న మానములందే స్థూలదృష్టిగ సూర్యగోళముల భౌతికలక్షణములను తెలిసికొందము. సూర్యగోళముయొక్క వ్యాసము (Diameter) ౮,౬౬,౦౦౧ మైళ్లు. నాడీమండలరేఖ. (Equator), రేక, చుట్టుకొలత ౧,౩౬,౧,౧౧౦ మైళ్లు. అనగా గంటకు ౬౦ మైళ్లు ప్రయాణముచేయుగల రైలుబండియెక్కి ఎచ్చటను నిలువకుండపోయినచో సూర్యమండలము నొక్కసారి చుట్టి వచ్చుటకు సుమారు ౫ సంవత్సరములు పట్టును. ఇకను సూర్యగోళమును పదిలక్షల సమభాగములుగ విభజించినచో నందొక్కొక్కభాగము భూగోళముకంటె పెద్దదిగనే యుండును. సూర్యుని త్రాసువందొకవైపునుంచి రెండవప్రక్కను మూడు లక్షల భూగోళములనుంచినను త్రాసు తిరుగదు భూమియందలి వస్తువులకు సూర్యునకున్నంత శక్తిని కలుగజేయుట అసాధ్యము. భూమియందలి ఉష్ణముకూడ సూర్యుడు ప్రసాదించినదే. అటులైనచో కొండ శిఖరములు మొదలగు ఉన్నతప్రదేశములు దిగువభాగములకంటె సూర్యునకు చేరువలోనున్నను శీతలముగ నేల యుండవలయునను శంకకలుగవచ్చును. అగ్నిగుండము వలెనున్న సూర్యుని దాపునకు పోయిన కొలదియు వేడిమి హెచ్చవలయునే కాని తగ్గిపోవుట విపరీతముగ తోపవచ్చును. కాని సాంఘిక విషయములందువలెనే ప్రకృతి విషయములందును కంటికి దోచు ప్రత్యక్షప్రమాణములను పూర్వాపరసందర్భములను

గమనించి సమన్వయము చేయుట ఆవశ్యకము. కొండలపై చల్లగనుండుటకు కారణభూతము గాలియే. వాతావరణము —అనగా గాలి భూమిచుట్టును యిూడునాలుగుమైళ్లవరకును వ్యాపించియున్నది. ఈగాలి సముద్ర సమప్రదేశములందు దట్టముగ నుండును. అట్టి సముద్ర సమప్రదేశము నుండి భూమిలోనికి అనగా, గనులు, గుహలు మొదలగు వానిలోనికి పోయినకొలదిని గాలి మిగుల దట్టముగుచుండును. పర్వతాగ్రములకు పోయినకొలదిని గాలి పలుచనై తగ్గిపోవును. కావున అట్టి శిఖరములకుపైన గాలియొక్క ఒత్తిడియు సాంద్రతయు తగ్గియుండును. సూర్యునివలన భూమి పగటియందు గ్రహించిన వేడిమి సూర్యుడు లేనపుడు—అనగా రాత్రులందు—క్షీణించుటకు సముద్ర సమప్రదేశములయందు దట్టముగనున్న గాలి అభ్యంతరము కలుగజేయుచున్నది. భూమియందు వొచ్చిన వేడిమి సూర్యుని పరోక్షమందు అనంతాకాశములోనికి తప్పించుకొని పారిపోకుండ గాలి నిర్బంధించుచున్నది. అట్టి అభ్యంతరము—లేక నిర్బంధము—గాలి దట్టముగ నున్న పట్టుల ప్రబలముగను, పలుచనగ నున్నచోటుల హీనముగను యుండుట సహజము. గాలి దట్టముగనున్న సముద్ర సమప్రదేశములయందు వేడిమి హెచ్చుగనుండుట కిదియే కారణము. గాలి పలుచనగనున్న పర్వతాగ్రములయందు శీతలముగ నుండుటకు నిదియే కారణము. ఈ రీతిగ ఉష్ణప్రచారమునకు (Radiation of heat) గాలి సాధకము (medium) ను, బాధకమునుకూడ నగుచున్నది. ఈ గాలి యసలు లేకున్నచో ప్రపంచమంతయు కొండకోనలవలె మంచుతో కప్పబడియుండెడిది. ప్రజలెల్లరు శ్వేతముఖులై యుండెడివారు. తెలుపు నలుపు జాతులకు సమత్వ మేర్పడెడిది!

సూర్యబింబము పూర్వ పశ్చిమ దిక్కులయందున్నపుడు—ఉదయాస్తమయ సమయములందు—పెద్దదిగను ఊర్ధ్వబిందు (Zenith) ప్రాంతముల నున్నపుడు—అనగా మధ్యాహ్నములందు—చిన్నదిగను అగుపడుటకు కూడ నీగాలియొక్క ఉనికియే కారణము. ఉదయించిన బింబము ఆకాశముపైకి పోయిన కొలదిని కృశించి మరల నస్తమించుసమయమున యథారూపమును దాల్చుటకు బింబమే యిట్టి మార్పులను చెందుచుండెనని యూహించుట వెఱ్ఱియగు. ఉదయ సాయంత్రనముల యందలి పెద్దబింబముకంటె మధ్యాహ్నమందలి చిన్నబింబమే తీక్ష్ణతరముగ నుండుటయు నొకవింతయే. ఉదయ సాయంత్రనముల యందు వాలుగవచ్చి, భూమి నావరించిన గాలియందు చొచ్చెడి సూర్యకిరణములు సరళములు (straight)గ రాజాలక వివక్రత నొంది సూర్యబింబము యొక్క నిజరూపమును మార్చివేయుచున్నవి. మధ్యాహ్నములయందు కిరణములు సూటిగ భూమిపై ప్రసరించును కావున వక్రీకరణము(Refraction)నకు తావు లేదు.

సూర్యమండలము భూమికి ౬,౮౯౮,౩౬౮ యోజనముల దూరమున నున్నదని సూర్యసిద్ధాంతమున నున్నది. "యోజనము"యొక్క ప్రమాణము మనకు వాడుకలో నున్న మానమువంటెంతయో నిర్ణయింపలేముగాని ౧౩½ మైళ్ళకు సమముగు నెడల సూర్యసిద్ధాంతము నిర్ణయించిన సంఖ్య ఆధునికపరిశోధన ఫలితములకు సమమగును. సూర్యుడు భూమికి సుమారు ౯,౨౯,౦౦,౦౦౦ మైళ్ళ దూరములో నున్నాడని నేడు విశ్వసింపబడుచున్నది. రాత్రింబవళ్లు విధివిరామములేక చకచక ఒకకోటిసంఖ్యను లెక్కపెట్టుటకు నెలరోజులుపట్టును. అట్టి కోట్లు తొమ్మిదియు, పైన సుమారు తొమ్మిది దినములలో లెక్కపెట్టదగినన్ని మైళ్లదూరమున సూర్యుడున్నాడు.

అశ్విని మొదలగు స్థిరనక్షత్రముల వలెనే సూర్యుడును స్వయంప్రకాశమగు నొక స్థిరనక్షత్రమే. కాని భూమి కత్యంత సమీపస్థుడై యుండుటవలన మనకు చాల ముఖ్యుడై భూమియందలి జీవకోటికి ప్రాణాధారభూతుడైయున్నాడు. మనకంటి కగుపడునట్టియు, అగుపడనట్టియు లెక్కలేని యితర నక్షత్రములన్నియు మన నివాసస్థానమగు భూమి నాకర్షించుచు, భూమిచేత నాకర్షింపబడుచున్నను అవి దూరస్థములై యుండుటవలన వాని ప్రభావము మన కంతగ గోచరించుటలేదు. సమీపస్థుడగు సూర్యునిశక్తియే భూమియొక్క స్థితిగతులను, భూమియందలి శీతోష్ణప్రచారములను నిర్ణయించుటకు

తిగిన ప్రాబల్యము కలదై యున్నది. భూమి సంచరించు మార్గమునకు సూర్యుడే కేంద్రమున నున్నాడు. భూమి యందలి శీతోష్ణస్థితిగతులు సూర్యుని వెలుగుపైననే ఆధారపడియున్నవి. కావున నీసూర్యగోళము యొక్క స్వభావమును కొంత తెలిసికొందము. సూర్యగోళోపరి భాగము రసాయనిక పదార్థములతో కూడిన మబ్బులతో కప్పబడి అచ్చటచట ముడులుపడినటు లగపడుచుండును. ఆ మబ్బులు భూమి నాశ్రయించియుండు మబ్బులవలె నీటితో కూడియున్నవి గాక ప్రజ్వలితములగు నగ్నిశిఖలవలె ప్రకాశవంతములై యున్నవి. ఇంతియేగాక చంద్రగోళమునందలి స్థిరముగనుండు కళంకమువలెనే సూర్యగోళమునందు అస్థిరములగు మచ్చలు కొన్ని కనబడుచుండును. ఈ మచ్చలు గోళోపరిభాగమున వివిధ ప్రదేశములయందు వివిధ రూపములదాల్చును. అందుకొన్ని చిన్నవి. కొన్ని పెద్దవి. ఒక్కొకప్పుడవి పెక్కులు కాన్పించును. ఒక్కొకప్పుడు కొలదిగనే కన్పడును. ఈ మచ్చలు ౧౭వ శతాబ్దమున దూరదర్శక యంత్రమును కనిపెట్టిన కొలది దినములలోనే మొదటిసారి గమనింపబడినవి. ఈ మబ్బులన్నియు స్థిరములై యుండక క్రమముగ కదలుచుండును. ౧౬౨౬ వ సంవత్సరమున స్కీనరు అను శాస్త్రజ్ఞుడు తీసిన ఛాయాపటముల వలన నీ మచ్చల కదలిక తెలిసికొన నగును.

(సూర్యునిపై నలుపుమచ్చలు-స్కీనరుచూచిన దృశ్యము.)

ఆ మచ్చలు ౨వ తేదీ మొదలు ౧౬ వ తేదీ వరకు ఆక్రమించియుండినస్థానము నీప్రక్కపటము చూపుచున్నది. ౧౧, ౧౩, తేదీల యందు సూర్యమండలము మేఘములతో కప్పబడి యుండుటవలన ఛాయాపటములను తీయుటకు వీలుకలుగలేదు. కావున నాదినములందు సుమారుగ మచ్చలుండు ప్రదేశమును మాత్ర మీపటము సూచింపుచున్నది. ఈ మచ్చలెల్లపుడు నొకే దిక్కునకు, అనగా, సూర్యబింబము యొక్క తూర్పు పార్శ్వమునుండి పశ్చిమ పార్శ్వమునకు క్రమముగ కదలుచున్నవి. సుమారు ౧౨, ౧౩, దినములలో నవి పశ్చిమోత్తమస్థానమును చేరి యటుపిమ్మట నదృశ్యములై సుమారు ౧౨, ౧౩, దినములలో తిరిగి తూర్పు పార్శ్వమున దృగ్గోచరములగును. దీనివలన సూర్యబింబము స్వకీయాక్షముపై సుమారు ౨౬ దినములలో నొకసారి ప్రదక్షిణము చేయుచుండునని గ్రహింపవగును. ఈ మచ్చలు దినదినమును-క్షణక్షణమును మారుచుండును. అటులనే యీ మచ్చలకు సమీపమున నగుపడు ప్రకాశవంతములగు విస్ఫులింగములు (ఫాక్యులీ=(faculoe) కూడ మారుచుండును. సూర్యబింబముపై మన మొకప్పుడు చూచునది యొక్కటియైనను స్థిరమైయుండదు. ప్రకాశహీనములై కనబడు మచ్చలును ప్రకాశవంతములై కనబడు బిందువులును క్షణక్షణమును వృద్ధిక్షయముల నందుచు, కొన్ని వారములు లేక నెలలుమాత్రము కంటికగపడుచు తుదకు నదృశ్యములగుచుండును. మరల నొకొకచో తిరిగి ప్రత్యక్షము లగుచుండును. ఈ పరిస్థితులవలన గ్రహింపదగు విషయమేమన దృగ్గోచరమగు సూర్యగోళోపరిభాగము ఘనపదార్థభూయిష్టము గాక వాయుపదార్థ సంపన్నమై యున్నదనియే. ఈ వాయుపదార్థములే, మన భూమియందలి నీటిమేఘములవలె, క్షణక్షణమును రూపమును మార్చుకొనగలుగును గాని ఘనపదార్థము లట్లు మార్చుకొనుట దుర్లభముకదా!

ఒక్కొకప్పుడీ నల్లనిమచ్చలు విశేషవడి కలవములై వేరువేరు మార్గముల నిమిషమునకు సుమారు ౧౦౦౦ మైళ్ల వేగముతో కదలిపోవుచుండును. ఒక్కొకప్పుడీ చీకటి మచ్చలలోనుండి విద్యుత్స్ఫులింగములు బయలుదేరి

సెకనునకు ౧౦౦ మైళ్లకు మించిన వేగముతో పోవుచుం డును. ఇందుకొక నిదర్శనమును కారింగ్టను, హాగ్సను అను నిద్దరు పరిశోధకులు గమనించియుండిరి. ౧౮౫౯ వ సంవత్సరమున సెప్టెంబరు ౧ వ తేదీ నాటి అప రాహ్ణ మందు సూర్యబింబము నొక తెరపై ప్రతి ఫలింప జేసి అందలి నల్లమచ్చలయొక్క స్థానము, స్వరూపము, పరిమాణములను గూర్చి కారింగ్టను పరిశీలింపుచుండెను. ఆ సమయమునందే పెక్కు మైళ్లదూరమున హాగ్సను ఒకదూరదర్శక యంత్రమువలన ఆ నల్లమచ్చలయొక్క నిర్మాణమును పరిశోధింపుచుండెను. అపుడు ౮,౦౦౦ మైళ్ల పొడవు, ౨,౧౧౦ మైళ్ల వెడల్పుకలిగి సుమారు ౧౩ వేల మైళ్ల దూరమున ప్రకాశవంతములైన రెండు వస్తువు లొక పెద్దమచ్చ యొక్క అంచునుండి బయలువెడలి వారిద్దరి దృష్టిపథము నొకేక్షణమునం దాకర్షించెను. అవి సూర్యబింబము కంటె సుమారు సుమారు ౫, ౬, రెట్లధిక ప్రకాశవంతములై యుండెను. అంతట నవి సమదూరమున తూర్పుదిక్కునకై పోయిపోయి క్రమ ముగ చిన్నవై, ప్రకాశహీనములై సుమా రైదునిముష ములలో ౩౬ వేల మైళ్లదూర ముపక్రమించి తుద కదృశ్యములయ్యెను.

ఈనల్లమచ్చలు సూర్య బింబమునం దన్ని భాగ ముల నగుపడవు. నాడీమండలరేఖ కుత్తరమునను దక్షి ణమునను ౧౦, ౩౦, డిగ్రీల నడుమ ప్రదేశమునందు మాత్రమే యివి యగుపడును. నాడీమండల రేఖపై నవి చాల యరుదుగ కన్పించును.

ఇంకొక చిత్రమేమన యుత్తర ప్రదేశములం దీ చుక్కలు స్వల్పముగ నున్నపుడే నాడీమండలరేఖపై నివి యగుపడును. సూర్యమండలము యొక్క ఉత్తర దక్షిణోత్తమ ప్రాంతములం దివి యుండనే యుండవు. ఈ చుక్కల గమనమువలన సూర్యమండలము యొక్క ఆత్మప్రదక్షిణ కాలపరిమితి వివిధములుగ దోచుచున్నది. నాడీ మండల రేఖకడనున్న యొకచుక్క సూర్యునిచుట్టి వచ్చుటకు ౨౫ దినముల ౭ గంటలు పట్టుచున్నది. ౨౦ డిగ్రీల రేఖాంశము (Longitude)న నున్న చుక్క ౨౫



ఈపటమున గీతలతో చూపబడిన ప్రదేశమునందే సాధారణముగ నీ నల్లమచ్చ లగుపడుచుండును.

దినముల ౧౮ గంటలలో నొకసారి తిరుగుచున్నది. ౩౦ డిగ్రీల రేఖాంశమునమున్నది ౨౬ దినముల ౧౩ గంట లలో తిరుగుచున్నది. ౪౫ డిగ్రీల రేఖాంశమునమున్నది ౨౭ దినముల ౧౩ గంటలలో తిరుగుచున్నది. దీనిని బట్టి చూడగా సూర్యమండలము యొక్క వేర్వేరు భాగ ములు వివిధములగు గమనవేగములతో తిరుగుచున్నట్లు విది తమగుచున్నది. నాడీ మండల ప్రాంతములు ధ్రువప్రాం తములకంటె త్వరితగతిని కదలుచుండుటయు విచిత్రము. ఘనపదార్థభూయిష్ఠమగు భూమియందలి అన్ని ప్రదే శములును అక్షముచుట్టు నేకకాలమునందే ఆత్మప్రద క్షిణ మొనర్చుచున్నవి. కాని సూర్యగోళపరిభాగములు వాయుపదార్థ భూయిష్ఠములగుటచే యీ నల్లచుక్కలు సముద్రమునందలి యోడలవలె స్వీయగమనము కలిగియు న్నవని యూహింపవలెను. సూర్యమండలము యొక్క నాడీ రేఖనుండి ధ్రువప్రాంతములకు పోయిన కొలదిని ఆయా భాగముల యొక్క కదలిక మందమగుచున్నది. కావున సూర్యమండల మొకప్రత్యేకగోళమే యయి యున్నను స్థిరమగు ఘనపదార్థ భూయిష్ఠము కాదనియు గోళము ఆత్మప్రదక్షిణ మొనర్చుటలో అంతర్భాగముల కంటె బహిర్భాగములు నెమ్మదిగ కదలుచుండుననియు

నెంచవలసి వచ్చుచున్నది. నేటివరకును సూర్యునియందలి చుక్కలను గూర్చియు సూర్యమండలము యొక్క భ్రమణమును గూర్చియు నిదమిత్థమని పరిశోధకులు నిర్ణయింపలేకున్నారు.

౧౮౨౬ వ సంవత్సరములో సూర్యగోళమునందున్న చుక్కలను ష్వాబియను శాస్త్రజ్ఞుడు లెక్కించెను. వానిసంఖ్య సుమారు పది సంవత్సరములవరకు ప్రతి సంవత్సరమును మారుచు మరల నొకేవిధముగ వచ్చుచుండునని ౧౮౪౩ సంవత్సరము లైపజిగ పత్రిక ప్రచురించెను. ఒక సంవత్సరమునందే యేయేభాగముల నెన్నిచుక్కలగుపించునో సుమారు పదిసంవత్సరముల యనంతరము ఆయా భాగములయందున్నిచుక్కలే మరల కనుపించుచుండునని యాతడు గమనించెను. అట్టి యీ పదిసంవత్సరములలోను మొదటి ౨, ౩, సంవత్సరములలో నివి యమితముగ నగుపడి తరువాత నాలేడు సంవత్సరములలో క్రమముగ తగ్గి మరల వృద్ధియగును. తరువాత పరిశోధకులవలన నీమార్పులు తిరిగివచ్చు చక్రముయొక్క పరిమాణము ౧౧ సంవత్సరముల ౪ వారములని నిర్ణయింపబడినది.

సూర్యుని యందలి నల్లచుక్కలకును భూమియందు ఆకర్షణశక్తిపాతమునకును (magnetic influence) సన్నిహిత సంబంధమున్నది. దిగ్దర్శకయంత్రము (compass) నందలి అయస్కాంతము సరిగా నుత్తర దక్షిణములను సూచింపక యామ్యోత్తరరేఖ (medium-circle) కు పడమరగ నొరిగియుండు ననియు, నీ యొరగుడు యొక్క పరిమాణము వేర్వేరు ప్రదేశముల వివిధములుగ నుండునని యు నెఱుగుదుము. ఇంగ్లండులోని గ్రీనిచ్ పట్టణమునందలి పరిశోధనాలయమునందున్న దిక్సూచి యుత్తరమునకు ౧౯ డిగ్రీలు పడమరగ నొదిగియుండి క్రమముగ నటునిటు మారుచు ననుదినము సూక్ష్మముగ వెనుకముందులకు తిరుగుటయు సంభవించుచుండును. ఈ వృద్ధిక్షయములు సరిగా ౧౧-౧/౧౦ సంవత్సరములలో నొకసారి ఒకేరీతిని కలుగుచుండును. ఈకాలపరిమితి సూర్యమండలము నందలి నల్లచుక్కలయొక్క వృద్ధిక్షయముల నిర్ణయించు కాలచక్రముతో సరియగుచున్నదని గమనింపవగును.

సూర్యునియందు నల్లచుక్కలు మిక్కుటముగనున్నపుడు భూమియందలి ఆకర్షణశక్తి యొక్క ప్రభావము విశేషముగ నగుపడుచుండును. సూర్యమండలము పైనకాత్తుగ నల్లచుక్కలగపడి నపుడే భూమియం దాకర్షణశక్తి యొక్క ప్రభావము ప్రత్యక్షముగ తోచిన సమయము లనేకములు కలవు. ౧౮౭౨ వ సంవత్సరమున అగస్టు 3 వ తేదీనాడు సుప్రసిద్ధుడగు యంగు (young) శాస్త్రజ్ఞుడు అమెరికాయందలి షెర్మను పట్టమున నవ జ్యోతిషాలయమున యంత్రసాహాయ్యమున సూర్యమండలమును పరీక్షించుచుండగ నందు విపరీతమగు సంచలనము కలిగినట్టుల దోచెను. ఆసమయమునందే దిక్సూచి (compass) గడ పనిచేయుచున్న నహోయు శాస్త్రజ్ఞ డొకడాయంత్రము తీవ్రమగు సంచలనమునకు లోనైనట్టులు గమనించెను. ఆకర్షణశక్తి (mgnetism) యొక్క యీవిజృంభణము గ్రీనిచ్ పరిశోధనశాలయందు కూడ గమనింప బడెను. ఇట్టి నిదర్శనము లనేకముల వలన సూర్యగోళమునందు తీవ్రమగు నాందోళనము సంభవించినపుడెల్ల భూమియం దాకర్షణశక్తిపాతము ద్యోతకమగుచుండునని నిర్ణయింప బడినది. కాని, సూర్యునియం దెట్టి కల్లోలమును జరుగకుండగనే భూమిపై నాకర్షణశక్తి విజృంభించిన సమయములు విశేషము లున్నవి. కావున భూమియం దపుడపుడు ద్యోతకమగు నాకర్షణశక్తి పాతమునకు సూర్యుడొకడే కారకుడు కాడనియు, నితర గ్రహములును- నక్షత్రములును- కొంతవరకు కారణభూతము లనియు నూహింపవలసి యున్నది.

దూరదర్శకయంత్రమువలన తెలిసికొన్న విశేషములను కొన్నిటిని పైన యుదాహరించియుంటిమి. స్పెక్ట్రోస్కోపు (spectroscope) అనునింకొక యంత్రసాహాయ్యమున భూమిపైనున్న లోహములలో కొన్ని సూర్యుని యందున్నవని నిరూపింప బడినది. వెండి, యినుము, రాగి, సత్తు, తగరము, సీసము, బొగ్గు, స్వర్ణకము, మహాగ్నివము, మణిశిల, సున్నము, జలవాయువు,

ప్రాణవాయువు మొదలగు వస్తువులు సూర్యునియందు కలవనియు, గంధకము, భాస్వరము, పాదరసము, బంగారము, పారజనికము యితనవి లేవనియు తెలిసికొనగలుగుచున్నాము. ఈ యంత్రము వలననే సూర్యుని యందలి నల్ల చుక్కలను కూడ పరిశీలింపగా నందు సున్నము, స్వర్ణశమలయొక్క ఆవిరి విశేషముగనుండు ననియు, ఇనుము మొదలగు లోహపదార్థములు లోపించి యుండుననియు తెలియుచున్నది.

సంపూర్ణ సూర్యగ్రహణము కలిగినపుడు ప్రకాశవంతమగు సూర్యమండలము చంద్రునిచే నాచ్ఛాదింపబడును గదా. అట్టి సంపూర్ణగ్రహణము అరుదుగ సంభవించుటయేగాక కొన్ని నిముషములకంటె యెక్కువకాలము నిలచియుండదు. కాని ఆ కొన్ని నిమిషములలోనైనను భూమియంతయు నంధకారముచే నిబిడీకృతమగును. అపుడు ఆ సమయమునందే విచిత్రములగు విశేషములు కొన్ని గమనింపవీలగును.

సంపూర్ణ సూర్యగ్రహణ సమయమున చంద్రబింబము వెనుకనుండి యగుపడు విచిత్రవస్తువుల నీపటము చూపుచున్నది. ఈవస్తువులు (౧, ౨, ౩, ౪, ౫,) సూర్యబింబము నందలి "ఉన్నతములు" లని పిలుతురు అవి చంద్రబింబమునకు సంబంధించినవికాక సూర్యునను సరించి యున్నవేయని చులకనగ నిరూపింపవగును. గ్రహణము సంపూర్ణముకాగానే యవి బింబముయొక్క తూర్పుభాగమున నగుపడును. మొట్టమొదట మనము చూచినవి క్రమముగ కదలివచ్చు చంద్రునిచే నాచ్ఛాదితములగుచుండ పడమర భాగమున క్రొత్తవి కొన్ని యగుపడును గ్రహణముయొక్క సంపూర్ణత్వము తొలిగిపోవగనే సూర్యరశ్మి ప్రబలమై వీని నదృశ్యములుగా చేయును.

౧౮౬౮ వ సంవత్సరమున ఆగస్టు ౧౮ వ తేదీని సంపూర్ణ సూర్యగ్రహణము హిందూదేశమున కలిగెను. గ్రహణ సమయమున చంద్రబింబముచే కప్పబడిన సూర్యబింబమును, దానియందలి ఉన్నతములను పరిశీలింపవలెనని ప్రముఖులగు శాస్త్రవేత్తలు సిద్ధప్రయత్నులై యీ భాగములు ప్రకాశవంతమగు వాయురూపపదార్థములతో నిండియున్నవని నిర్ధారణ చేయగలిగిరి. అవి దా ఉన్నతము లేస్థానమున నున్నవో తెలిసికొని మరునాడు సంపూర్ణ సూర్యరశ్మియందే జాన్సెన్ యను శాస్త్రజ్ఞుడు వానిని గురుతింప గలిగెను. ఈపరిశోధన ఫలితములు హిందూదేశము నుండి యింగ్లండునకు చేరకపూర్వమే సర్ నార్మన్ లాకియర్ అను శాస్త్రజ్ఞుడు తాను నూతనముగ నిర్మించిన స్పెక్ట్రోస్కోపు (spectros-cope) యంత్రసహాయమున సూర్యమండలము నంటియుండు నీఉన్నతములను పరిశీలింప గలిగెను. అంతేగాక మనకు ప్రత్యక్షముగ నగుపడు సూర్యబింబము చుట్టును సుమారు రెండు వేల మైళ్లవరకు యీ ఉన్నతములందుండు వాయుపదార్థములే ఆవరించియున్నవనియు నీయావరణమునందు జలవాయువు (Hydrogen) విశేషభాగమును సున్నము (calcium) ను, వేరొక నూతన పదార్థమును, తరచుగ ఇనుము మాంగనీసు (manganese) మెగ్నీషము (magnesium) కూడ కలవనియు నిర్ధారణ యయ్యెను. ఈనూతనపదార్థము ౧౮౬౮ వ సంవత్సరమువరకు భూమియందెచటను లేకుండుటవలన (helium) హీలియం, అనగా, సౌరపదార్థము అని పేరిడిరి. కాని యీనూతన పదార్థము నార్వేదేశమున దొరకిన క్లీవైట్ (cleveite) అను లోహపదార్థమును కాల్చుట వలన వెలువడిన వాయువునంటిదేనని ౧౮౯౫ వ సంవత్సరములో ప్రొఫెసరు రాంసే యనునాతడు కనుగొనిరి. ఈప

దార్థము పెక్కు నక్షత్రములయందు కూడ నిమిడియుండ వలెనని యిటీవల నిర్ణయింప బడినది.

సూర్యుని విద్యుద్గోళమునుండి పైకి ప్రజ్వలించెడి యూర్ధ్వోన్నతములు చాల గొప్పవైనవి. కాని చాల న స్థిరములు. దీపము లెట్లు రెపరెపలాడునో అట్లనే యూర్ధ్వోన్నతములును యిటునటు కదలుచున్నట్లుల సావకాశముగ జూచినచో విదితమగును. కొన్ని గంటలలోనే వీని స్వరూప మెంతో మార్పుచెందు చుండును. అందలి భాగములు సెకనునకు సుమారు నూరు మైళ్ల కంటె నెక్కుడు త్వరగా కదలుచు కొలదికాలములోనే వేలను వేల మైళ్లు దూరము పోవుచున్నవి. వీనిలో కొన్ని సూర్యగోళము యొక్క అంచునుండి సుమారు ౮౦,౧౦౦ మైళ్లవరకు వ్యాపించియున్నవి. అట్టివాని చిత్రపటములు పెక్కులుకలవు. విచిత్రమగు నొక ఉన్నతముయొక్క చరిత్రమిందుదాహరింపబడును. ౧౮౮౦ వ సంవత్సరమున అక్టోబరు ౮ వ తేదివాడు ౧౧-౩౦ గంటలకు సూర్యబింబముయొక్క ఆగ్నేయభాగమందొక యున్నతము కనబడెను. అప్పుడది ౮౦,౦౦౦ మైళ్లు పొడవున నుండుటచే నంత విపరీతముగ నుండలేదు. అటుపిమ్మట నరగంటలో అది విచిత్రమగు పరిణామము గాంచెను. ఆ తుదకాలములో అది చాల ప్రకాశవంతమయ్యెను. దాని పొడవు ద్విగుణమయ్యెను. అటుపిమ్మట నొకగంటవరకు ఆఘన జ్వాల పైకెగయుచు పోయి అప్రతిమానముగ సుమారు ౩౫౦,౦౦౦ మైళ్ల పొడవునకు వ్యాపించెను. అంత నా ప్రచండజ్వాల యొక్క జవ ముడిగి నట్లయ్యెను. ౧౩-౩౦ గంటలకు సరికి—అనగా నది జన్మించిన రెండు గంటలలో—ఆజ్వాల లన్నియు కృశించి యదృశ్యములై పోయెను.

ఈ ఉన్నతములు సాధారణముగ రెండుజాతులుగ విభజింప వచ్చును. మొదటిజాతివి నెమ్మది కలవై మన భూమియొక్క వాతావరణమున తేలుచుండు మబ్బులను పోలియున్నవి. రెండవజాతిలో హఠాత్తుగ నుద్భవించి మాయమైపోవు ఉన్నతములు చేరుచున్నవి. బ్రహ్మాండములైన జ్యోతిర్మయపదార్థములవలె నవి సూర్యగోళో పరిభాగమునుండి విసరివేయబడినట్లుల పుట్టుచున్నవి. ఈ రెండువిధములైన వస్తువులును స్వరూపమునందే కాక వానియందిమిడియుండు వాయుపదార్థముల యందు కూడ భేదించుచున్నవి. మబ్బులవంటి ఉన్నతములందు ముఖ్యముగ హీలియం (క్షారపదార్థము) సున్నము, జల వాయువును కలవు. హఠాత్తుగ పుట్టువానియందనేక ములగు లోహములున్నవి. ఈ రెండవజాతి ఉన్నతములు సాధారణముగ సూర్యమండలము యొక్క ధ్రువముల చెంతనుండవు. కాని నలుపుమచ్చలకు చేరువలో నుండును. ఇందువలన సూర్యగోళము నందలి నలుపుమచ్చలే అందు కలిగెడి విపరీతములకు మార్పులకు కారణభూతములను నమ్మకము బలపడుచున్నది. ఒకనలుపుమచ్చ గోళము యొక్క అంచునకు చేరినప్పుడు కొన్ని యున్నతములచే నది యావరింపబడి యుండినట్లుల విదితమగును. కొన్ని సమయముల నొక నలుపుమచ్చకు సమీపమున వాయుపదార్థములు హఠాత్తుగ పైకెగయుచుండుటయు కలదు.

సంపూర్ణ సూర్యగ్రహణమును పరిశోధించు వారలు కనుగొనిన విచిత్రము నింకొకటి తెలుపవలసి యున్నది. దీనిని గ్రహణేతర సమయముల చూచుట కింతవరకును వీలుకలుగలేదు. ఇదియేదన సూర్యుని జ్యోతిర్మండలమే (corona). చంద్రబింబము సంపూర్ణముగ సూర్యునాచ్ఛాదింపగనే యిది సూర్యుని చుట్టును ప్రకాశవంతముగ గనుపడును. గోళమునకు చేరువనున్న భాగము చాల ప్రకాశవంతముగ నుండునుకాని యది ఉన్నతములంత ప్రకాశవంతముగ నుండదు. ఈ ఉన్నతము లాజ్యోతిర్మండలమున రావపుండ్లవలె రాజిలు చుండునని యొక పండితుడు వర్ణించెను. దీనిలోపలిభాగము సూర్యుని చుట్టును గోళ వ్యాసము (Diameter)న పదియవవంతు వెడల్పున నావరించియుండును. కాని దీని వెలుపలిభాగము నిమ్నోన్నతములను కలిగి మిగులవిశాలమై యుండును. సాధారణముగ నందు నల్లనిపట్టీలు అడ్డమువచ్చి సూర్యుని పార్శ్వమునుండి వెలుపలివరకును వ్యాపించును. అంతే గాక కొన్ని సమయముల సన్నని వెలుగు రేఖలు తరచుగ వల యాకారములదాల్చి యందు కనబడుచుండును. ౧౮౬౭, ౧౮౭౮, ౧౮౮౯ సంవత్సరములలో సూర్యునియందు నల్లచుక్కలు అరుదుగనున్న సమయముల కలిగిన

గ్రహణములప్పుడు ఈజ్యోతిర్మండలమున సన్నని జ్యోతి ర్వాహినులు సూర్యునినాడీ మండలరేఖ ప్రాంతముల నగుపడెను. ౧౮౪౮, ౧౮౭౦, ౧౮౮౩ సంవత్సరములలో సూర్యునియందు నల్లచుక్కలు విశేషముగనున్న సమయముల కలిగిన గ్రహణములప్పుడు ఈజ్యోతిర్మండలము క్రమముగ వలయాకారముననుండి చుక్కలుండు ప్రదేశములందే విరివిగ పెరిగి యుండెను. సూర్యునందలి నల్ల మచ్చలయొక్క రాకపోకలకును సూర్యగోళమునందితర పరిస్థితులయందు కలిగెడి మార్పులకు సన్నిహిత సంబంధము కలదని యీవిషయమునను కూడ స్పష్టపడుచున్నది.

ఈజ్యోతిర్మండలమున ప్రకాశవంతమగు వాయు పదార్థమేకాక, దుమ్ము మొదలగు సూక్ష్మవస్తువు లుండి సూర్యకాంతిని ప్రతిఫలింప జేయుచున్నవి. కాని యిందీ పదార్థములు చాల పలుచగ నున్నవనుట స్పష్టము. తోకచుక్కలు మొదలగునవి సూర్యుని నావరించియున్న జ్యోతిర్మండలముగుండ పోవునప్పుడెట్టి యవరోధమును పొందక యథాగతిని కదలుచుండును.

పరిశోధనముల వలన సూర్యునిగూర్చి పెక్కులు విశేషములు మనకు లభించినవి. కానివానినుండి యిదమిత్థమని పర్యవసానమును నిర్ణయించుటకు చాల నవరోధకములు కలవు. సూర్యగోళ స్వభావమునుగూర్చి శాస్త్రవేత్తలు వివిధాభిప్రాయములను కలిగియున్నారు. వివాదాంశములు కాని కొన్నిటిని మాత్ర మిందు వివరించెదను.

సూర్యునియందలి పదార్థముయొక్క సాంద్రత (density) భూమిలో పాల్గవపాలుండును. సూర్యునియొక్క బరువును అంతే పరిమాణము గల నీటిగోళముతో పోల్చిచూచిన యెడల నీజ్యోతిర్మయుడు నీటికంటె ఒకటిన్నర రెట్లు మాత్రము బరువుండును. సూర్యునియందలి పదార్థ మనంతము; భూమికంటె ౩౩౦,౦౦౦ రెట్లున్నది. కాని సూర్యుని యందలి పదార్థము చాల తేలిక. భూమియందున్నట్టి పదార్థ మాకాశమునందుండి యిప్పుడున్నయంత బరువునకే యుండవలసిన యెడల నది యిప్పటికంటె నాల్గవవంతు పరిమాణము కలిగియుండవలెను. సూర్యగోళమింత తేలికగా నుండుట వలనను, అధికమగు వేడిమికి నిలయమై యుండుటవలనను, అది వాయుపదార్థములతోనే కూడియున్నదని యెంచవలసి వచ్చుచున్నది. కాని ఆవాయుపదార్థ మేస్థితి యందున్నదో మన మూహింప జాలము. భూమియందలి ఆకర్షణ శక్తి (gravity) కి ౨౮ రెట్లు అధికముగ సూర్యగోళపరిభాగమున ఆకర్షణశక్తి కలదు. భూమియందు ౨౮ మణుగుల బరువునకు యెత్తగల మనుష్యుని సూర్యగోళమునకు తీసికొనిపోయినయెడల అచట నతడొక మణుగు బరువును మాత్రమే యెత్తగలుగును. కాబట్టి సూర్యగోళమందలి వాయువులు చాల ఒత్తిడి కలిగియుండవలెను. కాని అందలి వేడిమివలన నవి ద్రవరూపమును చెందుటకైనను వీలు లేకున్నది. సూర్యగోళముల అంతర్భాగముల విషయము మనకేమియు తెలియదు. మనకగుపడునది గోళముయొక్క బహిర్భాగములే, దానినే దీప్తిగోళము (photosphere) అందురు. శీతలవాయువులు గోళపరిభాగము నావరించుటవలన నల్ల చుక్కలు (sun-spots) కలుగుచున్నవని చెప్పి, లాకియర్ అను శాస్త్రజ్ఞులు ఊహించి యుండిరి. ఈయూహయే సమంజసమైనదిగ కనబడుచున్నది. హఠాత్తుగ జనించు "ఉన్నతముల" చెంతనే యీమచ్చ లగుపడుచుండునని పైన వివరించి యుంటిమి. కాని యీయున్నతములే శీతల వాయు ప్రచారమువలన కలిగి తుదకు మచ్చల రూపమును దాల్చుచున్నవో లేక నీయున్నతములవలన కలిగిన "లోయల" లోనికి శీతలవాయువులు ప్రవహించి మచ్చలను కలుగజేయుచున్నవో యిదమిత్థమని యింతటి పరకును నిర్ణయము కాలేదు.

సూర్యుని పరివేషముకంటె చాల పెక్కుడు దూరమునకు వ్యాపించెడు రాశిజ్యోత్స్న (Zodiacal light) ను సూర్యాస్తమయానంతరమును సూర్యోదయమునకు పూర్వమును పెక్కురు గమనించియేయుందురు. ఈ జ్యోత్స్న సూర్యునిచుట్టును ఒకకోడిగ్రుడ్డు యొక్క ఆకారమున నుండును. సూర్యు డస్తమించిన చోటునను,

ఉదయింప బోవుచోటునను ఆకాశము ప్రభావంతమై కనుపట్టుచుండుట కీతోత్కర్షన్నదే కారణము. ఇది యొక విధముగ దుమ్ముతోకూడి సూర్యకాంతిని ప్రతిఫలింప జేయుచుండునని విశ్వసింప బడుచున్నది.

సూర్యుడు తనప్రభను వేడిమిని తనచుట్టును సర్వతోముఖముగ వెదజల్లుచున్నాడు. అందు భూమికి చేరునది ౨,౦౦౦,౦౦౦,౦౦౦వ భాగమే. మనతోటి గ్రహములును చంద్రుడును కొంతభాగమును గ్రహించుచున్నవి. కాని యివి యన్నియు నేకమై ఆ అనంత వాహినియందెంతస్వల్పభాగమును గ్రహింపగలుగుచున్నవి! ఆకాశమున నెగిరిపోయెడి గంగ్రుక్కెడు నీరు త్రాగుటవలన క్రిందనున్న నదీజలమెంత క్షీణించునో యంతేభాగము సూర్యునియొక్క ప్రచండప్రభ గ్రహములు గ్రహించుటవలన క్షీణించుచున్నది.

సూర్యునియొక్క అకుంఠితకిరణప్రసారమే పైరులను పెంచి ఫలవంతముగ జేయు నింద్రజాలము. సముద్రమునందలి నీటిని ఆవిరిరూపమున నాకాశమునకు గొంపోయి వర్షధారారూపమున భూమి సంజీవింపజేసి నదీనదములనింపునదీ సూర్యుని వేడిమియే. ఈ తేజజనకములగు వేడిమిని వెలుగును యిచ్చెడి సూర్యభగవానుని చలికాలమున మరువగలవారెవరు? మనము ఇంధనములచే రాజిలజేయు వహ్నియు సూర్యదేవుని ప్రసాదమే. సూర్యతేజము యింధనములయందును, బొగ్గులయందును చిరకాలము జీవించియుండుటవలననే అవి ప్రచండాగ్నిని మనకు వలయునప్పుడు ప్రసాదించి, మనవాహనములను నడపుచు, యంత్రములను త్రిప్పుచు, నగరములను గృహములను వెలిగించుచు మనజీవితములను అనుభవనీయములుగా చేయుచున్నవి.

ప్రకృతిసామ్రాజ్యము నాకరించిన కమనీయాలంకారమునకును, మనకు పుష్కలముగ లభించు పైరుపంటలకును, మనము జీవించుటకును ఇటునటు తిరుగాడుటకును వలయుశక్తికిని, బ్రహ్మాండము నావరించియున్న యనంతమండలములలో నొక్కదానికే మన మధికముగ ఋణగ్రస్తులమై యున్నాము. అదియే సూర్యమండలము.

మా చందాదారులకు

మా కార్యాలయమునకు వ్రాయు ఉత్తరములు మొదలయినవానియందు తమ 'చందాదారు' సంఖ్య వ్రాయవలెను. లేకున్న ప్రత్యుత్తరములు మొదలయిన పనులను జరుపజాలము. చందాదారుల సంఖ్య భారతి కవరుకాగితముపై తమ విలాసమునకు ముందున్నది. చందాదారులకు భారతి ౧౦-వ తేది లోపల అందకపోయిన యెడల వెంటనే తపాలువారికిని, మా కార్యాలయమునకును తెలుప గోరెదము.

మేనేజరు, 'భారతి'

---

7.   6-   15   ౯౪౯

దేవరహాస్యము

విద్వాన్ కే. బి. కోటిలింగం దేవరగారు

ఘటములందొ పత్రములందొ ప్రతిమలందొ
భవ్యతరచిత్రలేఖనాపటిమ నెఱయు
లిఖితమాత్రైకరూపకుల్ లేఖలగుట
చిత్రపటములె సుమ్ము జేజేలనంగ.

సుళువుగా వర్ణమంటంగ సురమొదలగు
ద్రావకంబుల మెదిపి బర్హాంపు తూలి
కాగ్రమునఁ జిత్రము రచింతు, రక్కతమున
బొమ్మలే సురల్ బర్హిర్ముఖమ్ము లయ్యె!

భాసురానంద రూప విన్యాస కలనఁ
బ్రతులఁ జాయల నశియింపఁబడక దివ్య
దేహముల సర్వకాలముఁ దేజరిల్లు
నమరులెవ్వారు చిత్రరూపములెగాక!

పలక బాఱని శారీర పటిమ కల్మి
నెల్లకాలము ముప్పదియేండ్ల కౌమరుఁ
బ్రాయమున వెల్గుచుండు నిర్జరుఁ డనంగ
నరయఁగా నట్టివేల్పు చిత్తరువ కాదె?

నేల కాలూనరాక, నేవేళ నెత్తు
పీటలను, గోడలను, పెద్దవేదికలను
తీవిఁగొలువుండి, పర్వసంభావనముల
నష్టులగు సుపర్వాణులు ప్రతిమలెకద?

తమ్ముఁగూర్చి మానవులెట్లు తలఁచుచున్నఁ
గాదనక సమ్మదమ్మునఁ గాంచుచుండు
సాధితాచల నిర్గుణస్వాంతు లగుట
సుమనసులు వేఱగలరె చిత్రములుగాక?

స్వేదరోమాంచ సత్త్వరసోదయంబు
రెప్పపాటును, నిద్రయు లేనివగుట
చిత్తరువులకె చెల్లు నస్వేదులనఁగ
ననిమిషులనంగ, నస్వప్నులనఁగ జగతి.

వరలుసారస్వతము వినా, స్వముఖమునను
వాక్పటిమ లేని బొమ్మ గీర్వాణ మయ్యె
నదిలి యనుకాంత చిత్రింప నాది యందుఁ
జిత్తెఱువు లాదితేయాఖ్యఁ జెలఁగుచుండు.

యజ్ఞయాగాది కామ్య కర్మాళియందు
బలిసమర్పణఁ గ్రతుభుగాఖ్యలఁ జెలంగు
చహరహము గంధమాల్యాంబరాభరణము
లమరు దివ్యులు చిత్రప్రతిమలు గావె?

కన్నులుండి కానఁగలేక, కాళ్ళుండి
మెదలఁగాలేక, నోరుండి మెక్కలేక
జిహ్వగల్గియు మాట్లాడఁ జేతఁగాక
మిడుకు జడదేవతలు చిత్రములె నిజంబు!

భూత శక్తులఁ దొలుత దివ్యులుగ నెంచి
వాని కటుపయి చిత్రరూపము లమర్చి!
చిత్రకథలెన్నొ వానిపై సృష్టిఁజేసి
రరసి చూడఁగ; దేవరహాస్యమిదియె?